
THE LARGEST CIRCULATED TELUGU WEEKLY
స్వాతి
ESTABLISHED 1984
₹20
6.7.2018
సపరివార పత్రిక
34వ
జన్మదిన సంచిక
B.K.S. Varma


EPSON
EXCEED YOUR VISION
7 PAISE BLACK*
18 PAISE COLOUR
Composite Colour*
*The total Colour CPP including black ink is 25 paise.
ఇల్లైనా లేదా
ఆఫీస్ అయినా
ఇండియా
అతి తక్కువ
ధరకే
ప్రింట్ చేస్తుంది
India's No.1 Inkjet Printer
70 మిలీ రీఫిల్ ఇంకు బాటిళ్ళు
₹299 నుండి ప్రారంభం
ఎప్సన్ ఇంక్‌ట్యాంక్ ప్రింటర్స్
ప్రింట్ చేయడానికి ఏకైక మార్గం
2.5 MILLION HAPPY USERS IN INDIA
భారతదేశపు నం.1
ఇంకు జెట్ ప్రింటర్
330
సర్వీసు సెంటర్లు
252 నగరాలు
శ్రేణి
ఎ4, ఎ3, కలర్/మోనో,
వైఫై, ఎథర్నెట్, డ్యూప్లెక్స్
1 సంవత్సరం
ఆన్-సైట్ వారంటీ*+
ఉచిత ఇన్‌స్టాలేషన్
Visit jointherevolution.co.in or call
ANDHRA PRADESH Vijayawada 98852 22296, Vizag 95028 85566, Tirupati 75696 95781 TELANGANA 99896 33221
eClean
Epson Helpline: For product info or service - 1800 425 0011
For service - 1860 3000 1600 (9AM - 6PM) (Mon - Sat)
Email: think@eid.epson.co.in
SMS EPSON TO 58558
Total Colour Cost Per Print - 18 Paise (CMY) + 7 Paise (K) = 25 Paise. Cost Per Print (CPP) is calculated based on quoted Page Yield for Black (4,500 pages) and Composite (Cyan/Magenta/Yellow - 7,500 Pages) ink bottles, and MRP of Epson genuine ink bottles. Quoted yields are based on the ISO 24711/24712 patterns of mixed text and colour graphics with Epson methodology. Quoted yields are based on the replacement ink bottles purchased. Part of the ink from the included bottles is used for printer startup so yields could be lower than those of replacement ink bottles. Actual yields vary due to reasons including images printed, print settings, temperature and humidity. Yields may be lower when printing infrequently or predominantly with one ink colour. Ink is used for both printing and printhead maintenance. All inks are used for both black and colour printing. Quoted CPP applicable for L130, L310, L380, L405 and L565. *Source: IDC Asia Pacific Quarterly Hardcopy Peripherals Tracker 2018 Q1. Volume and Value Market share of A4 Inkjet Printers and MFPs. *Conditions apply.

THE LARGEST CIRCULATED TELUGU WEEKLY

స్వాతి

సపరివార పత్రిక

FOUNDER PROPRIETOR EDITOR : VEMURI BALARAM

ESTABLISHED 1984 | సంపుటి 35 | 6.7.2018 | సంచిక 1

అనిల్ బిల్డింగ్స్ సూర్యారావుపేట పోస్ట్ బాక్స్ 339 విజయవాడ 520 002



గత 34 సంవత్సరాలనుండి జరుగుతున్న ఓ మహాయజ్ఞానికి ఋత్వికులు, మహర్షులు, మునులు, తపోధనులు, మహానుభావులు స్వాతి పాఠకదేవుళ్ళే! ఈ మహాయజ్ఞానికి మా కృషి, పట్టుదల, అకుంఠిత దీక్ష, శ్రమ ఇవే యజ్ఞసమిధలు. సాహితీ విజయలక్ష్మి ఆవిర్భావమే ఈ 34 సంవత్సరాల విజయఫలం. స్వాతి సపరివార పత్రిక ఇప్పుడు 35వ సంవత్సరంలోకి అడుగుపెట్టింది.

మారుతున్న పాఠకదేవుళ్ళ ఉత్తమాభిరుచిని దృష్టిలో ఉంచుకుని ప్రతివారం కొత్తదనం కోసం ప్రయత్నిస్తూ, కొత్త టెక్నాలజీకి అనుగుణంగా అందచందాలతో పత్రికను తీర్చిదిద్దడమే స్వాతి ప్రత్యేకత.

స్వాతిఅంటే పోటీ.ఎప్పుడూ ఏదో ఓ పోటీనే. రచయిత (త్రు)లకు ఎప్పుడూ మేధోజనితమే! పత్రికా రంగంలో ఎప్పుడూ సంచలనమే! పాఠకదేవుళ్ళకు ఎల్లప్పుడూ సరికొత్తదనమే! స్వాతి అంటే ఓ ఎన్సైక్లోపీడియా. ఓ లైబ్రరీ. ఓ జికె బుక్. గ్లోబ్. భవిష్యద్దర్శిని.

స్వాతి ముందు, స్వాతి తర్వాత సాహిత్యం, స్వాతి ముందు, స్వాతి తర్వాత పత్రికలు అని ముందు కాలంలో చర్చిస్తారు. ఇదీ స్వాతి సాధించిన ఎఛీవ్‌మెంట్.

సెలబ్రిటీల దగ్గర నుండి ప్రతి కూతురూ చెప్పేది ఒక్కటే మాట! 'మా నాన్న బంగారం' అని. అందుకే ఈ జన్మదిన సంచికను తండ్రీ, కూతుళ్ళ స్పెషల్‌గా తీర్చిదిద్దాం.

పాఠకదేవుళ్ళ ఆదరాభిమానాలు ఎప్పుడూ ఇలాగే వుండాలని, వుంటాయని ఆశిస్తూ సర్వులకు స్వాతి సపరివార పత్రిక జన్మదిన శుభాకాంక్షలు.




సీరియల్స్, కథలు స్పెషల్ ఫీచర్స్ మరియు శీర్షికలు

ముఖచిత్రం తెలుగింటి స్వాతిముత్యం చిత్రకారుడు బి.కె.ఎస్.వర్మ

చందాను www.swatipublications.com వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చు
E-mail: advtswati@gmail.com swativja@eth.net

విడిప్రతి ₹20 12 నెలలకు ₹1076
విదేశాలకు సంవత్సర చందా (ఎయిర్ మెయిల్) ₹6666 (100 డాలర్లు)

Editor : VEMURI BALARAM Swati Publications Anil Buildings Suryaraopet Vijayawada 520 002 Printed and Published by the owner VEMURI BALARAM
Printed at Anil Swati Press Autonagar Vijayawada Cover at Kala Jyothi Process Pvt.Ltd., Hyderabad
Tel.: (0866) 243 1862 243 4017 Advt. 243 1233 Mktg. 243 3938 Fax: 0866-243 0433





అత్యధిక సర్క్యులేషన్‌గల ఏకైక తెలుగు వారపత్రిక

వచ్చేవారం స్పెషల్

మానసిక బలం

సాక్షి

22.6.2018

జయగురుదత్తగారి 'నైవేద్యతత్వం' ఉవాచననుసరించి... టెంకాయ మహత్తును... మహత్యాన్ని ఎంతో చక్కగా సెలవిచ్చారు. అలాగే 'సజ్జనుల సేవ చేయడం ద్వారా భగవంతుడిని చేరుకోవచ్చున్న 'సత్యాన్వేషణ' శీర్షిక ఉద్బోధ నైవేద్య అమూల్యమైనదిగా ఉంది.

'మునగపాటి కృష్ణంరాజుగారు!' కథ చదివి ఉబ్బితబ్బిబయ్యాం.

'చివరిరోజుల్లో...' శీర్షికలో శశికపూర్ గారి గురించి తెలుసుకున్నాం.

ఎన్.ఎస్.చంద్రబోస్ విశాఖపట్నం

మానవ శరీరంలో తలకాయను ఎలా తయారుచేశాడో అలాగే ఫలాల్లో నారికేళాన్ని ఆ భగవంతుడు చేశాడంటూ ఆ రెండింటినీ సరిపోల్చిన జయగురుదత్తులవారి నైవేద్యతత్వ గురించిన అభిభాషణం ఆకట్టుకుంది. 'హెల్త్ బిట్స్' ఉపయుక్తంగాను, ఆచరణయోగ్యంగాను ఉంటున్నాయి.

శశికపూర్ అంత గాఢంగా భార్యని ప్రేమించిన వ్యక్తి బాలీవుడ్‌లోనే కాదు మరే ఉడ్‌లోనూ లేడని చెప్పవచ్చు. 'చివరిరోజుల్లో...' శశికపూర్ పడిన ఆవేదన హృదయాల్ని కదిలించివేసింది.

ఆర్.స్నేహా మాధురి పెద్దాపురం

'ఫర్ U' శీర్షికలో ఆరోగ్యానికి చాలా మంచి విషయాలు తెలియజేస్తున్నారు. ప్రతి వారం బాపుగారి బొమ్మ అర్థవంతంగా ఉంటోంది. శశికపూర్ భార్య జెన్నీఫర్ జ్ఞాపకాలు 'చివరి రోజుల్లో...' చదివి తెలుసుకున్నాం.

లక్ష్మీగిరిజాకపూర్ రాజమహేంద్రవరం

'సామ్రాట్ సముద్రగుప్త' సీరియల్ చాలా బాగుంది.

'చందమామ రావే' కథలో స్వయంకృషి విలువ చాలా బాగుంది. 'అనుకోని అతిథి' కథ ఆసక్తికరంగా సాగింది.

ఎస్‌కె.యాకుబ్ పాషా ఖమ్మం

ఇది మంచి సమయం



28.6.2018 నుండి 4.7.2018 వరకు - శ్రీ విలంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, గ్రీష్మ ఋతువు, నిజ జ్యేష్ఠమాసం, 28.6.2018 శుక్లపక్షం. 29.6.2018 నుండి కృష్ణపక్షం.

28.6.2018 గురువారం
తిథి: పూర్ణిమ ప. 10.23 వరకు
నక్షత్రం: మూల మ. 12.21 వరకు
వర్జ్యం: ప. 10.34-12.21 వరకు. రా. 11.09-12.57 వరకు
దుర్ముహూర్తం : ప. 9.51 నుండి 10.43 వరకు. మ. 3.04-3.56 వరకు
రాహుకాలం: మ. 1.39-3.16 వరకు
మంచి సమయం : సా. 4.10 నుండి 5.30 వరకు
సూర్యోదయం: 5.34కి
సూర్యాస్తమయం: 6.38కి

29.6.2018 శుక్రవారం
తిథి: బహుళ పాడ్యమి మ. 12.47 వరకు
నక్షత్రం: పూర్వాషాఢ మ. 3.21 వరకు
వర్జ్యం: రా. 12.24-2.12 వరకు
దుర్ముహూర్తం: ప.8.06 నుండి 8.58 వరకు. మ. 12.26-1.18 వరకు
రాహుకాలం: ప.10.24-12.01 వరకు
మంచి సమయం: సా. 5.30 నుండి 6.30 వరకు
సూర్యోదయం: 5.34కి
సూర్యాస్తమయం: 6.38కి

30.6.2018 శనివారం
తిథి: విదియ మ. 3.21 వరకు
నక్షత్రం: ఉత్తరాషాఢ సా.6.29 వరకు
వర్జ్యం: రా. 11.00-12.48 వరకు
దుర్ముహూర్తం: ఉ.5.30-7.14 వరకు
రాహుకాలం: ప. 8.47-10.24 వరకు
మంచి సమయం: ప. 9.00-11.00 వరకు
సూర్యోదయం: 5.34కి
సూర్యాస్తమయం: 6.38కి


1.7.2018 ఆదివారం
తిథి: తదియ సా. 5.55 వరకు
నక్షత్రం: శ్రవణం రా. 9.37 వరకు
వర్జ్యం: రా. 2.07-3.55 వరకు
దుర్ముహూర్తం: సా. 4.53-5.45 వరకు
రాహుకాలం: సా. 5.00-6.38 వరకు
మంచి సమయం: ప. 9.55-10.50 వరకు
సూర్యోదయం: 5.34కి
సూర్యాస్తమయం: 6.38కి


2.7.2018 సోమవారం
తిథి: చవితి రా. 8.21 వరకు
నక్షత్రం: ధనిష్ఠ రా. 12.35 వరకు
వర్జ్యం: లేదు
దుర్ముహూర్తం : మ. 12.32 నుండి 1.24 వరకు. మ. 3.09-4.01 వరకు
రాహుకాలం: ఉ. 7.14-8.52 వరకు
మంచి సమయం: ప. 9.00 నుండి 11.00 వరకు
సూర్యోదయం: 5.35కి
సూర్యాస్తమయం: 6.39కి

3.7.2018 మంగళవారం
తిథి: పంచమి రా. 10.28 వరకు
నక్షత్రం: శతభిషం రా. 3.14 వరకు
వర్జ్యం : ప. 8.35-10.22 వరకు
దుర్ముహూర్తం: ప. 8.12-9.04 వరకు రా. 11.02-11.52 వరకు
రాహుకాలం: మ. 3.22-4.59 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 5.35కి
సూర్యాస్తమయం: 6.39కి


4.7.2018 బుధవారం
తిథి : షష్ఠి రా. 12.07 వరకు
నక్షత్రం: పూర్వాభాద్ర తె.5.23 వరకు
వర్జ్యం: ప.వ. 10.12-11.56 వరకు
దుర్ముహూర్తం : ప. 11.40 నుండి 12.33 వరకు
రాహుకాలం: మ.12.07-1.45 వరకు
మంచి సమయం: లేదు
సూర్యోదయం: 5.35కి
సూర్యాస్తమయం: 6.39కి

* దీర్ఘాయుష్మాన్ భవ.


www.tanishq.co.in
Heritage jewellery inspired from the traditions of South India.


TANISHQ
PRESENTS
LAVANYAM
A TATA PRODUCT
RANGE STARTS AT ₹60,000





ఒక చిన్నమాట



డాక్టర్ జె.భాగ్యలక్ష్మి
E-mail: jbhagyalakshmi43@yahoo.in

జూన్ పదకొండవ తేదీ ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఆయన మంత్రులు మరో ముగ్గురు, లెఫ్టినెంట్ గవర్నర్ బైజల్ ఆఫీసులో నిరసన దీక్షలో కూర్చోగానే 'వినోదం మొదలైంది' అని కార్టూన్లు వచ్చాయి. ధర్నాలకు, నిరసనలకు, దీక్షలకు అరవింద్‌ది పెట్టింది పేరు.

ఎక్కడ ఏ సమయంలో నిరసనదీక్ష ప్రారంభిస్తారో ఎవరూ ఊహించలేరు. లెఫ్టినెంట్ గవర్నరు ఆఫీసుకే వెళ్ళి ఆయన తమను కలవనందుకు నిరసనగా అక్కడే సోఫాల మీద రాత్రింబవళ్ళు ఎనిమిదిరోజులు ఎందుకు ధర్నాచేశారు.

అందులో ఇద్దరు మంత్రులు నిరాహారదీక్ష చేపట్టి ఆస్పత్రి చేరేస్థితికి ఎందుకు చేరుకున్నారు అంటే తమ ప్రభుత్వానికి, ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లకు మధ్యనున్న తగాదా ఎల్‌జి తీర్చాలన్నది ఒకడిమాండు. ఇంకొకటి రేషన్ గురించి కేంద్రం అనుమతి కావాలని.

పనిలో పనిగా కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీకి సంపూర్ణ రాష్ట్రాధికారాలు ఇవ్వాలని. మొట్టమొదట ఢిల్లీ ముఖ్యమంత్రిగా 49 రోజులు పనిచేసిన కాలంలోనే రిపబ్లిక్‌డే ముందు హై సెక్యూరిటీ ఉన్న ప్రాంతంలో ధర్నా ప్రారంభించారు.

"నన్ను కాదనటానికి హోమ్‌మినిస్టరెవరు? నేను ఢిల్లీకి ముఖ్యమంత్రిని" అని కూడా కెమెరాల ముందు పలికారు. రిపబ్లిక్ డేను అడ్డుకోటానికి సిద్ధంగా కనిపించారు.మొత్తానికి రెండు రోజుల ముందే సామాను సర్దుకుని వెళ్ళిపోయారు.

ఆయన అప్పుడెందుకు ధర్నా చేశారో జ్ఞాపకం లేదుగాని ఆయన సృష్టించిన అల్లకల్లోలం "నేను అరాజకవాదిని" అని ఆయన చేసిన ప్రకటన అందరికీ జ్ఞాపకముంది. ఈయన పార్టీ ఉద్భవించింది కూడా అవినీతికి వ్యతిరేకంగా అన్నాహజారే చేసిన ఆందోళన నుండే.

అప్పుడు లభించిన ప్రజాసమర్థన తనకు అనుకూలంగా మార్చుకున్నారు. 'హి ఈజ్ డిఫరెంట్' అని ప్రజల్లో నమ్మకం కుదిరి ఎన్నడూ లేనంత మెజారిటీతో అన్ని వర్గాలవారూ ఆయనను గెలిపించారు. చాలారోజులు ప్రధాని మోడీని నిందిస్తూ గడిపారు.

కొన్ని అవినీతి ఆరోపణలు చేసి, కేసులు కోర్టులకు వెళ్ళాక నష్టపరిహారం చెల్లించే పని లేకుండా క్షమాపణలు చెప్పుకున్నారు.

ఎప్పుడూ ఎవరో తన పనులకు ఆటంకం కల్గిస్తున్నారని చెపుతుంటారు. "మమ్మల్ని మా పని చేసుకోనివ్వండి" అని పోస్టర్లు కూడా వేయించారు.

ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లకూ, తమకూ మధ్య తగాదా రావటానికి కారణం ఆయన, ఆయన అనుచరులే. ఫిబ్రవరి పంథొమ్మిదవతేదీ ఏదో అర్జెంటుగా చర్చించాలంటూ ఢిల్లీ ముఖ్య కార్యదర్శిని ముఖ్యమంత్రి ఇంటికి పిలిచారు.

ప్రచారానికి సంబంధించిన ప్రకటన గురించో మరేదో విషయంలోనో వాగ్వివాదాలలో ముఖ్య కార్యదర్శి అంశుప్రకాశ్ మీద అనుచరులు దాడిచేశారు. అది అంతులేని అలజడికి దారితీసింది. మంత్రులైనా, మరే ప్రజాప్రతినిధులైనా ఆఫీసర్లను గౌరవించటం నేర్చుకోవాలి. కేజ్రీవాల్ స్వయం సేవక సంఘం లేక ఎన్.జి.ఓ. స్థాపించకముందు ప్రభుత్వ అధికారిగానే ఉండేవారు.

తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. అధికారుల నుండి, సిబ్బందినుండి పనులు రాబట్టుకోవటం, వారితో సత్సంబంధాలుపెట్టుకోవటం తెలియకపోతే వాటిని బాగుపరచటానికి మధ్యవర్తులను ఆశ్రయించకతప్పదు.

పైవారితోనూ, లెఫ్టినెంట్ గవర్నరుతోనూ వివాదాలే. కేంద్ర ప్రభుత్వంతోనూ తగాదాలే. ఒకప్పుడు గృహమంత్రి, మరొకప్పుడు ప్రధానమంత్రి, తరచూ లెఫ్టినెంట్ గవర్నరు, ఇప్పుడు తనతో పనిచేసే అధికారులు తన పనులకు ఆటంకమని రోజా ప్రకటనలిస్తుంటే 'పులి వచ్చింది, పులి' అని కేకలు పెట్టిన అబ్బాయి కథ గుర్తుకురాదూ!

ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు సహకరించకపోవటంగురించి ప్రధానమంత్రికి కూడా కేజ్రీవాల్ ఉత్తరం రాశారు. "కేంద్ర ప్రభుత్వానికి ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లపై సంపూర్ణ అధికారాలున్నాయి. ఇదివరకు ఎన్నడూ లేనటువంటి పరిస్థితి ఢిల్లీ ఎదుర్కొంటోంది.

ఎల్‌జి జోక్యం కలగజేసుకోటానికి నిరాకరిస్తున్నారు. చేతులు జోడించి ప్రధానమంత్రిని అర్థిస్తున్నాను. ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లు వారి సమ్మె విరమించేటట్లు చూడండి. ఢిల్లీలో పని ప్రారంభం కానివ్వండి"

నీతి ఆయోగ్ మీటింగుకు వచ్చిన నలుగురు ముఖ్యమంత్రులు అరవింద్ కేజ్రీవాల్‌ను కలుసుకోవాలని ప్రయత్నించి వీలుకాక, ఆయన భార్యను వారి నివాసంలో కలిసి మాట్లాడారు. మీటింగుకు ఇవతల మాటల్లో ఢిల్లీ సంక్షోభం తొలగించవలసిందని ప్రధానమంత్రిని కోరారు.

ఈ కేసు హైకోర్టుదాకా వెళ్తే, ఎవరి ఆఫీసులోనో కూర్చుని ధర్నా ఏమిటి? ఈ అధికారం వారికి ఎవరు ఇచ్చారు? అని కోర్టు ప్రశ్నించింది.

చివరకు ధర్నా ముగిసింది. లెఫ్టినెంట్ గవర్నరు అనిల్ బైజల్, అరవింద్‌ను ఢిల్లీ సెక్రటేరియట్‌లో ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లను కలవమని కోరారు.

"మాకు ఐ.ఎ.ఎస్. ఆఫీసర్లపట్ల వ్యతిరేకత లేదు. వారిలో 99 శాతం మంచివారే. ఢిల్లీ పాలన మెరుగుపడేందుకు వారితో కలిసి పనిచేశాము. సెంట్రల్ గవర్నమెంటు, లెఫ్టినెంట్ గవర్నరు జోక్యం కలగజేసుకోవటానికి వారొక ముందుభాగంగా ఉంటారు"అని అరవింద్ ప్రకటించారు.

అందరూ షీలాదీక్షిత్ గురించి చెప్పుకుంటారు. ఇవే పరిస్థితులలో ఆమె పదిహేను సంవత్సరాలు ఎంతో సమర్థవంతంగా పాలించి ఢిల్లీని ఎంతో అభివృద్ధి చేశారు. ఆమెకూడా సంపూర్ణ రాష్ట్రానికి ఉండే అధికారాలు కోరారు కాని ఎవరినో దూషిస్తూ తన పనులు నిలిపివెయ్యలేదు. ఆమెపట్ల అందరికీ ఎంతో గౌరవం ఉంది. అదీ పరిపాలన అంటే. దానినే 'పరిపాలనా దక్షత' అని అంటారు.


DESIGNED BY
ALCHYMI
CURATED BY
MANISH MALHOTRA
We present you, Alchymi a super premium bathroom brand which has designed a range of bathroom suites for the most elegant and contemporary bath spaces curated by Manish Malhotra in Hindware Design Studio.
Crafted in fashion that will always define the best of you.
Coordinated bathroom suites
Contemporary stylish designs
Differentiated colours
Flosense technology
ALCHYMI
hindware
To know more, SMS ALCHYMI to 56767
7 CURATED BATHROOM SUITES



దిద్దుబాటులో చంద్రబాబు

రాజకీయపార్టీకి పరమావధి అధికారం. రాజకీయ నాయకుడికి తక్షణ లక్ష్యం తదుపరి ఎన్నికల్లో గెలుపు. అందుకు ఆంధ్రప్రదేశ్ సి.ఎమ్. చంద్రబాబునాయుడు మినహాయింపు కాదు. అందుకే బడ్జెట్ సమర్పణ ముగిసిన వెంటనే వడివడిగా చర్యలు మొదలుపెట్టాడు.

రాజకీయపావులు అతివేగంగా కదుపుతూ తనకో కొత్త ఇమేజ్‌ని తెచ్చుకోవాలని, తద్వారా 2019 సంవత్సరంలో జరిగే ఎన్నికలలో గెల వాలన్నది చంద్రబాబు నాయుడు ఆలోచన. అందుకే ఆయన రాజకీయ ఎత్తుగడలు మార్చటంతోపాటు దిద్దుబాటుచర్యలు కూడా చేపట్టాల్సివచ్చింది.

నాలుగేళ్ళక్రితం ప్రజలు తనను గెలిపించినప్పటి ఇమేజ్‌కి, ఎన్నికలకు ఒక సంవత్సరం ముందుగా తనకున్న ఇమేజ్‌కి తేడా వుందని చంద్రబాబుకు అర్థమైంది. ఇప్పుడు ఆయన చేస్తున్నదంతా తన ఇమేజ్ మార్చుకుంటూ ప్రజలలో ఏర్పడిన వ్యతిరేక భావనను చెరిపేసుకునే యత్నమే.

చంద్రబాబునాయుడిది ఫక్తు ఎన్నికల గెలుపు రాజకీయం.ఎవరితో,ఎప్పుడైనా తాను ఎన్నికల పొత్తు పెట్టుకునే హక్కు కలిగివున్నానన్నది ఆయన నమ్మకం. అందుకే ఒక్కొక్క ఎన్నికల్లో ఒక్కో పార్టీతో పొత్తుకు వెళుతుంటాడు.

2009 ఎన్నికల సమయంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తీవ్రస్థాయిలో నడుస్తున్న వేళ టి.ఆర్.ఎస్.తో పొత్తుకు చంద్రబాబునాయుడు ఏమాత్రం వెనకాడలేదు. కె.సి.ఆర్. ఇంటికి వెళ్ళి మరీ ఎన్నికల పొత్తును కుదుర్చుకున్నాడు.

అప్పుడు ఆయన లక్ష్యం రాజశేఖరరెడ్డిని ఓడించటమే, కాని రాష్ట్ర విభజనను వ్యతిరేకించటం కాదు. టి.ఆర్.ఎస్.తో కలిసినా 2009లో గెలవలేకపోయాడు. రాష్ట్రవిభజన ఉద్యమం వేగం అందుకుంది.

2014 ఎన్నికల నాటికి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం కూడా వచ్చింది. ఆ చట్టం తెచ్చింది కాంగ్రెస్ అయినా దానికి సంపూర్ణమద్దతిచ్చింది బి.జె.పి. అని అందరికీ తెలిసిన విషయమే ఇది. అయినా 2014 ఎన్నికల వేళ ఢిల్లీవెళ్ళి బిజెపి అగ్రనాయకులను కలిసి వారితో ఎన్నికల ఒప్పందం కుదుర్చుకున్నాడు.

"ఇక ఎన్నడూ బిజెపితో జతకట్టను" అని 2004 ఎన్నికల ఫలితాల తర్వాత స్పష్టంగా ప్రకటించి ముస్లిమ్‌లకు క్షమాపణలు కూడా చెప్పిన చంద్రబాబు 2014లో తిరిగి బిజెపితో కలిసి పోటీచేయటానికి వెనకాడలేదు. తన వాగ్దానాలను తానే నిలుపుకోలేకపోయాడు.అయినా 2014లో ఓటర్లు చంద్రబాబుకి పట్టం కట్టారు.

రాష్ట్రవిభజన వల్ల భారీగా నష్టపోయిన ఆంధ్ర ప్రాంతానికి అభివృద్ధి తెచ్చిపెట్టగలిగిన నేత, అనుభవజ్ఞుడు చంద్రబాబు మాత్రమేనని ప్రజలు నాడు భావించారు. ఒకవైపు తెలుగుదేశం, బిజెపిల అభివృద్ధి ఎజెండా, మరోవైపు వైకాపావారి రాజశేఖర రెడ్డి సెంటిమెంట్ నిలవగా ఓటర్లు చంద్రబాబు పాలనా అనుభవం,డెవలప్‌మెంట్ ఓరియంటెడ్ సి.ఎమ్.అనే ఇమేజ్, హైదరాబాద్‌ని అభివృద్ధి చేయించిన ప్రచారం వగైరాలు గుర్తించి టిడిపి, బిజెపి కూటమిని గెలిపించారు. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి,టిడిపి అధికారం చేపట్టగా, కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ఎన్.డి.ఎ.లో తెలుగుదేశం మంత్రులు చేరారు.

మూడున్నర సంవత్సరాలపాటు వారి బంధం బ్రహ్మాండంగా సాగింది. 'ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హోదా ఇవ్వలేం' అని కేంద్రం అంటే "ప్రత్యేక హోదా సంజీవిని కాదు, ప్రత్యేకహోదా పొందిన రాష్ట్రాలు ఏమాత్రం అభివృద్ధి చెందాయో నాకు తెలియదా?" అని చంద్రబాబు నాయుడు అన్నాడు.

"హోదాకి సత్సమాన ప్యాకేజీ ఇస్తాం" అని కేంద్రం అంటే, 'అదే మహా ప్రసాదం అయితే దానికి చట్టబద్ధత కల్పించండి'అని చంద్రబాబు అడిగాడు.అదేమంత విశేషమా! ఇదిగో! అంటూ మంత్రివర్గంలో పెట్టించి ఆమోదం తీసుకున్నాడు నరేంద్రమోడీ.

> సమస్యలతో సతమతమయ్యే తండ్రికి పరిష్కారం చిరునవ్వులు.

"మిగిలిన ఏ రాష్ట్రానికీ చెయ్యనంత సహాయం ఆంధ్రప్రదేశ్‌కి చేస్తున్నాం"అని బి.జె.పి.నేతలు అంటే, "అవున్నిజమే స్వతంత్రభారతదేశచరిత్రలో ఏ రాష్ట్రం కూడా కేంద్రం నుండి ఇంత ఎక్కువ నిధులు సంపాదించలేదు. అది ఎ.పి.ముఖ్యమంత్రిగా నా ఘనత" అంటూ ఇతరులకు సవాలు విసిరాడు కూడా.

నాలుగేళ్ళుగా ప్రత్యేక హోదా అంశాన్ని మరుగున పరిచే యత్నం చంద్రబాబు చేస్తున్నా అది ఆంధ్రప్రదేశ్ ప్రజల మనసుల్లో స్థిరంగా నిలిచివుందన్న సందేహం చంద్రబాబుది. ప్రత్యేక హోదా అంశం తీసుకుని ప్రజల్లోకి వెళుతున్నాయి ప్రతిపక్షాలు.

బిజెపీయేతర పార్టీలన్నీ ఏకమై హోదా ఉద్యమం చెయ్యటం తనకు రాజకీయంగా ఇబ్బంది కలిగిస్తున్నదని చంద్రబాబు భావించాడు.పైగా వరసగా బిజెపి ఉప ఎన్నిక ఓటములు ఎదుర్కొంటున్నది.

లోక్సభ ఉప ఎన్నికల్లో ఓడిపోతూ, రాష్ట్రాలలో మాత్రం గెలుపు సాధిస్తున్న బి.జె.పి. ఎన్నికల ప్రచార సరళి ప్రాంతీయపార్టీలను దెబ్బతీసేవిగా వుండటం కూడా చంద్రబాబునాయుడుకి ఇబ్బందిగా పరిణమించింది. సాంప్రదాయంగా మద్దతుగా నిలిచే వర్గాలు బి.జె.పి.తో స్నేహంవల్ల తనకు దూరమవుతున్న వైనం కనిపెట్టాడు.

బిజెపితో బంధం తనకు రాజకీయంగా కలిసిరానప్పుడు వారితో మైత్రి కొనసాగించాల్సిన అవసరం లేదని అనిపించగానే ముందుగా కేంద్రమంత్రి వర్గం నుండి బయటకువచ్చాడు.

ఆ తర్వాత ఎన్.డి.ఎ.కే దూరమయ్యాడు. నాటి నుండి తన పొలిటికల్ ఇమేజ్ మార్పుకు ప్రయత్నాలు మొదలుపెట్టాడు. రాజకీయంగా బిజెపిని ఎదుర్కొంటూ రాష్ట్రంలో దిద్దుబాటుచర్యలు చేపట్టాడు. తొలిగా ఆయన ఇచ్చిన 'కర్ణాటకలో బిజెపిని ఓడించండి'అనే నినాదం పాక్షికంగా ఫలించింది.అదే సమయంలో కర్ణాటకలో జె.డి.(ఎస్).కాంగ్రెస్ సంకీర్ణం

అనూస్ నన్ను 'మిసెస్ ప్లానెట్' ని చేసింది

నా పేరు మెహెక్ మూర్తి. నేను ఇండియన్ ఆర్మీ ఫ్యామిలీకి చెందిన అమ్మాయిని.



Mahekh Murthy, Mrs. Planet
Ms. Asia International India ;
Ms. Body Beautiful (Sub Title)

మా మమ్మీ, డాడీ రాజమండ్రికి చెందిన వారు. అంటే నేను రాజమండ్రి అమ్మాయిని. నేను ఈ పోటీలో గెలవడానికి, నా స్కిన్ టోన్ మరియు చక్కటి మెయింటెనెన్స్ కల బాడీ & కాన్ఫిడెన్స్ వీటన్నిటికి నాకు అనూస్ ఎంతగానో సహాయపడింది. నేను అనూస్ ఇంటర్నేషనల్ బ్యూటీ స్కూల్‌లో చదవడమే కాక, నా కంప్లీట్ మేకోవర్ కోసం అనూస్ డాక్టర్స్ మరియు టీం హెల్ప్ చేశారు. అనూస్‌లో నాకు డాక్టర్ కౌన్సిలింగ్‌తోపాటు మేకోవర్ కోసం హెయిర్ రిమూవల్, స్కిన్ మరియు వెయిట్ లాస్ ట్రీట్‌మెంట్స్, మెయింటెనెన్స్‌కి కావలసిన విలువైన టిప్స్ ఇవ్వడమే కాక డైట్ ప్లాన్ ఛార్ట్ కూడ ఇచ్చారు. అనూస్‌లో బెస్ట్ ఏమిటంటే మనం ఏ సర్వీస్‌కి వెళ్ళినా ప్రతి ఒక్కరూ ఇన్‌వాల్వ్ అయి మనల్ని శ్రద్ధగా చూసుకుంటారు, చివరికి అనూస్ సిస్టర్స్ కూడ.ప్రతి క్లయింట్ అవసరాన్ని ఎంత దూరంలో ఉన్నా అనూస్ సిస్టర్స్ పర్సనల్‌గా ఇన్‌వాల్వ్ అయి శ్రద్ధతీసుకోవడం నేను గమనించాను. మనం వారికిక్లయింట్ మాత్రమే కాదు, ఒక



www.anoos.com

ఫ్యామిలీ వెంబర్ అన్నట్లు చూసుకునే శ్రద్ధని గమనించాను. ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న నేను చాల ఎక్స్‌పోజర్ ఉన్న అమ్మాయినైనా సరే అనూస్ సిస్టర్స్‌ని చూస్తే మా నాన్న నాకు నేర్పించిన ఆర్మీ డిసిప్లిన్ కనిపించింది. వారు క్లయింట్‌కి ఇచ్చే ట్రీట్‌మెంట్‌కు, కుటుంబ విలువలకు ఫిదా అయ్యాను. నాకు నా లైఫ్‌లో వచ్చిన అనుభవం, నాకు వారు ఇచ్చిన సపోర్ట్ చెప్పలేనంత విలువైనది. మీలా అందమైన కలలు కనే ప్రతి ఒక్కరి వెనుక అనూస్ ఉంటే బావుంటుంది. నేను అనుభవించే ఈ సంతోషం మరియు సపోర్ట్ ప్రతి అమ్మాయికి దక్కాలనే నా తపన.

ప్రేమతో
మీ మెహెక్ మూర్తి.

పదవి చేపట్టడంలో చంద్రబాబు చాణుక్యముంది.

అయితే కర్ణాటక బిజెపీయేతర వేదికమీద కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీతో కరచాలనం, సోనియా గాంధీతో చిరునవ్వుల అంశం ప్రజలలో ఒక రకమైన వ్యతిరేకత తెచ్చింది. ఎన్టీఆర్ స్థాపించిన కాంగ్రెస్ వ్యతిరేక తెలుగుదేశంపార్టీ కాంగ్రెస్‌తో చేతులు కలపటం ఏమిటన్న ప్రశ్న వచ్చింది.

బెంగళూరులో మూటకట్టుకున్న ఆ నెగెటివ్ ఇమేజ్‌ని చెరుపుకునేందుకు రాజ్యసభ ఉపాధ్యక్ష పదవి ఎన్నికలో ఆ పదవి కాంగ్రెస్‌కి దక్కకుండా చేయటం ద్వారా చెరిపేసుకునే యత్నం చేస్తున్నాడు.

ప్రాంతీయపార్టీలన్నింటినీ ఒక తాటిమీదికి తెచ్చి, కాంగ్రెస్ విలువను జాతీయస్థాయిలో తగ్గించే చొరవ చంద్రబాబుది. దీనివలన తనమీదున్న కాంగ్రెస్ అనుకూలముద్రను చెరిపేసుకోగలనన్నది చంద్రబాబు అభిప్రాయం. సాంప్రదాయంగా ముస్లిమ్‌లది బిజెపి వ్యతిరేకత. తాను బిజెపితో జతకట్టడం ద్వారా ముస్లిమ్‌ల మనసుల్లో సందేహాలు తలెత్తాయేమోనన్నది చంద్రబాబు భావన. అందుకే ఆ ఇమేజ్‌ని చెరిపేసుకునే యత్నం చేస్తూనేవున్నాడు.

- బి.జె.పి.తో తెగతెంపులు
- ఇమేజ్ మార్పుకు శ్రీకారం
- ప్రాంతీయపార్టీల సమన్వయం
- అన్ని సామాజికవర్గాలకు మేలుచేసే కార్యక్రమాలు

ముస్లిమ్‌లకు ప్రత్యేక 'తోఫా'లు ఇస్తున్నాడు. ముస్లిమ్‌ల సాంప్రదాయ టోపీని తలమీద పెట్టుకుని,రంజాన్‌ప్రార్థనలో పాల్గొనటం చాలాకాలం తర్వాత తిరిగి చంద్రబాబునాయుడు చేశాడు.

మసీదుల పునర్‌నిర్మాణం, దర్గాల రిపేర్లు ఇలా ముస్లిమ్‌లకు అడిగినవన్నీ తీరుస్తున్నాడు. ముస్లిమ్ మైనారిటీలకు విద్యా సౌకర్యాలు, ముస్లిమ్ అమ్మాయిల వివాహానికి సహాయంవంటివన్నీ ఇప్పుడు ప్రాధాన్యతా అంశాలయ్యాయి చంద్రబాబు ప్రభుత్వానికి. మైనారిటీల స్కాలర్‌షిప్‌లు పెరిగాయి.

ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు విదేశీ స్కాలర్‌షిప్‌ల మంజూరీ సులభతరం చేశారు. రెండు పెద్ద మైనారిటీ వర్గాలను తన వైపుకు తిప్పుకునే యత్నంలో అడుగులు వేస్తున్నాడు. క్రైస్తవులు వైకాపా అనుకూల ఓట్‌బ్యాంక్ అన్నది అభిప్రాయం. ఆ ఓటు బ్యాంక్‌లో కొంతైనా కొల్లగొట్టే యత్నం చేస్తున్నాడు.

నాలుగేళ్ళపాలనలో చంద్రబాబునాయుడు మరచిపోయిన ప్రతి వర్గాన్ని తిరిగి తనకు అనుకూలంగా మలచుకునే యత్నం జరుగుతోంది.

2014 ఎన్నికల మేనిఫెస్టోని వెలికితీసి దానిలోని వాగ్దానాల అమలుకు అతివేగంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం గుర్తించాడు చంద్రబాబు. విశ్వసనీయత కోల్పోతే రాజకీయాల్లో ఎటువంటి ఫలితాలు ఎదురవుతాయో తెలియనంత అమాయకుడు కాదు. నలభై ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ జీవితంలో తిన్న ఢక్కామొక్కీలన్నీ ఆయనకు గుర్తుండేవుంటాయి.

నిరుద్యోగం రాష్ట్రంలో పెరుగుతున్న విషయం వాస్తవం. పారిశ్రామికంగా రాష్ట్రం ప్రగతికి నోచుకోలేదు. కారకులు ఎవరైనా ఆశించినన్ని ఉద్యోగాల సృష్టి రాష్ట్రంలో జరగలేదు.

అన్ని అంశాలకూ కేంద్రాన్ని బాధ్యులుగా ప్రకటించటం అంతిమంగా తనకే నష్టం. అందుకే చంద్రబాబు నిరుద్యోగభృతి వాగ్దానాన్ని చివరిసంవత్సరంలో నిలుపుకుంటున్నాడు. వాస్తవ వాగ్దానానికి భంగం అయినా హేతువాదంతో నిరుద్యోగులను గుర్తించి భృతి అందించనున్నాడు.

పేదలకు ఇళ్ళనిర్మాణం పరుగులు పెట్టించాల్సిన అవసరం వచ్చింది. రాజకీయాలకు అతీతంగా ఇళ్ళ కేటాయింపు,నాణ్యతతో కూడిన ఇళ్ళనిర్మాణం అవసరం.అందుకే పేదల ఇళ్ళకోసం భూములు కొనుగోలుచేసి అయినా ఇళ్ళనిర్మాణం కొనసాగించాలనే నిర్ణయంతో 500 కోట్లు కేటాయించారు.

ప్రభుత్వం వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు ఇచ్చే పెన్షన్‌లను పెంచుతున్నారు. మొత్తం మీద సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వెయ్యటం ఇప్పుడు కనిపిస్తున్న సంగతి. సామాజికవర్గాల సమీకరణలమీద పార్టీ దృష్టి పెట్టింది.

ఒకనాడు బి.సి. వర్గాలు తెలుగుదేశానికి సంపూర్ణ మద్దతుదారులు. ఎన్టీఆర్ హయాంలో అది బి.సి.ల పార్టీ. రాజకీయంగా వచ్చిన మార్పులలో ధనబలం ప్రభావం పెరిగి బి.సి.లు ప్రజాప్రతినిధులుగా నిలబడలేని పరిస్థితి వచ్చింది.

పార్టీలు కూడా గెలుపుగుర్రాలకే టికెట్లు అనే విధానం అనుసరించాయి.ఇప్పుడు తెలుగుదేశం తన ఓటుబ్యాంక్ పునాదిని పునరుద్ధరించాల్సివచ్చింది.

బి.సి.వర్గాలకు ప్రాధాన్యతనివ్వటం, కొత్త వర్గాలను బి.సి.లు, ఎస్.సి.,ఎస్.టి.లుగా గుర్తించి ఆ యా జాబితాల్లోకి వారిని చేర్చటం అనేది చేపట్టారు.

ఎన్నికల ప్రకటనలోపుగా తాము పెట్టుకున్న సామాజిక భద్రతాలక్ష్యాలు అందుకోగలమన్న నమ్మకంలో తెలుగుదేశం అధినేత వున్నారు.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, కియో మోటార్స్ నిర్మాణవేగం తన పనితీరు వేగానికి తగినట్టుగా నడిచాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వయంగా తనను తాను అభినందించుకున్న విషయం తెలిసిందే. పట్టిసీమ ఫలితాలు ఎన్నికల ప్రచారంలో బాగా కలిసివచ్చే అంశమే.

రాజధాని నిర్మాణం విషయంలోనే చంద్రబాబు ప్రజలకు సమాధానం చెప్పుకోవాల్సివుంటుంది. సచివాలయం,అసెంబ్లీ నిర్మాణాలు పూర్తయి రెండేళ్ళు దాటినా శాశ్వత రాజధాని భవనాల బ్లూప్రింట్ తయారీలో జాప్యం ఎందుకో వివరించాల్సివుంటుంది.

అమరావతి మాస్టర్‌ప్లాన్ పూర్తి అవదు. అమరావతి రాజధానిగా గజెట్‌లో నోటిఫికేషన్ ఇవ్వరు. ఇటువంటి చర్యలవలన కేంద్రం రాజధాని నిర్మాణానికి నిధులు ఇవ్వటంలేదన్న ఆరోపణలో పస పోతోంది. పారదర్శకపాలన, టెక్నాలజీ వినియోగం, ఫిర్యాదుల స్వీకరణ, వాటిమీద స్పందన అంశాలలో ఎ.పి. ముందంజలో వుంది.

నీటి వినియోగతీరులోనూ ముందున్నది. వ్యాపార సులభతరంలోనూ మంచి ర్యాంక్ సాధించింది. అభివృద్ధి సూచిక మెరుగ్గానేవుంది. సామాజిక భద్రత, మహిళా భద్రత అంశాలలో మరికొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన పరిస్థితి.

పార్టీ, పాలన, ఎమ్.ఎల్.ఎ.లపై గతంలో వున్న బిగువు నేడు లేదన్నది ఆంధ్రప్రదేశ్ సి.ఎమ్. చంద్రబాబునాయుడు మీద వస్తున్న విమర్శ.

తప్పుచేసినవారిని మంత్రి అయినా, ఎమ్.ఎల్.ఎ. ఐనా మందలించటం, పదవుల్లో నుంచి తప్పించటం చంద్రబాబు ట్రాక్ రికార్డు.

కాని ఇప్పుడు తమ తమ నియోజకవర్గాలలో నియంతలుగా వ్యవహరిస్తున్న ఎమ్.ఎల్.ఎ.లను నియంత్రించక, వారి వికృతాలకు బలైన అధికారులు, అనధికారులను రాజీ కుదుర్చుకోమని సూచిస్తున్నారు. ఇది పార్టీ బలహీనతను బహిరంగపరుస్తుంది.

ఎమ్.ఎల్.ఎ.లలో పలువురికి తిరిగి టికెట్లు ఇవ్వాల్సిన అవసరంలేని రికార్డు.


కాని వారిని కాదని మరొకరిని రంగంలో నిలిపే ధైర్యం పార్టీ అధ్యక్షుడు చెయ్యగలడా!

దిద్దుబాటు చెయ్యాలన్న ఆలోచన సరైనదే. దిద్దుబాటు చర్యలు ప్రారంభించిన సమయం కూడా సరైనదే. కాని సంపూర్ణ దిద్దుబాటు చర్యలు చేపడతారా అన్నది సందేహం.2019 ఎన్నికల్లో గెలుపుకు చంద్రబాబు కొత్త ఇమేజ్ నిర్మాణం అవసరం. ఆశ్రితపక్షపాతి అనే ముద్ర వదిలించుకోవాలి.

అసమర్థనేతలు, అధికారుల గుప్పిట్లో బందీగా వ్యవహరిస్తున్నాడన్న అభిప్రాయం చక్కదిద్దబడాలి. అలాకాక పైపై దిద్దుబాటు చర్యల వల్ల రాజకీయాలలో గెలుపు సాధ్యమవుతుందేమోకాని దీర్ఘకాలంలో పార్టీకి తన సొంత ఇమేజ్‌కి లబ్ధి చేకూరదు.

డా॥ దుగ్గరాజు శ్రీనివాసరావు


ఏంజిల్స్
(Since 1991) అడ్వాన్స్‌డ్ క్లినిక్ ప్రై.లి.
HAIR, SKIN & BODY CARE
Dr. G. RADHIKA REDDY, M.A. Ph.D.,
Doctor of Philosophy in Cosmetology (U.S.A.)
Angels®
(Since 1991) Advanced Clinic Pvt. Ltd.
HAIR, SKIN & BODY CARE
అవాంఛిత రోమాలకు స్వస్తి చెప్పండి...
LYRA - I - ND YAG LONG PULSED LASER ద్వారా పై పెదవి, చిన్, చీక్స్, చెస్ట్, స్టమక్ పై వచ్చే అవాంఛిత రోమాలతో పాటు శరీరంపై ఏ ప్రాంతంలో ఉన్న ఎక్సెస్ హెయిర్‌నైనా తొలగించుకోండి శాశ్వతంగా.
50% Special Offer On Package
వత్తైన హెయిర్‌కు స్టెమ్‌సెల్ థెరపీ..
Universal Technology అయిన ఏంజిల్స్ STEMCELL థెరపీ ద్వారా హెయిర్ ఫాలింగ్ కంట్రోల్ చేసి, BaldHead రాకుండా Prevent చేసుకోవడంతో పాటు, Hair పలుచబడిన వారికి, Semi BaldHead ఉన్నవారికి New Hair Growth తేవచ్చు. Hair Problems ఉన్న వారందరు STEMCELL థెరపీకి అర్హులే.
అధిక బరువుతో అనారోగ్యపు సమస్యలు...
Before
After
నవ నాగరిక ప్రపంచంలో ప్రతి ఒక్కరూ సన్నగా, స్లిమ్‌గా ఉండాలని కోరుకుంటారు. ఫుడ్ హాబిట్స్, ఫ్యామిలీ హిస్టరీ మొదలగు సమస్యలతో అధిక బరువు పెరుగుతూ నలుగురిలో కలవలేక ఆత్మన్యూనత భావం కలిగి ఉంటారు. ఇటువంటి వారికి ఏంజిల్స్ ఒక వరం. సెల్యులైట్ థెరపీ, బాడీషార్మర్, ప్రోటీన్ థెరపీస్‌తో సన్నగా, స్లిమ్‌గా అవ్వడం సాధ్యమే అని నిరూపిస్తోంది ఏంజిల్స్ సంస్థ.
ఒక గంటలోనే వత్తైన, తీరైన ఐబ్రోస్ శాశ్వతంగా మైక్రో పిగ్మెంటేషన్ థెరపీ ద్వారా
Before
After
హీరోలాంటి క్రాఫ్ 1 గంటలోనే....
బట్టతలతో బాధపడేవారు సిలికాన్ సిస్టమ్®తో యంగ్ లుక్ సొంతం చేసుకోండి. కేవలం ఒక గంటలోనే బట్టతలపై హెయిర్
హెల్ప్‌లైన్ :
92464 74849
040-46474849 /98481 13694
చెప్పండి GoodBye Uneven మరియు Dark Skinకు
Entire Body Complexion Improve చేసుకోండి Angels GSH Technology తో
పంజాగుట్ట : 9848113694, హైదరాబాద్ : 9959666699, విజయవాడ : 9848252499, విశాఖపట్నం : 9573544699, నెల్లూరు : 8886322119, భీమవరం : 8886644448, తిరుపతి : 8886622228, రాజమండ్రి : 8886611118, కరీంనగర్ : 7337363679, బెంగళూరు : 9845566799, చెన్నై : 9840046599, కోయంబత్తూర్ : 9244415899, తిరుచ్చి : 9677127799, మధురై : 9840352499
> పింపుల్స్ > మచ్చలు > హోల్స్ > పులిపిర్లు > పిగ్మెంటేషన్ > అక్కడక్కడ వచ్చిన తెల్ల మచ్చలకు మైక్రో పిగ్మెంటేషన్ ద్వారా ఇన్‌స్టెంట్ రిజల్ట్స్ > తీరైన వత్తైన ఐబ్రోస్ ఒక గంటలోనే > వెయిట్ రిడక్షన్ > ఫేస్ లిఫ్టింగ్ > కలర్ ఇంప్రూవ్ మెంట్
ALL DAYS WORKING 9 A.M to 7 P.M ALL SERVICES ARE UNDER SUPERVISION OF DOCTORS.
www.angelsclinic.in I www.angelscosmetic.co.in I e-mail : angels@angelsclinic.in
Say Good Bye to Scars / Holes
Meso Therapy ద్వారా నునుపైన Skin పొందండి.



Courtesy : CHILD

ఫాదర్ & డాటర్

అమ్మాయిల ప్రవర్తన సరిగ్గా లేనప్పుడు ఏం పెంపకమో అంటూ సమాజం ఈసడిస్తుంటుంది. అటువంటి మాట పడాల్సివస్తుందేమోనని తల్లులు చాలామంది భయపడుతుంటారు.

అమ్మాయికి ఒక వయసు వచ్చినప్పటినుండి తల్లి చేసే ప్రయత్నమంతా అమ్మాయి ప్రవర్తనను సక్రమమార్గంలో పెట్టటమే. అటువంటి ప్రయత్నం చెయ్యాల్సిన అవసరం ఏమిటి!

తల్లిగా తాను సక్రమంగా ప్రవర్తిస్తే పిల్లలుఆమెను చూసి అనుకరించి సక్రమమైన ప్రవర్తన ప్రదర్శించాలి కదా! తాను సక్రమంగా వుంటే పిల్లలు సరైన ప్రవర్తనతో వుంటారని ఆమెకు తెలియదా!

తెలిసికూడా తల్లి పిల్లల ప్రవర్తన, ముఖ్యంగా ఆడపిల్లల ప్రవర్తన విషయంలో ఎందుకంత శ్రద్ధ చూపుతుంది? అనే అంశంమీద పలురకాలుగా చర్చ జరిగింది. దాదాపుగా పాతికేళ్ళ క్రితమే ఈ అంశాలను అధ్యయనం చేసిన విక్టోరియా సెకుండా 'ఉమెన్ అండ్ దేర్ ఫాదర్స్' అనే పుస్తకం రాసింది.

అందులో అమ్మాయిలు ఎదిగిన తర్వాత మరో మగవాడిని తన జీవితంలోకి ఆహ్వానించే తీరు, భర్తతో ఏర్పరుచుకునే సంబంధం అనేవి తండ్రిద్వారా వస్తాయని తేల్చింది.

రొమాంటిక్ అంశంలో తల్లిపాత్ర పరిమితమని తండ్రి పాత్రే అధికమని ఆ రచయిత్రి విక్టోరియా సెకుండా తేల్చింది. ప్రతి కుటుంబ వ్యవహారం భిన్నమైనది. ఎవరి సంసారం వారికి ప్రత్యేకం.

అంతేకాదు పిల్లలతో వ్యవహరించేటువంటి తీరులో తండ్రులందరూ ఒకలా వుండరు.

అవసరం అనే ఆలోచన

పిల్లలు, తండ్రుల మధ్య వుండే సంబంధాన్నిబట్టి నాలుగురకాల తండ్రులుగా ఆమె విభజించింది.

అందులో కొందరు తండ్రులు పిల్లలకు భౌతికంగా దూరంగా వుంటారు. పాశ్చాత్య వాతావరణంలో విడాకులు అధికం. కాబట్టి తండ్రి ఎవరో తెలియని పరిస్థితి వుంటుంది. తనద్వారా కలిగిన సంతానమే అయినా వారిని మరోసారి కలవాలనిగాని, చూడాలనిగాని అనుకోని తండ్రులు ఒక రకం.

రెండవ రకం తండ్రులు భౌతికంగా ఇంట్లో కూతురుకు దగ్గరగావుంటారు.కాని మానసికంగా దూరంగా వుంటారు. అమ్మాయి పుట్టిందన్నభావంతో వారిని పట్టించుకోని తండ్రులు చాలామంది మన సమాజంలో కనిపిస్తారు.

ఆడపిల్లను తక్కువచేసి చూస్తారు. కొడుకులకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తారు వీరు.కూతురుతో మాట్లాడటానికి, వారితో సమయం గడపటానికి అస్సలు ఇష్టపడరు. ఈ రెండు రకాల తండ్రులవల్ల ఆడపిల్లలు అమ్మవైపు మొగ్గుతారు.

> "తండ్రి కలలు ప్రతిబింబించేది కూతురు కళ్ళలో."

అమ్మను అంటిపెట్టుకునివుంటారు. అమ్మను పరిశీలిస్తూ ఆమెను అనుకరించే యత్నం చేస్తారు. తండ్రి ప్రభావం పడనందున ఆ కూతుళ్ళ ప్రవర్తనలో ఇబ్బందులు తలెత్తుతాయి.

మగవారితో ఎలా మాట్లాడాలో వీరికి అర్థం కాదు. మగవారికి దగ్గరవటంలో చాలా ఇబ్బందులు పడతారు. రొమాన్స్ అంటే అయిష్టత ఏర్పడుతుంది.

పాతికేళ్ళక్రితం విక్టోరియా సెకుండా సూత్రీకరించిన అంశాలమీద మరోసారి పరిశోధనలుచేసి ధృవీకరించటం అవసరం అనే ఆలోచనతో మరికొందరు మానసిక శాస్త్రవేత్తలు ప్రాజెక్ట్‌లు చేపట్టారు.

అందులో భాగంగా టీనేజ్ దాటిన అమ్మాయిలు ప్రవర్తించే తీరు, ఒత్తిడికి గురైనప్పుడు వారి స్పందనకి, తండ్రితో వారికుండే అనుబంధానికి మధ్య సంబంధం మీద అధ్యయనం చేశారు.

ఒక అంశానికి శరీరం ఎలా స్పందిస్తుంది అనే దానినిబట్టి ఒత్తిడిని అంచనావేయుటం జరుగుతుంది. ఆ అంశం వాస్తవం అయినది కావచ్చు, ఊహాజనితమైనదైనా అయివుండవచ్చు. తండ్రితో సరైన సంబంధాలు లేని అమ్మాయిలకు నలుగురిలో కలవటంలో

ఇబ్బందులున్నాయి. వీరిలో ఉదయంవేళ చూసి నప్పుడు కార్టిసాల్ హార్మోన్ విషయంలోనూ రెండు బృందాల మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి.

నాన్నే ఆత్మస్థైర్యం

తండ్రితో సరైన సంబంధాలు, తండ్రి ప్రేమ పొందిన అమ్మాయిలు అంత సులభంగా ఒత్తిడికి గురికారు. దీర్ఘకాలం స్నేహ సంబంధాలను కలిగి వుంటారు. మిత్రులతో మనసు విప్పి చర్చించగలుగుతారు. విభేదాలు తలెత్తినా స్నేహితులు, బంధువులతో సర్దుకుపోతారు.

సామాజిక ఒత్తిడులు వారిని అంతగా ఇబ్బంది పెట్టవు.దీనికి భిన్నమైన ఫలితాలు రెండవ బృందంలో కనిపించాయి.

తండ్రితో మనసు కలవని కూతుళ్ళకు మరెవరితోనూ సంబంధాలు మెరుగ్గా వుండవు. స్నేహితులతో చిన్నపాటి తేడాలను భరించలేరు. దూకుడుగా వ్యవహరిస్తారు.అవతలివారిమీద దాడికి దిగుతారు.





ముఖకవళికలు సులభంగా మారతాయి. ఇటువంటివారితో దీర్ఘకాలం స్నేహానికి ఎవరూ ముందుకు రారు. ఆమెతో స్నేహం ప్రమాదకరం అన్న ముద్ర పడుతుంది. మొండిపిల్లఅనే మాట భరించకతప్పదు.

తండ్రితో అనుబంధం ఆత్మస్థైర్యం పెంచుతుంది. తండ్రితో అనుబంధం లేనివారిలో ఆత్మన్యూనత ఏర్పడుతుంది.

చదువులో మెరుగైన ప్రదర్శన,వ్యక్తిగత జీవితంలో ముందుకు వెళ్ళగలుగుతారు నాన్న ప్రేమ పొందిన అమ్మాయిలు. ఆ ప్రేమ పొందని అమ్మాయిలు జీవితాంతం సమస్యలలోనే గడపాల్సివస్తుంది.

ఎవరిని చూసినా అనుమానమే, వయసు వచ్చినా సరైన తోడును ఎంచుకోవటంలో సందేహం. ఒకవేళ వివాహం చేసుకున్నా మొగుడిని ప్రేమించలేరు. సంసారం అణకువగా చెయ్యలేరు. మానసికంగా దగ్గరవటంలో వారి సమస్య వారిది.

ఒక వయసుకు రాగానే తండ్రి అయినా కూతుళ్ళకు దూరంగా జరగాలని, కూతుళ్ళ క్షేమం, కొత్త జీవితంలోకి నడిపించేటువంటి బాధ్యత అమ్మలకు వదిలేయాలన్న ఆలోచన సరైనది కాదంటున్నారు మానసిక నిపుణులు.

టీనేజ్ దాటుతున్న కూతుళ్ళ మనసులో తలెత్తే మగసంబంధాలు, మగవాళ్ళ అంచనాలు, మగ స్నేహాల ఇబ్బందులు వగైరాలన్నింటినీ విశదీకరించి కూతురుని చక్కని సంసారబంధంలోకి నడిపించగలడు తండ్రి.భర్తతో వ్యవహరించాల్సిన తీరు,ప్రారంభంలో వచ్చేసమస్యలను ఊహించి 'మగకోణం'నుండి కూతురికి చెప్పగలిగిన సమర్థుడు తండ్రి.

సంసారపు సర్దుబాట్ల విషయంలో తండ్రి సూచనలే సక్రమమైనవన్నది అమ్మాయిలే అంగీకరిస్తున్న విషయం. తండ్రి ప్రభావం కూతురు సంసారజీవితం మీద, రొమాన్స్‌ని ఆనందంగా అనుభవించటంమీద వుంటుందన్న కొత్త విషయం, మానవ సంబంధాల పునాది తండ్రే నిర్మిస్తాడనే వాస్తవం తాజా పరిశోధనలు తెలియచెప్పాయి.

ఎన్.సుదర్శన్

మంచి అనుభవాలు

తమకన్నా ఆనందంగా సంసారం చేసుకుంటున్న అమ్మాయిలను చూస్తే కసి. ఏదోక విధంగా వారి జీవితాలలోనూ అశాంతిని సృష్టించాలన్న యత్నం చేస్తారు. కూతురు సంసార జీవితంమీద తండ్రి ప్రభావం వుంటుందంటే నమ్మేవారుకాదు గతంలో. అదంతా తల్లి నేర్పే విషయం అనే అభిప్రాయం సమాజంలో వుంది.

కాని సైన్స్ దానికన్నా భిన్నంగా కూతురు రొమాంటిక్ జీవితం, తండ్రితో ఆమెకున్న అనుబంధం మీద ఆధారపడివుంటుందని స్పష్టంచేస్తోంది.

తండ్రి ప్రేమను పొందిన అమ్మాయిలకు జీవితంలో ఎదురయ్యే ప్రతి అనుభవంనుంచి మంచిని గ్రహిస్తారు. వ్యతిరేక ఆలోచనలు వారి దరిచేరవు. వారి ప్రమేయం లేకుండా సమస్యలు ఏర్పడినా వాటిని ఏదో ఒక రకంగా సర్దుబాటు చేసుకుని జీవితాన్ని ముందుకు తీసుకువెళతారు.

పసితనంలో పిల్లలతో ఆత్మీయంగావుంటారు తల్లిదండ్రులు.ఎదిగే పిల్లలను ఉత్తమంగాతీర్చి దిద్దాలనుకుంటారు.అయితే వారిద్దరి మధ్య తమ ప్రభావమే అధికంగా వుండాలన్న ఆలోచన, పట్టుదల వస్తే సమస్యలు పెరుగుతాయి.

వారిద్దరి సమస్య పిల్లలమీద రుద్దుతారు. పిల్లలకు ఇద్దరి ప్రేమ కావాలి.

కూతుళ్ళకు తండ్రి ప్రేమ మరింత ఎక్కువగా కావాలి. తండ్రితో గడిపే సమయం మీద తల్లి ఆంక్షలు విధిస్తే కూతురు వ్యక్తిత్వవికాసాన్ని అడ్డుకోవటమే అవుతుంది. ◆



Courtesy : PARENT CIRCLE

పండిన కల

దేవాలయంలో ఇంకా అలజడి మొదలవ్వలేదు. పొగడపూల వాసన మాత్రం గుడినిండా అలుముకుంది. స్మితకు ఆ రోజునుంచే పరీక్షలు మొదలవుతున్నాయి. అందుకే భక్తి భావం పరీక్షల భయంతో పెల్లుబికింది.

ఉదయమే దేవాలయానికి వచ్చి దేవుడికి మన సారా మొక్కుకోవాలని వచ్చింది.

గంట కొట్టింది. పూజారి గర్భగుడిలోంచి తనను పరికించటం చూసింది. హమ్మయ్య పూజారి వరమిచ్చాడు అనుకుంది. ఇక దేవుడే తనను చూడాలి. అందుకే సుతారంగా చెంపలు వాయించుకుంది.

"దేవుడికి వినపడలేదేమో?!"

ఉలిక్కిపడింది. వెనకనుంచి ఎవరిదో మగ గొంతుక! తనను ఉద్దేశించి అన్నమాటలేనా? ఏమో స్తుడిలా ఉన్న అతడిని చూస్తుంటే మనసు తన నిమిత్తం లేకుండానే పరవశించిపోతున్నది! కానీ చిరుకోపం స్వభావరీత్యా ప్రదర్శించక తప్పలేదు.

అందుకే పక్కకు తిరిగి చూస్తూ చూపులను గుచ్చుకునేలా తీర్చిదిద్ది మరీ చూసింది.

అతగాడు చలించలేదు. పైగా చిరునవ్వు చెదరనివ్వకుండా 'స్వామీ! ప్రసాదం ఇవ్వరా?' అని ఎంతో భక్తిని ఒలకబోస్తూ అడిగాడు.

పూజారి "అయ్యో! ఇద్దరి జంట చూడముచ్చటగా ఉంది! ఇవ్వకుండా పంపిస్తానా?" అని రెండు కొబ్బరి చిప్పలు చెరొకటి ఇచ్చి "ఎప్పుడు వివాహం?" అని ఎంతో ఆప్యాయంగా అడిగాడు.

కొంటెగా అతడు తనని చూశాడు. పైకి బింకంగా ఉండక తప్పలేదు స్మితకు! అనవసరంగా రాద్ధాంతం

అతడిని అప్పుడు పరికించి చూసింది. తెల్లటి బట్టలు వేసుకున్నాడు. క్రాఫ్‌ని నిర్లక్ష్యంగా దువ్వుకున్నట్లుంది. గాలికి జుట్టు అదేపనిగా మొహంమీద పడుతున్నది. తెల్లటి శరీరకాంతిలో మాసీమాయని గడ్డం నల్లగా మెరుస్తున్నది. ఈ అందగాడు తన భర్త ఐతే ఎంతబాగుండు అని మనసు గారాలుపోతున్నది. ఇంతకీ అతను ఎవరు...

మరి! వెనుకకు తిరిగి చూసే ధైర్యం చేయలేకపోయింది. అప్పుడే ఆకతాయిలు తన వెంటబడ్డారా?

భయంతో ఈసారి మాత్రం చెంపలు కొంచెం గట్టిగానే వాయించుకుంది. "హరీ అంతగావద్దు! చెంపలు కందిపోతాయి" ఆ మాటలకు భయంతో పాటు సిగ్గు. సన్నపాటి కంపరం... అయినా వెనుక ఎవరు వున్నారు? చూడాలనే ఉత్సుకత.

పూజారి వచ్చిహారతి ఇచ్చాడు. కళ్ళకు అద్దుకుంది. శఠారి తలమీద పెడుతూ 'శీఘ్రమే కళ్యాణ ప్రాప్తిరస్తు' అని పూజారి దీవించాడు.

స్మితకు ఒళ్ళు పులకరించింది ఆ దీవెనతో. తన పక్కనే ఎవరో ఉన్నట్లు అనిపించింది. ఓరకంటతో చూసీచూడనట్లు చూసింది! ఒళ్ళు ఝల్లుమంది.

తన పక్కనే ఎవరో మందస్మిత వదనంతో కొంటెగా చూస్తూనే భక్తిప్రపత్తులతో స్వామికి దండం పెడుతున్నాడు. అప్పుడు అర్థమయింది. పూజారి దీవెనలోని అంతరార్థం. ఇద్దరినీ ప్రేమికులుగా భావించి ధారాళంగా దీవించిన పూజారిమీద కించిత్ కోపం వచ్చిందికానీ ఇంకా తన పక్కనే ఎంతో పరిచయ చేయాల్సిన అవసరం లేదనిపించింది. పూజారికి పళ్ళెంలో అయిదువందల నోటువేసి మరొకసారి దండంపెట్టాడు పూజారికి, స్వామికి జాయింట్‌గా.

ఆ కొత్త నోటు పూజారికి టానిక్‌లా పని చేసినట్లుంది! ద్విగుణీకృత ఉత్సాహంతో "వివాహం కాగానే స్వామిని దర్శించుకోండి! నూతన వధూవరులకు స్వామి దర్శనం భావిజీవితంలో బాగా కలిసి వస్తుంది!" అంటూ మళ్ళీ దీవించాడు!


స్మితకు ఏం చేయాలో తోచలేదు. అతడిని అప్పుడు పరికించి చూసింది. తెల్లటి బట్టలు వేసుకున్నాడు. క్రాఫ్‌ను నిర్లక్ష్యంగా దువ్వుకున్నట్లుంది. గాలికి జుట్టు అదేపనిగా మొహంమీద పడుతున్నది. తెల్లటి శరీర కాంతిలో మాసీమాయని గడ్డం నల్లగా మెరుస్తున్నది. ఈ అందగాడు తన భర్త అయితే బాగుండు అని మనసు గారాలు పోతున్నది.

"అరేయ్ శేఖర్! ఎంతసేపురా నీ దండం? అవతల ఆఫీస్ టైమ్ అవుతున్నది" కొంచెం దూరంగా వున్న ఎవరో స్నేహితుడు అరుస్తున్నట్లుగా పిలుస్తున్నాడు.

శేఖర్ అనబడే అతడు స్మితను సూటిగా చూస్తూ



రావులపాటి సీతారాంరావు



మళ్ళీకలుద్దాం అనే భావనను కలగజేస్తూ చిరునవ్వుతో టాటా చెప్పినంత పనిచేసి వెళ్ళిపోయాడు.

స్మితకు అంతా కలలా అనిపించింది. తన పెళ్ళి నిజంగానే క్షణాల్లో జరిగినట్లుగా బలమైన భావన కలిగింది. 'పాడు మనసు పారేసుకున్నాను' అని లోలోపల అనుకోకుండా ఉండలేకపోయింది!

తన పెండ్లి బ్రహ్మాండంగా జరిగింది. శేఖర్, తనూ ఊటీకి హనీమూన్‌కు వెళ్ళారు.

తనను దగ్గరకు తీసుకుంటూ పూజారి దీవెనలు ఇలా కలిసివచ్చాయి కదూ? అన్నాడు.

"పూజారి అనుకుంటే అవుతుందా? స్వామి దీవించాడు. మీరు నాకు దక్కారు" అతనిలో ఒదిగిపోతూ అంది. "అదేం కాదు! దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వకపోతే అంతే సంగతులు!" ఇంకా హృదయానికి హత్తుకుంటూ అన్నాడు.

"పూజారిని మేనేజ్‌చేసి అలా డ్రామా ఆడినట్లుంది! నేను వరం ఇవ్వకపోతే మీ నాటకం అంతే సంగతులు అయ్యేది" అదేం లేదు, ఆ క్షణంలో దేవాలయంలో నిన్నుచూడగానే నా దానివి అనుకున్నాను.నాది అనుకున్నది ఏదైనా నేను ఆక్రమించక తప్పదు"

తనలోనికి ప్రవేశిస్తూ అంటున్నాడు. మత్తులో తను కరిగిపోతున్నది!


"ఇంకా ఎంతసేపే ఈ పగటి నిద్ర! పెళ్ళివారు నిన్ను చూడటానికి వచ్చేటైమ్ అయింది. లేలే! తయారుకా!" తల్లి స్మితను లేపుతూ గట్టిగానే అంది.

స్మిత ఉలిక్కిపడి లేచింది! తన పెళ్ళి హనీమూన్! శేఖర్‌తో ఊటీలో మధురమైన ప్రేమాయణం! అంతా కలేనా?! అంతా భ్రాంతియేనా?

మధ్యాహ్నం అన్నం తింటున్నప్పుడు తల్లి చెప్పింది పెళ్ళిచూపులని! ఎవరో చూడటానికి సాయంత్రం వేళ వస్తారని! పెళ్ళిచూపులు అనగానే దేవాలయంలోని ఆనాటి సంఘటన అప్రయత్నంగా జ్ఞాపకం వచ్చింది. మంచంమీద వాలగానే ఆ మధురోహ స్మితను ఆవరించుకుంది! అంతే! శేఖర్‌తో పెళ్ళి, హనీమూన్, కాపురం అన్నీ జరిగిపోయాయి!

స్మిత ఒళ్ళు విరుచుకుని కలలో ఎంతపని జరిగింది? అనుకుంటూ తనలో తనే సిగ్గుపడుతూ కన్నె మనసును కాసేపుకట్టేసి పెళ్ళిచూపులకు తయారైంది! తండ్రీ, తల్లీ, అతనూ వెంట ఓ స్నేహితుడూ పెళ్ళి చూపులకు వచ్చారు.

కాఫీ ఇస్తూ అతన్నిచూసింది! అతనే శేఖర్! యధావిధిగా కొంటెగాచూస్తూ 'మీపేరు?'అని



అడిగాడు. నిజమే స్నేహితుడు పిలవటంవల్ల శేఖరని అతని పేరు తెలిసింది.తన పేరు 'స్మిత' అని అతనికి తెలియదుగా. స్మిత అని మెల్లగా చెప్పింది. పేరు తెలియకుండానే అన్ని పనులు చేశావా మహానుభావా? కలను జ్ఞప్తికి తెచ్చుకుంటూ చిలిపిగా మనసులో అనుకోకుండా ఉండలేకపోయింది.

"ఈ రోజుల్లో పెళ్ళిచూపులు ఒక ఫార్మాలిటీ! ఇద్దరూ మాట్లాడుకోవటానికి ఒక విధంగా వేదికలా తయారైంది. కావాలంటే మీరు మాట్లాడుకోవచ్చు" శేఖర్ తండ్రి చెప్పాడు.

"ఆల్ రెడీ మాట్లాడుకున్నాం" శేఖర్ అనగానే అందరూ ఆశ్చర్యపోయారు స్మితతో సహా! "చూపులంటే మాట్లాడుకోవటం లాంటిదేగా! శేఖర్ తెలివిగా అన్న దానిని ఆ విధంగా కవర్ చేశాడు. శేఖర్‌తో తనివితీరా మాట్లాడుకోవాలని స్మిత అనుకుంది! కానీ శేఖర్ పడనివ్వకుండా చేసినందుకు కోపం గూడా వచ్చింది. 'పెళ్ళికానీ నీపని చెప్తా!' అనుకుంది.

వెళ్తూవెళ్తూ శేఖర్ ఒక చూపు చూశాడు. అంతేకోటి మాటలతోసమానంగా స్మిత ఆ చూపును భావించింది!



పెళ్ళిచూపులైన మరునాడు కలలపల్లకీలో ఊరేగి, ఊరేగి, తీరిగ్గా లేచింది. పెళ్ళిచూపులకు ముందు వచ్చిన కల తనకు పెళ్ళితోపాటు జరగాల్సినవన్నీ జరిగినట్లుగానే చిత్రమైన, మధురమైన అనుభూతులను కలిగించటంవల్లనో, మరెందుకనో పెళ్ళయిన పిల్లగానే నిద్ర లేచేటప్పుడు అనుకుంది.

బయట తండ్రి, తల్లితో చెప్తున్న మాటలతో ఒక్కసారి ఉలిక్కిపడింది.

మనింటికి పెళ్ళిచూపులకు వచ్చినవాళ్ళ కారుకు ఇక్కడి నుండి పోతున్నప్పుడు యాక్సిడెంట్ అయిందట. ఒకరు పోయారనే అంటున్నారు. ఎవరో ఏమిటో! మనమొకటి తలిస్తే దేవుడు మరొకటి తలుస్తాడు! పిల్లవాడు బాగున్నాడు! సంబంధం లక్షణంగా ఉంది అనుకుంటున్నప్పుడే ఈ దుర్వార్త! ఇక మనం వాళ్ళను ఏమి అడగగలం?"

స్మితకు కంపరం వచ్చినట్లు అయింది. పెళ్ళితో పాటే తనకు వైధవ్యం ప్రాప్తించిందా? దేవుడూ,పూజారీ అందరూ దీవించినా తన జీవితం ఒక కలగా, కలలో జరిగిన పెళ్ళిపెటాకులుగా మారబోతున్నదా?

తను నిజంగానే నిద్ర లేచిందా? తండ్రి మాటలు, కంటున్న తన పీడకలలో వినపడుతున్నాయా! స్మిత అచేతనగా మారిపోయి నిద్రలోకి జారుకుంది.

"స్మితా! లే తల్లీ! శేఖర్‌గారు మాట్లాడుతారట!" తల్లి స్మితను లేపి కార్డ్‌లెస్ ఫోన్ అందించింది! వణుకుతూ అందుకుంది!

"స్మితా! యాక్సిడెంట్ జరిగింది కానీ కంగారు పడకు! అంతా సేఫ్! కాబోయే పెళ్ళికూతురివల్లే కారు భయంకరంగా డ్యామేజీ అయినా అందరం సేఫ్‌గా బయటపడ్డామని మావాళ్ళంతా మురిసిపోతున్నారు. మనల్ని దేవుడు ఎప్పుడో దీవించిన సంగతి వాళ్ళకు తెలియదుగా! మైడియర్! మనం ఎప్పుడు పెళ్ళిచేసుకుందాం?"

"శేఖర్! తొందరగా నన్ను తీసుకెళ్ళండి!" ఏడుపును ఆపుకుంటూ సంభ్రమాశ్చర్యాలతో స్మిత అన్నది! ఎప్పుడో పెళ్ళయిపోయిందన్న భావన నుంచి స్మిత బైటపడలేక సతమతమవుతోంది!

అక్షరాలా పన్నెండు కోట్లు

మూడు పదులు దాటేసిన బాలీవుడ్ మగువలు ఒక్కొక్కరు నెమ్మదిగా పెళ్ళిబాట పడుతున్నారు. దీపిక పెళ్ళికి సిద్ధంగా ఉంది.

ప్రియాంకచోప్రా కూడా ప్రేమలోపడిందన్న కబుర్లు ఈ మధ్య బాగా విన పడుతున్నాయి.

ఈ విషయాన్ని పక్కన వుంచితే బాలీవుడ్‌నుంచి హాలీవుడ్ రేంజ్‌కు ఎదిగిన ప్రియాంక పారితోషికం విషయంలో అస్సలు రాజీపడడంలేదట. సల్మాన్‌ఖాన్ 'భరత్' సినిమాకోసం ఆమె ఏకంగా పన్నెండు కోట్ల రూపాయల పారితోషికాన్ని తీసుకున్నదట.


వాస్తవానికి ఆమె డిమాండ్ పద్నాలుగు కోట్లు కాగా, నిర్మాతల కోరికమేరకు ఓ రెండు కోట్లు తగ్గించింది. ఇంత పారితోషికం తీసుకునే ప్రియాంక మెయిన్‌టెనెన్స్ ఏ రేంజ్‌లో ఉంటుందో చెప్పుకోవడానికి ఓ చిన్న ఉదాహరణ ఏమిటంటే ఆమె ఈమధ్య వెళ్ళిన పెళ్ళివేడుకలో నాలుగున్నర లక్షల రూపాయల పైచిలుకు హ్యాండ్ బ్యాగ్ తగిలించుకున్నది!

తండ్రి, కొడుక్కి తొలి హీరో. కూతురుకు తొలి హీరో, తొలి ప్రేమికుడు కూడా.



అండాశయాల్లో వచ్చే క్యాన్సర్ లక్షణాలు

గర్భాశయంకు ఇరుప్రక్కలా బాదం పప్పు సైజులో ఉండే అండాశయాలు అండాలను ఉత్పత్తి చేయటంతో పాటు స్త్రీ హార్మోన్స్ అయిన ఈస్ట్రోజన్, ప్రొజెస్టిరాన్ విడుదల చేస్తూంటాయి. స్త్రీలలో నెలసరికి ఈ హార్మోన్స్ కారణం. ఈ హార్మోన్స్ సరిగ్గా విడుదల అయినంత కాలం అనేక గైనిక్ సమస్యలకు దూరంగా ఉడటంతో పాటు సంతానలేమి సమస్య కూడా బాధించదు. అండాశయాలలో కణాలు అపరిమితంగా పెరిగి ప్రక్కనున్న టిష్యూలకు ఇతర భాగాలకు వ్యాపించడాన్ని ఒవేరియన్ క్యాన్సర్ అంటారు. ఈ అపరిమితంగా పెరిగే కణాలను బట్టి ఈ క్యాన్సర్ ను మూడు రకాలుగా విభజించారు.



1. ఎపిథీలియల్ ఒవేరియన్ క్యాన్సర్ :
వయస్సుపైబడిన స్త్రీలలో దాదాపు 90% వరకు ఈ క్యాన్సర్ వస్తుంది.

2. జెర్మ్ సెల్ ఒవేరియన్ క్యాన్సర్ :
వయస్సులో ఉండే అమ్మాయిలలో వచ్చే ఒవేరియన్ క్యాన్సర్ ఇది. ఈ క్యాన్సర్ కణాలు అండాలనుండి పుడతాయి.


3. స్ట్రోమల్ ఒవేరియన్ క్యాన్సర్ :
ఈ క్యాన్సర్ కణాలు అండాలలో హార్మోన్స్ ఉత్పత్తి అయ్యే దగ్గర నుండి తయారు అవుతాయి. స్త్రీలలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్స్ చాలా ఎక్కువగా, దీర్ఘకాలికంగా ఉంటే ఈ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువ. స్త్రీలలో వచ్చే క్యాన్సర్లలో ఈ క్యాన్సర్‌ది మూడవ స్థానం. గర్భాశయ ముఖద్వారం, రొమ్ము క్యాన్సర్స్ తర్వాత ఈ క్యాన్సర్స్ ఎక్కువ.

ముందు పేర్కొన్న మూడు రకాలే కాకుండా వాటిలో ఇంకా ఎన్నో సబ్‌టైప్స్ ఉంటాయి. స్త్రీలలో 50 సంవత్సరాలు పైబడ్డాక ఎక్కువగా కన్పించే ఈ క్యాన్సర్‌ను ఒక సైలెంట్ కిల్లర్‌గా పేర్కొంటూ ఉంటారు. ఎందుకంటే పొత్తికడుపులో చాలా లోపలికి ఉండే అండాశయాలక్యాన్సర్‌కు సంబంధించిన లక్షణాలు కూడా చాలా ఆలస్యంగా బయటపడుతూ ఉంటాయి.

- పిల్లలు కలుగని స్త్రీలలో
- బ్రెస్ట్, కొలన్ క్యాన్సర్ వచ్చిన వారిలో
- సంతానం కొరకు మందులు చాలా ఎక్కువగా వాడిన వారిలో
- హార్మోన్ రిప్లేస్‌మెంట్ థెరఫీని దీర్ఘకాలికంగా తీసుకున్న వారిలో
- కొవ్వు పదార్థాలు, మాంసాహారం ఎక్కువగా తీసుకున్నవారిలో
- ఫ్యామిలీ హిస్టరీ కలిగిన 50 ఏళ్ళ పైబడిన స్త్రీలలో ఈ క్యాన్సర్ వచ్చే రిస్క్ కొంత వరకు ఎక్కువ.

ఒవేరియన్ క్యాన్సర్ లక్షణాలు :

ఈ క్యాన్సర్ లక్షణాలు అంత త్వరగా బయటపడవు. అంతేకాకుండా అజీర్తి, యూరినరి ఇన్‌ఫెక్షన్స్ వంటి లక్షణాలులాగా అన్పించవచ్చు. మొదట్లో లక్షణాలు అంత తీవ్రంగా లేకపోవటం వలన తొలిదశలో ఈ క్యాన్సర్‌ను గుర్తించటం కష్టం కావచ్చు.



- పొత్తి కడుపు ఉబ్బినట్లు, నొప్పిగా ఉండటం
- అజీర్తి, వికారం, తేన్పులు లాంటి జీర్ణ సంబంధ సమస్యలు
- యోని స్రావాలు అసాధారణంగా ఉండటం
- మూత్రం ఎక్కువగా లేదా తొందరగా రావటం
- అలసట, జ్వరం
- ఎక్కువగా లేదా ఇంతకు ముందులా తినలేకపోవటం) కొంచెం తినగానే పొట్టనిండినట్లు ఉండటం
- ఊపిరి కష్టంగా ఉండటం
- కలయిక కష్టంగా ఉండటం
- వెన్నునొప్పి లేదా నడుమునొప్పిగా అన్పించటం
- ఆకస్మాత్తుగా బరువు పెరగటం లేక తగ్గటం.

ఈ లక్షణాలలో కొన్ని ఈ క్యాన్సర్ లక్షణాలుగా బయటపడవచ్చు.

గైనకాలజిస్టు దగ్గరకు గైనిక్ చెకప్స్‌కు వెళ్లినప్పుడు ఈ క్యాన్సర్ అంత త్వరగా బయటపడకపోవచ్చు. అందుకే అనుమానం ఉంటే అల్ట్రా సౌండ్ పరీక్షతో పాటు బ్లడ్ టెస్ట్‌లు, CA 125, పాప్ టెస్ట్, మొదలైన వాటితో పాటు CT, MRI వంటివి కూడా చేస్తారు. బ్రెస్ట్ క్యాన్సర్‌కు కారణమయ్యే BRCAI జీన్ మ్యుటేషన్‌లో



Dr. Ch. Mohana Vamsy
Chief Surgical Oncologist
Omega Hospitals, Hyderabad.
Ph : 98480 11421
Kurnool : 08518 273001
Guntur : 0863 2223300

తేదాలున్నప్పుడు ఈ క్యాన్సర్ పరీక్షలు 25 ఏళ్ల నుండి చేయించటం మంచిది. మెనోపాజ్ దశకు ముందు నుండి ఈస్ట్రోజన్ హార్మోన్ ను మాత్రమే 5 నుండి 10 ఏళ్ల కంటే ఎక్కువగా తీసుకుంటే ఈ క్యాన్సర్ వచ్చే రిస్క్ పెరగవచ్చు. ప్రొజెస్టిరాన్ హార్మోన్ కాంబినేషన్‌లో ఈస్ట్రోజన్ తీసుకుంటే ఆ ముప్పు కొంతవరకు తగ్గవచ్చు. అన్ని క్యాన్సర్స్‌లో లాగే ఈ క్యాన్సర్‌లో నాలుగు స్టేజ్ లుంటాయి.

స్టేజ్ : 1 ఒకటి లేదా రెండు అండాశయాలకు మాత్రమే పరిమితం

స్టేజ్ : 2 గర్భాశయానికి వ్యాప్తి చెందటం

స్టేజ్ : 3 అండాశయాలు, గర్భాశయంతోపాటు లింఫ్ నాళాలు, పొత్తికడుపు లైనింగ్‌కు వ్యాప్తి చెందటం

స్టేజ్ : 4 పై వాటితో పాటు శరీరంలో ఇతర అవయవాలకు సోకటం

స్టేజ్‌లపై ఆధారపడి సర్జరీతో పాటు ఇతర థెరపిలు ట్రీట్‌మెంట్స్ ఎంతకాలం ఇవ్వాలో నిర్ధారిస్తారు.

నోటి ద్వారా, I.V. ద్వారా లేక నేరుగా పొట్టలోకే ఇచ్చే కీమోతో పాటు టార్గెటెడ్ థెరపీలు కూడా ఉంటాయి. పెళ్లికాని అమ్మాయిలు ఈ క్యాన్సర్‌కు ఇచ్చే కీమో, రేడియోథెరపిలతో మెనోపాజ్ లాంటి లక్షణాలకు గురవ్వొచ్చు. అందుకే వీరి అండాలను ట్రీట్‌మెంట్స్ ముందే తీసి భవిష్యత్తులో సంతాన భాగ్యం పొందటానికి భద్రపరిచే సౌకర్యాలు ఉన్నాయి.

ఈ రోజుల్లో వాడే బర్త్‌కంట్రోల్ పిల్స్ వలన ట్యూబల్ లిగేషన్, హిస్టరెక్టమి అయిన స్త్రీలలో ఒవేరియన్ క్యాన్సర్ వచ్చే అవకాశం తక్కువ కావచ్చు. (సశేషం)

కూతురికి కొండంత


Courtesy : JFW

పాశ్చాత్య సంస్కృతిలో కుటుంబవ్యవస్థకు విలువ తగ్గిపోయింది. వివాహ వ్యవస్థమీద విశ్వాసం పోయింది. ఫలితంగా పాశ్చాత్య సమాజంలో ఒక చిత్రమైన పరిస్థితి నెలకొన్నది.

అందులో వివాహం చేసుకోకుండానే తల్లులు అయినవారు, తండ్రి ఎవరో తెలియకుండా పిల్లల్ని పెంచుతున్న ఒంటరి తల్లులు పెరుగుతున్నారు.

'సింగిల్ పేరెంట్' అనే పదం పాశ్చాత్య దేశాలలో విరివిగా వినిపిస్తున్నది. పిల్లలను కనటానికే పురుషుడి అవసరం తప్పించి పిల్లలను సాకటానికి తండ్రి అక్కరలేదన్నది వారి అభిప్రాయం.

ఫలితంగా తాను ఒక్కదానినే పిల్లల ఆలనా పాలనా చూసుకుంటున్నానని గర్వంగా ప్రకటించుకునే తల్లులు పెరుగుతున్నారు. అలా తల్లుల సంరక్షణలో మాత్రమే పెరిగిన పిల్లలు టీనేజ్‌ని దాటి సమాజంలోకి అడుగుపెడుతున్నవేళ 'సింగిల్ పేరెంట్' అనే ఆలోచన సరైనదా! అటువంటి స్వాతంత్ర్యం మహిళలకు ఇచ్చి సమాజం తప్పు చేసిందా! అనే ప్రశ్నలు పాశ్చాత్య సామాజిక శాస్త్రవేత్తలు వేస్తున్నారు.

సింగిల్ పేరెంట్

పిల్లల పెంపకంలో తండ్రి పాత్రలేకుండా పెరిగిన పిల్లలమీద, వారి మానసిక ఎదుగుదలమీద పరిశోధనలు మొదలుపెట్టారు. తాజాగా వస్తున్న పరిశోధనా పత్రాల ప్రకారం 'సింగిల్ పేరెంట్' అనేది ఆ పద్ధతిని ఎంచుకున్న మహిళ 'అహం'కి తృప్తి లభిస్తుందేమో కాని దానివలన పిల్లలకు మానసికంగా ఇబ్బందులు వస్తాయనే తేలింది.

సాంప్రదాయ సమాజాలలో విధవా వివాహానికి అనుమతి లేదు. అటువంటిచోట ఒంటరితల్లిగా పిల్లలను పెంచటం తప్పదు. కాని పాశ్చాత్య సమాజంలో ఏరికోరి తండ్రికి దూరంచేసి పిల్లలను పెంచుతున్నారు. తండ్రి నీడ పడనీయకుండా వారిని పెంచి పెద్దవారిని చేయటం ఒంటరి తల్లులు తమ ఘనతగా చెప్పుకుంటున్నప్పటికీ వాస్తవంలో తండ్రి ప్రభావం లేకుండా పిల్లలు ఎదగటం అంత మంచిదికాదన్నది పరిశోధనలమాట.

ముఖ్యంగా ఆడపిల్లల ఎదుగుదలలో తండ్రి పాత్ర కీలకం అని 'జర్నల్ ఆఫ్ ఫ్యామిలీ సైకాలజీ' పత్రికలోని వ్యాసాలు నిరూపిస్తున్నాయి.

తండ్రి వున్న ఇంటి వాతావరణంలో పెరగటం అమ్మాయిలకు లబ్ధి చేకూరుస్తుంది. ఆడపిల్లలు భావోద్వేగాల విషయంలో సరైన ఎదుగుదల తండ్రి నుండే పొందుతారన్నది వారి అభిప్రాయం.

సమాజంలో తండ్రిపాత్ర క్రమంగా మారుతూ వస్తున్నది. ఇది పాశ్చాత్య సమాజంలోనే కాదు సంప్రదాయ భారతీయ సమాజంలోనూ కనిపిస్తున్నది. ఇదివరలో తండ్రులు పిల్లల పెంపకంలో పాత్ర పోషించేవారు కాదు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ వున్న కాలంలో పిల్లల ఆలనాపాలనా చూసేందుకు ఇంటిలో చాలామంది ఆడవారుండేవారు.

పిల్లలను తండ్రులను చూసుకోమని చెప్పటం తల్లులు అవమానంగా భావించేవారు.

పిల్లల పనులు చెయ్యటం తండ్రులు చిన్నతనంగా భావించేవారు. తండ్రి తన వృత్తిలో పూర్తిగా నిమగ్నమై వుండేవాడు. కుటుంబ పోషణకోసం కష్టపడటమే తండ్రి బాధ్యతగా భావించేవారు.

పరిశోధకుల మాట

పిల్లల ఎదుగుదల చూడని తండ్రులుండేవారు. పిల్లల చదువులగురించి ఏమాత్రం అవగాహన తండ్రులకు వుండేది కాదు. మీ పిల్లలు ఏం చదువుతున్నారన్నప్పుడు ఎవరు ఏ క్లాసులో వున్నారో చెప్పటానికి తడబడేవారు తండ్రులు.

> కూతురు పుట్టిన తర్వాత తండ్రి లోకాన్ని చూసే తీరు పూర్తిగా మారిపోతుంది.

అంతగా పిల్లలకు దూరంగా తండ్రి జీవితం గడిచేది. ఆ రోజుల్లో తండ్రి అంటే భయం, భక్తి అధికం. తండ్రిని ఆరాధించేవారేమో కాని మనసు విప్పి మాటలు పంచుకునే అవకాశం తక్కువగా వుండేది. మారిన కాలంతో కుటుంబవ్యవస్థలో మార్పువచ్చింది. తండ్రుల పాత్ర మారింది.

ఉమ్మడి కుటుంబాలు పోయి చిన్న కుటుంబాలు వచ్చాయి. పిల్లల పెంపకంలో తండ్రి పాత్ర పెరిగింది. గత రెండు, మూడు దశాబ్దాలలో అమ్మాయిలు ఉద్యోగాలు చెయ్యటం పెరిగి, పిల్లల పెంపకంలో తండ్రుల పాత్ర తప్పనిసరి అయింది.

కాని తండ్రులు తప్పనిసరి పరిస్థితులలో పిల్లల పెంపకం చేపట్టాల్సివస్తుందనుకోవటంలేదు. తమ పిల్లలను పెంచటంలో ఆనందం, తృప్తి పొందుతున్నారు. పిల్లల ఎదుగుదల చూడటంలో ఇంత ఆనందం వుంటుందా! అని వారు ఆశ్చర్యపోతున్నారు. ఇలా తండ్రుల పాత్ర పెరిగిన తర్వాత పిల్లలమీద వారి ప్రభావం పడకుండా ఎలా వుంటుంది!

ముఖ్యంగా కూతుర్లమీద తండ్రి ప్రభావం అధికం అంటున్నారు పరిశోధకులు. తండ్రివల్ల వచ్చే లబ్ధిలో ఆర్థికపరమైనవే కాదు, మానసిక, భావోద్వేగ అంశాలూ వుంటాయి. అనాదిగా కుటుంబపోషణ పురుషుడి బాధ్యత. తండ్రిగా కుటుంబానికి రక్షకుడు.

తండ్రే అండ!

కుటుంబసభ్యులకు అవసరమైన భరోసా అందించేవాడు, ఆర్థికంగా ఆదుకునేవాడు. తండ్రిగా నిర్వర్తించే ఆ బాధ్యతలద్వారా పిల్లలను ప్రభావితం చేస్తాడు. పలు కుటుంబాలమీద జరిపిన అధ్యయనం ద్వారా తల్లి కన్నా తండ్రి ప్రభావమే పిల్లలమీద వుంటుందని తేలింది.

కుటుంబం, పిల్లల సంరక్షణ తన బాధ్యతగా తీసుకునే తండ్రులు పిల్లలకు సంపూర్ణ పోషక పదార్థాలను అందించే యత్నం చేస్తాడు. ఎదిగే సమయంలో పిల్లలలో పోషకపదార్థాల అవసరం

అబ్బాయిలకన్నా అమ్మాయిలలో అధికం.

తండ్రి అందించే ఆహారంవల్ల అమ్మాయిల ఆరోగ్యం మెరుగ్గా వుండటమేకాక వారి రూపురేఖలు చక్కగా దిద్దుకుంటాయి. ఆడపిల్లలతో తండ్రి గడిపే సమయం పెరిగినకొద్దీ వారిమీద తండ్రి ప్రభావం పెరుగుతుంది. ఆడపిల్లలు తొలిగా ప్రేమించేది తండ్రినే. ఆ ప్రేమబంధం వారిద్దరి మధ్య తెలియని ఆత్మీయతను తెస్తుంది.

తండ్రితో ప్రేమబంధం బలంగా వున్న అమ్మాయిలలో భావోద్వేగాల ప్రదర్శన అదుపులో వుంటుంది. అతికోపం వారిలో కనిపించదు.కష్టాలను, నష్టాలను తట్టుకోవటానికి అవసరమైన మానసిక దృఢత్వం తండ్రిద్వారా అమ్మాయిలకు అందుతుంది.

ఒత్తిడులు సహజమని అర్థంచేసుకోవటమే కాక, వాటిని ఎలా ఎదుర్కోవాలి!అనే విషయం కూడాతండ్రి నుండే నేర్చుకుంటారు. తండ్రి అండ లేకుండా ఒంటరితల్లి పెంపకంలో పెరిగిన అమ్మాయిలమీద జరిపిన అధ్యయనంలో. అటువంటి ఆడపిల్లలలో అభద్రతాభావం అధికమని అర్థమైంది.

> **మాటలలో అంగీకారం లేకపోయినా మనసుల్లో ఒక్కటిగా వ్యవహరిస్తారు తండ్రి, కూతుళ్ళు.**

తమకు అండగా తండ్రి వున్నాడన్న భావంవారిలో ఎక్కడలేని శక్తిని తెస్తుంది. తండ్రి అండన పెరగని పిల్లలలో ఆదుర్దా అధికంగా వుంటుంది.సులభంగా కుంగుబాటుకు గురవుతారు.

ఒత్తిడిని తట్టుకోలేరు. తల్లి ఆర్థికపుష్టి కలిగినదే అయివుండవచ్చు. ఆర్థికంగా ఏమాత్రం ఇబ్బంది తెలియకుండానే పెంచవచ్చు. కాని ఆడపిల్లలలో ఎక్కడో ఏదో భయం ఉంటుంటుంది.

సంపూర్ణ వ్యక్తిత్వం

సంపూర్ణ వ్యక్తిత్వం వారిలో రూపుదిద్దుకునేది తండ్రిపాత్ర, వారి ఎదుగుదలలో వున్నప్పుడే.

మనసు విప్పి పిల్లలు తల్లితో మాట్లాడతారనేది గతతరంవారు సృష్టించిన మిథ్య అంటున్నాయి తాజా పరిశోధనలు.

అబ్బాయిలకు సంబంధించి ఇంకా అమ్మతో అనుబంధం అధికమేమో గాని అమ్మాయిలకు సంబంధించినంతవరకు వారు తమ కష్టాన్ని తెలియచెప్పుకునేది తండ్రితోనే. అలా చెప్పుకోగలిగిన అవకాశం తండ్రి ఇస్తాడు. సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే తప్పుపట్టటం, విమర్శించటం తల్లి చేస్తుంది. కాని సమస్యను అర్థంచేసుకుని,తప్పు ఎవరిదన్నది తర్వాత తేల్చుకుందామని ముందుగా అమ్మాయిలకు అండగా నిలబడేది తండ్రులే.



ఆడపిల్లలలో మెరుగైన ఆత్మస్థైర్యం అందించేది తండ్రి. స్నేహాలు, ఇతరులతో వ్యక్తిగత సంబంధాలు పెంపొందించుకునే తీరు, సమస్యలు తలెత్తినప్పుడు వాటిమీద చూపాల్సిన పరిణతివంటివన్నీ తండ్రివల్లనే కూతుళ్ళకు వంటపడతాయి.

సర్దుకుపోయే ధోరణిని తండ్రిద్వారానే గ్రహిస్తారు. టీనేజ్ వయసులో తారస పడే అబ్బాయిలతో ఎలా వ్యవహరించాలో తెలియక కంగారుపడుతుంటారు అమ్మాయిలు. బాల్యం నుండి తండ్రితో సరైన అనుబంధం లేని అమ్మాయిలు, పూర్తిగా అమ్మాయిల స్కూళ్ళలోనే చదువుకున్న అమ్మాయిలకు మగవారితో ఎలా వ్యవహరించాలో తెలియని పరిస్థితి.

అబ్బాయిల వ్యవహారంలో తల్లినుండి వచ్చే సమాచారం, శిక్షణ ఆడపిల్లలలో వ్యతిరేకభావనలను తెస్తాయి. పురుషుడు ప్రమాదకరమయిన వ్యక్తిగా తల్లులు చిత్రీకరిస్తారు.

ఆ విషయం మనసులో స్థిరపడి టీనేజ్ వయసులో అబ్బాయిలతో వ్యవహరించటంలో తప్పులు చేస్తారు. తండ్రితో ప్రేమ, మనసు విప్పి మాట్లాడుకోగలిగిన స్వాతంత్ర్యం కలిగిన అమ్మాయిలు పురుషులతో మెరుగ్గా వ్యవహరిస్తారు. అలాగని అమ్మల పాత్ర తీసివేయటం కాదు. టీనేజ్‌లోకి అడుగుపెడుతున్న అమ్మాయిలకు తల్లినుండి మాత్రమే అందగలిగిన సమాచారం వుంటుంది.

శారీరకంగా వచ్చే మార్పులు, రజస్వల అంశం, శరీరభాగాలతో వ్యవహరించాల్సిన తీరు, ఋతుక్రమ సమయంలో జాగ్రత్తలు, గర్భం వచ్చే తీరు, మగవారితో వుండాల్సిన దూరంవంటి అంశాలు అమ్మమాత్రమే చెప్పగలదు.

చదువుల్లో ఫస్ట్

అయితే అమ్మ చెప్పిన అంశాలమీద ఆడపిల్లలకు తలెత్తే సందేహాలను తీర్చగలిగేది తండ్రి మాత్రమే. తండ్రి మద్దతు కలిగిన అమ్మాయిలు చదువుల్లో బాగా ముందుంటారు. తమమీద తమకు బాగా నమ్మకం కలిగివుంటారు.

వాదనల్లోకూడా తమ అభిప్రాయాలను వ్యక్తీకరించే తీరు భిన్నంగా వుంటుంది. ఎదుటివారిమీద దాడికి దిగినట్టుగా కాక తాము చెప్పదలచుకున్నది మరింత స్పష్టంగా చెప్పగలుగుతారు.

పలు విశ్వవిద్యాలయాలలో ఉన్నత చదువులు అభ్యసిస్తున్న అమెరికన్ ఆడపిల్లలందరూ తమ తండ్రి మద్దతువల్లనే తాము ఆ స్థితివరకు చదువుకోగలుగుతున్నామని చెప్పారు. తనమీద అంతగా నమ్మకం వుంచిన తండ్రిని నిరుత్సాహపరచకుండా చదువుకుని ఉన్నతస్థితిలోకి వెళ్ళాలన్న పట్టుదల చాలామంది అమ్మాయిల్లో కనిపిస్తుంది.

తండ్రి నీడపడకుండా పిల్లలను పెంచగలను అని కొందరు తల్లులు చేసే ప్రకటనలు ఆ యా ఆడవారి అహంకారం, అహంభావాలకు తృప్తినిస్తాయేమో కాని వారు పెంచుతున్నది అమ్మాయినైతే వాస్తవంలో ఆ ఆడపిల్లలకు తల్లి అన్యాయం చేస్తున్నట్టే అన్నది మానసిక నిపుణుల తాజా పరిశోధనా అంశం. ఆడ, మగ సంతానంలో అబ్బాయిలమీదకన్నా అమ్మాయిలమీద ప్రభావం అధికం.

తండ్రి నీడలో ఆడపిల్ల ఎదగటంవల్ల కూతురు వ్యక్తిత్వం సంపూర్ణంగా తయారవుతుంది.

ఒంటరి తల్లి దగ్గర మాత్రమే పెరిగిన పిల్లలు, తల్లి తండ్రి కలిసివున్న కుటుంబ వాతావరణంలో పెరిగిన పిల్లల ఎదుగుదల, శారీరక, మానసిక అభివృద్ధి అంశాలమీద జరిపినటువంటి అధ్యయనం తండ్రి పాత్రను స్పష్టం చేసింది.

పి.సువర్చల


Courtesy : PARENT CIRCLE

సీరియల్

హృదయం ఎక్కడున్నదీ...?

"అయిపోయింది అంతా అయిపోయింది విష్ణూ! నాకు బాధగాఉంది. ఏం చేయాలో నీకెలా చెప్పాలో అర్థంకావట్లేదు. గంధర్వ్ కోసమే, అతని మెప్పుకోసమే ఇంత శ్రమపడ్డాను. ప్రాణమొక ఎత్తుగా ఇంత ప్రావీణ్యం సంపాదించాను. ఇకనుంచి అంతా వృధాయే?" అంది యశస్వి.

"ఎందుకలా అనుకుంటున్నావ్?" అన్నాడు విష్ణు.

"మరింకేం చేయను? రేపట్నుంచి గంధర్వ్‌తో వర్క్‌చేయట్లేదు కదా?"

"ఏం జరిగిందమ్మా?" అంటూ అతను మరింత ఓదార్పుగా అడిగాడు.



ఆమె జరిగిందంతా టూకీగా చెప్పింది కానీ అతనికి స్పష్టంగా అర్థమైంది. ఎందుకంటే అతను మనస్సుతో విన్నాడు. చివరగా చెప్పిందామె. "కానీ విష్ణూ! నీకు తెల్సా?నేను వయొలిన్ వాయించకుండా ఒక్క రోజు కూడా బ్రతకలేను..."

"దానికింత వర్రీ దేనికి? నిన్ను వయొలిన్ వాయించొద్దని ఎవరన్నారు?" అన్నాడు విష్ణు.

ఆ ప్రశ్నకు ఆమె దగ్గర జవాబు లేదు.

"చూడు యశూ! నీ వయొలిన్ నీ ఇష్టం! నీ ఆనందం కోసం నువ్వు ఎంతసేపైనా సాధన చేసుకో!"

"కానీ విష్ణూ! పదిమంది ముందూ ప్రదర్శన ఇవ్వలేకపోతే సాధన చేసిన విద్యకి సార్థకత ఏదీ?" అతను సాలోచనగా ఆమెవైపు చూస్తూండిపోయాడు.

ఆమెలో దుఃఖ సముద్రం! ఆమెని ఒక్కసారిగా నిస్సత్తువ ఆవరించింది. దేన్నో పోగొట్టుకున్న భయంకరమయిన విషాదం! కొన్ని పోగొట్టుకున్నా దొరుకుతాయ్! కానీ కొన్ని దొరకవ్! 'ఎందుకిలా జరిగింది?' కూర్గ్ నుంచి తిరిగివచ్చిన అత్తయ్యను ఆ విషయమే అడిగింది.

"నాకిదే అర్థంకావట్లేదు అత్తయ్యా!"

"క్రియేటివ్‌ఫీల్డ్‌లోకి కొత్తగా వచ్చిన ఒక అమ్మాయిని మౌల్డ్ చేసుకోవటానికి వీళ్ళంతా ఇలాగే గారాబం చేస్తారు, అబద్ధాలు చెప్తారు, పొగుడుతారు ఆతర్వాత అంటే అమ్మాయికి పేరొచ్చిన తర్వాత అంటే ఆమె కంటూ ఆమె ఒక గుర్తింపు తెచ్చుకున్న తర్వాత ఆ అమ్మాయిని హోల్డ్ చేసుకోవటానికి నానా హైరానా పడతారు. ఫిజికల్ కాంటాక్ట్ పెట్టుకుంటారు. అలా అయితే తమకు సరెండరవుతారని!"

"గంధర్వ్‌తో నీ పరిచయం ఎంతవరకువెళ్ళిందీ" అని క్రితంసారి వచ్చినప్పుడు ఆవిడ అడగలేకపోయింది.అందుకే ఇక్కడ ఆగింది.యశస్వి ఆశ్చర్యపోయి మేనత్తవైపు చూడసాగింది.

గంధర్వ్ తనని ఓ రెండుసార్లు ముద్దుపెట్టుకోవటం గుర్తుకువచ్చి మనస్సంతా చేదుగా అయిపోయింది. తనే మళ్ళీ కంటిన్యూ చేసింది.

"ఈ ఫీల్డ్‌లో మగాళ్ళు రకరకాల డ్రామాలు ఆడతారు. ఎమోషనల్ బ్లాక్‌మెయిల్ చేస్తారు. ఇదంతా చాలా నాచురల్! ఒకవైపు ఎస్టాబ్లిష్ అయినవాళ్ళ దగ్గర అలా అన్ని తిప్పలు పడుతూనే ఇంకోవైపు నుంచి ఇంకెవరన్నా కొత్త టాలెంటున్న అమ్మాయిలు దొరుకుతారేమో? వాళ్ళని పట్టుకుందామని ఒక వలవేసి పెడుతూనే ఉంటారు. వాళ్ళని తప్పుపట్టటానికి లేదు. స్ట్రగుల్ ఇటీజ్‌స్ట్రగుల్ ఫర్ ఎగ్జిస్టెన్స్!"



యశస్వికి ఆశ్చర్యంతో ఊపిరి కూడా ఆడలేదు. "అత్తయ్యా! నీకివన్నీ ఎలా తెల్సు?" గాభరాగా అడిగింది. ఆవిడ నవ్వి చెప్పింది. "ఇదంతా కొత్తగా నీ జీవితంలో మాత్రమే జరిగిందనుకుంటున్నావా? నీతో మొదలై నీతో ఆగిపోతుందనుకుంటున్నావా కాదు! నువ్వూ,నేనూ పుట్టకముందునుంచే ఇదంతా ఈ లోకంలో జరుగుతోంది. ఇందులో అర్థంకాకపోవటానికీ, తెలీకపోవటానికీ ఏముంది?" అంది.

"ఇప్పటికీ నాకర్థంకానిది ఒక్కటే! విష్ణు నన్ను

జరిగిన కథ

(21) విష్ణులో నిశితంగా వస్తున్న మార్పుని గమనిస్తుంది నీతూ. సైక్రియాట్రిస్ట్ దగ్గరకు వెళ్దామని విష్ణుతో చెప్పి డాక్టర్ చటర్జీతో అపాయింట్‌మెంట్ తీసుకుంటుంది నీతూ.


యశస్వి స్నేహితురాలు మైత్రేయి యశస్వి ఇంటికి వస్తుంది విదేశాలనుంచి. ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ ద్వారా తను ప్రెగ్నెంట్ కావాలనుకుంటున్నట్లు చెబుతుంది. తనకు హబ్బీగా వుండే బిందూ కూడా ప్రెగ్నెంట్ కావాలనుకుంటున్నట్లు చెబుతుంది మైత్రేయి.

ఆ అన్‌నాచురల్ రిలేషన్‌షిప్ గురించి ఆలోచనలో పడుతుంది యశస్వి.

'గంధర్వ్ నావాడు' అని చెప్పి అందరికీ వార్నింగ్ ఇచ్చి మరీ వెళ్తుంది ఉపేక్ష.

తను గంధర్వ్ పాటని ప్రేమిస్తున్నట్లు విష్ణు ద్వారా అర్థం చేసుకుంటుంది యశస్వి.

ఇక జరగబోయేది చదవండి.



ఎంతో ప్రేమగా చూసుకున్నాడు.హి లవ్స్ మి సోమచ్! అయ్ కెన్ సే హి ఈజ్ జస్ట్ మ్యాడ్ ఆఫ్టర్ మి!

అయినా నేను గంధర్వ్‌కి నా మనస్సులో ఎలా చోటిచ్చాను? అతడ్ని ఎలా ప్రేమించానత్తయ్యా? నేను మూర్ఖురాలిని!!"

"ఎస్! దేర్ యు ఆర్! నువ్వూ విష్ణూ ఇద్దరూ మంచి ప్రేమికులే. కానీ మీ ఇద్దరి మానసికావసరాలు, మానసిక ప్రపంచాలు వేరు!ముఖ్యంగా నీకు సంగీతం పట్ల గొప్ప ఆర్తీ, ఆసక్తీ ఉన్నాయ్!

విష్ణుకి నిన్ను సంతోషపెట్టటం తప్ప మరేమీ తెలీదు. సంగీత పరిజ్ఞానమే లేదు. నీ మనస్సంతా విష్ణుయే నిండిపోయినా, నీ మనస్సులో ఎక్కడో ఓ చిన్న కార్నర్‌లో ఏదో వెలితి మిగిలిపోయింది!ఆ కార్నర్‌లో పాటలే ప్రపంచంగా బ్రతికే గంధర్వ్, నీ వయొలిన్ రాగానికి అనుగుణంగా పాట పాడే గంధర్వ్ పర్‌ఫెక్ట్‌గా ఫిటిన్ అయ్యాడు. ఆ గంధర్వ్‌తో రిలేషన్‌షిప్ నీకు మానసికానందాన్నిచ్చింది" వివరంగా విశ్లేషించి మరీ చెప్పింది.

"థ్యాంక్స్ అత్తయ్యా! నా మనస్సుని అద్దంలో చూసినంత స్పష్టంగా చెప్పావ్!" అంటుంటేనే ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరిగాయ్!

"కూల్! కూల్!" చిరునవ్వు నవ్వింది.

"గానాన్నీ, గంధర్వ్‌నీ ఎంత నిజాయితీగా ప్రేమించానో..." వేదనగా చెప్తుంటే ఆమె గొంతు వణికింది తర్జనభర్జనపడుతున్న పర్జన్యాలలా ఆ కళ్ళు!

"అవును యశూ! అక్కడే పొరపాటు జరిగింది. నువ్వు ప్రేమ మాత్రమే చాలంటున్నావు.అవతలివ్యక్తికి అదొక్కటే సరిపోదు. సామాజిక ఆమోదయోగ్యమైన వివాహబంధం కావాలనుకున్నాడు.

అందులో తప్పేమీ లేదు. నువ్వు పిచ్చిదానివి. అందుకే విష్ణు ఎంత బ్రతిమిలాడినా పెళ్ళి వద్దు అనుకున్నావ్! నీలాగా అందరూ ఎందుకనుకుంటారు? 'నలుగురితో నారాయణా! కులంతో గోవిందా అనాలి' అంటే అందరిలాగా పెళ్ళిచేసుకోవాలి తమకంటూ ఒక ఫ్యామిలీ ఉండాలి అని అనుకుంటారు కదా?" అడిగిందావిడ.

"అత్తయ్యా! జీవితంలో కొన్ని కావాలంటే కొన్ని వదులుకోవాలి కదా?"

"అదే మరి! ఏది కావాలో ఏది వదులుకోవాలో ముందు నువ్వు సరిగ్గా నిర్ణయించుకో! నీకు తెలీకుండా నువ్వు నీకు ఎంతో కావాల్సినదాన్ని వదులుకుంటున్నావేమో? నువ్వే ఓసారి ఆలోచించు!"

'కానీ పెళ్ళి చేసుకుంటే మన జీవితంలోకి వచ్చిన అవతలివ్యక్తి మనల్ని కట్టుదిట్టం చేస్తే అప్పుడెలా?'

డాక్టర్ బొమ్మదేవర నాగకుమారి



మనస్సులోని ఆలోచనతో తల విదిలించింది. "ఏమో అత్తయ్యా! నాకంతా కన్‌ఫ్యూజన్‌గా ఉంది..."

"నువ్వు నాకొక్క ప్రశ్నకు జవాబు చెప్పు! ఇప్పటి దాకా నీకెదురైన సంఘటనల్నిబట్టి ఓ మగాడితో జీవితాన్ని కలిసి పంచుకోకుండా, పెళ్ళి చేసుకోకుండా ప్రేమను నిలబెట్టుకోగలనని నువ్వనుకుంటున్నావా?" ఎ మిలియన్ డాలర్ క్వశ్చన్!

"ఫర్లేదు. కొంచెం టైమ్ తీస్కో! నువ్వు తెలివైన దానివి! నీకేం కావాలో నువ్వు తెల్సుకోగలవ్! ఎలాంటి ఒత్తిళ్ళకూ, ప్రలోభాలకూ లోనవ్వకుండా నిదానంగా ఆలోచించుకో! నీ మనస్సు ఎక్కడుంది? నువ్వేం కోరుకుంటున్నావ్? అప్పుడు నీకే అర్థమవుతుంది" తల నిమురుతూ చిరునవ్వుతో చెప్పింది.

"అత్తయ్యా! నా ప్రేమని అపాత్రదానం చేసి తప్పు చేశానంటావా?" అని దిగాలుగా అడిగింది యశస్వి.

"మనం దేవతలం కాము, అన్నీ ఒప్పులే చేయటానికి! రాతివిగ్రహాలము అంతకన్నా కాము. జస్ట్ రక్త మాంసాలున్న మనుషులం! మనకి ఫీలింగ్స్, ఎమోషన్స్, హార్మోన్స్ ఉంటాయ్! ఇన్ని లక్షల జీవరాశుల్లో మానవజన్మంత మహోత్కృష్టమైనది మరొకటిలేదు. ఎందుకంటే మనకు విచక్షణ ఉండి చేసింది తప్పని తెలిస్తే దిద్దుకునే ప్రయత్నం కూడా చేస్తాము"

"ఎలా అత్తయ్యా? ఇది చిన్న విషయమా?" "యశూ! నీకు జమదగ్ని భార్య రేణుక కథ తెలుసా?"

"ఓ! చిన్నప్పుడు నానమ్మ ఆ స్టోరీ చెప్పింది. ఆవిడ నది ఒడ్డున ఇసుకతో కుండ తయారుచేసి, ఆ కుండతో నీరు తీసుకువచ్చేదనీ... అయితే ఒక రోజు ఒక పరాయిపురుషుని గురించిన ఆలోచన రావటంతో ఆవిడ పాతివ్రత్య మహిమ పనిచేయ లేదని, ఆ కుండ సరిగ్గా రాలేదని..."

సాదర స్వాగతం

ముంబయినుంచి వచ్చి టాలీవుడ్‌లో అరంగేట్రం చేసి, తొలి సినిమాతో పుట్టెడు నిరాశను పోగుచేసుకుని మళ్ళీ ఉత్తరాదికి వెళ్ళింది సాయేషాసైగల్.

అక్కడ నటించిన 'శివాయ్' కూడా కెరీర్‌కు ఏమాత్రం ఉపయోగపడనేలేదు. ఇక, ఏ భాష అయినా అవకాశం వస్తే ఓకే అనుకుంటున్నప్పుడు తమిళ పరిశ్రమ తలుపు తట్టింది.

పరుగుపెట్టేసిన సాయేషాను కోలీవుడ్ సాదరంగానే స్వాగతించింది. ఒకదాని వెంట ఒకటి అన్నట్లు సినిమాలతో: సోసోగా జోరందుకున్నది సాయేషా. అక్కడి అగ్ర హీరోలతో అవకాశాలు దక్కించుకుంటున్నది కూడా. ఆమె తమిళ సినిమా తెలుగులోనూ 'చిన బాబు' పేరుతో అనువాదం కానున్నది. ఏదైతేనేంలే- మొత్తానికి ఓ గాడిలో పడినట్లుంది.

"అంటే నీకు ఏమర్థమయ్యిందీ? ఆ రోజుల్లోకూడా వివాహిత అయిన ఓ స్త్రీ ఇంకో పురుషుని గురించి ఆలోచించింది" ఆమె వెంటనే బదులీయలేదు.

"నానమ్మ నీకు అహల్య కథకూడా చెప్పేవుండాలే?" "చెప్పింది. ఆ రాత్రి వచ్చినవాడు తన భర్త గౌతముడు కాదని తెలిసి కూడా అహల్య అతనితో గడిపిందనీ, ఆ సంగతి తెలుసుకున్న గౌతముడు ఆవిడకి శాపమిచ్చాడనీ, ఆవిడ రాయిగా మారి తపస్సు చేయగా...!" ఆవిడేం చెప్పదలుచుకుందో యశస్వికి అర్థమైంది.

"అదే యశూ! తప్పంటూ చేయకపోతే మనకు ఒప్పు విలువ తెలియదు. తప్పొప్పుల విలువ తెలిసిన తరువాత మనకు జీవితం మరింత విలువైనదిగా అర్థమవుతుంది" చెప్పిందావిడ.

"థ్యాంక్స్ అత్తయ్యా!"

విష్ణు మనస్సులో అప్పటికే ఒక పథకం రూపు దిద్దుకుంది. 'ఎవరి జీవితమూ ఎవరివల్లా ఆగిపోకూడదు' మనస్సులోనే మళ్ళీ అనుకున్నాడు.

ఆ మూలన ఉన్న వయొలిన్ తీసుకుని చెప్పాడు. "యశూ! కమాన్!!"

'ఎక్కడికి?' అనడగాలన్న ధ్యాస కూడా లేదు. ఎక్కడికీ వెళ్ళాలని కూడా లేదు. కానీ అతని చేతిలోని వయొలిన్ చూసి ఆశ్చర్యపోయింది.

'అది ఎందుకు?' అన్నట్టుగా చేత్తో సైగచేసింది. అతను కనురెప్పలు మూసి తెరిచి చిన్నగా నవ్వాడు. చెప్తాగా అన్నట్టు! 'రా మరి!' అన్నట్టు తలని క్రిందికీ పైకీ ఊపుతూ పిలిచాడు. ఆమె రానన్నట్టు తల అడ్డంగా ఊపింది.

"రామ్మా! ప్లీజ్!!" అంటూ చెయ్యందుకున్నాడు. తప్పని సరై లేచి అతనితోపాటు ముందుకు నడిచింది. పది నిమిషాల్లో గుడి ముందు ఉన్నారు.

గుళ్ళో ఏవో ఉత్సవాలు జరుగుతున్నట్టున్నాయ్. రద్దీగా ఉంది. ఇద్దరూ లోపలికెళ్ళారు. ద్వారం ప్రక్కగా గోడనానుకుని నిలబడింది. అక్కడనుంచి కూడా అమ్మవారు కన్పిస్తున్నారు.

ఆమె చేతికి వయొలిన్ అందించి అతను గర్భ గుడికి దగ్గరగావెళ్ళి పూజారితో ఏదో మాట్లాడాడు. ఆమె చూస్తూనే ఉంది. ఓ ప్రక్కన చేతిలోని వయొలిన్ బరువుగా ఉన్నట్టు తోచింది. ఎక్కడైనా పెడదామాఅని చుట్టూ చూస్తుండగా విష్ణుతిరిగి పూజారితో తిరిగివచ్చి "యశూ!" అంటూ పిలిచాడు.

తలెత్తితే ఎదురుగా విష్ణు ప్రక్కన పూజారి! ఆమెకేమీ అర్థంకాలేదు. ఇద్దర్నీ మార్చిమార్చి చూసింది.

"రోజూ సంగీతం దర్శయామీ అని గుళ్ళో దేవతకి చెప్తుంటాను! సంగీతం కూడా పూజలో ఒక భాగమే! ఆలయ ప్రాంగణంలో రెండు చేతులూ జోడించినా చాలు తల్లీ! ఎంతో పుణ్యం!

అలాంటిది నువ్వు స్వయంగా వయొలిన్ వాయిస్తానంటూ వచ్చావంటే ఆ తల్లే నిన్ను పిలిపించుకుంది అనుకుంటున్నాను. చాలా గొప్ప విషయం తల్లీ! సంకల్పసిద్ధిరస్తు! కానివ్వండి తల్లీ!" చెప్పారు.

అప్పుడర్థమైంది... విష్ణు చేసిన పనేమిటో!

అక్కడే పక్కగా చిన్న డయాస్ ఉంది. దానిమీద ఓ మైక్ కూడా ఉంది. "రా!" అంటూ చెయ్యి పట్టుకుని నడిపించుకుని అక్కడికి తీసుకువెళ్ళాడు.





కలలో నడుస్తున్న దానిలావెళ్ళి అక్కడ కూర్చుంది. మనసంతా అర్థంకాని ఉద్వేగంతో నిండి పోయింది.

తను మళ్ళీ... మళ్ళీ వయొలిన్ ప్లే చేయటమా? తన వల్ల అవుతుందా? చేతులు చిన్నగా వణికాయ్ చేతులు మాత్రమే కాదు శరీరమంతా వణికింది. కంగారుగా, బేలగా విష్ణువైపు చూసింది.

అతను చిరునవ్వుతో కుడిచేతి బొటనవేలుని పైకెత్తి 'థమ్సప్!' గుర్తు చూపించాడు.

చుట్టూరా కొంతమంది భక్తులు కూర్చునివున్నారు. అందర్నీ ఓసారి పరికించి చూసింది. ఎదురుగా ఉన్న ఓ చిన్నమ్మాయ్ యశస్విని దృష్టిని ఆకర్షించింది.

ఆ అమ్మాయ్‌కి తొమ్మిదేళ్ళుంటాయేమో?

పట్టుపరికిణీ పావడాలో సన్నగా, పొడుగ్గా, రివటలా ఉంది! నిశ్శబ్దంగా కూర్చుని ఉన్నా ఆ అమ్మాయిలో ఓ చురుకుదనం, ఉత్సాహం కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నాయ్! చిన్నప్పుడు తనుకూడా అచ్చంగా అలానే ఉండేది. తన దృష్టి ఆ అమ్మాయ్ మీద పడగానే పలకరింపుగా ఓ చిరునవ్వు నవ్వింది.

యశస్వి కూడా నవ్వి, ఏకాగ్రతకోసం కళ్ళు మూసుకుని నెమ్మదిగా మొదలుపెట్టింది.

"గణనాయకాయ గణదేవతాయ గణాధ్యక్షాయ ధీమహీ! ఏకదంతాయ వక్రతుండాయ గౌరీతనయాయ ధీమహీ ... ..."

తర్వాత లింగాష్టకమ్ అందుకుంది.

"బ్రహ్మ మురారి సురార్చితలింగమ్ నిర్మల భాసిత శోభితలింగమ్!జన్మజ దుఃఖ వినాశకలింగమ్ తత్ ప్రణమామి సదాశివ లింగమ్!! ... ...

ఎప్పటిలానే శ్రద్ధగా, భక్తిగా, తనని తాను ఆ విశ్వాత్మకి నివేదించుకుంటున్నట్టు పాడసాగింది.


సాటిపిల్లవాడిలా ఆడతాడు...
స్నేహితుడిలా సలహా ఇస్తాడు.
రక్షకుడిలా నిలబడతాడు తండ్రి.



లింగాష్టకమ్ పూర్తవ్వగానే తల్లి పక్కన అప్పటిదాకా బుద్ధిగా కూర్చున్న ఆ చిన్నమ్మాయ్ గబగబ ఆమె దగ్గరకువచ్చి, చెవిలో అడిగింది.

"అక్కా! నేను అయిగిరి నందిని పాడతాను ప్లీజ్!మీరు నా కోసం ఆ పాటకి వయొలిన్ ప్లే చేస్తారా అక్కా?"

యశస్వి ప్రేమగా చూసి, తలూపింది.యశస్వి శృతి సరి



చేసుకుంది. ఆ పాప మొదలుపెట్టింది.అమ్మవారికే ముచ్చట కలిగి స్వయంగా ఆ పాపరూపంలో వచ్చి కూర్చుని పాట పాడుతుందా అన్పిస్తుంది.

ఆతల్లి బాలాత్రిపురసుందరికదా మరి?

"అయిగిరి నందిని నందిత మేదిని విశ్వవినోదిని నందనుతే ... ... జయ జయహే మహిషాసుర మర్దిని రమ్యకపర్దని శైలసుతే" భక్తులంతా రిథమిక్‌గా చప్పట్లు చరుస్తూ, పాటకు ఊతమిస్తూ భజన చేయసాగారు.వయొలిన్‌ని మీటుతోన్న ఆమె శరీరం కూడా రోమాంఛితమవ్వసాగింది.

ఆమె ఆ సంగీతపారవశ్యంలోఅన్నీ మర్చిపోయి పాటలో లీనమయ్యింది. భక్తీ, సంగీతమూ తారాస్థాయిని అందుకున్నాయ్.పాట పూర్తయ్యాక ఆమె దగ్గరకు విష్ణు వచ్చాడు. ఆమె లేచి నిలబడింది.

పూజారిగారు ప్రత్యేకంగా పెద్ద హారతి ఇచ్చారు. గణగణ గంటలు మ్రోగాయ్! ఆమె కళ్ళల్లో హారతులు వెలిగాయ్! కర్పూరపు వెలుగులో గర్భగుడిలోని తల్లి కళ్ళు మెరిశాయ్. అమ్మలగన్నయమ్మ, ముగ్గురమ్మలమూలపుటమ్మ నవ్వుతూ మనసారా ఆశీర్వదించినట్టనిపించింది. గుండె నిండింది. ఇంతకన్నా ఈ జీవితానికి ఇంకేం కావాలి? "మా అమ్మాయ్ వయొలిన్ నేర్చుకుంటానంటోంది. మీరు ఎక్కడైనా నేర్పిస్తారా?"ఒక తల్లి, యశస్విని దగ్గరకు వచ్చి అడుగుతోంది.

"మేడమ్! మీ నెంబర్ ఇవ్వండి. బ్యాచ్ మొదలుపెట్టగానే నేను కాల్ చేస్తాను ప్లీజ్!" పక్కనే ఉన్న విష్ణు ఆవిడ నెంబర్ నోట్ చేసుకున్నాడు. ఆమె నిశ్శబ్దంగా విష్ణువైపు చూసింది.

"మీరు టీవీల్లో ప్రోగ్రామ్స్ ఇస్తారా?" "మీ ప్రొఫెషన్ ఇదేనా? మ్యూజిక్ మీ హాబీనా?" "బయట ఫంక్షన్స్‌లో కూడా పాడతారా?" "ఎక్కడ ఉంటారు?" రకరకాల ప్రశ్నలు! ఆమె వేటికీ సమాధానం ఇవ్వలేదు. విష్ణు ఏయే ప్రశ్నలకు ఏయే జవాబులు అవసరమో అవిమాత్రమే ఆన్సర్ చేశాడు. తిరిగి ఇంటికి రాగానే ఆమె అతడ్ని హగ్ చేసుకుంది. ఒక గొప్ప పెన్నిధిని పొదివి పట్టుకున్నట్టే! అతను ఆమెని అలాగే తీసుకెళ్ళి సోఫాలో కూర్చోపెట్టి అడిగాడు.

"హౌ డు యు ఫీల్?"

"గ్రేట్! అయామ్ ఎలివేటెడ్ అనిపిస్తోంది. నన్ను నేను మర్చిపోయాను. ఒక అలౌకిక ప్రపంచంలోకి వెళ్ళిపోయాను. ఆత్మానందాన్ని పొందాను"

"గుడ్! వన్ మోర్ క్వశ్చన్! నీకే ఫీలింగ్ బాగుందా? గంధర్వతో ప్రోగ్రామ్ చేసినప్పటి ఫీలింగ్ బావుందా? బీ హానెస్ట్!"

ఆమె ఒక్క క్షణం నిశ్శబ్దంగా ఉండిపోయి, ఏదో గుర్తుచేసుకుని చెప్పింది. "రెండు చోట్లా మ్యూజిక్కే కదా విష్ణూ? రెండురకాల ఫీలింగ్సూ బావున్నాయ్!"

"అలా కాదు. ఏది ఎక్కువ బావుంది?"

మళ్ళీ ఆగింది. "అఫ్‌కోర్స్! అక్కడ ఫాస్ట్ బీట్ సాంగ్స్, హడావిడీ, రొమాంటిక్ సాంగ్స్, క్రేజ్, ఫాలోయింగ్, డబ్బూ ఉన్నాయ్! కానీ ఇక్కడ వాటన్నిటికీ అతీతంగా ముండేన్ లెవల్ ప్రాపంచిక స్థాయిని దాటిన గొప్ప అనుభూతి! నేను జీవితంలో ఒక స్టెప్ పైకి ఎక్కిన ఫీలింగ్!" వివరంగా చెప్పింది.

ఆమె క్లారిటీకి, నిజాయితీకి విష్ణు ఆశ్చర్యపోయాడు. మనసులోనే ఆమెని మెచ్చుకున్నాడు.

"గుడ్ యశూ!" చెప్పాడు.

"కొలువైతివా రంగశాయీ... కొలువైన నిన్ను చూడ.." వయొలిన్ మీద ప్లే చేస్తోంది.

ఒకరోజు ఓ మ్యూజిక్ ట్రూప్ నుంచి కాల్‌వచ్చింది. "మాకు ఒక మంచి వయొలినిస్ట్‌ని కావాలని ఎప్పట్నుంచో చూస్తున్నాం! మా అన్వేషణ ఇన్నాళ్టికి ఫలించింది. మాక్కావల్సిన వయొలినిస్ట్ మీరే! ఒక్కసారి అపాయింట్‌మెంట్ ఇస్తే పర్సనల్‌గా కలుద్దాం!"

ఆమె ఆశ్చర్యపోయింది. ఓ ఫ్రెండ్ కాల్ చేసి,



సాహస కథల పోటీ

ఒక్కో కథకి ₹10 వేలు బహుమతి

అలా పది కథలకు లక్ష రూపాయల బహుమతులు

కత్తి పట్టి కదనరంగంలోకి దూకడమే కాదు, ఎక్కుపెట్టిన విల్లంబులతో మట్టుపెట్టడమే కాదు, శత్రులక్ష్యంవైపు టార్గెట్‌ను ఎయిమ్ చేయడమే కాదు... సాహసమంటే! అటువంటి సాహసంతోపాటు ఇంటా, బయటా, సమాజంలో, చేసే వృత్తిలో తీసుకునే నిర్ణయాలు సాహసంతో కూడినవై ఎందరికో మేలు జరిగితే అవిగో అవీ అసలుసిసలైన సాహస కథలు. మీరు రాసే కథ ఎందరికో ఇన్‌స్పైర్ కావచ్చు.వారి జీవితాలను ప్రభావితంచేయొచ్చు. 'ధైర్యే సాహసే లక్ష్మి'అనుకుని మాంచి ఓ సాహసకథ రాసి పంపండి. విజేతలు మీరే!

సాధారణ ప్రచురణకు తీసుకున్న ప్రతి కథకు ₹ 2,000

: నిబంధనలు :

మీ సాహస కథ, స్వాతి సపరివార పత్రికలోబొమ్మతో సహా, ప్రచురణలో రెండు పేజీలు మాత్రమే రావాలి. అనగా మీ వ్రాతప్రతి **ఆరు అరఠావులకు** మించకుండా ఉండాలి. కాగితానికి ఒకవైపున మాత్రమే రాయాలి. ప్రతి అర ఠావుకు సుమారుగా ఇరవై ఐదు లైన్లు ఉండాలి.

1. సాహస కథల ఎంపికలో స్వాతి సంపాదకునిదే తుది నిర్ణయం. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. ఈ పోటీ గడువుతేదీని పొడిగించేందుకు గానీ, పోటీని రద్దుచేసేందుకుగానీ, స్వాతి పబ్లికేషన్స్ యాజమాన్యానికి సర్వహక్కులూ ఉన్నాయి. 2. అనువాదాలూ, అనుకరణలు, ఇతర పత్రికలకి పంపబడి పరిశీలనలో ఉన్న రచనలను పంపవద్దు. 3. సాహస కథలు తమ స్వంతమే అని, అముద్రితమని, తమ స్వదస్తూరితో రాసిన హామీపత్రాన్ని విధిగా జత పరచాలి. 4. బహుమతియోగ్యం కానివాటిని సాధారణ ప్రచురణకు తీసుకునే హక్కు మాకు ఉంది. 5. ప్రచురణార్హం కాని కథలను తిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులు అంటించిన స్వంత చిరునామాగల కవరు జతపరచాలి. 'సాహస కథల పోటీ'కి అని కవరుమీద స్పష్టంగా రాయాలి.

కథలను పంపవలసిన చిరునామా : ఎడిటర్, స్వాతి సపరివార పత్రిక, అనిల్ బిల్డింగ్స్, సూర్యారావుపేట, పోస్ట్ బాక్స్ 339, విజయవాడ 520 002

సాహస కథలు మాకు చేరవలసిన ఆఖరు తేదీ : 30.6.2018

"యు ఆర్ మార్వెలస్! నువ్వింత బాగా ప్లే చేయగలవని నాకు తెలీదు. గ్రేట్! కీపిటప్!" అని చెప్పింది.

యుఎస్ నుంచి ఓ కాల్ "వయొలిన్ నేర్చుకోవాలనుంది..." అంటూ!

తను ఎన్నెన్ని పనులు చేయగలదో? తన సంగీతం ఎంతమందిని రీచ్ అవ్వగలదో అర్థమవుతున్నకొద్దీ మనస్సంతా సంతోషంతో నిండిపోతోంది.

అయినా ఇంతమందికి తన గురించి ఎలా తెలిసింది? తనకు తెలియనివాళ్ళు తరచుగా కాల్స్ చేస్తున్నారు. ఓ పక్కన చూస్తే తను గంధర్వ దగ్గర వర్క్ కూడా చేయటంలేదు.

మరి సడెన్‌గా ఇదేమిటి? జీవితం ఇంత తొందరగా,ఇంత సంతోషభరితంగా, తను కలలో కూడా కోరుకోని విధంగా, ఇలా ఎలా మారిపోయిందో ఆమెకి అర్థం కాలేదు. ఎక్కడ ఏ మిరాకిల్ జరిగిందో కానీ తన మనసెరిగిన ఏ దేవుడో వరమిచ్చినట్టుగా అద్భుతంగా మారిపోయిందేమిటి?

ఆ రోజు యూట్యూబ్ చానెల్ నుంచి ఆమె పేరు మీద ఓ చెక్ వచ్చింది. ఆమె తమ చానెల్‌లో అప్‌లోడ్ చేసిన ప్రోగ్రామ్‌కి ఎక్కువ వ్యూయర్‌షిప్ ఉన్నందున ఆ చెక్ పంపిస్తున్నట్టు, ఇంకా ముందు ముందు మరిన్ని మంచి ప్రోగ్రామ్స్‌ని అప్‌లోడ్ చేయాల్సిందిగా కోరుతూ ఒక లెటర్ కూడా!

ఆమె విస్తుపోయింది. తను ఎప్పుడూ ఎక్కడా ఏ ప్రోగ్రామూ అప్‌లోడ్ చేయలేదే? 'ఏమిటీ సంగతి?' అని యూట్యూబ్ ఓపెన్‌చేసి చూసింది.

అంతే! ఆమెకి మతిపోయినంత పనయ్యింది. ఆమె సందేహాలన్నీ తీరిపోయాయ్! ఆ రోజు తను గుళ్ళో చేసిన ప్రోగ్రామ్‌ని యాజిటీజ్‌గా వీడియో తీసి యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేశారు.

అదొక్కటే కాదు. ఇంకా చాలా వీడియోలు!ఇంట్లో తను కూర్చుని శ్రద్ధగా ప్రాక్టీస్ చేసుకుంటున్న వీడియో! ఓ స్నేహితురాలి పుట్టినరోజుకి వాళ్ళింటికి వయొలిన్ తీసుకెళ్ళి మరీ తన గిఫ్ట్‌గా ప్లే చేసినపాట! వారానికి మూడురోజులు ఇంటికి వస్తున్న విద్యార్థులకు లెసన్స్ చెప్తున్న వీడియో!

ఎన్నెన్ని వీడియోలు? ఎవరు? ఎవరింత పని చేశారు? ఇంకెవరు? ఆమె కళ్ళల్లో నీళ్ళు తిరిగాయ్. సుడిగాలిలా వెళ్ళి విష్ణుని చుట్టేసింది. "నాకు ముందే చెప్పకుండా నువ్వింత మాయచేస్తావా?" అంటూ అతడ్ని ఛాతీమీద తన పిడికిళ్ళతో కొట్టింది.

అతనామె రెండు చేతుల్నీ పట్టుకుని చెప్పాడు. "ఇవి తన సంగీతంతో ఆ తల్లిని అర్చించాల్సిన చేతులు! అయినా నేనేం గొప్పపని చేయలేదు. నీ సెక్రటరీ చేసే పని మాత్రమే చేశాను" చెప్పాడు.

నిజానికతడు ఇంకా చాలా చేశాడు. తన ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశాడు. ఆమెని ప్రమోట్ చేయటానికి ఏమేం చేయాలో అన్నీ చేశాడు.

"కాదు నువ్వు గొప్ప మ్యాజిక్ చేశావ్!"

"లైఫ్ ఎంత సింపులో నీకు చెప్పాలనుకున్నా! అంతే!కళ ద్వారా తెల్లారేసరికల్లా లైమ్‌లైట్‌లోకి వెళ్ళిపోవాలనో లేదా తెల్లారేసరికల్లా కోట్ల రూపాయలు సంపాదించాలీ అనో అనుకుంటే ఇబ్బందికానీ కేవలం నీ విద్యని పదిమందిముందూ ప్రదర్శించాలీ ఆ నలుగురూ అభినందించాలంటే అదస్సలు సమస్య కానే కాదు" సింపుల్‌గా చెప్పాడు.

"ఇంకా చెప్పు!" చిన్నపిల్లలా అడిగింది.

"వీణంటే చిట్టిబాబు, వేణువు అంటే హరిప్రసాద్ చౌరాసియానో, పండిట్ రవిశంకరో, లేదంటే తబలా జాకీర్ హుస్సేనో,నూకల చిన్న సత్యనారాయణో ఇప్పటికీ మనకెందుకు గుర్తుకొస్తారు?

వాళ్ళు సినిమాల్లో పనిచేయటంవల్ల మాత్రంకాదు. కళకోసం వారు జీవితాల్ని త్యాగంచేశారు.

కళ వారిని అంతగా డిమాండ్ చేసింది. అందుకే వారిని ప్రజలు ఈనాటికీ గుర్తుపెట్టుకున్నారు. ఒక రోజుకి యశస్వినినీ కూడా అలా గుర్తుపెట్టుకోవాలి!" అతడ్ని ఇంకా గాఢంగా కౌగిలించుకుని ముద్దుపెట్టుకుంది. ఆమెకిప్పుడు టైమ్ సరిపోవటంలేదు.

వీకెండ్స్‌లో ఇంట్లోనే పిల్లలకు వయొలిన్ నేర్పిస్తుంది. సాయంత్రాలు ఓ మ్యూజిక్ అకాడమీకి వెళ్ళి క్లాసులు తీసుకుంటుంది.

విదేశీ విద్యార్థులకు 'స్కైప్'లో క్లాసులు చెప్తోంది. రెండు ట్రూపుల్తో వివిధ సందర్భాల్లో ప్రోగ్రామ్స్

చేయటానికి కాంట్రాక్టు కుదుర్చుకుంది.

ఈమధ్యే యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయటానికి రకరకాల వెన్నెల పాటలతో ఓ సరికొత్త థీమ్‌తో ఆల్బమ్ తయారుచేస్తోంది.

మొబైల్స్ కొత్త థీమ్స్‌తో రింగ్‌టోన్స్ కావాలని ఓ ప్రఖ్యాత మొబైల్ కంపెనీ అడిగింది. కొత్త టాలెంట్‌ని వెలికితీయటానికి తనదంటూ ఓ సరికొత్త ట్రూప్‌ని ఏర్పాటుచేసుకునే సన్నాహాల్లో ఉంది.

ఒక్క నిమిషం కూడా వృధాచేయటానికి వీల్లేనంతగా బిజీగా ఉంది. జీవితం అర్థవంతంగా ఉన్నట్టు తోస్తోంది. మొబైల్ ఫోన్ కూడా చాలా తక్కువగా అటెండవుతోంది. కాల్ రావటంతో ఆన్‌చేసి, మృదువుగా "హలో! యశస్వి హియర్!" అంది.

"నీ తియ్యటి గొంతు విని ఎంత కాలమైంది మోహనా?"

ఆమెకి వెంటనే అర్థమైంది... అతనెవరో...

"సారీ! రాంగ్‌నెంబర్!" అంటూ కాల్ కట్‌చేసింది. అక్కడే కూర్చుని ల్యాప్ టాప్‌లో వర్క్ చేసుకుంటున్న విష్ణు ఆశ్చర్యపోయి తల తిప్పి చూశాడు.

ఈ మధ్యకాలంలో ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటున్న ఆమె ముఖం ఒక్కసారిగా మారిపోయింది. ఎందుకు? ఆమెని అంతగా డిస్టర్బ్ చేసిందెవరు? మొబైల్ మళ్ళీ మ్రోగింది.

ఆమె కాల్ తియ్యలేదు. "యశూ! ఎవరు?" అడిగాడు అతను. ఆమె బదులీయలేదు. తనే లేచి వెళ్ళి మొబైల్ చేతిలోకి తీసుకున్నాడు.

ఆమె వద్దని వారించబోతున్నా వినకుండా ఆన్సర్ చేశాడు. "ఎస్! కాల్ కట్టయ్యింది.

నేను మేడమ్ సెక్రటరీని మాట్లాడుతున్నాను చెప్పండి" మర్యాదగా అడిగాడు.

"యుఎస్ ప్రెసిడెంట్‌గారి అమ్మాయి ఇండియాకి వస్తున్నారు. ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ఆవిడకి డిన్నర్ ఇచ్చిన తర్వాత ఒక మ్యూజిక్ ప్రోగ్రామ్ ఉంది. మా ఆర్కెస్ట్రాలో మేడమ్ వయొలిన్"

"ఓకే! ష్యూర్! మేడమ్ తప్పకుండా ప్రతిష్ఠాత్మకమైన ఆ ప్రోగ్రామ్‌లో పార్టిసిపేట్ చేస్తారు.

ఐదు నిమిషాలు టైమ్ ఇవ్వండి. నేను డైరీ చూసి చెప్తాను" అన్నాడు.

కాల్ కట్ చేయగానే "విష్ణూ! అయామ్ నాట్ ఇంట్రెస్టెడ్!" అభావంగా చెప్పింది యశస్వి.

"ఎందుకు?" అతను కూల్‌గా అడిగాడు.

"నేను ఆ ప్రోగ్రామ్‌లో పార్టిసిపేట్‌చేయటమేమిటి? ఆర్యూ క్రేజీ?" శాంతంగానే అడిగింది.

ఆమెకా పేరు ఉచ్చరించటం కూడా ఇష్టంలేదని అతనికర్థమయ్యింది.

"గంధర్వ ప్రోగ్రామ్‌లో నువ్వు ఎందుకు పార్టిసిపేట్ చెయ్యవు? నాకు ఒక్క రీజన్ చెప్పు! టెల్ మి!

నీకు అతను అంటే ఇంకా ఏమన్నా ఫీలింగ్స్ ఉన్నాయా?" సూటిగా అడిగాడు. "అయామ్ ఎబౌ ఆల్ దోజ్ ఫీలింగ్స్!" నిర్లిప్తంగా చెప్పింది.

"గుడ్! ఇప్పుడు నువ్వు స్థితప్రజ్ఞత పొందిన ప్రొఫెషనల్‌వి! ఆ సంగతి ఒకప్పటి సర్కిల్‌లో వారందరికీ తెలియాలీ అంటే నువ్వు తప్పనిసరిగా ఈ ప్రోగ్రామ్ చేయాలి! సెకండ్ థింగ్ ఇంత ప్రతిష్ఠాత్మకమైన ప్రోగ్రామ్ నువ్వు చేస్తే ఇప్పుడు నీతో అసోసియేటయ్యి ఉన్నవారందరికీ గర్వకారణం!

చివరి సంగతి! ఆ వ్యక్తి దగ్గరకు నువ్వు తిరిగివెళ్ళట్లేదు. నీలాంటి మంచి ప్రొఫెషనల్‌ని పోగొట్టుకోవటం తనకు నష్టంఅని గుర్తించి ఆవ్యక్తి వచ్చి నిన్ను అడుగుతున్నాడు. ఇది నీ విజయం!" నచ్చచెప్పాడు.

ఆమె మాట్లాడలేదు. "యశూ! మనం ఎవర్ని ఎక్కడుంచాలో తోటమాలిని చూసి నేర్చుకోవాలి! తెలివైన తోటమాలి గులాబీ మొక్కల్ని పాదులో పెంచుతాడు. ముళ్ళచెట్లని కంచె వేసేందుకు ఉపయోగిస్తాడు" చెప్పాడతను.

ఉపసంహారం : "వేణువై వచ్చాను భువనానికీ... గాలినైపోతాను గగనానికీ... ...."

ఓటమిలో స్ఫూర్తిని ఇస్తూ గమ్యంవైపు నడిపిస్తాడు నాన్న.



ఆ పాటకి ఎన్నిసార్లు వయొలిన్ ప్లే చేసినా యశస్వి కళ్ళు సజలాలవుతాయ్!

చివరగా ఆమెకి చాలా ఇష్టమైన ఇంకో పాట గాయని అందుకుంది. "ఎందరో మహానుభావులు... అందరికీ వందనములు..."

ఆ ప్రోగ్రామ్ అంత బ్రహ్మాండంగా జరుగుతుందని ఆమె కూడా అనుకోలేదు. చుట్టూ అంతమంది ఎప్పుడు చేరారో ఆమె గమనించనే లేదు.

చప్పట్లు మార్మోగిపోయాయ్! అందరూ ఆమెని ఆకాశానికి ఎత్తేశారు. కొంతమంది ఆమె ఆటోగ్రాఫ్ తీసుకుంటున్నారు. ఇంకొంతమంది ఆమెతో సెల్ఫీలు తీసుకుంటున్నారు.

జర్నలిస్టుల రకరకాల ప్రశ్నలు!

అంత హడావిడిలోనూ ఆమె కళ్ళు ఓ వ్యక్తి కోసం వెతుకుతున్నాయ్!

తన చిరునవ్వు కోసం ఐపీయల్ 20-20 క్రికెట్ మ్యాచ్ టికెట్లు తీసుకొచ్చినవాడు... తన సంతోషం కోసం గంధర్వ ప్రోగ్రామ్‌ని అరేంజ్ చేసినవాడు...

తన ప్రేమని అందంగా ప్రపోజ్ చేయటానికి తనని యువరాణిని చేసినవాడు...

తన చేయిపట్టుకుని ఒకనాడు గుడికి తీసుకెళ్ళి వయొలిన్ ప్లే చేయించినవాడు... తనని అన్నిరకాలుగా ఎలివేట్ చేసినవాడు... తన కోసం ఏం చేయటానికైనా సిద్ధంగా ఉండేవాడు. తన మదిని దోచినవాడు...

తన మనసయినవాడు... మనసునిండా నిండినవాడు... వాడు...వాడెక్కడా? దూరంగా ఎక్కడో చివరి వరుసలో విష్ణు కన్పించాడు.




ఆమె చెయ్యూపింది దగ్గరకు రమ్మన్నట్టుగా! అతను అందర్నీ తోసుకుంటూ దారి చేసుకుంటూ వచ్చాడు.అతను దగ్గరకురాగానే ఆమె రెండు చేతులూ సాచింది.

ఒక్కక్షణం కూడా సందేహించకుండా ఆమెని హగ్ చేసుకున్నాడతను.

"విష్ణూ! విల్ యు మ్యారీ మి?" అడిగిందామె ఆర్తిగా!

-: అయిపోయింది



సాయిరాం ఆకుండి

సెన్సేషనల్ సీరియల్

నానితో నిత్య

ఆరునెలల కాంట్రాక్ట్ జాబ్‌కి
దరఖాస్తులు కోరుతూ ఓ ప్రకటన–
"పెళ్ళికాని యువతులైవుండాలి
అందంగా బాగా చదువుకునివుండాలి
జాబ్ కాలపరిమితి ఆరునెలలు
సెలక్టయితే కోటిరూపాయలు"
అక్కడ చేరిన అమ్మాయిలంతా
"వావ్!" అంటూ ఆనందంగా
అరిచారు. ఐతే వారిలో
ఓ సందేహం – ఆ ఉద్యోగ
బాధ్యతలు ఏమిటా అని?!!
ఊరికే కోటిరూపాయలిస్తారా?!

చదవండి తెలుస్తుంది

20.7.2018 సంచికలో ప్రారంభం!

త్వరితగతి మోకాలు మార్పిడి

పూర్తి మోకాలు మార్పిడి అనేది తీవ్రమైన మోకాలు కీలు క్షీణత ఉన్న సందర్భాలలో చేయబడే శస్త్రచికిత్స. కీళ్ళ వ్యాధి, గాయం లేదా సాధారణ క్షీణతతో పాటుగా అనేక కారణాల చేత మోకాళ్ళు బలహీనమవుతాయి. మోకాలు మార్పిడి అనేది చాలా కాలం బెడ్ రెస్ట్ (విశ్రాంతి) మరియు దీర్ఘకాల ఫిజియోథెరపీ అవసరం అయ్యే చాలా బాధాకరమైన శస్త్రచికిత్స అనే అపోహ ఉంది.

త్వరితగతి మోకాలు మార్పిడి అనేది మోకాలు మార్పిడి యొక్క అన్ని అంశాలను ఒక సరళమైన, సూటిగా ఉండే మరియు అర్థం చేసుకోవడానికి సులభంగా ఉండే ఒక ప్రయాణంగా అనుసంధానిస్తుంది. శస్త్రచికిత్సకు ముందర వ్యాయామాల నుండి శస్త్రచికిత్స, పునరావాసం మరియు మార్పిడి అనంతర కదలిక వరకు ఈ కార్యక్రమం యొక్క పూర్తి సంరక్షణ మరియు సౌకర్యంపై కేంద్రీకృతమై ఉంటుంది.

ఒకవేళ మీకు మోకాలు మార్పిడి అవసరమయితే, మీ యొక్క వయస్సు మరియు సాధారణ ఆరోగ్యం ఆధారంగా మీకు త్వరిత-గతి శస్త్రచికిత్స అనుకూలంగా ఉండవచ్చు. సాధారణంగా ఐదు నుండి ఏడు రోజుల సమయం పట్టగా, మోకా-లు మార్పిడిల యొక్క విప్లవాత్మకమైన క్రొత్త పద్ధతి కారణంగా మా రోగులలో కొంతమంది వారి యొక్క ఆపరేషన్ తరువాత కేవలం 48 గంటలలోనే ఆసుపత్రి విడిచి వెళ్ళారు.

త్వరితగతి కార్యక్రమం కొరకు శ్రద్ధ, అంకింత భావం, క్రమశిక్షణ అవసరం - ఎందుకంటే మీరు సాధారణ రోగల కంటే ముందుగా ఇంటికి తిరిగి వెళతారు మరియు మీకు సౌకర్యవంతంగా ఉండే విధంగా మీకు మీ ఇంటివద్దనే ఒక భౌతిక చికిత్సకుని ద్వారా భౌతిక చికిత్స మరియు పునరుద్ధరణ నిర్వహించబడతాయి. రోగులను త్వరగా ఇంటికి పంపవలసిన అవసరం ఏమిటి? చాలా సరళంగా చెప్పాలంటే, రోగులు ఎంత త్వరగా ఇంటికి వెళితే వారికి అంత మన:శాంతిగా ఉంటుంది. వారికి త్వరగా నయమవుతుంది మరియు వారు ఎంతో ఆరోగ్యవంతంగా ఉంటారు.

త్వరితగతి మోకాలు మార్పిడి వలన ప్రయోజనాలు:

- శస్త్రచికిత్సకు ముందు జరిగే కౌన్సిలింగ్ కారణంగా రోగులకు విధానం మరియు ప్రక్రియ గురించి పూర్తి అవగాహన ఉంటుంది.
- నరాల నిరోధం, మోకాలులోకి ఇంజెక్షన్ మరియు క్రయోథెరపీ (శీతల వైద్యం)లను కలిగి ఉండే బహుళ నమూనా నొప్పి నిర్వహణా నియమావళి కారణంగా త్వరగా కోలుకుంటారు మరియు నొప్పి తక్కువగా ఉంటుంది.
- ఐసియులో ఉండవలసిన అవసరం లేదు కావున శస్త్రచికిత్స జరిగిన 2 గంటల తరువాత రోగులు గదికి చేరుకుంటారు మరియు కుటుంబంతో కలిసి ఆలస్యంగా భోజనం చేస్తారు. ఐసియులో ఉండడం గురించి ఆందోళన చెందే రోగులకు ఇది ఒక పెద్ద ఉపశమనం.
- రోగులు ఐసియుకు వెళ్ళరు మరియు సాంప్రదాయ మోకాలు మార్పిడి రోగల కంటే త్వరగా ఇంటికి పంపబడతారు కావున ఆసుపత్రిలో ఉండడం కారణంగా వచ్చే అంటువ్యాధుల ప్రమాదం కూడా తగ్గుతుంది.
- శస్త్రచికిత్స జరిగిన రోజు మధ్యాహ్నం నుండే ఫిజియోథెరపీ ప్రారంభించబడుతుంది. శస్త్రచికిత్స జరిగిన 24 గంటల లోగా రోగులను నిలుచోబెట్టడం మరియు నడిపించడం జరుగుతుంది.
- త్వరితగతి మోకాలు మార్పిడి కనీస తీవ్రత విధానం (మినిమల్లీ ఇన్వేసీవ్ అప్రోచ్ (ఎమ్ఐఎస్))ను ఉపయోగించి నిర్వహించబడుతుంది. పెద్ద గాటు (8 నుండి 12 అంగుళాలు) మరియు కండరాలు మరియు కండరాల స్నాయువుల యొక్క గణనీయమైన అంతరాయం అవసరమయ్యే సాంప్రదాయ పూర్తి మోకాలు మార్పిడికి భిన్నంగా ఇది చిన్న గాటును కలిగి ఉంటుంది. ఎమ్ఐఎస్ మోకాలు మార్పిడి 3 నుండి 4 అంగుళాల అతి చిన్న గాటుతో నిర్వహించబ డుతుంది.
- త్వరితగతి మోకాలు మార్పిడి అనేది క్రింద పేర్కొనబడిన అనేక కారణాల చేత ఒక పెద్ద ముందడుగుగా పరిగణించబడుతుంది. అందులో కొన్ని: తక్కువ కాలం పాటు ఆసుపత్రిలో ఉండడం, త్వరగా కొలుకొవడం, తక్కువ నొప్పి మరియు చాలా తక్కువ మచ్చలు.

మరిన్ని సలహాలు మరియు సూచనల కొరకు సంప్రదించండి




డా॥ నీలం వెంకట రమణారెడ్డి

MS, MCh Ortho (UK)

కన్సల్టెంట్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్

స్టార్ హాస్పిటల్స్, రోడ్ నెం.10, బంజారహిల్స్, హైదరాబాద్.







తండ్రి ప్రేమ ఆకాశంవంటిది...చేతికి అందదు కాని అన్నివేళలా ఆవరించే వుంటుంది.

అనిల్



పిల్లల ప్రభావం

పిఎదిగే పిల్లలపై తోటిపిల్లల ప్రభావం ఎక్కువగా వుంటుంది. అది పరోక్షంగానూ, ప్రత్యక్షంగానూ కూడా ఉండవచ్చు. వాళ్ళ ప్రభావంతో పిల్లల ప్రవర్తన మారుతున్నట్లు, వాళ్ళ వ్యక్తిత్వ ధోరణిని కోల్పోతున్నట్లు గుర్తిస్తే, తల్లిదండ్రులు ఆ విషయాలను పరిగణనలోకి తీసుకోవాలి.

ఒక్కోసారి తోటిపిల్లల ప్రభావంతో కొన్ని విలువలను, నైతికధోరణిని కోల్పోతుంటారు.

ఉదాహరణకు కొత్తగా అబద్ధాలు చెప్పడం, తోటి పిల్లల్ని హేళనచేయడం, తల్లిదండ్రుల్ని ఏదోక విషయాల్ని డిమాండ్‌చేస్తూ, పేచీలువేయడం,దొంగతనం వంటి కొత్త అలవాట్లు వారిలో కనపడుతున్నాయంటే స్నేహితుల ప్రభావమని అర్థంచేసుకోవచ్చు.

అలాగే స్నేహితుల ప్రభావం అనుకూలంగా వుండవచ్చు. ఇటువంటి ధోరణిని ప్రోత్సహించాలి. ప్రతికూల ప్రభావాల్ని మొగ్గలోనే తుంచేయాలి. *

టవర్లు ఎందుకు?

ఏ వీధిలో చూసినా సెల్ టవర్లు కనపడుతుంటాయి. సెల్‌ఫోన్‌లు అందుబాటులోకి వచ్చినతరువాత ఈ టవర్లు ఎక్కువగా కనపడుతున్నాయి. ఇవి లేకపోతే సెల్‌ఫోన్‌లకు సిగ్నల్ అందదు.

వేరే ప్రాంతంనుంచి సెల్‌ఫోన్లకు సిగ్నల్ అందాలన్నా, ఇటునుంచి అటువైపునకు అందాలన్నా దగ్గరలో సెల్ టవర్లు ఉండాలి.

మైక్రోవేవ్ తరంగాల ద్వారా సిగ్నల్స్ ఓ ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చేరుతుంటాయి. సెల్‌ఫోన్లు మైక్రోవేవ్ తరంగాలద్వారా పనిచేస్తాయికాబట్టి వాటిని తరచూ పునరుద్దీప్తం చేస్తూ ప్రసారం చేయాలి. సెల్ టవర్లు ఈ ప్రక్రియను నిర్వహిస్తాయి. *

ఆ సరదాలు వద్దు

స్కూల్‌లో కొత్త పిల్లలు రాగానే పాతవాళ్ళు ఏ నిక్‌నేమ్స్ పెట్టాలా అని ఉత్సాహపడుతుంటారు. అలా ఏవో ఒక పేర్లు సరదాగా పెట్టామని పిల్లలు ఆనందపడుతుంటారు.

ఈ విషయంలో అల్లరి కొన్నిసార్లు శృతిమించుతుంటుంది కూడా. కొన్ని సందర్భాలలో కొందరు పిల్లలు చేసే అల్లరి ఇంకొందరి పిల్లలకు అవమానకరంగా, హేళనగా ఉంటుంది. ఈ కారణంగా వారు చదువులో వెనుకబడిపోతారు కూడా.

పిల్లల్లో ఇటువంటి ధోరణి ఎప్పుడు కనపడినా ఇంట్లోని పెద్దవాళ్ళు, స్కూల్లో టీచర్లు తప్పనిసరిగా మందలించి, అడ్డుకోవాలి. ఇటువంటి పనులు మంచివికాదని అవగతం చేయాలి. *

ఎందుకు కడతారు?

పండుగలు, ఫంక్షన్ల సందర్భంలో గుమ్మాలకు మామిడి ఆకుల తోరణాలు కడతారు. అలాగే అరటి పిలకలు, కొబ్బరి ఆకులు కడుతుంటారు.

ఎందుకిలా? ఎక్కువమంది ఒక దగ్గరకు చేరినప్పుడు కార్బన్ డై ఆక్సైడ్‌వల్ల గాలి కలుషితం అవుతుంది. దీనివల్ల ఇతరత్రా ప్రభావాలుంటాయి.

మామిడి, అరటి, కొబ్బరి ఆకులు చెట్టునుంచి కోశాక కూడా చాలాసేపు కార్బన్ డై ఆక్సైడ్ పీల్చుకుని ఆక్సిజన్ వదిలే గుణం కలిగివుంటాయి.

ఆకుపచ్చని రంగు ఆహ్లాదంగా వుండి మానసిక ఆనందాన్ని, శారీరక ఆరోగ్యాన్ని ఇస్తాయి.

బొమ్మల పజిల్

ఈ రెండు బొమ్మల్లోగల పది వ్యత్యాసాలను గుర్తించండి. *





పురి జగన్నాథస్వామి నేత్రోత్సవం

(తేది : 28.6.2018)

సాధారణంగా అందరూ దైవాన్ని వేరుగా, మనని వేరుగా చూసుకుంటూ ఉంటాం. అయితే పురిలోని జగన్నాథ స్వామి (పురం అంటే శరీరం. ఆ శరీరంలో ఉండేవాడనే అర్థంలో 'పురి' అనడం సరైనది తప్ప పూరీ అనకూడదు) మాత్రం పూర్తిగా మనుష్యులకి ప్రతిబింబంగా కన్పిస్తాడు.

రోజూ ఆయన రూపాన్ని ఎదురుగా ఉన్న అద్దంలో ప్రతిబింబించేలా చేసి ఆ కన్పించే ప్రతిబింబానికే స్నానం (దర్పణ స్నానం) చే(యి)స్తారు.

అయితే ఈరోజున మాత్రం జగన్నాథ బలభద్ర సుభద్రలకి ప్రత్యక్ష విగ్రహాలకి(మూలవిరాట్టులు)స్నానాన్ని చేయించి ఆ స్నానకాలంలో ఏమాత్రం మూయని కండ్లని దర్శించుకోవలసిందని చెప్తూ ఆ ఉత్సవాన్ని (వేడుక) నేత్రోత్సవంగా చెప్తారు.

ఈ స్నానం ముగిసిన వెంటనే మూలవిరాట్టులకి రొంప, జలుబు చేసిందంటూ చీకటిగదిలో ఉంచి మూలికావైద్యాన్ని చేస్తారు. మరి కొంత కాలంపాటు కన్పించని దేవతల కళ్ళకి నమస్కరించుకుంటారు. అందుకే నేత్రోత్సవం అంటారు. ❐

సత్యాన్వేషణ

శ్రీ జగన్నాథస్వామి స్తుతి

భుజే సవ్యే వేణుం శిరసి శిఖిపింఛం కటితటే
దుకూలం నేత్రాంతే సహరి కటాక్షం విదధతే
సదాశ్రీమత్ బృందావన వసతి లీలాపరిచయః
జగన్నాథస్వామీ నయనపథగామీ భవతు మే

శ్రీ జగన్నాథుడు శ్రీకృష్ణరూపంలో ఉన్నప్పుడు కుడిచేతిలో వేణువుని పట్టుకునివుంటాడు. తలపై నెమలిపింఛం ఉంటుంది. నడుముపై పీతాంబరం ఉంటుంది. కళ్ళకొసలలో తోటిమిత్రులపై ఆయన దయావీక్షణం ప్రసరిస్తూవుంటుంది. ఎల్లప్పుడూ బృందావనం ప్రాంతంలోనే నివసించడానికి కృష్ణుడు ఉత్సాహపడుతుంటాడు. ఆ కృష్ణరూపుడైన శ్రీ జగన్నాథస్వామికి నమస్కారము. ❐



ఏరువాక పున్నమి

(తేది : 28.6.2018)

జ్యేష్ఠపూర్ణిమనాడు చేసే ఏరువాక పున్నమి హలపూజా, అలాగే వృష(భ) పూజ అనేవి. 'అన్నాద్భవంతి భూతాని' అని వేదం చెప్పిన మాట.

అన్నంద్వారానే లోకంలో ఉన్న 84 లక్షల జీవరాసులూ బతుకుని సాగించగలుగుతున్నాయి. అదుగో అలాటి అన్నాన్ని సాధించడానికి చేసే ప్రయత్నమే మొదటగా హలపూజ అనేది.

నాగలిని బయటికి తీసి పసుపు, కుంకుమలతో పూజించి, హారతినిచ్చి, అక్షతలని వేసి ఆ హలం (నాగలి) తమ జీవికకి ఆధారమనే భావనతో దానికి ప్రదక్షిణలని చేస్తారు. పొలం యజమానులైన దంపతి.

ఈ ఏరువాక పున్నమినాడు వృష పూజకూడా జరుగుతుంది.

అంటే యజమానే ఎద్దుని తోలుకెళ్ళి, చక్కగా వరిగడ్డితో తోముతూ, దాన్ని స్నానం చేయించి ఒడ్డుకి తెచ్చి ఆరబెట్టి ఆ మీదట దాని కొమ్ములకీ, నడుముకీ చక్కని పుష్పాలమాలల్ని కట్టి,అందంగా అలంకరించి,

మెడలో గంటలనీ, మువ్వలనీ కట్టి ఊరంతా ఊరేగిస్తారు- ఈ జాతివలన మనంఅన్నాన్ని తినగలుగుతున్నామని తెలియజేస్తూ.

కూతురే బంగారం తండ్రికి... భార్యకన్నా కూతురునే ఎక్కువగా ప్రేమించేవాడే నాన్న.





అదే! అదే! అదే! నేను కోరుకున్నది

"ఏవోయ్ భార్యామణీ! ఎక్కడున్నావ్?" అంటూ ఓ గావుకేక పెట్టాడు సదరు మన అప్పారావు వాకిట్లోంచే.

"ఇంతోసి కొంపలో ఎక్కడుంటాను? ఇదేమైనా లంకంత కొంపా ఏమిటి?" భర్తకి వినపడేలా గొణిగింది భాగ్యమనబడే ఆ భార్యామణి.

అదేమీ పట్టించుకోకుండా 'ఇదిగోనోయ్ నా జీతం' అని జేబులో చేయిపెట్టాడు అప్పారావు.

భాగ్యం సంబరంగా అందుకుందామని చేయి సాచింది. అంతలోనే, "వద్దులే, నీ చేతికిస్తే, అంతా దుబారా చేస్తావ్" అంటూనే జేబులోంచి చేయి తీసేశాడు. భాగ్యం తెల్లబోయి చూసింది.

'ఏమిటీ దుబారానా? నేనా? అయినా నా పిచ్చి కాకపోతే ఏనాడూ జీతంరాళ్ళు నా చేతిలో పోశాడు కనుక' నిట్టూర్చింది భాగ్యం.

రాత్రేమో తొందరగా భోంచేసి ఎనిమిది కల్లా లైట్లార్పి పడుకోవాలంటాడు.

ఇదంతా భార్యమీద వల్లమాలినప్రేమ అనుకుంటే మీరు తప్పులో కాలేసినట్టే. అయితే దేనికంటారు?

లైట్లు, ఫ్యాన్లు వేయకుండా కరెంటు ఆదాచేయ డానికి. అప్పారావు పేరుకు మాత్రమే అప్పారావు. ఎవ్వరినీ అప్పడగడు. ఎవరివద్దా ఒక్క పైసా అప్పు తీసుకోడు. అదీ అతని పాలసీ...దానికితోడు అతని ఇంటిపేరు పిల్లి. అందరూ అతన్ని పిసినిగొట్టు అప్పారావనే పిలుస్తారు.



ఓ రోజు... "ఏమండీ, నేనూ ఉద్యోగం చేస్తానండి" అంటూ భర్తని గోముగా అడిగింది భాగ్యం.

"ఉద్యోగమా, అయినా నీకెవడిస్తాడే ఉద్యోగం?" అప్పారావు మొహంలో రంగులు మారిపోతున్నాయి. అప్పారావుకు పెళ్ళాం ఉద్యోగం చేయడం సుతరామూ ఇష్టంలేదు కాని, పగలంతా ఇంట్లో కరెంటు మిగులు, పైగా జీతంలాభం.

లోపల సంతోషంగానే వుంది.

"జీతం మాటేంటి?"

"నెలకి ఎనిమిది వేలు"

డా॥ మద్దాళి ఉషాగాయత్రి

'అమ్మో ఎనిమిది వేలే!' అని మనసులో అనుకొని, పైకి 'సరేలే' అన్నాడు. భాగ్యం మొహం వెలిగిపోయింది.

ఉద్యోగంలో చేరిన నెలంతా హాయిగా హ్యాపీగా గడిచిపోయింది.

నెలతిరిగాక జీతం రాగానే మొదలైంది అసలు భాగోతం.

మొత్తం జీతం అప్పారావు చేతికివ్వాల్సిందే. దాంట్లోంచి అణాపైసలతోసహా లెక్కగట్టి కొంత బస్సుచార్జీలకని ఇస్తాడు. భాగ్యానికి ఈ పిసినిగొట్టు మొగుడితో ఊపిరాడ్డంలేదు.

ఇటు ఇంట్లో వున్నా సుఖం లేదు. అటు బయటికెళ్ళినా సుఖపడనీడు. భాగ్యానికి బుర్ర అంతా గందరగోళంలా తయారయింది.

తన మనసులో మాటని, గుండెల్లోని బాధని చెప్పుకోవాలంటే ఎవరూ లేరనుకునే భాగ్యానికి ఉద్యోగమిచ్చిన కంపెనీ మేనేజరు శేషగిరి కనిపించాడు.

రోజూ లంచ్ లవర్లో, ఇంట్లో తను అనుభవిస్తున్న నరకం అతనితో వెళ్ళబోసుకొనేది. భర్త వ్యవహారాన్ని పూస గుచ్చినట్టు చెప్పుకునేది.

శేషగిరి స్వతహాగా చాలా మంచివాడు, నిదానస్తుడు.భాగ్యం బాధని తన బాధగా భావించి, అన్నీ ఓపిగ్గా వినేవాడు. క్రమేపీ భాగ్యం, శేషగిరిల మధ్య మంచి స్నేహం కుదిరింది.

శేషగిరి తన విషయంలో తీసుకునే శ్రద్ధ గమనిస్తే తను రోజురోజుకీ ఏం కోల్పోతోందో భాగ్యానికి స్పష్టంగా తెలిసొస్తోంది. మెల్లగా అప్పారావుకి కూడా భార్య ప్రవర్తనలో ఏదో తేడా కనిపించింది. ఇదివరకట్లాగా భాగ్యం తనతో ఏ గొడవా పడటంలేదు సరికదా!

ఒక్క పది రూపాయలు కూడా అడగట్లేదు పొద్దుననగా వెళ్ళిన మనిషి సాయంకాలం చీకటిపడ్డాకవస్తోంది.

తనతో ఎక్కువ సమయం గడపట్లేదు. ఇంట్లో పనులేవీ పెద్దగా పట్టించుకోవట్లేదు. 'కారణం ఏమైవుంటుందబ్బా' అప్పారావు బుర్రలో గిరగిరా తిరుగుతున్నప్రశ్న.

దానికితోడు ఓరోజు "ఏవండీ మీ బ్యాంక్ అకౌంట్స్‌లో మీ పేరుతోపాటు నా పేరు కూడా జాయిన్ చెయ్యొచ్చు కదా?" అని అడిగింది.

అప్పారావు గుండెల్లో రాయిపడింది.

'ఎప్పుడూలేంది ఈ రోజేంటి ఇలా అడుగుతోంది?'మనసులో ఏదో శంక. ఎలా సమాధానం చెప్పాలో తెలీక. 'సరే చూద్దాంలే' అని అనేశాడు కాని, లోలోపల ఏదో తెలీని భయం.

ఓ రోజు సాయంకాలం అప్పారావు ఇంటికొచ్చేసరికి హాల్లో లైటు వెలుగుతోంది. తలుపులు దగ్గరగా వేసివున్నాయి. లోపల్నించి ఏవో మాటలు వినబడ్డాయి. అప్రయత్నంగా గుమ్మం ఇవతల ఆగిపోయాడు.

"ఇంక నావల్ల కాదు బాబు ఈ మనిషిని భరించడం. మరీ ఇంత పీనాసితనమా?"

"ఆవేశపడకు భాగ్యం! సమయం రానీ..."అన్నాడు శేషగిరి.

"దేనికీ నేను చావడానికా?ఇన్నేళ్ళుగా ఎలాంటి బతుకు బతుకుతున్నానో, మీ దగ్గర నేను ఏదీ దాచలేదు.

నా జీవితం ఏంటో, నేను పడుతున్న బాధేమిటో మీకు నేను వేరే చెప్పక్కరలేదనుకుంటాను" సన్నగా రోదిస్తున్న కంఠం భాగ్యందని గుర్తించాడు.

"సరే! సరే! అయినా కొద్దిగా ఓర్పు వహించు" అన్నాడు శేషగిరి.

"అర్థంకాని మనిషి నా భర్త శేషగిరి గారు! నా బాధేమిటో అర్థంచేసుకోలేని వ్యక్తి. భార్య అంటే ఏమిటో బోధపడని ఓ జడపదార్థం.ఆనందానికి అర్థం తెలియని అల్పుడు.

ఆడదాన్ని. అందునా భార్య మనసెరిగి మసులుకోవడం చాతగాని ఓ మరమనిషి. ఇంక ఎంతమాత్రం భరించే శక్తి నాకులేదు. రాను రాను నశించిపోతోంది. తొందరగా ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలి, దానికి మీ సాయం కావాలి"

శేషగిరి ఓదార్పుగా అన్నా, అతని గొంతు స్థిరంగా వుంది. బయట వున్న అప్పారావుకి ముచ్చెమటలు పోశాయి. అసలేం జరుగుతోంది లోపల? నాకు తెలియాలి! తెలియాలి!! తెలియాలి!!! అని మూడుసార్లు అనుకున్నాక మొట్టమొదటిసారిగా వెన్నులోంచి చలి పుట్టుకొచ్చింది.

ఏం చెయ్యాలో తోచక, వెంటనే ఆటో ఎక్కి, నాలుగు రోడ్ల కూడలిలో వున్న ఓ పెద్ద హోటల్‌కెళ్ళి, శుభ్రంగా భోజనంచేశాడు. పాన్ పట్టించాడు.

దమ్ము కొట్టాడు. మళ్ళీ ఆటో ఎక్కి

ఇంటికొచ్చాడు. ఆటోవాడి దగ్గర చిల్లరలేదంటే మీటర్ కన్నా ఎక్కువ డబ్బులిచ్చేశాడు. ఆశ్చర్యం! అప్పారావుకి జీవితంలో మొదటిసారిగా అదే ఆశ్చర్యంగా డబ్బు, ఖర్చు ఇవేవీ గుర్తుకురాలేదు.

భాగ్యానికి తను ఓ సమస్యగా మారినట్టు తోస్తోంది. ఇంటికొచ్చాక భాగ్యంతో ఏమీ మాట్లాడలేదు.

భాగ్యం నిద్రపోయాక లైటు వేసుకొని కూర్చొని, తెల్లార్లూ తెగ ఆలోచించాడు.

ఎప్పుడో వేకువజామున నిద్ర పట్టింది.అంతలో ఓ పీడకల రావడంతో కెవ్వున కేక పెట్టి లేచాడు.

ఒళ్ళంతా చెమటతో తడిసిపోయింది. అప్పారావు విపరీతంగా వణికిపోతున్నాడు.

అమ్మో! తెల్లవారుజామున వచ్చేకలలు నిజమవుతాయంటారు. ఎలాగా? లోలోపల దడ వస్తోంది. అప్పారావు అరుపుకి భాగ్యం అదిరిపడి లేచింది. అటు చూస్తే లైటు వేసివుంది.

ఎన్నడూ లేనిది ఈ రోజు ఫ్యాను స్పీడుగా తిరుగుతోంది. అటు చూస్తే మంచంమీద నిటారుగా కూర్చునివున్న భర్త. భాగ్యానికి ఏమీ అర్థంకావటంలేదు. "ఏమైందండీ" అని భర్తని గట్టిగా తట్టింది. అప్పారావు ఉలుకు, పలుకు లేదు. వంటింట్లోకి వెళ్ళి పాలు వేడిచేసి పట్టుకొచ్చింది. అప్పారావు కళ్ళప్పగించి భార్యనే చూడసాగాడు.

పైన ఫ్యాను తిరుగుతున్నా, రూమ్‌లో లైటు వెలుగుతున్నా, ఇవేవీ అతనికి ఖర్చులా కనిపించట్లేదు. ఇందాక సాయంకాలం ఆటో, హోటలు భోజనం వగైరా ఖర్చులు కూడా దుబారాలా అనిపించట్లేదు.

శేషప్రశ్నలా ఒకటే గోచరిస్తోంది అతని కళ్ళముందు. ఇప్పటికైనా తాను మారకపోతే భాగ్యం తనకుదక్కదు. ఇలా మూర్ఖంగా ప్రవర్తిస్తే భార్యాపోతుంది,ఆ తర్వాత భాగ్యం (ధనం) వున్నా అదీ పోతుంది. ఇటీవల భార్య ప్రవర్తనపై అనుమానం వచ్చినా అందులో తన ప్రమేయం ఎంతుందీ అన్నదే శేష ప్రశ్న. అప్పారావుకి ఏదీ బోధపడటంలేదు.



నిజానికి శేషగిరి ప్రశ్నే కాదు. వాస్తవానికి శేషగిరి ఓ సమాధానం. అప్పారావు మూర్ఖపు నైజానికి నలిగిపోతున్న భాగ్యాన్ని ఓదార్చిన ఓ స్నేహితుడు. మంచితనానికి మారుపేరైనా ఓ మనిషి ఇంట్లో భర్త ఉండగా, అతనితోనే మనసులోని మాటలని చెప్పుకోవలసిన దౌర్భాగ్యం ఎందుకు కలగాలి?

> **కొడుకులమీద కోపం... కూతురుమీద కరుణ ఏకకాలంలో చూపించగలడు తండ్రి.**

'ధర్మేచ అర్థేచ కామేచ, మోక్షేచ నాతి చరామి' అని పెళ్ళినాటి ప్రమాణాలకి విలువేది?

తన పద్ధతి నడవడికగానీ మార్చుకోకపోతేజరిగే పర్యవసానాలకు బాధ్యుడు మాత్రం తానే అని స్పష్టంగా అర్థం అయింది. పక్కనే పడుకున్న భార్యని చూశాడు. భవిష్యత్తంటే భర్తే అన్న గట్టి నమ్మకంతో గాఢ నిద్రపోతున్నట్టుగా అనిపించింది.

'భాగ్యం' అని ప్రేమగా వినిపించేసరికి అలసిపోయి మంచినిద్రలో వున్న భాగ్యం టక్కున కళ్ళు తెరిచింది. రూమ్‌లో లైటు వేసివుంది. కిటికీలోంచి బయటకు చూసింది. అప్పుడే చీకటితెరలు తొలగి ఉదయభాస్కరుడు తూర్పున ఉదయిస్తున్నాడు. ఆశ్చర్యపోయి గోడ గడియారంకేసి చూసింది.

మరింత ఆశ్చర్యపోయింది టైము ఇంకా ఆరవలేదు. ఎదురుగుండా భర్త కాఫీకప్పుతో ప్రత్యక్షమయ్యేసరికి ఈసారి మూర్ఛపోయినంత పనయింది.

"ఏమిటీ విపరీతం?"

భాగ్యానికి నోటమాట రావడంలేదు. అప్పారావు మంచంమీద పక్కన కూర్చుంటూ

"తొందరగా లేచి తయారవు. పక్క వీధిలో ఓ మంచి పెద్ద ఇల్లు చూశాను. నీకు నచ్చితే అడ్వాన్స్ ఇచ్చి వద్దాము సరేనా?" అన్నాడు. "పెద్ద ఇల్లా!" భాగ్యానికి ఈ వ్యవహారం ఏదీ జీర్ణంకావడంలేదు.

"అవును పెద్ద ఇల్లే!"

భాగ్యానికి ఇదంతా నమ్మశక్యం కావడంలేదు. తెల్లవారుజామున వచ్చే కలలా వుంది. ఇన్నేళ్ళూ తను అలాంటి కలల్నే నిజమనుకుంటూ గడిపేది.

భర్తని తదేకంగా చూస్తున్న భాగ్యానికి అతనిలో ఓ గొప్ప మార్పు కనిపించింది. స్వచ్ఛమైన మనిషిగా గోచరించాడు. మొదటిసారిగా భర్తను ప్రేమగా మనస్ఫూర్తిగా దగ్గరకు తీసుకుంది.

'ఇదే! ఇదే! నేను! కోరుకున్నది' తృప్తిగా కళ్ళు మూసుకుంది. కల కరిగిపోతుందేమోనన్న అనుమానం ఇసుమంతైనా లేదు భాగ్యానికిప్పుడు.

భర్తలో ఈ మార్పురావడానికి తనకు సహకరించిన శేషగిరికి మనసులోనే మౌనంగాకృతజ్ఞతలు తెలుపుకుంది. ఇక్కడో దేవరహస్యం సుమా!

హడావుడిలో అప్పారావుకి వచ్చిన కలేమిటి? దాని మాటేమిటి? పారాహుషార్! తస్మాత్ జాగ్రత్త. భాగ్యం ఆస్తి అంతా రాయించేసుకుని శేషగిరితో కలిసి తనను చంపడానికి ప్లాను వేసినట్టుగా వచ్చిన భయంకరమైన ఓ పీడకల.

అయినా టీవీలో ఈ మధ్య ఇలాంటి కేసులే పదేపదే చూపించడంతో అప్పారావుకి అనుమానంతో అలాంటి కల వచ్చుంటుంది. అందులో సందేహం లేదు సుమా!

పోనిద్దురూ కారణం ఏదైతేనేం అప్పారావు మారాడుగా అదేగా మనం కోరుకున్నది. మనకి కావల్సింది కూడా. శుభం భూయాత్!

అప్పారావుకి వచ్చిన కల ఫలితంగా భాగ్యం కలలన్నీ నెరవేరాలని, ఇద్దరూ బోల్డెంత డబ్బులు ఖర్చు పెట్టాలని ఆశిద్దాం.



అయామ్ నాట్ ప్రెగ్నెంట్

పెళ్ళయిన విషయాన్ని గోవాపిల్ల ఇలియానా ఇంత వరకు కన్ఫర్మ్ చేయలేదు కాని, తాను గర్భవతిని కాను అంటూ మాత్రం ఖండించింది.

ఇలియానా గర్భవతి అంటూ ఈ మధ్య ముంబయిలో అదేపనిగా వినిపిస్తున్నది.

ఇవి చెవినపడ్డ ఇల్లీ ఓ స్టేట్‌మెంట్ విసిరింది.

"నేను ప్రెగ్నెంట్ కాదు. ఒకవేళ అయివుంటే అందరికంటే ముందు నేనే సంతోషించేదాన్ని. ఎప్పటి నుంచో తల్లి కావాలన్న కోరిక నాకూ ఉంది. కాని, అందుకు చాలా టైముంది. ఇప్పట్లో గర్భం దాల్చాలని అనుకోవడంలేదు" అంటూ వివరించింది.

పెళ్ళికబురు మాత్రం మరోమారు దాటేసింది. అసలేమిటో ఈమె గోల? పెళ్ళయిందని స్పష్టంచేస్తే వచ్చిన తంటా ఏమిటట?

చందమామ రావే

కుదిరిన రోగం



ఒక ఊళ్ళో పిసినిగొట్టు ధనికుడు ఉండేవాడు. ఐతే అతను గొప్ప తిండిపోతు. తనమటుకు తాను పంచభక్ష్యపరమాన్నాలూ తినేవాడు. కాని ఇతరులకుఎంగిలిచెయ్యికూడా విదిల్చేవాడుకాడు. ఆయనకు భార్యా,ఇద్దరు బిడ్డలూఉన్నారు.ఆయన వారిని కూడా కడుపునిండా తిననిచ్చేవాడు కాడు.

భద్రయ్యకు పొరుగున పాపయ్య అనేఒక పేదవాడు ఉన్నాడు. అతగాడికి కూడా భార్యా, ఇద్దరు పిల్లలూ ఉన్నారు.తనకు కలిగినంతలో అతడు భార్యాబిడ్డలతో సమంగా అనుభవిస్తూ ఉండేవాడు.

ఒకరోజు పాపయ్య కొడుకు భద్రయ్య ఇంటికివెళ్ళాడు. ఆ సమయంలో భద్రయ్య తన ఇంటివరండాలో కూర్చుని బత్తాయి పళ్ళు తింటున్నాడు. భద్రయ్య పిల్లలిద్దరూ ఆశగా తండ్రివంక చూస్తున్నారు. కాని ఆయన వాళ్ళవంకచూడటంలేదు. ఆయన దృష్టి పాపయ్య కొడుకుమీద పడింది.







సేకరణ : చందమామ రావే

"ఎందుకురా ఇలా వచ్చావ్?" అని భద్రయ్యవాణ్ణి అడిగాడు చిరాకుగా.

"చంద్రాన్నీ, లక్ష్మినీ ఆడుకునేందుకు తీసుకువెళదామని!" చెప్పాడు పాపయ్య కొడుకు.

"పొండిరా! పోయి వాళ్ళింట్లో ఆడుకోండి"అన్నాడు భద్రయ్య తన పిల్లలతో. చంద్రమూ, లక్ష్మీ పాపయ్య కొడుకు వెంటవెళ్ళారు. వాళ్ళు పాపయ్య ఇల్లు చేరినాక పాపయ్య కొడుకు భద్రయ్య కొడుకును "అదేమిట్రా మీకు పెట్టకుండా మీ నాన్న బత్తాయిపళ్ళు తినేస్తున్నాడు" అని అడిగాడు.

"ఆయనెప్పుడూ అంతే!" అన్నారు భద్రయ్య పిల్లలిద్దరూ ఏకకంఠంతో.

పాపయ్య కొడుకు లేచి "మీరిక్కడే ఉండండి. ఇప్పుడే వస్తా" అని భద్రయ్య పిల్లలకు చెప్పి వైద్యుడు రంగనాథం ఇంటికి పరిగెత్తి వెళ్ళాడు.

పాపయ్య కొడుకు వెళ్ళే సరికి రంగనాథం ఇంట్లోనే ఉన్నాడు. వాడు ఆయనకు నమస్కారం చేసి "మా పొరుగింటి భద్రయ్యగారు చాలా జబ్బుగా ఉన్నారు. ఆయన డబ్బు కక్కుర్తికొద్దీ వైద్యం చేయించుకోవడం లేదు. మీరు ఆయన్ను రక్షించాలి" అన్నాడు.

పాపయ్య కొడుకు చెప్పినది వింటూనే ఆయన లేచి, మందుల సంచీ తీసుకుని భద్రయ్య ఇంటికి వెళ్ళాడు. రంగనాథం వెళ్ళేసరికి భద్రయ్య వరండాలో కుర్చీలో కూర్చుని ఉన్నాడు. రంగనాథాన్ని చూసి ఆయన ఆశ్చర్యపడుతూ లేచి, "ఏమిటి ఇలా దయచేశారు?" అని అడిగాడు.

రంగనాథం నవ్వి "మీకోసమే, మీ ఆరోగ్యం సరిగా లేదట గదా?" అన్నాడు.

"నా ఆరోగ్యానికేం? పిడిరాయిలా ఉన్నాను" వైద్యుణ్ణి నేను పిలిపించుకోలేనూ?" అని భద్రయ్య ఆ కుర్రవాణ్ణి కోపంగా అడిగాడు.

"మీరు పిసినిగొట్టుగద! డబ్బు ఖర్చయిపోతుందని వైద్యం చేయించు కోవటంలేదేమో అనుకున్నాను. రంగనాథంగారు ఊరికే వైద్యం చేస్తారని మీకు తెలీదేమోనని, ఆయనింటికి పరిగెత్తాడు. నాన్నా!" అని భద్రయ్య కొడుకు చంద్రం అన్నాడు.

ఆ మాట విని భద్రయ్యకు చాలా కోపం వచ్చింది. ఆయన పాపయ్య కొడుకుతో "ఏంరా, నేను పిసిని గొట్టునని నీకు తెలిసింది గద! అందుకే నేను నా పిల్లలకు పెట్టకుండా పళ్ళు తింటున్నానని గ్రహించలేకపోయావా?" అన్నాడు.

"అలా అనకండి. మీరేమీ కంగారుపడవద్దు. నేను మీకు ఉచితంగా వైద్యం చేస్తాను" అన్నాడు రంగనాథం. భద్రయ్య నవ్వి నేను జబ్బుపడ్డానని మీకెవరు చెప్పారు?" అని అడిగాడు.

"మీ పొరుగింటి పాపయ్య కొడుకు చెప్పాడు" అన్నాడు రంగనాథం. భద్రయ్యకు చాలా కోపం వచ్చింది. వెంటనే పక్క ఇంటికి వెళ్ళి పాపయ్య కొడుకును పిలుచుకుని వచ్చాడు.

రంగనాథం పాపయ్య కొడుకువంక కోపంగా చూసి, "ఏంరా, ఈయనకు జబ్బన్నావు? మనిషి నిక్షేపంలా ఉంటే?" అని అడిగాడు.

పాపయ్య కొడుకు నింపాదిగా-

"ఈయన పిల్లలకు పెట్టకుండా బత్తాయిపళ్ళు తింటున్నారు. మా నాన్న మాకుపెట్టకుండా ఏ పండూ తినడు. కాని జబ్బుచేసినప్పుడు మాత్రం తనుఒక్కడే తింటాడు ఎందుకంటే, ఎక్కువ కొనుక్కునేందుకు మాకు డబ్బులేదుగా!" అన్నాడు.

"అయితే పిల్లలకు పెట్టకుండా పళ్ళు తింటున్నానని నాకు జబ్బు చేసిందంటావా? నాకు జబ్బు చేస్తే

"మా నాన్న జబ్బుచేసినప్పుడు పళ్ళు తను ఒక్కడే తింటాడే, అప్పుడు ఆయన కళ్ళనీళ్ళు పెట్టుకుని ఎంత పిసినిగొట్టు కూడా కన్నబిడ్డలకు పెట్టకుండా తాను తినడు. కాని నేనుమాత్రం మీకు లేకుండా పళ్ళు తినేస్తున్నాను అంటాడు.

అందుకని మీకు జబ్బే చేసి ఉండాలనుకున్నాను" అన్నాడు పాపయ్య కొడుకు నింపాదిగా.

భద్రయ్య మొదట ఉలిక్కిపడ్డాడు. తరువాత ఆయన తమాయించుకుని పాపయ్య కొడుకు భుజం తడుతూ రంగనాథంతో "రంగనాథంగారూ, వీడు చెప్పినది నిజం! చాలాకాలంగా నేను జబ్బుతో బాధ పడుతున్నాను. అందుకే ఇంతకాలమూ నేను కట్టుకున్న ఇల్లాలినీ, కన్నబిడ్డలనూ సుఖపెట్టలేకపోయాను. వీడు మిమ్మల్ని తీసుకునిరావడం నాకు మంచిదే అయింది" అన్నాడు.

ఆరోజు రాత్రి భద్రయ్య రంగనాథం కుటుంబానికీ, పాపయ్య కుటుంబానికీ విందు చేశాడు. భద్రయ్య పిల్లలు మొదటిసారిగా మంచి వంటకాలు రుచి చూశారు. ఆ తరువాత మరెన్నడూ వాళ్ళు చిరుతిళ్ళ కోసం మొహం వాచిపోలేదు.

వసుంధర

Q&A సెక్స్ AND సైకాలజీ

If one fail to get enough sex then life turns miserable

సిహెచ్.ఆర్. గుంటూరు

నాది టూరింగ్ జాబ్. సాధారణంగా రాత్రి ఇంటికి చేరేసరికి 11-12 గంటలవుతుంది. ఆ టైమ్‌కి మా ఆవిడ నిద్రలో ఉంటుంది. అంత టూర్‌చేసి వచ్చినతర్వాత సెక్స్‌లో పాల్గొంటే తప్ప నాకు నిద్రపట్టదు. నిద్రపోతున్న మా ఆవిడతో సెక్స్‌లో పాల్గొని ఆపైన నేను నిద్రపోతాను.

ఒకవేళ ఆమె నిద్రపోతోందని నేను సెక్స్‌లో పాల్గొనకపోతే ఉదయం నేను లేచినతర్వాత ఏదో అసంతృప్తి అనిపిస్తుంది. రతిలో పాల్గొంటేనే నాకు హాయి అనిపిస్తుంది. భార్య నిద్రపోతున్నప్పటికీ సెక్స్ చేయడంవలన ఆమెకి ఏమైనా నరాల బలహీనత వచ్చే ప్రమాదం ఉందా? సలహా చెప్పండి.

నిద్రలో ఉన్న స్త్రీతో శృంగారంలో పాల్గొన్నప్పటికీ ఆమెకి ఏమీ అవదు. నిద్రమత్తులో కూడా వాళ్ళు శృంగారానికి సహకరిస్తూనే ఉంటారు.



డా॥జి. సమరం

మీరు రోజంతా అలిసిపోయి వచ్చినతర్వాత సెక్స్‌లో పాల్గొంటే హాయి అనిపించడానికి కారణం సెక్స్‌లో పాల్గొన్నప్పుడు ఎండార్ఫిన్స్ విడుదల అవడమే.ఎండార్ఫిన్స్ అలసటని తొలగిస్తాయి. చక్కని నిద్ర పట్టిస్తాయి. హాయి అనిపిస్తాయి.

మీ దాంపత్య విషయంలో మీ శ్రీమతి పగటిపూట కొంతసేపు నిద్రపోయి రాత్రి మీరు వచ్చినప్పుడు మెలకువగా ఉండటం మంచిది.

ఆమె కూడా మీతోపాటు మెలకువగా ఉండి శృంగారంలో పాల్గొంటే మీలాగా ఆమెకూడా చక్కని తృప్తి, హాయిని పొందగలరు. అందుకని ఆమెను అలా ప్లాన్ చేసుకోమనండి.

సి.ఎమ్. చిలకలూరిపేట

నేను ఒక స్త్రీతో సంభోగంలో పాల్గొన్నాను. ఆమె ఫ్యామిలీ లేడీ.సంభోగం అయిన తర్వాత చూసుకుంటే నా పురుషాంగానికి బాగా రక్తం అంటుకుని ఉంది. రక్తాన్ని చూడగానే నాకు భయం వేసింది.

ఏమిటీ రక్తం అని ఆమెను అడిగాను. నాకు తెలి

కోరికలు అణుచుకుంటే మొదటికే మోసం

సెక్స్ గురించిన అనేక సందేహాలలో ఒకటి సెక్స్‌కి దూరంగా ఉండటం. సెక్స్ ఆలోచనలు మనిషిని పాడుచేస్తాయి.

కామం అనేది పాపంవంటి మాటలను నమ్మి సెక్స్‌కి దూరమయ్యే పురుషులున్నారు. సెక్స్ వద్దనుకుని సన్యాసులుగా మిగిలిపోవటం అనేది వ్యక్తిగతమైన ఇష్టం. అయితే అది మంచిపని కాదు.

ఇక వివాహం చేసుకుని సెక్స్‌కి దూరంగా ఉండే పురుషులు తమ ఆరోగ్యాన్ని తమంతతాముగా పాడు చేసుకుంటున్నట్టు. పురుషాంగంలో కండరాలే కాని ఎముక ఉండదు. అయినా ఎముక ఉన్నంత బలాన్ని సెక్స్ సమయంలో సంతరించుకుంటుంది.

కండరాలు దేనికైనా వ్యాయామం అవసరం. వ్యాయామంవల్ల కండరాలకు ఆక్సిజన్ సరఫరా మెరుగ్గా సాగి వాటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. ఒక వయసు తర్వాత యవ్వనంలోకి అడుగు పెట్టినవారికి రాత్రివేళ వారికి తెలియకుండానే అంగం స్తంభిస్తుంది. వారికి తెలియకుండానే స్ఖలనము జరిగిపోతుంది.

అది చూసుకుని తానేదో తప్పుచేస్తున్నామనుకుంటారు కొందరు. కాని వాస్తవంలో పురుషాంగం తన ఆరోగ్యంకోసం ఒక రకమయిన వ్యాయామం చేస్తున్నది. తరచుగా స్తంభించటంద్వారా ఆక్సిజన్‌ని అందుకుంటున్నది.

యుద్ధానికి సన్నద్ధమయ్యే సిపాయివలె తనంత తాను సిద్ధమవుతున్నది అంగం. పురుషాంగానికి స్తంభన అవసరం. అది స్తంభించక మెత్తబడివుంటే దాని ఆరోగ్యం సక్రమంగాలేదని అర్థం. అందువలన యవ్వనంలో వేకువజామున స్తంభించి నిలుచున్న అంగాన్ని చూసి కంగారుపడకండి.

మరెవరిమీదో మనస్సు పెట్టాడని, అందుకే స్తంభించిందని భాగస్వామి భావిస్తే సంసారంలో చిరాకులు పెరుగుతాయి.

ఒక వయసుతరువాత స్ఖలనం అవసరం. అస్ఖలిత బ్రహ్మచారిగా ఉండటం చాలా గొప్ప అనుకుంటారు. కాని అది ఆరోగ్యానికి అంత మంచిదికాదు. ఏదో ఒక రూపంలో వీర్యం, శుక్రకణాలు బయటకు పోవాలి. అందుకోసం స్ఖలనం అవసరం.

అలా శుక్ర కణాలు బయటకు పోవటం ప్రోస్టేట్ గ్రంథికి మంచిది. ఒక వయసుతర్వాత పురుషులలో ప్రోస్టేట్ గ్రంథి సమస్యలు తలెత్తుతాయి. అటువంటి సమస్యలు తలెత్తకుండా నివారించే మార్గం క్రమంతప్పని సెక్స్.

ప్రోస్టేట్ గ్రంథికి ఏదైనా ఇన్ఫెక్షన్ చేరి, సెక్స్‌లో పాల్గొనని పురుషులలో తమ ఆరోగ్యానికి సమస్యలు తెచ్చుకుంటున్నవారవుతారు.

శరీరంలో ఏ భాగమైనా సరిగా ఉపయోగించకపోతే దాని శక్తిని కోల్పోతుంది. పురుషాంగమయినా అంతే. దాని పని అది చేస్తుండాలి. అందుకే కనీసం వారంలో ఒక్కసారయినా సెక్స్‌లో పాల్గొనటం పురుషుల ఆరోగ్యానికి అవసరం. బలవంతంగా కోరికను అణచుకోవటం ఆరోగ్యానికి మంచిదికాదు.

సెక్స్‌కి దూరంగా ఉండటం అస్సలు మంచిది కాదు. శుక్రకణాల సంఖ్య తక్కువగా ఉత్పత్తి అయ్యే పురుషులలో సెక్స్‌లో తరచుగా పాల్గొనకపోతే తండ్రి అయ్యే అవకాశం పూర్తిగా వదులుకున్నట్టే.

ఎవరైతే సెక్స్‌కి దూరమవుతారో వారు తమ శరీరంలో ఉత్పత్తి అయ్యే శుక్రకణాల నాణ్యతను కోల్పోతారు. శుక్రకణాలు ఉత్పత్తి అయినతర్వాత పదిరోజులలో స్ఖలనం ద్వారా బయటకు పోవాలి. అలా తరచుగా జరగటంవల్ల శుక్రకణాల చలనశక్తి, వాటి ఉత్పత్తి సంఖ్య రెండూ క్రమంగా తగ్గుతాయి.

పురుషాంగాన్ని సక్రమంగా వినియోగించనివారు క్రమంగా నపుంసకులవుతారు. ఆ అంగం శక్తి విహీనమవుతుంది. అలవాటు తప్పిన అంగం స్తంభించటం మరచిపోతుంది. పటుత్వం తగ్గదల పురుషుడిని మానసికంగా దెబ్బతీస్తుంది.

సెక్స్ సుఖం పొందనివారు మానసిక రోగులవుతారు. సెక్స్ అనేది ఒక సహజమైన కోరిక. దాహం, ఆకలి వంటిదే. శరీరానికి నీరు, ఆహారం అందించకపోతే ఆ శరీరం ఇబ్బందులకు గురయినట్టే. సెక్స్‌ని అందించకపోయినా ఇబ్బందులు తలెత్తుతాయి. సంపూర్ణ ఆరోగ్యంలో సెక్స్‌కి పాత్ర ఉంది. ◆

డా॥ జి. సమరం వాసవ్య నర్సింగ్‌హోమ్ బెంజిసర్కిల్ విజయవాడ 520 010 ఫోన్ 0866-2472370 E-mail drsamaram@hotmail.com www.gsamaram.com



Courtesy : MAXIMINDIA

యదు అంది. ఏమైనా అవుతుందని భయం వేసింది. షాక్ తిన్నాను. రక్తాన్ని వాష్ చేసుకోవడానికి కూడా అవకాశం లేదు. అలాగే ఇంటికి వచ్చేశాను. సెక్స్‌లో పాల్గొన్న గంట తర్వాత వాష్ చేసుకున్నాను.

ఫ్యామిలీ లేడీ కనుక వ్యాధులు వస్తాయి అని భయం లేదుకాని రక్తం అంటుకుంది కనుక అంగం కృశించిపోతుందనే భయం నన్ను ఒణికిస్తోంది.

నాకు పెళ్ళికాలేదు. నేను సెక్స్‌కి పనికిరాకుండా పోతానా? ఆడదాని యోనిలోని రక్తం అంటుకుంటే మగవాని లింగం పనిచేయకుండాపోతుందని స్నేహితుడు అన్నమాట గుర్తుకొస్తోంది.నా లింగం బలహీనమవకుండా ఏమైనా మందులున్నాయా?

మీరు సెక్స్‌లో పాల్గొన్న స్త్రీ మెన్సస్‌లో ఉండి ఉంటుంది. దానివల్ల ఆ రక్తం మీకు అంటుకుంది. మెన్సస్ రక్తం అయినా, మరొక రక్తం అయినా పురుషాంగానికి అంటుకుంటే పురుషాంగం ఎండిపోవడం, సెక్స్‌లో బలహీనపడటం ఉండదు.

ఆమెకు ఏమైనా వ్యాధులు ఉంటే మాత్రం సంక్రమించే అవకాశం ఉంది. అందుకని ఆవిడని ఒక్కసారి డాక్టర్‌చేత పరీక్ష చేయించుకోమనండి. ఆవిడకి ఏమీ లేకపోతే మీకు ఏ వ్యాధీ కూడా రాదు.

సి.ఎమ్. నెల్లూరు

మాకు పెళ్ళి అయ్యి 15 సంవత్సరాలైంది. కొంత కాలంనుంచి నాకు సెక్స్‌లో ఎటువంటి అనుభూతి లేకుండా అయ్యింది. ఆమె యోని చాలా లూజుగా తయారైంది. దాంతో సెక్స్‌లో పాల్గొన్నప్పటికీ ఎటువంటి టైట్ ఫీలింగ్ ఉండటంలేదు.

ఎటువంటి థ్రిల్ కలగడంలేదు. నాకు అయితే సెక్స్ కోరికలు, సెక్స్ సామర్థ్యం బాగానే ఉన్నాయి. కాని ఏం లాభం, ఎటువంటి థ్రిల్ ఉండటంలేదు. ఇక నా శృంగార జీవితం ముగిసినట్లేనా?

కొందరు స్త్రీలల్లో యోని కండరాలలో టెంపర్ తగ్గిపోయి యోని లూజుగా మారుతుంది. యోని లూజుగా మారినప్పుడు ఇద్దరికీ తృప్తి అనిపించదు. భార్య పెల్విక్ వెజైనల్ ఎక్సర్‌సైజ్‌చేస్తే కొంతవరకు యోని కండరాలు టైట్‌గా మారవచ్చు.

పెల్విక్ వెజైనల్ ఎక్సర్‌సైజ్ ఎలా చేయాలో డాక్టర్‌ని అడిగితే వివరంగా చెబుతారు. ఈ ఎక్సర్‌సైజ్‌వల్ల కూడా ప్రయోజనం లేకపోతే కాల్పో పెరినియార్ఫి సర్జరీద్వారా యోనిని టైట్ చేయవచ్చు. అంతేగాని మీ శృంగార జీవితం అప్పుడే అయిపోయిందని దిగులు చెందనవసరంలేదు.

సీరియల్

ఫోన్ లిఫ్ట్ చేశారు రాజా విష్ణుచంద్ర గజపతి మహదేవ్.

"హలో... రాజా విష్ణుచంద్ర హియర్.." అని గంభీరంగా పలికారు.

"రాజా సాబ్. నమస్తే సార్. నేను స్వామీజీ శిష్యుడిని... కుమార శక్తిపీఠం నుంచి మాట్లాడుతున్నాను" కీచుగా విన్పించింది అటునుంచి శిష్యుడి గొంతు.

"అలాగా... సంతోషం. స్వామీజీ కుశలమేనా?"

"కుశలమే ప్రభూ... మా గురువుగారు మీతో మాట్లాడాలట. ఫోన్ చేయమన్నారు"

"మంచిది. ఏదీ ఫోన్ ఆయనకివ్వు"

వెంటనే లైన్లోకొచ్చాడు స్వామీజీ. "ఆయుష్మాన్ భవ. ఎలా ఉన్నారు ప్రభూ. కుశలమే గదా? రాకుమారి క్షేమమేగదా. ఆమె ఆరోగ్యం చక్కబడిందా?" పరామర్శిస్తున్నట్టు అడుగుతున్నాడు స్వామి సత్యానంద. ఎదురుగా ఉంటే చంపేయాలన్నంత కోపంగా ఉంది రాజావారికి. ఆవేశాన్ని అదుపు చేసుకున్నారు.

గొంతులో విషాదం మిళితం చేస్తూ - "ఎక్కడ స్వామీ. మా పుత్రిక మంచానపడి మూడు మాసాలు దాటింది. ఉలుకూ పలుకూ లేదు. తను కోమాలోంచి బైటపడదని చెప్పి ఎప్పుడో చేతులెత్తేశారు డాక్టర్లు. తన తలరాత ఎలావుంటే అలా జరుగుతుంది.

చిక్కి శల్యమవుతున్న మా పుత్రికను చూస్తూంటే గుండె తరుక్కుపోతోంది. ఏంచేయను. మీరైనా వస్తారు ఏ గ్రహదోషమన్నా ఉంటే శాంతులు జరిపిస్తారని గంపెడాశతో ఎదురుచూశా. మీరు రానేలేదు. అంతా మా ఖర్మ" అంటూ దుఃఖాన్ని అభినయించారు.

పక్కనే ఉండి వింటున్న సంజనాకు ఆశ్చర్యమే కాదు. నవ్వూ వస్తోంది. బలవంతాన ఆపుకుంది.


"ప్రభువులు క్షమించాలి... ఇక్కడ యాగాలని, హోమాలని, కుంభాభిషేకాలు, ప్రవచనాలు ఇలా క్షణం తీరికలేని బిజీ షెడ్యూల్లో ఇరుక్కుపోయాను. దాంతో మీ వద్దకు రాలేకపోయాను. ఈలోపల మీరె లాగూ బెస్ట్ మెడిసిన్ ఇప్పిస్తారుకాబట్టి చిరంజీవి యువరాణీవారు కోలుకుని ఉంటారని ఆశించాను. అయితే రాకుమారి ఇంకా బెడ్‌మీదే ఉన్నారా"



"అవును స్వామీ... ఐపోయింది. అంతా ఐపోయింది. ఆమె బతుకుతుందన్న ఆశ వదులుకున్నాం. ఇంకో రెండు మాసాలకు మించి బతకదని డాక్టర్లు తేల్చిచెప్పేశారు.

E-mail: Suryadevaranovelist@gmail.com

సూర్యదేవర రామ్మోహనరావు





మనిషిలో మనిషి



నరకం అనుభవిస్తోంది స్వామీ. ఇప్పుడయినా మీరో సారి వచ్చి చూసి పరిహారం ఏదన్నా ఉంటే చెప్పి తరుణో పాయం చూసండి. ఒక్కగా నొక్క వారసురాలు స్వామీ. ఆమెను బ్రతికిస్తే మీ మేలు ఎన్నటికీ మర్చిపోను" అర్థిం చారు రాజావారు.

తన మాటలకు అవతల స్వామీజీ ఆనందిస్తాడని నిశ్చింతగా ఉంటాడని తెలుసు. పొరపాటున కూడా ఎక్కడా కృష్ణశాస్త్రిగారి ప్రస్తావనరాకుండా ఇటు రాజా వారే కాదు, అటు స్వామీజీ కూడా జాగ్రత్తపడ్డారు. ఆచితూచి మాట్లాడుతున్నారు.

"అరెరె... ఎంతపని జరిగింది"అంటూ అటు నుంచి బాధగా విన్పించింది స్వామీజీ గొంతు. "దిగులుపడకండి ప్రభూ. మన ప్రయత్నం మనం చేద్దాం. త్వరలోనే పర్లాకిమిడి వస్తాను"

"త్వరగా రండి స్వామీ!" అన్నారు.

"తప్పకుండా. మీకు ఫోన్ చేసి వస్తాను. ధైర్యంగా ఉండండి. ఉంటాను" అని అవతల లైన్ కట్ చేశాడు స్వామీజీ. అంతవరకు ఓపికగా ఉన్న సంజనా ఇక ఆపుకోవడం సాధ్యంకాలేదు.

తండ్రి ఫోన్ కిందపెట్టగానే పకపకా నవ్వేసింది. చాలారోజుల తర్వాత కూతురి ముఖంలో ఆనందం చూసి ముచ్చటేసింది రాజావారికి.

"డాడీ. మీరు అబద్ధం చెప్పటమా... మొదటిసారి వింటున్నాను. స్వామీజీతో ఎందుకు అలా అబద్ధం చెప్పారు డాడీ" నవ్వాపుకొంటూ అడిగింది.

"ఎందుకూ అంటే మన సంస్థానానికి విలన్ వాడే కాబట్టి. మన కష్టాలకు కారకుడు ఆ ధూర్తుడేకాబట్టి. వాడో మేకవన్నెపులి. వాడిక్కావలసింది మన క్షేమం కాదు. మన చావు. నువ్వు సేఫ్ అనే విషయం వాడికి తెలిస్తే మరో పథకం వేస్తాడు. అందుకే అబద్ధంచెప్పా. ఇప్పుడు కూడా మనమీది అభిమానంతో వాడు ఫోన్ చేయలేదు. నువ్వు మరణశయ్యమీద ఉన్నావో లేవో తెలుసుకోవడానికి ఫోన్ చేశాడా కపటి"

తండ్రి ఆవేశంతో చెపుతున్న మాటలు వినగానే సంజనా ముఖంలో నవ్వు మాయమయిపోయింది. విభ్రాంతురాలై నమ్మలేనట్టు చూసింది.

"డాడీ... స్వామీజీ నిజంగా అంత దుర్మార్గుడా... నన్ను చంపితే ఆయనకేమిటి లాభం?" అని అడిగింది సంజనా.

"లాభం ఉందమ్మా... మన సంస్థానం"

"వ్వాట్...? నా మరణంతో సంస్థానం ఆయనకి చెందుతుందా ఏమి? ఈ లాజిక్‌కి అర్థం ఉందా?"

"ఉంది. ఉందిగాబట్టే నువ్వు నరకాన్ని చూసొచ్చావు. ఉందిగాబట్టే కృష్ణశాస్త్రి, సూర్యప్రకాశవర్మలు అన్యాయంగా హత్యకు గురయ్యారు. ఏ సంబంధంలేని మన కార్తికేయ జైలుకు వెళ్ళాడు. షాట్‌గన్‌తో నన్ను చంపాలని చూసిన ఇద్దరు హంతకులు పట్టుబడ్డారు. అదృష్టం బాగుండి నేను బతికాను"అని చెప్పాడు.

తండ్రి మాటలు వింటుంటే- నిజంగానే పిచ్చి పట్టేలా ఉంది సంజనాకు. దుఃఖం పొంగుకొస్తోంది. "డాడీ. ప్లీజ్ ఆగండి" అనరిచింది.

"నాకు ఏమీ అర్థంగావటంలేదు. మీమీద హత్యా ప్రయత్నమా. మావయ్య వర్మగారు, మున్నలూరు కృష్ణశాస్త్రిగారు మరణించారా. వాళ్ళని చంపిన నేరం కింద బావ కార్తి జైలుకు వెళ్ళాడా... అంటే... బావ ఇప్పుడు జైల్లో ఉన్నాడా...?" దుఃఖంతో పూడుకు పోయిన గొంతుతో అడిగింది.


జరిగిన కథ

33 *కొంగ రూపంలో వున్న కార్తికేయ పక్షి శరీరంలోకి ప్రవేశిస్తాడు. కోమాలోకి వెళ్ళిన సంజనా కోలుకుంటుంది. కుమార్తె కోలుకునేసరికి రాజావారు మహదానందపడతారు. ఏ ట్రీట్‌మెంట్‌కీ లొంగని ఆమె అలా హఠాత్తుగా కోలుకునేసరికి వైద్యబృందమంతా ఆశ్చర్య చకితులవుతారు. వారికి భైరవేశ్వర్ మంత్ర ప్రయోగం గురించి తెలియదుకదా!*

బిలమార్గంలో లియోపక్షి కాలిపోతుండగానే తన పరకాయప్రవేశ విద్యతో వెనక్కి వచ్చి కొమ్మలమీది కొంగ శరీరంలో తిరిగి ప్రవేశిస్తాడు కార్తికేయ. తను భైరవేశ్వర్ ద్వారా చేయించిన ప్రయోగం విఫలమై రాకుమారి బ్రతికిందేమో నన్న సందేహము అనుక్షణం పీడించసాగింది స్వామి సత్యానంద్‌ని.

గత మూడు మాసాలుగా తనకేం జరిగిందో చెప్పమని తండ్రి రాజావారిని నిలదీస్తుంది సంజనా. స్వామి సత్యానంద రాజావారికి ఫోన్ చేస్తాడు.

ఇక జరగబోయేది చదవండి.



"లేదమ్మా. జైల్లో లేడు. ఆ రోజే జైలునుంచి తప్పించుకుపారిపోయాడు. నీకోసం... నిన్ను రక్షించుకోవటంకోసం. అంతా జరిగిపోయింది. నువ్విప్పుడు దుఃఖించి కొత్త నీరసం తెచ్చుకోవద్దు.

మొదటి నుంచి చెప్తేగాని నీకు అర్థంగాదు. విను" అంటూ తన తండ్రి రామచంద్ర గజపతి మహాదేవ్ రాయించిన వీలునామా నుంచి ఆరంభించి జరిగిందంతా పూసగుచ్చినట్టు కూతురికి వివరించారు రాజావారు. తండ్రి చెప్పిందంతా మూగదానిలా వింటూ ఆశ్చర్యచకితురాలైంది సంజనా.

ఆమె కనులు జలపాతాల్లా కన్నీరు వర్షిస్తున్నాయి. స్వామీజీ నిజస్వరూపం తెలియగానే అతనిమీద అసహ్యం వేసింది. కన్నీరు తుడుచుకుని తండ్రి వంక చూసింది. "ఇంతకీ ఇప్పుడు బావ ఎక్కడున్నట్టు డాడీ" అని అడిగింది సంజనా.

"తెలియదమ్మా..." అన్నారు నిస్సహాయంగా రాజావారు.

"చివరిసారిగా మధ్యప్రదేశ్‌లోని ఛోటా రామ్‌పూర్ నుంచి ఫోన్‌చేశాడు. 'మావయ్యా' నేను సంజనాను బతికించుకున్నాకే తిరిగొస్తా. ఇప్పుడు ఆ పనిమీదే వెళ్తున్నాను. మీరు కంగారుపడొద్దు. నా ఫోన్‌కోసం ఎదురు చూడొద్దు. స్వామీజీకి ఫోన్ చేయవద్దు.

ఇది అంతా వాడి నిర్వాకమే. వాడు చేయించిన క్షుద్ర ప్రయోగమే సంజనా ప్రాణాలమీదికి తెచ్చింది అంటూ కొన్ని విషయాలు చెప్పి ఫోన్ పెట్టేశాడు.

అంతే, తర్వాత ఎక్కడికెళ్ళాడో తిరిగిరావటానికి ఎన్ని రోజులు పడుతుందో తెలీదు. ఫోనూ చేయలేదు. వాడి కృషి ఫలించింది అనటానికి నిదర్శనం నువ్వు తిరిగి మామూలు మనిషివి కావటం. ఏదో రోజు

శుక్రవారం అభద్రత

ఇటు దక్షిణాదిలో అటు ఉత్తరాదిలో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న తాప్సీపన్ను ప్రతి శుక్రవారంనాడు ఓ అభద్రతాభావం ఇప్పటికీ తనలో తలెత్తుతుంటుందని ఫ్రాంక్‌గా చెప్పింది.

"ప్రస్తుతం నేను నా జీవితంలో ప్రతిక్షణాన్నీ ఎంజాయ్ చేస్తున్నాను. జర్నీ బావుంది. గతంలో నా సినిమాలు విజయవంతమయినంతమాత్రాన నేను సులువుగా తీసుకుంటున్నానని అర్థంకాదు.

ఇప్పటికీ ప్రతి శుక్రవారం నాకు అభద్రతాభావం కలుగుతుంటుంది" అంటున్న తాప్సీపన్ను దక్షిణాది చిత్రాల ఎంపికలో ప్రాధాన్యక్రమాలు పూర్తిగా భిన్నమైనవని అభిప్రాయపడింది.

త్వరలోనే బావనుంచి మనకి ఫోన్ వస్తుంది. అంతవరకు మనం ఓపిగ్గా వెయిట్ చేయాలి. వాడు రెక్కలు కట్టుకునివచ్చి నీ ముందు వాలతాడు.

వాడికిమాత్రం నిన్ను చూడాలని ఆత్రం ఉండదా? అందుకే చెపుతున్నా. నువ్వు నిశ్చింతగా ఉండు తల్లీ. త్వరలోనే మంచిరోజులొస్తాయి మనకు" అన్నారు.

తండ్రి మాటలు సంజనాకు ఊరట కలిగించినప్పటికీ మనసులో ఏదో వెలితి. తీరని ఆవేదన.

ఆమెకు ధైర్యం చెప్పి పరిచారికల్ని లోనకు పిలిచి వారివెంట సంజనాను అంతఃపురానికి పంపించారు రాజావారు. సంజనా అంతఃపురానికి చేరిందేగాని ఆమె మనసంతా అల్లకల్లోలంగా ఉంది.

దుఃఖం పొంగుకొస్తోంది. ఎంత ఆపుకుందామన్నా ఆగటంలేదు. మాటిమాటికీ కళ్ళు తుడుచుకుంటోంది. పరిచారికల ఉపశమనాలు సాంత్వన కలిగించటం లేదు. కొన్ని విషయాలు తెలుసుకుంటే సంతోషం వేస్తుంది. కొన్ని విషయాలు తెలుసుకుంటే బాధేస్తుంది. తండ్రినుంచి సంజనా తెలుసుకున్నవాటిలో ఏ ఒక్కటీ సంతోషం కలిగించే విషయం లేదు.

మనసంతా విషాదంతో నిండిపోయింది. తను బ్రతికినందుకు సంతోషించాలో బాధపడాలో కూడా తెలీని అనిశ్చితస్థితి. కన్నుమూసి తెరిస్తే చాలు శాంతగంభీరమూర్తి రాజగురువు మున్నలూరు కృష్ణశాస్త్రిగారు గుర్తుకువస్తున్నారు.

చెరగని చిరునవ్వుతో ఎప్పుడూ వీల్‌ఛైర్‌లో తిరిగే మేనమామ సూర్యప్రకాశవర్మ గుర్తొస్తున్నాడు.

ప్రేమను పంచి జీవితమాధుర్యాన్నందించిన తన బావ మాటిమాటికీ గుర్తొస్తున్నాడు. తనను కాపాడి ఇప్పుడు ఏం కష్టపడుతున్నాడో ఎప్పటికి తిరిగొస్తాడో తెలీక విరహంతో మనసు కలతపడుతోంది.

జోగి - భోగి. ఈ రెంటికీ అక్షరాల్లో పెద్ద తేడాలేదు కాని అర్థం కొండంత ఉంది. భోగి కానివాడు జోగి కాలేడంటారు. కాని జోగిని భోగిగాను, భోగిని జోగిగాను మార్చేసే శక్తి డబ్బుకు వుంది. పీఠాధిపత్యం వహించిన జోగి, బ్రహ్మచారి స్వామి సత్యానందలో ఇంతటి స్వార్థం దాగుందంటే నమ్మలేకపోతోంది.

భోగలాలస డబ్బుమీద ఆశ మనిషిని ఎంత నీచానికైనా దిగజారుస్తుంది. ఉబికివస్తున్న కన్నీరు తుడుచుకుంటూ వచ్చి బాల్కనీలో కూర్చుంది సంజనా.



ఆకాశం మబ్బుపట్టి సూర్యుడు కనిపించటం లేదు. చల్లగాలి వీస్తోంది. మబ్బులకింద కొంగ ఒకటి ఒంటరిగా ఎగురుకుంటూ పోతోంది. దాన్నే చూస్తూండిపోయింది. మనమెంతకాలం ఎంత వైభవంగా బతికినా చివరికో రోజు ఆ ఒంటరికొంగలా ఒంటరిగానే పైలోకాలకు ప్రయాణం చేయాలి.

ఏ ఒక్కటీ మన వెంటరాదు అన్పించింది. అయితే ప్రస్తుతం అలాంటి కొంగ శరీరంలోకే పరకాయప్రవేశం చేసి తన బావ కార్తికేయ లాటిన్ అమెరికాలో చిక్కుబడి, ఎలా తిరిగిరావాలో తెలీక తత్తరిల్లుతున్న సంగతి పాపం ఆ కుసుమకోమలి సంజనాకు తెలీదు.

అమెరికా.

న్యూయార్క్ తీరంలోని ఓ ఫిషింగ్ హార్బర్. తీరం మీద వదిలేసిన ఓ పగిలిన మరబోటు కొయ్యమీద కూర్చునివున్నాడు కొంగ శరీరాన్ని ఆశ్రయించిన కార్తికేయ. అది ఉదయపు సమయం. ఎదురుగా

సువిశాలమైన అట్లాంటిక్ మహాసముద్రం.

ఎగసివస్తున్న కెరటాలమీద ఉయ్యాలలూగుతున్న చేపలబోట్లు. అప్పుడే తీరానికి వచ్చిన రెండు మర బోట్లనుంచి పట్టిన చేపల్ని తీరం చేరుస్తున్నారు మత్స్యకారులు. ఎవరో వదిలిన తెల్లకాగితం పడవల్లా, కెరటాలమీద తేలుతూ కన్పిస్తున్నాయి సీగల్స్.

సీగల్స్... ఇవి ఒకజాతి విచిత్రమైన పక్షులు. చూడ్డానికి కొంగల్ని తలపిస్తాయి.వీటిని సముద్ర పక్షులని కూడా వ్యవహరిస్తారు.చూడ్డానికి పాలరంగు తెలుపు లేత గులాబీరంగు చర్మంతో ముచ్చటేస్తాయి...

గోలగోలగా అరుస్తూ తీరప్రాంతాల్లో గుంపులుగా తిరగటం వీటి లక్షణం. ఇవి చేపల వేటలో ఘనా



పాటీలు. చేపలే వీటి ప్రధాన ఆహారం. ఇవి నీటిమీద బాతుల్లా తేలుతూ అంతలోనే గాలిలోకి లేచి ఎగురుతూంటాయి. మందలు మందలుగా తిరుగుతూ గోల గోలగా అరుస్తూంటాయి. పక్షి చిన్నది రెక్కలు పెద్దవిగా ఉండి అందంగా ఉంటాయి. ఎగరేసిన గాలిపటంలా సులువుగా ఎటుబడితే అటు ఎగురుతూంటాయి.

కాస్త చలి అధికంగా ఉండే ఐరోపా, కెనడా, ఉత్తర అమెరికా తీరప్రాంతాల్లో అధికంగా కనిపిస్తాయి. ముఖ్యంగా చేపల రేవుల్లో వీటి ఉనికి అధికం.

వలల్లోంచి ఇసుకలో జారిపడే చిన్న చిన్న చేపల్ని పోటీపడుతూ దొరికిన చేపను మింగి ఆ మర బోటుమీద కాలక్షేపం చేస్తున్నాడు కార్తికేయ. జీవన పోరాటం ఎంత కష్టమో.

ప్రతి జీవి ఆహార సముపార్జనకోసం పడే కష్టాలేమిటో కార్తికేయకిప్పుడు అర్థమవుతోంది.

అసలు ఈ సృష్టే విచిత్రమయింది. ఒక జీవి మరో జీవికి ఆహారం కావటమన్నది సృష్టి ధర్మంగా నడుస్తోంది. భూమిపైన జీవసమతుల్యం కోసం భగవంతుడు ఈ ఏర్పాటుచేసివుండొచ్చు. కాని ఈ జీవనపోరాటం కూడా ఒక నరకమే.

ఆ రోజు మసాయా జ్వాలాముఖినుంచి బయలుదేరిన బకరూపుడు కార్తికేయ నికరాగ్వాలో తిరగని ఎయిర్‌పోర్ట్ లేదు.

ఇండియా వెళ్ళే ఏ ఒక్క ప్రయాణీకుడైనా ఎయిర్‌పోర్ట్‌లో పుటుక్కుమంటే ఆ శరీరంలోకి పరకాయ ప్రవేశం చేసి ఇండియా వెళ్ళిపోవచ్చని అతడి ఆశ.

కాని ఉన్నట్టుండి తన అదృష్టదేవత ముఖం చాటేసిందో ఏమిటోగాని అలాంటి అవకాశం దొరకనేలేదు. దాంతో నికరాగ్వా దేశంనుంచి ఎగురుకుంటూ వెనక్కి ఉత్తర అమెరికా వచ్చేశాడు.

న్యూయార్క్ చేరాడు. అక్కడా చుక్కెదురైంది. నికరాగ్వాలో పుష్కలంగా ఆహారమన్నా దొరికేది. ఇక్కడ అదీ లేదు. అప్పుడే పదిరోజులు వృథాగా గడిచిపోయాయి. ఆహారంకోసం చేపల రేవుకు చేరి రెండ్రోజులుగా అక్కడే ఉంటున్నాడు. తనలో తను

జీవితంలో విజయాలు సాధించిన ప్రతి అమ్మాయివెనుక ఒక గొప్ప తండ్రి ఉండితీరతాడు.

అంతర్మథనం చెందుతున్నాడు. అప్పుడో విషయం గుర్తుకొచ్చింది.సముద్రపక్షులైతే స్థానిక పక్షులు. అవి వలస వెళ్ళవు. కాని కొంగజాతి పక్షులలా కాదు.

ఇవి వలస పక్షులు. వేల కిలోమీటర్ల దూరం వలసలు వెళ్ళివస్తూంటాయి. అలాంటి కొంగ శరీరంలో ఉండికూడా ఇన్ని రోజులూ అంత ఫూలిష్‌గా ఎందుకు ఆలోచిస్తూ ఉండిపోయాడు.

నికరాగ్వానుంచి ఆ రోజునే తూర్పుగా ప్రయాణం సాగించివుంటే ఈపాటికి ఐరోపా ఖండానికి దగ్గరలో ఉండేవాడు. అవును. తానెందుకు వెళ్ళిపోకూడదు. వేల కిలోమీటర్ల దూరం. అట్లాంటిక్ మహాసముద్రమే ఐరోపావరకు విస్తరించి సుమారు మూడువేల కిలోమీటర్ల దూరం ఉంది. ఇది దాటితే అవతల మూడు ఖండాలకు మధ్యన మధ్యధరా సముద్రం ఉంది.

ఇవన్నీ దాటుకుంటూ తను ఎగరగలడా అనే భయం. ఆ భయమే ఇన్ని రోజులూ తనను ఆపింది. ఆ భయాన్ని వదిలేస్తే తనే అవకాశంకోసం ఎదురు చూడక్కర్లేకుండానే ప్రయాణం చేయగలడు.

ఇక్కడ అమెరికాలో పగలయితే అక్కడ ఇండియాలో రాత్రి. దాదాపు భూగోళాన్ని అర్థభాగం చుట్టి ప్రయాణం చేయాలి. పాస్‌పోర్ట్‌గాని, వీసాగాని అక్కర్లేదు. పైసా ఖర్చులేదు. ప్రమాదాలను తప్పించుకుంటూ ముందుకు సాగితే చాలు. నెలతిరిగేలోపు ఇండియాలో ఉంటాడు.

ప్రయాణం ముందుకు సాగుతూండాలి. అది ముఖ్యం. ఆలోచిస్తున్న కార్తికేయకు దూరంగా న్యూయార్క్ హార్బర్ నుంచి ఐరోపాకు బయలుదేరి వెళుతున్న పెద్ద సరుకు ఓడ ఒకటి కనిపించింది.

అంతే... క్షణం కూడా ఆలస్యం చేయలేదు. మెడ చాపి "క్వాక్" అంటూ పెద్దగా అరిచి చివ్వున గాల్లోకి లేచింది కొంగ. విశాలమైన తన రెక్కలతో సముద్ర పక్షుల్ని చెదరగొడుతూ రివ్వున గగనవీధికి ఎగిరింది. పైపైకి వెళ్ళాక తిరిగి చూస్తే, న్యూయార్క్ తీరంలోని అద్భుతమైన లిబర్టీ ఆఫ్ స్టాచ్యూ కన్పించింది.

హార్బర్‌లో అనేక ఓడలు లోడింగు అన్‌లోడింగు జరుగుతూ కనబడ్డాయి. వెండివలయాల్లా నురగలు కక్కుతూ ఒక దానివెనక ఒకటిగా పోటీపడుతూ తీరం ఎక్కుతున్న కెరటాలు కన్పించాయి.

ఎప్పుడూ బిజీగా ఉండే న్యూయార్క్ ఎయిర్‌పోర్ట్‌లో

నాకు నేను

ఒత్తిడి ఎదురైతే ఒంటరిగా గడపడాన్ని ఇష్టపడతానంటున్నది త్రిష. అదే తన ఒత్తిడి నివారణామార్గం అట.

"ఎవరైనా సరే ఆత్మపరిశీలన చేసుకుంటూ ముందుకు వెళ్ళాలన్నది నా సిద్ధాంతం. నాతోనేను ఎక్కువసేపు గడపడమే నా స్ట్రెస్ బస్టర్. గొప్ప కుటుంబం ఉంది. మంచి స్నేహితులు ఉన్నారు.

వారందరితోనూ గడుపుతాను. కాని, నాకు నేను తోడుగా వుండడాన్ని మాత్రం వదులుకోలేను" అంటున్న త్రిష ప్రస్తుతం అరడజను తమిళ సినిమాలతో వెరీ బిజీ. దశాబ్దన్నర దాటినా ఇంతలా అవకాశాలుండడం నిజంగా గొప్పే కదా!



రన్‌వేలమీది విమానాలు చూశాడు.

రోడ్లమీద చీమలబారుల్లాగా సాగిపోతున్న వాహనాల్ని చూశాడు. కాంక్రీట్ జంగిల్‌వంటి ఎత్తైన భవన సముదాయాలతో నిండిన అందమయిన న్యూయార్క్ నగరాన్ని చూస్తున్నాడు.



"గుడ్‌బై టూ న్యూయార్క్ సిటీ. గుడ్‌బై టూ అమెరికా..." అనుకుంటూ మెడను చాపి శరవేగంతో తూర్పుదిక్కుగా ఆకాశవీధిలో ఎగురుతూ ముందుకు సాగాడు. సుమారు ఓ గంటసేపు వేగంగా ఎగిరాక చివరకు ఎగువన సాగిపోతున్న సరుకు రవాణా నౌకను చేరుకోగలిగాడు. చాలా పెద్ద నౌక అది.

సముద్రజలాల్ని పాయలుగా చీల్చుకుంటూ వేగంగా ప్రయాణిస్తోంది. జెండా కొయ్యకు రెపరెపలాడుతున్న జెండానుబట్టి అది ఇంగ్లాండ్‌కు చెందిన నౌకగా గుర్తించాడు. అవడానికి సరుకు రవాణా ఓడైనా పగలు సముద్ర జలాలకు దగ్గరగా ఎగురుతూ గుంపుగా పైకి తిరుగాడే చేపలను పట్టితెచ్చి తినటం రాత్రివేళ నౌక క్యాబిన్‌మీద షెల్టర్ తీసుకోవటం.... ప్రశాంతంగా సాగింది ప్రయాణం.

దాంతో పూర్తిస్థాయిలో కొంగ బలం సంతరించుకుని ఏపుగా తయారైంది. అట్లాంటిక్ ఓషన్‌లో చిన్న పెద్ద ద్వీప దేశాలు రేవులు చాలా ఉన్నాయి. వాటన్నిటినీ చుట్టి ఒక్కో రేవులోను ఎగుమతులు, దిగుమతులు చూసుకుంటూ రావటంలో ఓడ యూరప్ చేరుకునేసరికి ఆలస్యమైంది.

అది ఏ దేశానికి చెందిన రేవు పట్టణమో కొంగ శరీరంలోని కార్తికేయకు తెలీదు. ఓడ ఇంగ్లాండ్ చేరేవరకు ఆగే ఉద్దేశం తనకి లేదు. ఇక ఇక్కడి నుంచి గగనమార్గంగా సాగిపోగలదు... అందుకే రేవులో ఓడ నిలిచీ నిలవకముందే కొంగ వినువీధికి లేచి తూర్పు దిశగా ప్రయాణం సాగించింది.

యూరప్ ఖండం దక్షిణ భాగంలోని ఫ్రాన్స్, స్పెయిన్, డచ్, పోర్చుగీస్ దేశాలమీదుగా ఎగురుతూ పక్షం దినాలకు అది మధ్యధరా సముద్రం దక్షిణ నైరుతి ప్రాంతానికి చేరుకుంది.

సువిశాలమైన మెడిటేరియన్ సీ. మూడు ఖండాలను కలుపుతూ మధ్యలో ఉన్నందున దీన్ని మధ్యధరా సముద్రం అన్నారు... అటు అట్లాంటిక్ సముద్రంలోంచి మధ్యధరా సముద్రంలోకి మార్గం ఉందికాని ఇక్కడినుండి కిందకు వెళ్ళడానికి మార్గం ఉండేది కాదు ఒకప్పుడు.

సుమారు రెండువందల యాభై సంవత్సరాలక్రితం సూయజ్ కెనాల్‌ను తవ్వి ఎర్రసముద్రాన్ని మెడిటేరియన్ సీతో అనుసంధానం చేయటంతో ఇటునుంచి ఇటే నేరుగా అరేబియా సముద్రంలోకి మార్గం ఏర్పడింది.

అంతకుముందు ఓడలు ఆఫ్రికా ఖండాన్ని చుట్టి వెళ్ళాల్సివచ్చేది. ఆ శ్రమ తప్పింది. దీనికి పశ్చిమంగా దక్షిణంవైపునుంచి ఆరంభమై ఉత్తరంమీదుగా వంపు తిరిగి తూర్పు టర్కీవరకు ఐరోపా ఖండం ఉంది.

తూర్పున ఆసియా, దక్షిణాన ఆఫ్రికా ఖండాలున్నాయి. ఈ సముద్ర తీరానగల దేశాల గురించో ముఖ్య పట్టణాల గురించో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. అలాగే ఈ సముద్రంలో చిన్న పెద్ద అనేక దీవులు. ఆ దీవుల్లో రాజ్యాలుండేవి. కొన్ని ఇప్పటికీ ఉన్నాయి. కొన్ని కాలగర్భంలో కలిసిపోయాయి.

అలాంటివాటిగురించి చెప్పుకోవలసివస్తే క్రీట్ దీవిగురించి చెప్పుకోవాలి.

ఆ దీవిమీద ఒక రాజ్యం ఉండేది. ఆ దేశానికి రాజధాని తీరంలోని ట్రాయ్ నగరం.

గ్రీసు దేశచరిత్రలో ఇతిహాసంగా నిలిచిపోయిన ట్రోజన్స్ వార్ గురించి వినేవుంటారు.

గ్రీసు దేశ రాజు భార్య అయిన హెలీనా ట్రాయ్ యువరాజును మోహించి అతడితో ట్రాయ్ నగరానికి లేచిపోవడంతో ఈ రెండు దేశాల మధ్య పగలు రగులుకుంటాయి.

ఇంకా ఉంది

చిటిపి

సెలూన్లలో సెక్స్ బొమ్మలెందుకు?
తెగినా నొప్పి తెలియకుండా ఉండేందుకు.

వయసు పైబడ్డకొద్దీ ఆడవాళ్ళు సిగలు ముడుస్తారెందుకు?
తెల్లవెంట్రుకలు కప్పిపుచ్చుకోడానికి!

అతిసిగ్గరి ఎవరు?
నీటిలో మునిగిపోతూ కేకలు వేయడానికి సిగ్గుపడేవాడు.



అప్పగింతలప్పుడు ఆడపెళ్ళివారు ఏడుస్తారెందుకని?
ఇకముందు పెళ్ళికొడుకు పడవలసిన బాధలను తలచుకొని.

మీరు 'తెలుగుదేశం'వారేనా?
వాడ్డూయూ మీన్.

"ఒక చెంపమీద కొడితే రెండవ చెంప చూపాలి" అని ఎందుకు అన్నారు?
రెండోసారి కూడా అదే చెంపమీద కొడితే, ఉన్న పుచ్చిపళ్ళు ఊడిపోతాయేమోనన్న భయం.

మగాడికి అసాధ్యమైనది?
ఎదురైన ఆడదాన్ని చూడకుండా ఉండటం!

దిల్లర బాధ తగ్గాలంటే?
దేశంలో ఉన్న ముంతలు అన్నీ పగలకొట్టాలి.

గొర్లి శ్రీనివాసరావు

లవ్లీ సీరియల్

చదువుకుందామని వచ్చిన ఓ అందమైన యువకుడికి తన వెనక జరుగుతున్న కుట్ర తెలీదు!!! ఎవరెవరో అతనిగురించి సమాచారం సేకరించడమే కాదు, అతన్ని లేపేయాలని కూడా ప్రయత్నాలు మొదలెట్టారు. ఏం చేశాడతను?! చదువుకుందామని రావడమే అతను చేసిన తప్పా?! లేక అతను 'పరదేశీ కావడమా?! ఓ అందమైన యువతికి చేరువకావడమా?! ఇప్పుడెలా?! ఏం జరగబోతోంది!! పాపం! అతన్ని ఏం చేస్తారో ఏమో?!


పరదేశీ ప్రేమకథ

వచ్చేవారమే ప్రారంభం!



సెలబ్రిటీ కూతుళ్ళు

మా నాన్న బంగారం



తండ్రి మహేష్‌భట్‌తో అలియాభట్



తండ్రి ప్రకాష్ పడుకొనెతో దీపికా పడుకొనె

ఈ లోకంలోకి వచ్చినవారికి తొలిగా తెలిసేది తల్లి, తండ్రి. ప్రతిక్షణం కనిపెట్టుకునివుండే తల్లిదండ్రులకు ఆవల వారికి లోకం ఉండదు. వారు అందించే ప్రేమ, ఆడే ఆటలు, కనిపించే భద్రత వగైరాలన్నీ వారికి ఆనందంఇస్తాయి. తల్లి, తండ్రి విడివిడిగా అందించే ఆ ప్రేమానురాగాలను పోల్చిచూడటం అనేది చాలా చిన్నవయసులోనే వారిలో మొదలవుతుంది.

ముఖ్యంగా కూతుళ్ళ పరిశీలన మరింత అధికంగా వుంటుంది. జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకున్న ఇరవైమంది భారతీయ వనితలు తాము తండ్రిని చూసిన కోణంమీద ఒకచోట చేరి తండ్రుల దినోత్సవంనాడు మాట్లాడారు. ఆ అమ్మాయిలంతా వివిధరంగాలలో ప్రముఖులు. వారి తండ్రులలో ఎక్కువమంది ప్రముఖులే.

తండ్రి ఎంతగా కష్టపడి వారిని ఆ స్థాయికి తెచ్చిన విషయం అర్థంచేసుకున్నవారు.

తండ్రితో తమ అనుబంధం, తండ్రి తమని తీర్చిదిద్దినతీరును గురించి చెప్పినవారిలో ప్రముఖ నటీమణులు 'దీపిక పడుకొనె', 'సోనాలిబెంద్రే', 'అలియాభట్'లతోపాటు ప్రముఖ టెన్నిస్ స్టార్ 'సానియా మీర్జా' వంటి క్రీడాకారిణీలు ఉన్నారు.

కూతురంటే యువరాణి

తండ్రితో ఆడిన ఆటలు, మాట్లాడిన మాటలు, కలిసి గడిపిన సమయం అన్నీ తమ జీవితంలో ఎటువంటి పాత్ర పోషించిందీ వివరించారు.

ఒక్కొక్కరిదీ ఒకలాంటి అనుభవం. వారికి బాగా గుర్తు వున్న విషయాలు భిన్నమైనవి.

కాని అందరూ ఏకగ్రీవంగా చెప్పినది తండ్రి పాత్ర చాలా ముఖ్యమైనదని. ఎదిగిన తర్వాత, తమ చుట్టూవున్న లోకాన్ని అర్థంచేసుకునే క్రమంలో తండ్రి గొప్పతనం తెలుసుకుని కూతుళ్ళుగా పొంగిపోయామని చెప్పారు ఆ విజేతలు.

> "అమ్మాయికి తన గొప్పతనం ఏమిటో తెలియవచ్చేది తండ్రిమాటల ద్వారానే."

అమ్మా, నాన్నలిద్దరూ అందించేది స్వార్థరహిత ప్రేమే అయినా నాన్న ప్రేమలో తల్లి ప్రేమలోకన్నా మరేదో కొంత కొత్తదనం వుంటుందని గ్రహించారు. తల్లి కూతురుని అమ్మాయిగా చూస్తుంది.

కాని తండ్రి తన కూతురుని ఒక యువరాణిగా చూస్తాడు. అంత గొప్పగా అమ్మాయిని చూడటం తండ్రికి తప్పించి మరెవరికీ సాధ్యంకాదు.

ఆంక్షలు లేని ప్రేమ

అమ్మ ప్రేమలో నిబంధనలుంటాయి. తండ్రి ప్రేమలో ఆంక్షలుండవు.అమ్మప్రేమలో కొంత స్వార్థముంటుంది. తండ్రి ప్రేమలో స్వచ్ఛత వుంటుంది. అమ్మ ప్రేమగా చూస్తూనే ఇతర అమ్మాయిలతో పోలుస్తుంటుంది. కాని నాన్న అలా కాదు.

తన కూతురుని మరెవరితో పోల్చడు. పోల్చటానికి ఇష్టపడడు కూడా. అందుకే తండ్రిలాంటివాడిని మరొకరిని చూడలేమన్నది అమ్మాయిల మాట.

కూతుళ్ళుగా తండ్రి ప్రేమను మెండుగా పొందిన ఆ ప్రముఖ మహిళలు చెప్పిన మరోమాట తమ అన్నదమ్ములకన్నా తామే ఎక్కువ ప్రేమను



తండ్రి నుండి పొందామనేది. అదే మరో మగపిల్లవాడు ఇంటిలో వున్నప్పుడు తండ్రి ప్రత్యేక ప్రేమ ఏమిటో కూతుళ్ళకు అర్థమవుతుంది. అది చాలా సహజం.

తండ్రికి చిన్నపిల్లే

కూతురుకు చిన్న బాధకలిగినా 'అయ్యో' అంటూ కంటనీరు పెట్టుకుంటాడు. తండ్రి చూపించే ప్రేమ. తల్లి ప్రేమకన్నా భిన్నమైనది. తండ్రి బలహీనత కూతురు. ఆమెకోసం ఏమైనా చెయ్యగలడు.



ఎవరినైనా ధిక్కరించగలడు. కూతురు దగ్గరికి వచ్చేసరికి ఎక్కడలేని సహనం చూపటం తండ్రి లక్షణం. కూతురుతో ఆడుకోవటంలో అలసట అనేది తెలియనివాడు తండ్రి. ఎంత సమయం గడిపినా ఇంకా కొంచెంసేపు కూతురితో వుండాలనుకునేవాడు తండ్రి. కూతురుని తండ్రి భరించినంతగా మరెవరూ భరించలేరు. ఏపని కోరినా వెంటనే చేసిపెట్టగలడు.

ఎంత వయసు వచ్చినా అదే ప్రేమ తండ్రి అందించ గలగటం ఆశ్చర్యం వేస్తుంద న్నారు వారు. వయసు పెరి గినా తండ్రిదృష్టిలో కూతురు చిన్నపిల్లే. కూతుళ్ళు ఎంత ఎదిగినా అదే ప్రేమ, అదే అణకువను తండ్రిపట్ల ప్రదర్శిస్తారు. అలాగే స్వతం త్రంగా వ్యవహరించగలిగిన స్థాయిలో వుంటారు.

అయినా తండ్రికి చెప్ప కుండా నిర్ణయాలు తీసు కోరు. వారంతా కలిసి మరో విషయం స్పష్టంచేశారు.

అమ్మాయిలు అమ్మను అంటిపెట్టుకుని వుంటార నేది నిజం కాదన్నది వారు చెప్పింది.



తండ్రి ఫరాన్ అక్తర్‌తో సానియా మీర్జా, ఆమె చెల్లెలు ఆనం

అమ్మాయిలంతా ఒక్కటే

తల్లి వున్నప్పుడు వారి మాటలు,ప్రవర్తన ఆమెఅలా వెళ్ళిపోగానే మారిపోతాయి. కూతురు మనసు తండ్రి కోసమే తహతహలాడుతుందనేది ప్రముఖ అతివలు చెపుతున్నది.తమరోల్ మోడల్‌గా తల్లినికాక తండ్రినే భావిస్తున్నామని వారు చెప్పారు.

"అమ్మలాగా డ్రెస్ చేసుకుంటాం... అమ్మలాగా మేకప్ వేసుకుంటాం.... మేకప్ విషయంలో అమ్మను అనుకరి స్తాం... కాని ప్రవర్తన పరంగా అమ్మలాగా ప్రవర్తించకూడ దని అనుకుంటాం" అన్నది వారందరూ సంయుక్తంగా చెప్పిన మాట. ఒకవయసు తర్వాత అమ్మ చెప్పిన పనుల కన్నా నాన్నచెప్పిన పనులు చెయ్యటానికే ఇష్టపడతారు.



తండ్రి జిత్‌బెంద్రేతో సోనాలిబెంద్రే

తండ్రికళ్ళలో కనిపించే తృప్తి చూసినప్పుడు మళ్ళీ ఎప్పుడు తండ్రికి సహాయపడ దామా! అని ఆలోచించేలా వుంటుంది కూతురి మనసు, అలా తల్లికి చేతకాదంటారు అమ్మా యిలు. కూతురు సాధించిన ఘనకార్యాల గురించి తండ్రి ప్రతిఒక్కరికీ చెప్పుకుంటాడు.

తొలి ప్రేమికుడు

కంటతడిపెట్టే తండ్రుల సంఖ్య తక్కువే. అయితే ఆ కంటతడితో తల్లి మనసు సర్దుకుపోతుంది. కాని ఆ క్షణంలో కంటతడి పెట్టకపోయినా కూతురు ఇల్లువదిలి వెళ్ళిననాటినుండి ప్రతిరోజూ తలచు కుంటూ ఇల్లు బోసిపోయిందని బావురుమంటాడు తండ్రి. అదీ తండ్రి మనసు.

అది ఆలస్యంగా అర్థమవుతుంది అమ్మాయిలకు. తండ్రి ప్రభావం ప్రతి కూతురుమీదా తెలియకుం డానేపడుతుంది. తండ్రి ఆమెకు తొలి 'హీరో'నేకాదు తొలి 'ప్రేమికుడు'కూడా.

ఆ 'ప్రేమికుడి' ముద్ర ఎంత తీవ్రంగా పడుతుం దంటే తనకురాబోయేతోడులో తండ్రి లక్షణాలున్న వాడిని వెతుక్కుంటారు అమ్మాయిలు. అది తమ అనుభవం అని సెలబ్రిటీలు అంతా అంగీకరించారు. అందుకే తండ్రీకూతుళ్ళ బంధం ప్రత్యేకమైనది. కాలంతో వన్నెతగ్గనిది. కడదాకా కొనసాగేది అన్నారు వారంతా ముక్తకంఠంతో.

వి.ఆదిత్య



మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1వపా. శుభకార్యక్రమాలలో పాల్గొంటారు. ఖర్చుల్ని నియంత్రించుకోగలరు. మానసికంగా కొన్ని ఒత్తిడులను పొందు సూచనలున్నాయి. గృహమార్పులూహించవచ్చును. పెట్టుబడులకు శుభకాలం. సంతానార్థులు తీపివార్తలు వినగలరు. వృత్తి, ఉద్యోగాలను ఉత్సాహంగా నిర్వహించుకోగలరు. వాహన మరమ్మత్తులు, కొత్త ఏర్పాట్లుంటాయి. ఆరోగ్యం అనుకూలం. శని, ఆది, సోమ, బుధ వారాలు అనువైనవి.





తుల

చిత్త 3, 4పా, స్వాతి, విశాఖ 1, 2, 3పా. ఊహించుకోని విధంగా ఖర్చులు కొన్నిఏర్పడే సూచనలున్నాయి. ప్రయత్నాలకు తగిన ప్రయోజనాలు ఉంటాయి. మంచి-చెడు వార్తలు మిశ్రమంగా ఉంటాయి.నూతనవ్యక్తుల పరిచయాలు ఉంటాయి. పరిచయస్తుల రాకపోకలు పెరుగుతాయి. భాగస్వామి వైఖరిలో మార్పులూహించవచ్చును. అప్పుల్ని కలుసుకోగలరు. కొన్ని బాధ్యతల్ని ఇతరులకు అప్పగించవలసిరావచ్చును. గురు, శుక్ర, శని వారాలు అనువైనవి.



వృషభం

కృత్తిక 2, 3, 4పా, రోహిణి, మృగశిర 1, 2పా. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలను ఉత్సాహంగా నిర్వహించగలుగుతారు. కుటుంబ వ్యక్తులచే కొన్ని ఒత్తిడులను ఎదుర్కోవలసివచ్చినా ఆహ్వానించతగినవిగా ఉంటాయి. ఆదాయ వ్యయాలు సమానంగా ఉంటాయి. బంధువర్గంచే విమర్శలను ఎదుర్కోవలసివచ్చినా సంయమనములతో సాగండి. వీరు గురు, శుక్ర వారములందు అన్నిటా మెలకువలు అవసరం.



వృశ్చికం

విశాఖ 4వ పా, అనూరాధ, జ్యేష్ఠ. ముఖ్యమనుకున్న పనుల్ని పూర్తిచేసుకోగల్గుతారు. ఖర్చులకు-అవసరాలకు తగినట్లుగా డబ్బులు సర్దుబాటు కాగలవు. స్వల్ప అనారోగ్యం సూచితం.ఇతరుల సలహాలను యథాతథంగా అమలుచేయక ఆలోచనలతో వ్యవహరించుకోండి. స్థిరాస్తులనుండి ఆదాయాలేర్పడగలవు. సంతానపు అవసరాలను తీర్చగలుగుతారు. వీరికి శని, ఆది, సోమ వారములు అనువైనవి.

వారఫలం

జూన్ 28 నుండి జూలై 4, 2018 వరకు

పిడపర్తి వీరేశ్వరశాస్త్రి, పిడపర్తి భాస్కర సుబ్రహ్మణ్యశాస్త్రి
సెల్ : 94921 56064



మిథునం

మృగశిర 3, 4పా,ఆరుద్ర, పునర్వసు 1, 2, 3పా.మీ పనులను స్వయంగా నిర్వహించుకోవాలి. కుటుంబాన కొన్ని పర్యాయాలు వాడి-వేడి చర్చలు ఏర్పడగలవు. ఆర్థికంగా వెసులుబాటుతనం ఉంటుంది. స్వల్ప అనారోగ్యం సూచితం. ఔషధసేవలు తప్పకపోవచ్చును. అధికారులతో ఉద్యోగ, వ్యవహారాలను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేసుకోగలుగుతారు. మనోనిశ్చయాలను ప్రయత్నాలచే అనుకూలింపచేసుకోగలరు. ఆశౌచ వార్తలు వినవలసిరావచ్చు. ఈ రాశివారికి శని, ఆది వారాలలో తగు జాగ్రత్తలు అవసరం.



కర్కాటకం

పునర్వసు 4వ పా, పుష్యమి, ఆశ్లేష. కుటుంబంలో సమిష్టి నిర్ణయాలకు ప్రాధాన్యతనీయవలసివుంటుంది. పెద్దవైన పనులను చేపట్టుటకు ఆలోచనలు అవసరం. వృత్తి, ఉద్యోగ, వ్యాపారాలలో రొటేషన్‌లకు ప్రాధాన్యతనిచ్చుకోండి. ఆర్థికమైన అనుకూలతలు కొనసాగుతాయి. విమర్శలందు యోచనలు అవసరం. మార్కెటింగ్ వ్యాపారులు టార్గెట్ విధానాలను పాటించుకోవాలి. వీరికి సోమ, మంగళ, బుధ వారములందు అన్నిటా సానుకూలమైన ఆలోచనలు అవసరం.



సింహం

మఘ, పూర్వఫల్గుని, ఉత్తరఫల్గుని 1వ పా. బంధుమిత్రులచే మీ నిత్యకృత్యములకు అంతరాయాలు, కర్తవ్యాలు, బాధ్యతలు వంటివి పోస్టుపోన్‌మెంటులకు గురికావటం ఉండగలవు. ఖర్చులకు, చెల్లింపులకు తగినట్లుగా ఆదాయాలు ఉంటాయి. ఆరోగ్యం అనుకూలించుట, కుటుంబ వ్యక్తులు సహకరించుట, మనోధైర్యాలు ఉత్సాహమునిస్తాయి. జీవనోపాధులకై చేయు యత్నాలు అనుకూలించగలవు. ప్రముఖులతో భేటీలుంటాయి. శని, ఆది, సోమ, బుధ వారాలు అనువైనవి.



కన్య

ఉత్తరఫల్గుని 2, 3, 4పా, హస్త, చిత్త 1, 2పా. కర్తవ్యాలకు, మనోభీష్టతలకు పొంతనలు సాగుటచే హుషారుగా వ్యవహరించుకుంటారు. బంధువర్గంలో చర్చల్లో పాల్గొంటారు. ఆదాయాలు, ఖర్చులు సమానంగా ఉంటూ ఖర్చులకు తగిన ప్రయోజనాల్ని పొందుతారు. సమిష్టిగా వ్యవహరించుకుంటారు. వివాహ యత్నాలు చురుకుగా సాగి స్థిరీకరణలు చోటుచేసుకోగలవు. శని, ఆది, సోమ, బుధ వారాలు అనువైనవి.



ధనుస్సు

మూ ల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పా. మొండిగా వ్యవహరించుకుని మీ పనులను పూర్తిచేసుకుంటారు... బంధుమిత్రులనుండి సహాయాలకై అభ్యర్థనలుంటాయి. శుభకార్య ప్రయత్నాలను సాగించగలరు. ఉద్యోగుల్లో కొందరికి బదిలీలు ఉంటాయి. పెట్టుబడులలో ఆచితూచి వ్యవహరించుకోండి. వీరికి గురు, శుక్ర, సోమ, బుధ వారాలు అనువైనవి.



మకరం

ఉత్తరాషాఢ 2, 3, 4పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2పా. ఓపికగా వ్యవహరించుకోవలసిన సమయం. కొన్ని విషయాలందు సర్దుకుపోవుటచే మేలును పొందగలరు. ఆర్థిక సర్దుబాట్లుంటాయి. సుబ్రహ్మణ్యారాధన తప్పనిసరి చేయండి. ముఖ్యమయిన పనులలో తొందరపాటు నిర్ణయాలుండకుండా వ్యవహరించుకోవాలి. వాహనాదుల ఉపయోగాలందు జాగ్రత్తలు అవసరం. వీరికి శని, ఆది, సోమ వారాలనువైనవి.



కుంభం

ధనిష్ఠ 3, 4పా, శతతార, పూర్వాభాద్ర 1, 2, 3పా. కొన్నిట సర్దుబాటు ధోరణులు చూపుట మేలు చేయగలదు. ఊహించుకున్న ఆర్థిక మొత్తాలు అందుతాయి. ప్లానింగ్ ఉన్న ప్రయాణాలను చేపట్టుకోండి. అదనపు ఋణయత్నాలకు దూరంగా ఉండండి. వృత్తి, ఉద్యోగాలలో నూతన బాధ్యతలు స్వీకరించగలరు. శుభకార్యాలలో భాగస్వాములు కాగలరు. గురు, శుక్ర, సోమ, బుధ వారములు అనువైనవి.



మీనం

పూర్వాభాద్ర 4వ పా, ఉత్తరాభాద్ర, రేవతి. చేపట్టుకున్న పనులను పూర్తిచేసుకుంటారు. స్వల్పంగా కుటుంబంనుండి వ్యతిరేకతలున్నా ప్రయోజనాలు పొందుతారు. వృత్తి, ఉద్యోగాలు సాధారణ స్థాయిలో సాగుతాయి. ఋణయత్నాలు అనుకూలిస్తాయి.గత ఇబ్బందుల్ని అధిగమించగల్గుతారు. కళాశాల ప్రవేశాలు ఏర్పడతాయి.సంతానానికి శుభములేర్పడతాయి. వీరికి శని, ఆది, సోమ వారాలు అనుకూలం.

"తల్లి కూతురిని లోకానికి పరిచయం చేస్తుంది.
కాని తండ్రి లోకాన్నే కూతురికి చూపిస్తాడు."

హెల్త్ బిట్స్





విత్తనం చిన్నదే అయినా అవిశ చేసే మేలు ఘనమైనది. ఇందులో పీచు పదార్థం ఎక్కువ. మాంగనీసు, థయామిన్, మెగ్నీషియమ్‌లు లభిస్తాయి.

మొక్కలలో అత్యధికంగా ఒమెగా 3 ఫ్యాటీయాసిడ్ కలిగినది అవిశలో మాత్రమే. లిగ్నన్ కలిగిన నెంబర్ ఒన్ విత్తనం అవిశ. ఇందులో కార్బోహైడ్రేట్‌లు బాగా తక్కువ. చర్మానికి, జుట్టుకు బాగా పనిచేస్తుంది అవిశ. చర్మానికి తేమ అందిస్తుంది.

శిరోజాలకు మెరుగునిస్తుంది. ముఖం మీద కురుపులు, మొటిమలు, ఇతర చర్మరోగ సమస్యలను రానివ్వకుండా కాపాడుతుంది.కొలెస్ట్రాల్ పెరగకుండా కాపాడగలవు అవిశ. తాజా పరిశోధనల ప్రకారం క్యాన్సర్‌తో పోరాడగలిగిన శక్తి అవిశల్లో వుంది.

ముఖ్యంగా మెనోపాజ్ వయసు తర్వాత స్త్రీలలో వస్తున్న రొమ్ముక్యాన్సర్‌ని ఆపగలుగుతాయి అవిశలోని జీవరసాయనాలు.

పురుషులలో ప్రోస్టేట్ గ్రంధి క్యాన్సర్ రాకుండా రక్షించగలదు. జీర్ణక్రియను మెరుగుపరచటం, కొలెస్టరాల్ తగ్గించటం, బరువు తగ్గించటంవంటి పలు రకాలయిన లాభాలను అవిశ గింజల వాడకం ద్వారా పొందగల్గుతారు. ◆

వేగం మంచిదే

వేగం ప్రాణాలు తీస్తుందనేది వాహనాలు నడిపేవారికి చేసే హెచ్చరిక. కాని నడిచేటప్పుడు వేగం ఆయుర్దాయం పెంచుతుంది. సరాసరి వేగంతో నడిచేవారికి గుండె సంబంధిత ఇబ్బందులతో మరణించే ప్రమాదం 20 శాతం తగ్గుతుంది. వేగంగా నడిచేవారికి ఆ ప్రమాదం దాదాపు ఇరవై అయిదు శాతం తక్కువగా వుంటుంది. వయసు పెరిగిన కొద్దీ నడకవేగం పెంచటం వంటిది.

వయసులో వుండగా నడిచినంత వేగంగానే వయసు పెరుగుతున్నా నడిచేవారికి ఆరోగ్య లాభాలు మరింత పెరుగుతాయి. వయసు 60 దాటి, వేగంగా నడిచేవారికి గుండెజబ్బులతో మరణించే ప్రమాదం 46 నుండి 53 శాతం వరకు తగ్గుతుంది.

గంటలో 5 నుండి 7 కిలోమీటర్ల దూరం నడవగలిగినవారు వేగంగా నడుస్తున్నట్టు. అలా వేగంగా నడవటంవల్ల చెమట బాగాపోయటం, ఊపిరి అందటంలో ఇబ్బంది కలుగుతుంటే అది ఆయుర్దాయాన్ని పెంచే సరయిన నడక వేగంగా గుర్తించమంటున్నారు.

11 జనసమూహాలమీద, 14 సంవత్సరాలపాటు జరిపిన పరిశోధనలో తేలిన అంశం వేగంగా నడవటం ఆరోగ్యకరమన్నది. ◆

వైఫై ముంచుతున్నది

ఇంటిలో ఇంటర్నెట్ కనెక్షన్ లేకపోవటం ఒక రకమైన చిన్నతనం. అదికూడా వైర్‌తో వున్న ఇంటర్నెట్ అంటే ఒకచోటే కూర్చోవాలి. వైఫై వుంటే... ఎక్కడపడితే అక్కడ వాడుకోవచ్చు.

పిల్లలతో సహా అందరిచేతిలో స్మార్ట్‌ఫోన్‌లున్నాయి. వైఫై ఇచ్చి మీ పిల్లల ఆరోగ్యం చెడగొడుతున్నారన్నది పెద్దలు గ్రహించాలి.

వైఫై వాడకంతో పిల్లల్లో నిద్ర సమస్యలు వస్తున్నాయి. త్వరగా నిద్రలోకి జారుకోవటంలేదు పిల్లలు. వారి మెదడు నిరంతరం ఆందోళనకు గురవుతున్నది.

అధిక సమాచారంతో వారిలో జ్ఞాపకశక్తి మందగిస్తుంది. వైఫై ప్రభావంవల్ల మగపిల్లలలో శుక్రకణాల ఉత్పత్తి, నాణ్యతలమీద ప్రభావం పడి వయసు వచ్చినతర్వాత తండ్రి కాలేకపోతున్నారు.

జేబులో స్మార్ట్‌ఫోన్ ప్రభావం గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నది.

ఒక వయసువరకు పిల్లలకు స్మార్ట్ ఫోన్ వద్దు.

వైఫై సౌకర్యం ఇవ్వవద్దు. చదువులకు సంబంధించి మాత్రమే కంప్యూటర్ వాడుకోవాలి. ◆

మీకు తెలుసా!

మనం ఎటువంటి పరిస్థితిలో వున్నా ఎంత వద్దనుకున్నా మెదడు వెంటనే గ్రహించేవి, కళ్ళు తిప్పేలా చేసేవి ముచ్చటగా మూడు అంశాలు. ఒకటి నచ్చిన ఆహారపదార్థం, రెండవది అందమైన ముఖం, మూడవది పొంచివున్న ప్రమాదం.



వేట

పుట్టగంటి గోపీకృష్ణ

"ఇంత సులువుగా ఇటు వాళ్ళు అటు వెళ్ళవచ్చా?" అడిగింది లక్ష్మి.
"మనలాంటివారి కోసం కాదు ఈ ఏర్పాటు. ఉద్యోగుల కోసం. మెయిన్‌టెనెన్స్ సిబ్బంది ఎటు అవసరమయితే అటు వెళ్ళివస్తూ ఉండాలిగా. అందుకు సరిగ్గా సమయానికి మనల్ని అడ్డుకోవటానికి ఎవరూ లేకపోవటం మనకి కలిసివచ్చింది. అంతే" అన్నాడు అవినాష్.

అప్పుడే ఏదో విమానం ల్యాండ్ అయినట్లుంది. వరుసగా ప్రయాణికులు లాంజ్‌లోకి వచ్చి కన్వేయర్ బెల్ట్‌దగ్గర నిలబడుతున్నారు.

ఏ లగేజ్‌లేని వాళ్ళు సరాసరి బయటకు వెళ్ళిపోతున్నారు.

ఏ ఎయిర్‌పోర్ట్‌లోనూ లోపలకు వెళ్ళేవారిని చెక్ చేస్తారు తప్ప బయటకు వెళ్ళే వారిని ఎవరూ పట్టించుకోరు. బయటకు నడుస్తున్న వారితోపాటు తాము కూడా బయటకు వచ్చి ఎదురుగా వరుసగా ఉన్న ట్యాక్సీలలో ఒకటి ఎక్కి "పోనియ్..." అన్నాడు.

"ఎక్కడకు సార్?"

ఒక్కక్షణం ఆలోచించి, "రైల్వేస్టేషన్‌కి పోనియ్" అన్నాడు అవినాష్.

ట్యాక్సీ ముందుకు వెళ్తుంటే మూడు జీపులు, రెండు వ్యానులు వేగంగా సైరన్ మోగించుకుంటూ ఎయిర్‌పోర్ట్‌వైపు రావటం కనిపించింది.

ఆ తరువాత చాలాసేపు ఎయిర్‌పోర్టులో హడావుడి జరిగింది. బోర్డింగ్ పాస్ తీసుకున్న ఇద్దరు ప్రయాణికులు కనపడకుండా పోయిన సంఘటన మొదటిసారి అక్కడ జరిగింది.

ఎన్ని ఎనౌన్స్‌మెంట్లుచేసినా ప్రయాణికులు విమానం ఎక్కకపోవటంతో వారు లేకపోవటంతో వారు లేకుండానే విమానం వెళ్ళిపోయింది. వ్యానుల్లో వచ్చిన సైనికులు అంగుళం అంగుళం గాలించి చూశారు. ఎక్కడా వారికి కావలసిన వ్యక్తి కనిపించలేదు.

రైల్వేస్టేషన్‌కి కొద్దిగా దూరంగా ట్యాక్సీ ఆపించి దిగారు అవినాష్, లక్ష్మి.

అయితే ఈసారి వారికి పూర్తిగా స్టేషన్‌లోపలకు కూడా వెళ్ళే అవసరం రాలేదు. "స్టేషన్ కూడా అబ్జర్వేషన్‌లో ఉంది..." అన్నాడు అవినాష్.

"ఎలా తెలిసింది?" అనడిగింది లక్ష్మి.

"ఆ నో పార్కింగ్‌లో ఆపిన వ్యానులు చూడు. అవి పోలీస్ వ్యానులు. అలా కాకపోతే ట్రాఫిక్ పోలీస్ వాటిని చూసిపట్టించుకోకుండా ఉండేవాడు కాదు"

"మరి ఏం చేద్దాం?"



జరిగిన కథ

15

ఇన్‌స్పెక్టర్ లక్ష్మికి, వైర్‌లెస్‌లో అవినాష్‌తో ఆటవికుల నాయకుడు సుజో అంటున్న మాటలు వినబడుతుంటాయి.


అవినాష్ సుజోతో మాట్లాడే మాటల్లో తనకు సందేశం వుందని గ్రహించి అక్కడ వదిలివెళ్ళిన అవినాష్ బ్యాగ్‌లోని మెటల్ బాల్స్ బాంబుల్ని వారిమధ్యకు విసురుతుంది లక్ష్మి.

ఈ గందరగోళంలో తప్పించుకున్న అవినాష్, లిమ్బెన్‌ని అక్కడున్న కత్తితో చంపేస్తాడు. తనకి అప్పగించిన ఆపరేషన్ పూర్తయినతర్వాత ఎన్.ఎస్.ఎ ఎడ్వయిజర్ అయిన ధర్మేంద్రకి ఫోన్ చేస్తాడు. ఫోన్ రింగ్ అవుతున్నా ధర్మేంద్ర లిఫ్ట్ చేయడు. ధర్మేంద్ర మీటింగ్‌లో వున్నాడని అతని అసిస్టెంట్ అవినాష్‌కి చెబుతాడు.

అత్యవసర మీటింగ్ ధర్మేంద్ర ఏర్పాటుచేస్తాడు. అన్ని ఇంటెలిజెన్స్ వర్గాల చీఫ్స్ వస్తారు.

న్యూక్లియర్ బాంబ్‌ను పేల్చాలనుకున్నవారంతా తమ ఇన్‌ఫార్మర్‌లని, వాళ్ళందర్నీ 'రా' సీనియర్ ఎనలిస్ట్ అవినాష్ చంపేశాడని తెలివిగా అతని మీద అభియోగం మోపుతాడు. అవినాష్‌వలన ప్రధానమంత్రికి ప్రమాదం వుందని నమ్మబలుకుతాడు రిటైర్డ్ జనరల్ ధర్మేంద్ర.

అవినాష్‌ని ఎలిమినేట్‌చేయాలని నిశ్చయించుకుంటారు ఇంటెలిజెన్స్ వర్గాలవారు. తనమీద కుట్ర జరిగిందని అర్థమైన అవినాష్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మిని పారిపొమ్మని చెబుతాడు. ఆమె వినదు. నీతోనే వుంటానంటుంది. ఎయిర్‌పోర్టు దగ్గర వున్న సెక్యూరిటీగార్డ్ అవినాష్‌ని గుర్తుపట్టి ఎవరికో ఫోన్ చేస్తాడు. ఇక జరిగేది చదవండి.





"ఒక కారు దొంగతనం చేద్దాం..."

"ఇక్కడ ఇంతమంది పోలీసుల మధ్యా?"

"అవును. ఇక్కడైతేనే మనపని సులువవుతుంది"

"నీతో ఉంటే తిండి, నిద్ర దొరకవేమో కానీ... ఎగ్జయిట్‌మెంట్‌కి ఎప్పుడూ కొదవ ఉండదు" అంది లక్ష్మి. ఆమె ఏం చేయాలో చెప్పాడు అవినాష్.

ఇంతలో ఒక యువకుడు డ్రైవ్ చేస్తున్న కారు వచ్చింది. అందులో నుండి ఇద్దరు పెద్దవాళ్ళు దిగారు. వారిని స్టేషన్లో డ్రాప్ చేయుటానికి వచ్చినట్లున్నాడతను. వారుదిగి, వారి సామానుకూడాదించుకున్నారు. "నేను కారు పార్క్‌చేసి వస్తాను" అంటున్నాడా కుర్రాడు.

"ఎక్స్‌క్యూజ్‌మీ..." అంటూ ఆ కుర్రాడిని పలుకరించాడు అవినాష్.

"యస్..." అన్నాడా కుర్రాడు కారు దిగకుండా.

"మీ ఎగ్జాస్ట్ పైపులో ఏదో ప్రాబ్లమ్ ఉంది..." అన్నాడు అవినాష్. ఈలోపు లక్ష్మి కారుకు మరో వైపు వెళ్ళింది. ఆ కుర్రాడు హడావుడిగా అదేమిటో చూడటానికి కారు దిగాడు. అంతే... డ్రైవర్ సీట్లో కూర్చున్నాడు అవినాష్. అదే సమయంలో లక్ష్మి అతని పక్క సీట్లో కూర్చుంది.

సర్రున కారు ముందుకు దూసుకుపోయింది.

"దొంగలు, దొంగలు..." అంటూ పెద్దగా కేకలు పెట్టాడా యువకుడు.

పక్కనే వున్న పోలీసులు పరుగెత్తుకుంటూ వచ్చారు. దొంగతనం జరిగింది రైల్వేస్టేషన్ ఆవరణలోకాబట్టి అక్కడ సి.సి.టి.వి. ఫెసిలిటీ ఉంది. పోలీసులు ఆ ఫుటేజ్‌ని చూశారు. అక్కడ వారికి కనిపించింది కారు దొంగ కాదు, అవినాష్.

అంతే... అప్పటివరకు అతనికోసం రైల్వేస్టేషన్లో వెతుకుతున్న పోలీసులు ఒక్కసారిగా తమ రూటు మార్చి దొంగిలింపబడిన కారుకోసం వెతకసాగారు. దీమాపూర్ నుండి బయటకు వెళ్ళే అన్ని రూట్లలో రోడ్ బ్లాకులు ఏర్పాటుచేసి అవినాష్, అతనితో పాటు ఉన్న మరో యువతిని వెతకటానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు.

ఒకటికి రెండు చోట్ల అదే యువతి అతని పక్కన ఉందంటే అది కాకతాళీయంగా జరిగివుంటుందని వారు అనుకోలేదు. వారు ఆ నిర్ణయం తీసుకున్న పావుగంటలో దీమాపూర్ నుండి బయటకు వెళ్ళే అన్ని హైవేలలో రోడ్ బ్లాక్‌లు ఏర్పాటుచేసి వెతుకులాట మొదలుపెట్టారు.



ధర్మేంద్ర ఎప్పటికపుడు అవినాష్‌కేసును ఫాలో అప్ చేస్తున్నాడు. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ మేజర్ ప్రధాన్ దీమా పూర్‌లో ఉంటాడు. అతనికి ప్రస్తుతం ఈ బాధ్యతలు అప్పచెప్పాడు ధర్మేంద్ర.

అతనితో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ సూచనలు, సలహాలిస్తున్నాడు. "గంటలో పట్టుకుంటానన్న మీ బాస్ మాటలు ప్రగల్భాలే అని నిరూపించావ్" అన్నాడు ధర్మేంద్ర ప్రధాన్‌ని ఫోనులోనే రెట్టిస్తూ.

ఆతని కోపాన్ని ప్రతిబింబిస్తూ పైపులో నుండి పొగ దట్టంగా వెలువడుతోంది.

"వాళ్ళు రెండు చోట్ల కనిపించారు. దీమాపూర్ ఎయిర్‌పోర్ట్ దగ్గర కనిపించినట్లే కనిపించి తప్పించుకున్నారు. ఆ తరువాత రైల్వేస్టేషన్ దగ్గర మరొకసారి మనవాళ్ళకి కనిపించారు"

"వాళ్ళు అని బహువచనం వాడుతున్నావేమిటి?"

"కనిపించిన రెండుసార్లూ ఒక యువతి అతని పక్కన ఉంది"

"ఆమె ఎవరో కనుక్కున్నారా? అయినా వారిద్దరూ ఎన్నిసార్లు కనిపించారో లెక్కలు చెప్పటానికి కాదు మీరు ఉంది"

"ఆమె వివరాలు ఇంకా తెలియలేదు. ప్రస్తుతం వారిద్దరూ ఒక దొంగలించిన కారులో ప్రయాణిస్తున్నారు. వారిని అతి త్వరలో పట్టుకుంటాం" ఆత్మ విశ్వాసంతో చెప్పాడు ప్రధాన్.

"నేను ముందే చెప్పినట్లు అతను సామాన్యుడు కాదు. మీ శక్తియుక్తులన్నీ ఉపయోగించండి. ఎక్కడా కాంప్రమైజ్ కావొద్దు" పైపు విదిలిస్తూ సలహా ఇచ్చాడు ధర్మేంద్ర.

"ఎక్కడికి వెళ్తున్నాం?" వేగంగా వెళ్తున్న కారులో డ్రైవ్ చేస్తున్న అవినాష్‌ని అడిగింది లక్ష్మి.

ఎంతో నేర్చుకున్నా

'మా అబ్బాయి', 'రంగులరాట్నం' వంటి సినిమాల్లో నటించిన చిత్రా శుక్లా ఎందరికి గుర్తుందో కాని, ఇప్పుడా అమ్మాయి 'సిల్లీ ఫెలోస్' సినిమాలో సింగారాలు ఒలికించబోతున్నది.

"ఈ సినిమాలో నేను నిజాయితీ గల పోలీస్‌గా నటిస్తున్నాను. ఎటువంటి అవినీతినీ అంగీకరించనన్న మాట. రేఖ, టబులు పోలీసులుగా నటించిన సినిమాలు చూశాను. వారి బాడీ లాంగ్వేజ్, వారి ప్రవర్తన పరిశీలించాను. బాగా నటించేందుకు ఇవన్నీ నాకు సహకరించాయి. వినోదాత్మక సన్నివేశాల్లో నేను ఎంతో నేర్చుకోవాల్సివచ్చింది" అని వివరించింది.

"ఈరోడ్డు మయన్మార్ బోర్డర్ దగ్గరకెళ్తుంది"

"మరి మనం వెళ్ళాల్సింది ఇటు కాదుగా?"

"కాదు..." అంటూనే రోడ్డు పక్కన ఉన్న పరిసరాలను పరిశీలిస్తున్నాడతను. ఒక నాలుగు రోడ్ల కూడలి కనిపించింది. అక్కడ కొన్ని ఆటోలు, ట్యాక్సీలు కనిపించాయి. ఆ కూడలి దగ్గర కారు ఆపకుండా ముందుకు పోనిచ్చి ఒక అర కిలోమీటరు దాటాక రోడ్డు పక్కన కారు ఆపాడు అవినాష్.

"దిగు" అంటూ లక్ష్మిని కిందకు దింపి,కారు ఇగ్నిషన్ చెడిపోయేలా దాని వైరులు పీకాడు. తరువాత ఆమెను కూడా నడవమని ప్రోత్సహిస్తూ వెనక్కి తిరిగి నడవటం మొదలుపెట్టాడు.

"అదేంటి ఆ కారు అలా రోడ్డు పక్కన ఆపావు"

"పోలీసులకు కనిపించాలని. మనం ఈ రోడ్డు మీద ముందుకు వెళ్తున్నామనుకుంటారు. వాళ్ళ వెతుకులాట ఇక్కడే కేంద్రీకరిస్తారు. ఈలోపు మనం మన గమ్యానికి చేరుకోవచ్చు"

ఇద్దరూ నాలుగు రోడ్ల కూడలికి వచ్చారు. అక్కడ ఆగి ఉన్న ఒక ట్యాక్సీని మాట్లాడుకుని తిరిగి నగరంలోకి బయలుదేరారు. ఊరి బయట రింగ్‌రోడ్ దగ్గర అవినాష్ డ్రైవర్‌తో కారు ఊర్లోకి కాకుండా గౌహతి హైవేవైపు పోనివ్వమన్నాడు.

రింగురోడ్డు మీదగా కారు గౌహతి హైవేవైపు మరలింది. ఐదు కిలోమీటర్లు ప్రయాణించిన కారు రింగురోడ్డుమీదనుండి హైవేమీదకు చేరింది.

హైవే మీద ఉన్న ఒక డాభా దగ్గర కారు ఆపించి ఇద్దరూ దిగారు. ట్యాక్సీ వెనక్కి వెళ్ళిపోయింది. ఆ డాభా దగ్గర అనేక లారీలు ఆగి ఉన్నాయి. వాటి డ్రైవర్‌లు అక్కడే భోజనం చేస్తున్నారు. నులక మంచాలమీద ఆరుబయట కూర్చుని విశ్రాంతిగా భోజనం చేస్తున్నారు డ్రైవర్లు.

ఒక మంచంమీద కూర్చున్నారు లక్ష్మి, అవినాష్. పరుగెత్తుకుంటూ వచ్చాడు ఒక కుర్రాడు. తమకు కావలసిన పదార్థాలు ఆర్డర్ చేశారు వారు.

ఈలోపు పక్కన ఉన్న వ్యక్తులు మాట్లాడుకుంటున్న మాటలమీద ఒక చెవి వేసి ఉంచాడు అవినాష్.

"తెల్లారి అయిదులోపు మనం గౌహతి వెళ్ళాలి. లేటయితే ఊర్లోకి వెళ్ళనివ్వరు" అంటున్నాడు డ్రైవరు తినటం ముగించి సిగరెట్ వెలిగించుకుంటూ.



"ఎంత దూరం అన్నా... 250 కిలోమీటర్లేగా" అంటున్నాడు క్లీనర్‌లా కనిపిస్తున్న మరో వ్యక్తి.

"దూరం తక్కువయినా రోడ్డు బాగోదురా. జాగ్రత్తగా వెళ్ళాలి. త్వరపడితే వెళ్ళేది గౌహతికి కాదు, పైకి..." ఆకాశంవైపు వేలుపెట్టి చూపిస్తూ అంటున్నాడు డ్రైవర్. వారి మాటలనుబట్టి వారి లారీ గౌహతి వెళ్తోందని అర్థమయింది అవినాష్‌కి.

"మీ లారీలో ఖాళీ ఉంటే మాకు లిఫ్ట్ ఇవ్వగలరా బ్రదర్.." వారిని అడిగాడు అవినాష్.

ఎగాదిగా వీరివైపు చూశాడు ఆ డ్రైవర్. "క్యాబిన్‌లో ఖాళీ లేదు" అన్నాడు.

"మాకు క్యాబిన్ వద్దు. వెనుక సరుకుమీద సర్దుకుంటాం. అలా అయితే కాసేపు నిద్రపోవచ్చు కూడా..." అన్నాడు అవినాష్.

"మీకు ఇక్కడ చలి ఎలా ఉంటుందో తెలియదులా ఉంది. అలా రాత్రంతా లారీ మీద ప్రయాణిస్తే మీరు గడ్డకట్టుకునిపోతారు". "రెండు జాకెట్లు, రెండు రజాయిలు కొనుక్కుంటాం"



వారి వైపు అనుమానంగా చూశాడు డ్రైవర్. "మీకు ఎందుకంత కష్టం? కాసేపు ఆగితే ఏదో ఒక బస్సు వస్తుంది. హాయిగా అదెక్కి వెళ్ళండి..." అన్నాడు.

"ఎడ్వంచర్ బ్రదర్. బస్సులో అది దొరకదుగా"

"ప్లీజ్..." అంది లక్ష్మి.

ఆమె అభ్యర్థనతో డ్రైవర్లో మార్పు వచ్చింది. "సరే..." అన్నాడు ఎట్టకేలకు.

అక్కడే ఉన్న ఒక దుకాణంలో గాలి దూరని రెండు లెదర్ జాకెట్లు, రెండు మందపాటి రజాయిలు కొనుక్కువచ్చాడు అవినాష్. తరువాత జాగ్రత్తగా లారీ వెనుక నుండి ఎక్కి, అక్కడ ఉన్న సామాను మీద కూర్చున్నారు ఇద్దరూ. అప్పటికే లెదర్ జాకెట్లు వేసుకుని, మొహానికి స్కార్ఫ్ చుట్టుకున్నారు.



లారీ బయలుదేరింది. ఒకసారి లారీ బయలు దేరాక ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఒక్కసారిగా చలి వణికించింది. రజాయి తీసి పైన కప్పుకున్నతరువాత గాలిలోప లకి ప్రవేశించటం ఆగిపోయి చలి తగ్గింది. రోడ్డుమీద గతుకులెక్కువగా ఉన్నాయి.

వాటిలో లారీ టైర్లు పడినప్పుడల్లా లారీ ఎగిరెగిరి పడుతోంది. ఎగిరిపడినప్పుడల్లా కింద సరుకులు నడుముకు గుచ్చుకుంటున్నాయి. ఐతే ఆ అసౌక ర్యాలన్నింటినీ మానసికంగా మరచిపోయి తదుపరి చేయవలసిన విషయాలమీదే ధ్యాసపెట్టటానికి ప్రయ త్నిస్తూ ఇద్దరూ కళ్ళుమూసుకున్నారు.

రోడ్డు పక్కన ఆగిన కారును పోలీస్ పెట్రోల్ వ్యాన్ గమనించింది. అది అవినాష్ రైల్వేస్టేషన్ దగ్గర దొంగిలించి వదిలి వెళ్ళిన కారు.

దాని నెంబర్ చూడగానే దాని ఇంపార్టెన్స్ వారికి తెలుసు కాబట్టి వెంటనే హెడ్‌క్వార్టర్‌కు కబురు వెళ్ళింది. హుటాహుటిన మేజర్ ప్రధాన్ ఘటనాస్థలాని కొచ్చాడు. అతను కారును పరిశీలించి చూశాడు.

"ఇగ్నిషన్‌లో ప్రాబ్లమ్ రావటంతో కారు ఆగి పోయింది..." అని చెప్పాడు మొత్తం పరిశీలించి.

"అందుకే ఈ కారును ఇక్కడ వదిలేసి మరో వాహ నంలో ముందుకు వెళ్ళి ఉంటారు"

"ఈ దారిలో ఎక్కడికి వెళుతుండవచ్చు?" తనలో తను ఆలోచించుకుంటు న్నట్లు అన్నాడొక అనుచరుడు. "బహుశా, వారికి మయన్మార్‌లో సహాయం అందించే గ్రూపులుండ వచ్చు. అక్కడకు వెళ్తూ ఉండవచ్చు"

"ఇప్పుడు ఏం చేద్దామంటారు?"

"మయన్మార్ బోర్డర్ సెక్యూరిటీకి కబురు చేయండి. మనవాళ్ళందరినీ ఈ రూటులో రోడ్ బ్లాకులు మరింత పటిష్టం చేయమని చెప్పండి"

సమయం దొరికిందని కాదు... సమయం కల్పించుకుని కూతురితో కబుర్లు చెపుతాడు తండ్రి.

"ఒకవేళ వాళ్ళు మెయిన్ రోడ్డులో కాకుండా ఈ రోడ్డుకు పక్కనున్న అనేక గ్రామాల్లో ఏదో గ్రామంలో తలదాచుకుంటే?"

"ప్రతి ఊరు, ప్రతి ఇల్లు వెతకాలి. ఇది నేషనల్ ప్రయారిటీ" ఫైనల్ ఆర్డర్ ఇచ్చాడు మేజర్ ప్రధాన్.

ధర్మేంద్ర గదిలో ఒక మూల రకరకాల మాని టర్లు పెట్టి ఉన్నాయి. వాటిముందు ఒక కుర్చీలో కూర్చుని దీక్షగా వాటిని పరీక్షిస్తున్నాడు అతను. రూమంతా పొగతో నిండిపోయివుంది.

ఒకసన్నటి నీలిరంగు వెలుగుచుక్క మానిటర్‌మీద కదులుతోంది. ఒక పెద్ద మ్యాప్‌మీద దాని కదలికలు గమనిస్తుంటే అది ఒక రోడ్డుమీద ముందుకు వెళు తున్నట్లు కదులుతోంది. దాన్ని చూస్తూనే ప్రధాన్‌కి ఫోన్ చేశాడు ధర్మేంద్ర.

"యస్సర్..." అన్నాడు ప్రధాన్.

"ఎంతవరకొచ్చాయి మీ ప్రయత్నాలు?"

"వాళ్ళు దొంగలించిన కారు మయన్మార్ రోడ్డులో దొరికింది. అటువైపు ఉన్న ప్రతి ఊరినీ, ప్రతి రోడ్డునూ వెతుకుతున్నాం... నేను ఇక్కడే ఉండి ఈ పనులన్నీ పర్యవేక్షిస్తున్నాను"

"కారు నీకు దొరకలేదు. ఆ కారు నీకు దొరికేట్లు అతనే చేశాడు. అతను తలచుకుంటే ఆ కారును దాయటం అంత కష్టమైన పనా?"

ఏమీ మాట్లాడలేదు ప్రధాన్. ఆలోచిస్తే తనను అవినాష్ ఎలా బోల్తా కొట్టించాడో అర్థమవుతోంది. "మీరు వెతుకుతున్న ప్రదేశానికి పూర్తి వ్యతిరేక

ఎంతగా భయపడ్డానో

ఫ్యాషన్, మోడలింగ్ రంగాల్లో తనకంటూ ఓ స్థానాన్ని దక్కించుకున్న డయానా ఎరప్ప సిని మాల్లో అదృష్టాన్ని పరీక్షించుకునే ప్రయత్నాల్లో పడింది. రాబోయే మణిరత్నం సినిమాలో ఆమె ఓ హీరోయిన్. చాలాకాలంనుంచి మోడలింగ్ అను భవం వున్నప్పటికీ సినిమాలో పని చేయడానికి నెర్వస్‌గా ఫీలయిందట.

"చాలా భయపడ్డాను. నా లైన్స్ సైతం మర్చిపోయా. పూర్తిగా బ్లాంక్ అయిపోయానంటే నమ్మండి. కొన్ని సన్నివేశాలు అయ్యాక నెమ్మదిగా తేరుకున్నాను. సినిమాలకు, మోడలింగ్‌కు ఎంత వ్యత్యాసం వుందో తెలిసింది. మణిరత్నంగారివద్ద పనిచేయగల గొప్ప అవకాశం దక్కింది" అని చెప్పింది.



© The Largest Circulated Telugu Monthly
స్వాతి సచిత్ర మాసపత్రిక

దిశలో గౌహతి వెళ్ళే హైవేమీద అతను ప్రస్తుతం ప్రయాణిస్తున్నాడు" మానిటర్ చూస్తూ చెప్పాడు ధర్మేంద్ర.

"ఇక్కడ ఉన్న మాకు తెలియని ఆ విషయం మీకు ఎలా తెలిసింది సార్?" ఆశ్చర్యంగా అడిగాడు ప్రధాన్.

"ఆ విషయం పక్కనపెట్టు. చెయ్యాల్సింది చూడు..." అన్నాడు.

"అక్కడ ఉన్న లోకల్ పోలీసులకు కబురుచేస్తాను. ఇప్పుడు నేను బయలుదేరినా అక్కడకు చేరలేను"

"వాళ్ళను పట్టుకోవటానికి నువ్వే తబ్బిబ్బవుతుంటే లోకల్ పోలీసులు ఏం చేయగలుగుతారు. వాళ్ళను లీడ్ చేయటానికి నువ్వే ఉండాలి..."

"కానీ, నేను నిమిషాల్లో అక్కడకు ఎలా చేరగలను?" అన్నాడు.

"ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్ ఒకటి నీకోసం ఏర్పాటుచేశా. ఐదు నిమిషాల్లో అది నీ దగ్గరకు వస్తుంది. నువ్వు, నీ టీముదాంట్లో బయలుదేరండి. సరిగ్గా అరగంటలో గౌహతి హైవేమీద ఉన్న టోల్ గేటుదగ్గర అది మిమ్మల్ని దించుతుంది.

అప్పటికి అవినాష్ ప్రయాణిస్తున్న వాహనం టోల్ గేట్ చేరుకోదు. ఏ వాహనమయినా అక్కడ ఆగాల్సిందే కాబట్టి... వాహనములను ఆపటం, క్షుణ్ణంగా పరిశీలించటం తేలిక.

వారు తప్పించుకుపోకుండా రోడ్డుకు అటూ ఇటూ కూడా పోలీసుల్ని కాపలా పెట్టండి.." చెప్పాడు ధర్మేంద్ర ఫోన్ పెట్టేస్తూ. అక్కడెక్కడో జరుగుతున్న దాన్ని కళ్ళకు కట్టినట్లు చూడగల తన తెలివితేటలు ప్రధాన్ ముందు ప్రదర్శించదలచుకోలేదు ధర్మేంద్ర.

కొన్ని కొన్ని విషయాలు గుప్పిట్లో ఉన్నపుడే బాగుంటాయి. తెరచిచూస్తే ఏముండదు. ధర్మేంద్ర అవినాష్‌కి ఈ పని అప్పచెప్పినప్పుడే అతను ఆ పని పూర్తిచేస్తాడన్న విశ్వాసం ఉంది.

కాకపోతే అవినాష్ ఆ పని పూర్తి చేశాక జరగవలసిన తతంగం గురించి ఈ ప్రపంచంలో ధర్మేంద్రకి తప్ప ఎవరికీ అవగాహన లేదు.

అలా జరగాలంటే, అవినాష్ వేసే ప్రతి అడుగూ ధర్మేంద్రకి తెలియటం అత్యంత అవసరం. అందుకే అవినాష్‌కి సహాయం చేయటానికని ఇచ్చిన అనేక ఫేక్ ఐడీ కార్డుల్లో, క్రెడిట్ కార్డుల్లో... రేడియో చిప్ బిగించాడు.

దాని సాయంతో అవినాష్ వేసే ప్రతి అడుగునూ మానిటర్‌చేసేవాడు. తను చెప్పిన పని చెప్పినట్లు చేస్తున్న అవినాష్ ఉనికిని బహిర్గతపరిచే సాక్ష్యాలను తన మనుషుల ద్వారా సేకరించాడు. ఇప్పుడు వాటి ఆధారంగా అతనే దోషి అని రుజువు చేశాడు.

ఈ నాటకంలో ఇక మిగిలింది ఒకే ఆఖరి అంకం...అది అవినాష్‌మరణం!! దానితో చిక్కుముడులు అన్నీ విడిపోతాయి. అది ఎంత త్వరగా పూర్తైతే అంత మంచిది. అతని ఆలోచనలకు ముగింపు పలుకుతూ ఏదో ఫోన్ మోగటంతో సైపు నోట్లో పెట్టుకుని అటు నడిచాడు ధర్మేంద్ర.



మేజర్ ప్రధాన్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ టోల్ గేటుకు ఒక పక్కన విశాలంగా ఉన్న రోడ్డుమీద దిగింది.

దానినుండి దిగిన ప్రధాన్, అతని టీమ్ లోకల్ పోలీసుల సాయంతో టోల్‌గేటును తమ అధీనంలోకి తీసుకున్నారు. దీమాపూర్ నుండి వచ్చే ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. పావుగంటలోనే వాహనాల బారు పెరిగిపోయింది.

ప్రయాణికులు ఆలస్యానికి విసుక్కుంటున్నారు. అయినా లెక్కచేయకుండా పోలీసులు తమ పని తాము చేసుకుపోతున్నారు. పోలీసులు పనిలోకి దిగటానికి ముందే అందరికీ తన దగ్గర ఉన్న అవినాష్, లక్ష్మి ఫోటోలు చూపించాడు ప్రధాన్.

ఇంకా ఉంది





సంజనా గల్రాణి

'స్వర్ణఖడ్గం'లో మహారాణి మహాధాత్రిగా నటిస్తున్న సంజనా గల్రాణి పరిశ్రమలో తన అనుభవాలను ఏకరువుపెట్టింది.

▸ **ఇప్పటిదాకా షో బిజీలో నా అనుభవం :** వెలుపలి దానిగా నేను అస్సలు ఫీలవడంలేదు. నటన నా లైఫ్ స్టయిల్ అయింది. ఇది నా జీవనమార్గం. షో బిజీలో నా అనుభవం గొప్పగా ఉంది

▸ **నాకు నచ్చే చిత్రాలు :** కామెడీ చేయడం ఇష్టం. ఉమెన్ సెంట్రిక్ సినిమాల్లోనూ చెయ్యిపెట్టడం ఇష్టం. 'డంగల్', 'సుల్తాన్', 'మేరీకోమ్' వంటి చిత్రాలన్న మాట

▸ **ఇప్పటికి నేను :** నలభై ఐదు సినిమాలు చేశాను. అద్భుతమైన దర్శకులు, నిర్మాతలతో కలసి పని చేశాను

▸ **సినిమా జయాపజయాలు :** ప్రేక్షకుల తీర్పుపై ఆధారపడివుంటాయి. నేను నా కళకు అంకితమై వుంటాను

▸ **చేయాలని కోరుకునే పాత్ర :** 'మేరీకోమ్' లాంటిది

▸ **తెరపై చేసే పాత్రతో రిలేట్ అయింది :** 'స్వర్ణ ఖడ్గం'లో మహారాణి మహాధాత్రి పాత్ర. బాగా డామినేటింగ్ రాణి, కాన్ఫిడెంట్‌గా, భయం లేకుండా ఉండే పాత్ర.నేనా పాత్రతో బాగా కనెక్ట య్యాను. గుర్రం స్వారీ నుంచి కత్తియుద్ధం దాకా నా శక్తివంచన లేకుండా చేశాను

▸ **భవిష్యత్ ప్రణాళిక :** సాధారణంగా నేను ఫ్లోలో వెళ్ళిపోతుంటా. నేను పని చేస్తుంటే వంద శాతం దానిపైనే దృష్టిపెడతాను. సెట్‌లో ఉంటే షూటింగ్ నాకో మెడిటేషన్‌లాంటిది. నేను చాలా హ్యాపీగా సెక్యూర్డ్‌గా ఉంటాను

▸ **నేను ఇష్టపడేవి :** ప్రయాణాలు ఇష్టం. సినిమాలు చూడడాన్ని ఎంజాయ్ చేస్తాను

▸ **నేను ఆధారపడేది :** నా ప్రతిభ, నిజాయితీపైన

▸ **షో బిజీ నాకు :** ఓ మతంలాంటిది ఇక్కడ ఉన్నందుకు నేను ఎంతో ఆనందపడుతున్నాను

నేనెవరో తెలుసా!

22.6.2018 సంచికలో ప్రచురించబడిన 'నేనెవరో తెలుసా!'
శీర్షిక సమాధానాలు : 1. సెరీనా విలియమ్స్, 2. వీనస్ విలియమ్స్
₹ 500/- బహుమతి పొందిన విజేత : కె.వి.కృష్ణప్రసాద్
ఎ.జి.కె.నగర్, హౌస్ నెం. 7/480, ఉయ్యూరు -521165

ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు ఇన్‌లాండ్ కవర్‌పై రాసి స్వాతి చిరునామాకు 7 జూలై 2018 తేదీలోగా పంపించండి. కరెక్టు సమాధానాలు రాసినవారిలో లాటరీ పద్ధతిద్వారా ఒకరిని విజేతగా ఎంపిక చేసి ₹ 500/- నగదు బహుమతిని అందజేస్తాం.

క్రికెట్ తలచుకోగానే గుర్తుకువచ్చేది గవాస్కర్, కపిల్, ధోనీ, విరాట్‌కోహ్లీవంటివారే. కాని క్రికెట్ ఆడేది పురుషులు మాత్రమే కాదు, పురుషులతోపాటుగా మహిళలు క్రికెట్ ఆడుతున్నారు.

ఒక్క ఐ.పి.ఎల్. అనేది తప్పించి మిగిలిన టెస్ట్ పోటీలు, ఒన్ డేలు, టి20లు ఒకటేమిటి, ఏ ఫార్మాట్ కొత్తగా వస్తే అందులో పురుషులకు పోటీగా మహిళలు దిగుతున్నారు. ఆడాము అంటే ఆడటం కాకుండా పురుషులతో సమంగా గుర్తింపును సాధిస్తున్నారు.

స్త్రీలను సినీరంగానికి, మోడలింగ్ రంగానికి పరిమితం చేసి, ఇతర రంగాల్లో వారు సాధించినదానిని అంతగా పట్టించుకోకుండా అన్యాయం చేస్తున్నారు అనే బాధ ఇతర రంగాలలో ముఖ్యంగా క్రీడారంగంలో ఉన్నవారికి ఉంది.

దేశంలో ఎంతో పాపులర్ అయిన క్రికెట్‌రంగంలో రాణిస్తున్న మాకే సరిగా గుర్తింపు లేకుంటే ఇక ఇతర రంగాలలో మహిళలు ఎంత ఇబ్బందిపడుతున్నారో ఆలోచించమంటున్నారు మహిళా ఆటగాళ్ళు.

నిజమే. ప్రపంచంలో భారత పురుషుల జట్టు క్రికెట్‌లో నెంబర్‌వన్. కాని పురుషుల జట్టుకు ఏమాత్రం తీసిపోదు మహిళల జట్టు. కాని పురుషుల జట్టును నడిపించే విరాట్‌కోహ్లీకున్న ఫాలోయింగ్ మహిళా జట్టును నడిపించే లేడీ క్రికెటర్‌కి ఉందా!

ఆ మహిళ విరాట్‌కోహ్లీ సాధించలేని రికార్డును సాధించినా పరిస్థితిలో తేడా లేదు. ఇటీవల మహిళల ఏషియన్ కప్ టి20 పోటీలు మలేషియాలో జరిగాయి. ఆ పోటీ ఫైనల్‌లో భారత జట్టుకు బంగ్లాదేశ్ జట్టు షాకిచ్చి ట్రోఫీని కైవసం చేసుకుంది.

భారత జట్టు ఓటమిగురించి మాట్లాడుకున్నారేమోగాని ఆ ట్రోఫీలో మహిళా క్రికెటర్ సాధించిన ఘనత గురించి అంతగా చెప్పుకున్నట్టు కనిపించదు. ఆమె టి20 క్రికెట్ పోటీలో తొలిసారిగా 2000 పరుగులు చేసిన భారతీయ క్రీడాకారిణి అయింది.

ఎన్నో రోజులుగా టి20 ఆడుతున్న పురుషులు ఎవరూ అందుకోని రికార్డు అది. ఈ ఒక్క రికార్డే కాదు. మహిళా క్రికెటర్‌గా ఆమె పలు రికార్డులు సాధించింది. పురుషులలో గవాస్కర్, టెండూల్కర్ వంటివారంతా కలిసి సాధించిన రికార్డులను ఆమె ఒక్కతే సాధించటమే ఆమె విశేషం.

ప్రపంచ క్రికెట్ చరిత్రలో తొలిసారిగా టెస్ట్‌ల్లో పదివేల పరుగులు చేసిన క్రికెటర్ సునీల్ గవాస్కర్ అయితే, మహిళలలో తొలిసారిగా ఆరువేల పరుగులు చేసిన ప్రపంచ రికార్డు ఆమెది.

పదహారేళ్ళ వయసులో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు సచిన్. 14 ఏళ్ళ వయసులోనే భారత మహిళా క్రికెట్ జట్టులో చోటు దక్కాల్సింది ఆ అమ్మాయికి. అలా దక్కివుంటే అదో కొత్త ప్రపంచ రికార్డు అయివుండేది.

నాడు ఏ కారణంచేతనో అవకాశం ఇవ్వకపోయినా ఆమెలోని టాలెంట్‌ని గుర్తించి 16వ ఏట భారత జట్టుకు ఎంపికచేశారు. అది ఒన్ డే జట్టులోకి. తొలి మ్యాచ్‌లోనే సెంచరీ చేసింది ఆమె.

అంత చిన్నవయసులో సెంచరీ కొట్టిన తొలి మహిళగా నేటికీ ఆ రికార్డు ఆమె పేరునే ఉంది.

అంతర్జాతీయ క్రికెట్‌లోకి 1999లో అడుగు పెట్టింది. అప్పటినుండి నేటివరకు భారత్‌కి ప్రాతినిధ్యం వహిస్తూనేవుంది. పందొమ్మిది సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నది. ఇప్పటివరకు దాదాపు రెండువందల పోటీలలో భారత్‌కి ప్రాతినిధ్యం వహించింది. అది ఒక ప్రపంచ రికార్డు.

అలా పోటీలలో పాల్గొంటున్న ఆమె వరసగా ఏడు ఒన్ డే పోటీలలో యాభై అంతకన్నా ఎక్కువ పరుగులు సాధించింది. అటువంటి స్కోర్ చేసిన తొలి ప్రపంచ మహిళా క్రికెటర్ ఆమె.

తాను పాల్గొన్న పోటీలలో పద్దెనిమిదిసార్లు 'ఉమెన్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచింది. అంటే పోటీలో కీలకమైన పాత్ర వహించినదని అర్థం. ఆ విషయంలో ఆమెది ప్రపంచంలో రెండవ స్థానం.

మహిళా క్రికెట్ టెస్ట్ పోటీల్లో డబుల్ సెంచరీ సాధించిన వనిత ఆమె. ఆమె చేసిన 214 పరుగులను ఇటీవలే మరో విదేశీ మహిళా క్రికెటర్ అధిగమించేవరకు రికార్డ్ ఆమె పేరునే ఉండేది.

ఆమె రెండుసార్లు మించి ప్రపంచ కప్ పోటీల్లో క్రికెట్ జట్టులో ఆడింది. అంతేకాదు, జట్టును నడిపించింది. గత సంవత్సరం ఫైనల్స్‌వరకు తీసుకువెళ్ళి అక్కడ ఓడిపోయింది.

అయితే ప్రపంచ కప్ పోటీలలో వెయ్యి పరుగులను సాధించిన అయిదుగురు ప్రపంచ మహిళల్లో ఒకరిగా, ఒకే ఒక భారతీయురాలిగా నిలిచింది. ఆమె పుట్టింది ఉత్తర భారతదేశంలో. ప్రాథమికంగా తమిళ అమ్మాయి. తెలుగు ప్రాంతంలో స్థిరపడింది.



క్రికెట్ బ్యాట్ ఉత్తర భారతదేశంలోనే పట్టినా తెలుగు ప్రాంతానికి వచ్చిన తర్వాతే ఆమెలోని క్రికెటర్ రూపుదిద్దుకున్నాడు. సైనికదళాలలో పనిచేసిన తండ్రి అమలుచేసిన క్రమశిక్షణ. వ్యాయామం ద్వారా సాధించిన శారీరక దారుఢ్యం. గెలిచితీరాలన్న తపన. పట్టుదలగా నేర్చుకోవటం.

తొలిగా లభించిన కోచ్. మహిళా క్రికెట్‌కి అంతగా ఆదరణ లేని రోజుల్లో క్రికెట్‌లో స్థిరపడాలనుకోవటం ఆమె తీసుకున్న నిర్ణయం.

మీ అమ్మాయిలో టాలెంట్ ఉంది, ఇండియాకి ఆడి తీరుతుంది అని చెప్పి ఒప్పించి శిక్షణ ఇచ్చిన కోచ్, ఆమె అంతర్జాతీయ తొలి పోటీ ఆడటం చూడకుండానే ఈ లోకం వదిలివెళ్ళిపోయాడట.

ఆమె నిత్య క్రికెట్ విద్యార్థి. ఇప్పటికీ కోచింగ్ తీసుకుంటూనే ఆటకు మెరుగులుదిద్దుతూ 36వ ఏట కూడా క్రికెట్ గ్రౌండ్‌లో చురుకుగా కదులుతూ కనిపిస్తారామె. ఆమె స్ఫూర్తితోనే పలువురు యువతులు క్రికెట్ బ్యాట్ పడుతున్నారు నేడు. అంతగా భారతీయ మహిళా క్రికెట్‌ని ప్రభావితం చేసింది ఆమె. ఇంతకీ...

1. ఆ మహిళా క్రికెటర్ పేరేమిటి?

2. దేశవాళీ క్రికెట్‌లో ఏ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నది?



Whats App



మోహన్ : నిన్న రాత్రి నాకు వాట్సాప్‌లో ఓ మెసేజ్ వచ్చింది. దాన్ని పదిమందికి పంపిస్తే అద్భుతం జరుగుతుందని చెప్పారు.
గిరి : నిజంగా ఏమైనా జరిగిందా?
మోహన్ : ఉదయం లేచి చూస్తే ఆ పదిమంది నన్ను బ్లాక్ చేశారు.

▲

* మగవారు మూడు రకాలు.
మొదటి రకం : బ్రహ్మచారులు. పెళ్ళిచేసుకోరు. అద్భుతాలు సృష్టిస్తారు.
రెండో రకం : వీరికి గర్ల్‌ఫ్రెండ్స్ వుంటారు. అద్భుతాలు చూస్తారు.
మూడో రకం : పెళ్ళిచేసుకుంటారు. తమ జీవితంలో ఎప్పటికైనా ఒక అద్భుతమయినా జరగకపోతుందా! అని ఎదురుచూస్తుంటారు.

▲

* సరళ : ఏమండీ! మనమ్మాయి ప్రేమలో పడిందేమో అని అనుమానంగా వుందండి.
కనకారావు : అందుకు సాక్ష్యాలేమిటి?
సరళ: మీ జడ్జి బుద్ధిపోనిచ్చుకున్నారు కాదు. రెండు నెలలనుండి నన్ను పాకెట్‌మనీ అడగట్లేదు.

▲

* ఓ అమాయకపు భర్త. రోడ్డుమీద ఓ హోర్డింగ్‌ను తదేకంగా చూస్తున్నాడు. దానిపై ఓ మిక్సీ కంపెనీ అడ్వర్‌టైజ్‌మెంట్. ఓ అందమయిన అమ్మాయి మిక్సీని పట్టుకుని నిలబడివుంది. పక్కనే వున్న అతని భార్య చెయ్యిపట్టుకు లాగుతూ అంది-
"ఏమండీ! అతిగా ఆశపడకండి. పాత మిక్సీని ఎక్స్ఛేంజ్‌లో మార్చుకోవచ్చు. భార్యను మార్చుకునే సదుపాయం లేదు"

* ఓ కొడుకు తన ఓపిక తగ్గిన తల్లిని ఓల్డ్ ఏజ్ హోమ్‌లో చేర్చాడు. తనకు వీలువున్నప్పుడు వచ్చి చూసిపోయేవాడు. కొన్నాళ్ళ తరువాత తల్లి ఆఖరి క్షణాల్లో వుందని ఫోను వస్తే వెళ్ళాడు.
కొడుకు : అమ్మా! నీకేమన్నా కావాలా?
తల్లి : ఇక్కడ ఫోన్లు లేవురా. ఫ్యాన్లు పెట్టించు. ఆహారం నిల్వచేసుకోవటానికి ఫ్రిజ్ లేదు. కాస్త కొనిపెట్టు. కొన్నిసార్లు నేను తిండి లేకుండా పడుకోవలసివచ్చింది.
కొడుకు : అమ్మా! ఈ విషయాలు ఇంతకు ముందెప్పుడూ చెప్పలేదు. ఇప్పుడు చెప్పావెందుకమ్మా!
తల్లి : నేను ఎలాగోలా ఉక్కపోత, వేడి తట్టుకున్నాను. ఆకలికి ఓర్చుకున్నాను. కానీ పిచ్చికన్నా! నిన్ను నీ పిల్లలు ఇక్కడ చేర్చినప్పుడు నువ్వు తట్టుకోలేవురా. ◆

▲

* అమరలింగం వేదాంత ధోరణిలో, ఓ రాత్రి భార్యతో మాట్లాడుతున్నాడు-
"ఒకవేళ నేను యంత్రాల మీద, సెలైన్‌లమీద బతకవలసివస్తే, నువ్వు ఒప్పుకోవద్దు.
నన్ను శవంలా అలా బతికించే కనెక్షన్లు అన్నీ పీకెయ్. దానికంటే చావే బెటర్"
శాంభవి సాభిప్రాయంగా, మెచ్చుకోలుగా భర్త వంక చూసి, లేచి డిష్ టీవీ కనెక్షన్ పీకేసింది. సెల్‌ఫోన్ ఛార్జింగ్ ఆపేసింది. వైఫై వైర్లు లాగేసింది. కంప్యూటర్ కనెక్షన్లు తీసేసింది. ఫ్రిజ్‌లో వున్న మూడుసీసాలు తీసుకుని పెరట్లోకెళ్ళింది. అమరలింగం ప్రాణాలు ఇప్పుడే పోయినట్టైంది.
నీతి : భార్యతో జాగ్రత్తగా మాట్లాడాలి.

▲

* రుక్మిణి : నందూ! నేను పెళ్ళైన కొత్తల్లో పెప్సీ బాటిల్‌లాగా సన్నగా, నాజూగ్గా ఉండేదాన్నికదా!
నందు : రుక్కు! ఇప్పుడు కూడా నువ్వలాగే వున్నావే.
రుక్కు : (ఆనందంలో ఉక్కిరిబిక్కిరి అవుతూ) నిజమా?!
నందు : నీ మీద ఒట్టు అప్పుడు 200 ఎమ్.ఎల్. బాటిల్‌లా ఉన్నావు. ఇప్పుడు 2.5 లీటర్ల బాటిల్‌గా అయ్యావు అంతే.

▲

* అర్జెంట్ పనొచ్చి నేను నా ఫ్రెండ్‌కి పదిసార్లు ఫోను చేశాను.
వాడు ఫోన్ లిఫ్ట్ చేయట్లేదు. సరే ఇక తప్పదని వాట్సాప్‌లో మెసేజ్ పెట్టాను.
"ఎదురింటి అమ్మాయి నీ ఫోన్ నెంబరు అడుగుతోంది, ఇవ్వనా?" అని.
ఇప్పటికి వాడు నాకు 12 సార్లు ఫోన్ చేశాడు. నేను ఫోన్ సైలెంట్‌లో పెట్టుకుని కూర్చున్నా. నాతో పెట్టుకుంటాడా?!



నడిపించే నాన్న

పదినెలలూ అమ్మ గర్భంలో వుండి ఆమె స్పర్శను తనువంతా అనుభవిస్తూ భూమిపై పడ్డ బిడ్డ లేలేత చేతిని తాకిన నాన్న స్పర్శ జీవితం అంతా వెన్నంటివుంటుంది. తను భార్య అయినా, తల్లి అయినా, చివరకు అమ్మమ్మో, నానమ్మో అయినా ఆ చిన్నారి ఆ తండ్రి చాటు బిడ్డే.

ఇష్టం వున్నా లేకపోయినా అనేకానేక సందర్భాలలో అసంకల్పితంగా నాన్నే రోల్ మోడల్‌గా నిలుస్తుంటారు. జోకొట్టి నిద్రపుచ్చినప్పటినుంచి, చిటికెన వేలు పట్టుకుని బుడి బుడి నడకల నాటినుంచి, తాను ఎదిగే ప్రతి దశలోనూ కూతురిపై నాన్న ప్రభావం ఉంటుంది. ఏ కష్టం వచ్చినా, కన్నీరు ఒలికినా నాన్న కంటికి రెప్ప అయి కాపాడగలడన్న ధైర్యం జీవితానికో ధీమాను, ధైర్యాన్ని ఇస్తుంది.

అటువంటి ధైర్యం, ధీమా దక్కిన కూతురు అన్ని విధాలా అదృష్టవంతురాలికింద లెక్క.

నాన్నే హీరో!

ప్రేమించే తండ్రి ఉన్నప్పుడు, ఆ అదృష్టం దక్కనప్పుడు పిల్లల ఎదుగుదలలో విపరీతమైన వ్యత్యాసాలు కనపడతాయి. తండ్రి ప్రేమ అందుబాటులో లేని పిల్లల ఎదుగుదలలో శారీరకంగా లేదా భావోద్రేకపరంగా అనేక విధాలుగా ప్రతికూల ప్రభావాలుంటాయి.

కూతురి మానసిక ఎదుగుదలపై నాన్న ప్రభావం అనంతం. పుట్టిన క్షణంనుంచీ ప్రతి అడుగులో, ప్రతి దశలో అది కనపడుతూనేవుంటుంది.

నాన్న సంరక్షణ లేనప్పుడు, ఆ ప్రేమను సరిగ్గా అందుకోలేనప్పుడు ఆ కష్టం, నష్టం అవి దక్కని బిడ్డకే అర్థం అవుతాయి. నాన్న అవ్యాజమైన ప్రేమ ఎల్లప్పుడూ వెన్నంటే ఆ చేతిస్పర్శ దక్కిన కూతురిలో ఆత్మస్థయిర్యం మెండుగా వుంటుంది. అభద్రతకు అస్సలు చోటే వుండదు.

ప్రతి విషయంలోనూ అత్యుత్తమ సామర్థ్యం చూపగల అవకాశాలు ఆమె ముంగిట వుంటాయి. అనుకూలదిశగా ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడంలో తండ్రీ కూతుళ్ళ ఆరోగ్యపూరిత బాంధవ్యానిది ఎనలేని పాత్ర అవుతుంది. తను ఎదిగి పెళ్ళీడు వచ్చాక కనే కలల్లో నాన్నే హీరో అవుతాడు. నాన్న లాంటి భర్త తనకు దక్కాలని ఆ అమ్మాయి కోరుకోవడంలోనే తనకు ఎంతటి మంచి నాన్న ఉన్నాడో తెలుస్తుంది. నాన్న కష్టం కనపడనిది.

తాను మౌనంగా ఎన్నో త్యాగాలను మరో కంటికి తెలియనంతగా చేస్తూ, తన కూతురి సంక్షేమాన్ని కాంక్షించే రెండో దైవం. అతని దృష్టిలో తన కూతురంటే కొండంత!

> ప్రతి క్షణం తన కూతురు గురించే తండ్రి తపన...
> కాని ఆ విషయం అర్థంచేసుకోరు కూతుళ్ళు.

బాడీ ఇమేజ్

ఆత్మస్థయిర్యం వేరు- అమ్మాయిల్లో సెల్ఫ్ ఇమేజ్‌వేరు. మహిళల పర్సనాలిటీలో ఇది అత్యంత ముఖ్య విషయం. మనను మనం శారీరకంగా ఎలా చూసుకుంటామన్నది బాడీ ఇమేజ్.

ఇతరులు ప్రదర్శించేది కాదిది. తమ కూతుళ్ళ పట్ల, భార్యలపట్ల తండ్రులు చూపించే బేషరతు ప్రేమ తమ కూతుళ్ళ అనుకూల బాడీ ఇమేజ్‌పై అత్యుత్తమంగా ప్రభావం చూపుతుందని మానసిక విశ్లేషకులు చెపుతున్నారు.

అదే ఇమేజ్ జీవితంలో చాలా భాగం పెనవేసుకుపోయివుంటుంది. తండ్రిలో అటువంటి ప్రేమ, దృక్పథం కనపడనప్పుడు కూతురి మనస్సుపై ప్రతికూల ముద్రపడుతుంది.

అది బాడీ ఇమేజ్‌లోనూ ప్రతిబింబిస్తుంటుంది. ఈ ప్రతికూల బాడీ ఇమేజ్ తాలూకు ప్రభావం పిల్లలలో ఆహార లోపాలకు సైతం దారితీస్తాయి. అంటే తండ్రి తన స్వంతబాడీ ఇమేజ్‌పట్ల అనుకూలంగా వ్యవహరించే తీరూ, ధోరణే తన కూతురి ఇమేజ్‌లోనూ ప్రతిబింబిస్తాయన్నమాట.

దృఢమైన తండ్రీ-కూతుళ్ళ బాంధవ్యం ఆమె ఆత్మస్థయిర్యాన్ని, ఆమె ప్రవర్తనను, ఇమేజ్‌ను మాత్రమే తీర్చిదిద్దదని, చదువు విషయంలోనూ ఎంతో ప్రభావం చూపుతుందని పరిశోధనలు, అధ్యయనాలు పేర్కొంటున్నాయి.

'ఇలా ఎందుకు?' అన్న విషయంలో ఇంకా విస్తృతమైన అధ్యయనాలు సాగుతూనే వున్నాయి. ఇంట్లో నాన్న ప్రేమకు కొరత లేనప్పుడు స్కూల్లో పిల్లల చురుకుదనం, ప్రతిభ చాలా బావుంటాయి.

తండ్రితో సరైన బాంధవ్యం లేని పిల్లల్లో ఇటువంటి చురుకుదనం లోపిస్తుంటుంది.

అమ్మ పిల్లల ప్రవర్తనను నిర్దేశిస్తుందని, మంచి చెడుల విచక్షణను ఆమె నేర్పుతుందని, ప్రవర్తనా వ్యవహారాల నియంత్రణ విషయంలో ఆమెదే పైచేయి అని సాధారణంగా భావిస్తుంటారు.

కాని, పిల్లల ప్రవర్తన విషయంలో అమ్మకంటే నాన్న ప్రభావమే ఎక్కువని పరిశోధనలు పేర్కొంటున్నాయి.

కూతురిపట్ల ఆయన చూపే ప్రేమ, వారిని ఆమోదించే తీరు శీఘ్రంగా అను

కూలతను అలవరచుకోవడంలో, సరయినటువంటి నడవడికను తీర్చిదిద్దుకోవడంలో అమ్మాయిలలో తిరుగులేని ప్రభావం చూపుతుంది.

ఇంకోపక్క పెంపకంలో నిర్లక్ష్యం వహించే నాన్న ఉన్నప్పుడు డిప్రెషన్, ఇతర మానసిక సంబంధిత సమస్యల చీకటి కమ్మేస్తుంది. అంటే తన ప్రేమలో ముంచివేసే నాన్న కూతురికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అందమయిన అనుభూతులను పంచడమే కాదు, అబ్బురమయిన జీవితాన్నీ నిర్మిస్తాడు.

అందుకు అవసరమైన పునాదులు తానే వేస్తాడు. సామాజికపరంగా చూస్తేకనుక తండ్రీ కూతుళ్ళ బాంధవ్యం కంటే తండ్రీకొడుకుల బాంధవ్యం సహజంగా మాటలలో దొర్లుతుంది.

ముఖ్యంగా అమ్మాయి ఎదిగేకొద్దీ ఈ ధోరణి చాలా ఎక్కువగా కనపడుతుంటుంది.

సామాజికంగా ఇతరులతో అనుసంధానం అయ్యే మార్గంలో తండ్రీ కూతుళ్ళ నడుమ సరైన కమ్యూనికేషన్ లేకపోవడం ఇందుకు కారణం కావచ్చు. ఐతే నాన్నతో క్రమంతప్పకుండా కమ్యూనికేట్ చేసే కూతురికి సామాజిక విషయాల్లో ఎనలేని విలువైన సలహాలు, సహాయం అందుతాయి.

బాల్యం నుంచి తన జీవితం అంతా ఎటువంటి సంశయాలు, భయాలు లేకుండా నాన్నతో కూతురికి చక్కని కమ్యూనికేషన్ ఉన్నప్పుడు ఆమె జీవితంపై అత్యుత్తమ ప్రభావం వుంటుంది.

తనలోని భావాలు, భయాలు, భావోద్రేకాలు, ఆలోచనలు అన్నింటినీ నాన్నతో పంచుకోగలగడం అన్నది ఓ వరం, ఓ అదృష్టం.

పెంపకం తీరు



నాన్నతో స్వేచ్ఛగా ఏది అయినా చెప్పగల ప్రేమ దక్కినప్పుడు భవిష్యత్తులో తానుకూడా తన పిల్లలను సక్రమంగా పెంచగల సామర్థ్యాన్ని దక్కించుకుంటుంది. ఇటువంటి పెంపకాన్ని 'అథారిటేటివ్ పేరెంటింగ్'గా చెప్పుకోవాలి. అంటే అచంచలమైన ప్రేమను అందిస్తూనే, దృఢమైన నిబంధనలు, బాధ్యతలతో పెంచుతారన్నమాట.

చాలా ఆప్యాయతానురాగాలను ప్రదర్శించే తండ్రులు తమ పిల్లలు చెప్పేవి శ్రద్ధగా ఆలకిస్తారని, సన్నిహిత బాంధవ్యాన్ని కలిగివుంటూనే, సరైన నిబంధనలు పెడుతూనే, కావాల్సిన స్వేచ్ఛ ఇస్తుంటారని పరిశోధకులు పేర్కొంటున్నారు. ఇటువంటి పెంపకం తన కూతుర్ని క్రమశిక్షణగా తీర్చిదిద్దుతుంది.

రోల్ మోడల్

తెలిసీతెలియని వయసులో ఆకర్షణలు సహజం. కూతురు ఇతర మగవారి ప్రవర్తనను విశ్లేషించుకోగల ప్రమాణాలను అందివ్వడంలో కూతురికి తన ప్రవర్తన ద్వారా పరోక్షంగా సాయపడతాడు నాన్న.

నాన్న అంటే ఓ రోల్ మోడల్. ఇతర మగవారి దృష్టిని అంచనా వేసుకోగల ప్రమాణాలు సృష్టించే శక్తి ఆయనే అందించాలి, అందిస్తాడు.

ఇతరులతో అనారోగ్యకర బాంధవ్యాల నుంచి ఆమెను కవచమై కాపాడే వ్యక్తి అతనే.

పిల్లలు ఎవ్వరూ ఎంచుకుని మరీ జన్మించరు. తమ పుట్టుకతో వారికి ఛాయిస్ వుండదు. కాని, తల్లిదండ్రులు వారిని ఎంచి, ఎంచి పెంచుకుంటారు. అందుకే పిల్లల పెంపకంలో ముఖ్యంగా అమ్మాయి ఎదుగుదల్లో తండ్రీ కూతుళ్ళ బాంధవ్యం దృఢంగా, ఆరోగ్యంగా సాగాల్సివుంటుంది.

కూతురి జీవితంలో తండ్రే రోల్ మోడల్ కావాలి. నాన్నతో అనుబంధం సరిగ్గా లేకపోతే వారి ప్రవర్తనలో తప్పులు దొర్లిపోతాయి. అలాగే అనుకోని మానసిక సమస్యలు తలెత్తుతాయి.

ఆడపిల్ల జీవితంలో నాన్న పాత్ర తిరుగులేనిది. ఆయన ప్రాముఖ్యం, పాత్ర లేదంటే అదో అర్థం లేని మాటగా మిగిలిపోతుంది.

తానెంత నలిగిపోయినా ఎన్నో గాయాల్ని నొప్పి లేకుండా మాన్పించగల శక్తి అతనికే వుంటుంది. నచ్చని పని చేసినందుకు నొచ్చుకున్నా, కాఠిన్యం చూపినా కరిగిపోని ప్రేమతో, అన్నింటా తానై నడిపించే ఏకైక వ్యక్తి నాన్న.

తన కష్టాన్ని కళ్ళవెనుకే దాచేస్తూ, అనుక్షణం తాను వున్నానన్న ధైర్యాన్ని నూరిపోసే నాన్న తన బంధంతో దిక్సూచి అవుతాడు. తన కష్టాన్ని కనపడనీయక ఇష్టాన్నే అనుక్షణం వ్యక్తంచేసే నాన్నతో కూతురి బాంధవ్యం దృఢంగా సాగినప్పుడు ఆమె జీవితం అంతా భద్రతావలయంలో వున్నట్లే.

పరోక్షంగా, ప్రత్యక్షంగా అనేక విధాలుగా కూతురి జీవితంపై ప్రభావం చూపే నాన్నకు కూతురి ప్రేమా కావాలి. ఆమె జీవితం వ్యక్తిగతంగా రూపుదిద్దుకున్నా, భార్యగా, తల్లిగా, హోదాలు మారినా, తరాలు కదిలినా తను, నాన్నముందు చిన్నారినేనన్న భావం తనలో చిద్విలాసం చేస్తుండాలి.

అప్పుడే ఆ తండ్రీ కూతుళ్ళ బంధం, బాంధవ్యం వేళ్ళూనుకుని మరింత దృఢపడతాయి. ఈ జన్మకు ఇది చాలన్న పరిపూర్ణ సంతృప్తిని ఇస్తుంది.

నడిపించిన నాన్నకు అమ్మాయి ప్రేమే ఇంధనం అంటే అతిశయోక్తి కాదు. తరాలు మారినా, ఆధునిక పోకడలు ఎన్ని విధాలుగా చొచ్చుకుపోయినా ఏనాటికీ, ఎప్పటికీ తండ్రీ కూతుళ్ళ బాంధవ్యాల తాలూకు పరిమళాలు, అనుభూతులు వెన్నంటి ఉంటే చాలుకదా!

వి.సురేఖ



Courtesy : PARENT CIRCLE





ఫర్ U

> కూతురుకు తండ్రి ఒక రోల్ మోడల్.
> తండ్రికి కూతురు ఒక యువరాణి.

రోజుకి మూడు

ఖర్జూరపండ్లలో ఆరోగ్యప్రయోజనాలు మెండుగా వుంటాయి. ప్రతి రోజూ మూడు చొప్పున ఖర్జూరాలు తింటుంటే ఆరోగ్యంగా వుంటారు.

అనారోగ్యకర సమస్యలు తలెత్తవు. ఐరన్ పుష్కలంగా లభిస్తుంది. రక్త కణాల వృద్ధికి తోడ్పడుతుంది. రక్త హీనతకు ఖర్జూరాలు ఔషధం.

బాలింతలు క్రమంతప్పకుండా తింటుంటే పాలు బాగా పడతాయి. పరగడుపున ఖర్జూరకాయలు తింటూ ఉంటే రక్తంలో చక్కెరస్థాయిలు సమ తౌల్యంగా వుంటాయి.

గ్లాసు నీళ్ళలో మూడు ఖర్జూరాలు నానబెట్టుకుని వాటిని తినేసి, నీళ్ళు తాగడంవల్ల గుండెకు మేలు జరుగుతుంది. మెదడుకు కూడా ప్రయోజనకరంగా వుంటాయి. ◆

ఎప్పుడైనా తాగొచ్చు

కొబ్బరినీళ్ళంటే వేసవిలో తాగాల్సినవన్న సాధారణ అభిప్రాయం వుంటుంది. అయితే, కాలంతో నిమిత్తం లేకుండా కొబ్బరినీరు ఎప్పుడు తాగినా ఆరోగ్యానికి మేలుచేస్తాయని తాజా పరిశోధనల్లో గుర్తించారు.

చర్మపరిరక్షణకు కొబ్బరినీళ్ళు సాయపడతాయి. తరచూ కొబ్బరినీరు తాగుతుంటే రక్త ప్రసరణ సక్రమంగా వుంటుంది. అధిక రక్తపోటును నివారించడంలో, గుండె సమస్యలను అడ్డుకోవడంలో కొబ్బరినీళ్ళు ప్రయోజనకరమైనవి. బరువు కోల్పోతున్నామని భావించేవాళ్ళు వీటిని వీలయినన్ని ఎక్కువసార్లు తాగుతుండాలి. ◆

సెన్సాఫ్ హ్యూమర్

కొంతమందిని చూస్తుంటే ఉత్సాహానికి మారు పేరుగా వుంటారు. వారి సమక్షంలో నవ్వుల పరిమళాలు ఆమడ దూరం పాకుతుంటాయి.

ఇంకొందరు ప్రతి చిన్నదానికీ ఫీలైపోతూ ఈసురోమంటుంటారు.

ఐతే సరదాగా,వీలైనంత సెన్సాఫ్ హ్యూమర్‌తో ఉండే వ్యక్తుల మానసిక ఆరోగ్యం చాలా బావుంటుంది.

నవ్వులు, సరదాలు శక్తిని పెంచుతాయి, నొప్పుల్ని తగ్గిస్తాయి.

విషతుల్యాలు, ఒత్తిడి ప్రభావం నుంచి పరిరక్షిస్తాయి.

ముఖ్యంగా రోగనిరోధకశక్తిని ఇనుమడింపజేస్తాయి. కాబట్టి ఎప్పుడు చూసినా ముఖం గంటుపెట్టుకుని, సీరియస్‌గా వుండకుండా హాయిగా నవ్వుతూ వుంటే వ్యక్తిగత సంక్షేమం దక్కుతుంది. చుట్టుపక్కలవారూ సమక్షాన్ని ఎంజాయ్‌చేస్తారు.

Courtesy : VANITHA



అంతా రాజకీయమే

1 దేవుడి అవసరం

మేము హేతువాదులం, మాది నాస్తికవాదం అంటూ ఘనంగా చెప్పుకునే డి.ఎమ్.కె. కరుణానిధి కుటుంబానికి క్రమంగా 'దేవుడి' అవసరం వస్తోంది. గతంలో ఎన్నడూ లేనిది ఇప్పుడు స్టాలిన్ ప్రతి హిందూ పండుగకు తమిళ ప్రజలకు శుభాకాంక్షలు చెపుతున్నాడు.

గతంలో అలాంటి శుభాకాంక్షలు చెప్పిన డి.ఎమ్.కె. నేతలను కరుణానిధి తీవ్రంగా తప్పు పట్టేవాడు. కరుణానిధి కుటుంబంలో మగవాళ్ళు దేవాలయాలకెళ్ళకుండా వారి ఇంటి ఆడవారిని దేవాలయాల చుట్టూ తిప్పుతున్నారు.

ఇటీవలకాలంలో స్టాలిన్ చేతికి ఒక ప్రత్యేక ఎర్రరంగు ఉంగరం కనిపిస్తోంది. అది ఒక జ్యోతిష్యుడు ఇచ్చినదట. 'అది పెట్టుకుంటే కలిసివచ్చి సి.ఎమ్. అవుతాడు మీ ఆయన' అని ఆయన భార్యకు చెప్పి పంపించాడు.

ఇదివరలో కరుణానిధి నలుపు ఎరుపు కండువాలే ధరించేవాడు. అవి కలిసివచ్చే రంగులుకాదు. పసుపు రంగుకు మారమని జ్యోతిష్కుడు చెప్పిన దానిమీద ఇంట్లో వాళ్ళంతా కలిసి ఒప్పించారు. కరుణానిధి ఇప్పుడు పసుపురంగు వాడుతున్నాడు. ఇది డిఎమ్‌కె కుటుంబ హేతువాదం. ◆

2 దొరికిపోయి

పదవులు పోయినా అధికారిక బంగళాలు వదలక పట్టుకు కూర్చున్న నేతలమీద సుప్రీమ్‌కోర్టు కొరడా ఝళిపించటంతో నాయకులు బంగళాలు ఖాళీచేయ్యక తప్పలేదు.

అయితే ప్రజాధనంతో జల్సాగా బ్రతకటం అలవాటైన నాయకులకు ఒక్కసారిగా బంగళాలు వదిలి మరో ఇంట్లోకి వెళ్ళాలంటే బాధే మరి.

కాని చేసేదేం లేదు. అయితే ఆ కసిని కొందరు నేతలు ఇంటిమీద చూపించి మరీ ఖాళీచేశారు.

ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్ ఇల్లు ఖాళీచేస్తూ లోపల చాలా వస్తువులు ధ్వంసం చేసి వెళ్ళిపోయాడు.

అద్దాలు, కుండీలు అన్నీ పగలగొట్టాడు.

తాను సుప్రీమ్‌కోర్టుమీద గౌరవంతో ఇల్లు ఖాళీ చేస్తున్నా, రండి చూడండి అంటూ మీడియాని ఆహ్వానించాడు. ఆ మీడియా కెమెరాలు పనిలో పనిగా ఆయన చేసిన బంగళా విధ్వంసం కూడా చిత్రీకరించి ప్రసారం చేశాయి.

అది అఖిలేష్ యాదవ్‌కి ఇబ్బందిగా మారింది. కాని చెయ్యగలిగిందేమీ లేక 'ఇక ఎప్పుడూ మీడియాను ఇంటికి పిలవను' అని శపథం పట్టాడు.

ఇప్పుడేమో తాను ఖాళీ చేసేటప్పుడు బంగళాలో వదిలేసిన కొన్ని అరుదైన మొక్కలు కనపడడం లేదంటూ ఫిర్యాదు చేస్తున్నాడు. ◆

3 కేజ్రీ డ్రామా

కొత్తరకం నాయకత్వం మంచి పరిపాలన అందిస్తాడనే ఆశతో ఢిల్లీ ఓటర్లు ఆమ్ ఆద్మీ పార్టీ నేత కేజ్రీవాల్‌కి భారీ విజయం అందించారు.

మూడేళ్ళు దాటుతున్నా కేజ్రీవాల్‌నుండి ఆశించిన పాలన అందకపోగా ఆయన తరచుగా చేస్తున్న డ్రామాలు అందరికీ ఇబ్బందిగా మారాయి.

న్యాయస్థానాలు ఒకటికన్నా ఎక్కువసార్లు తప్పు పట్టినా కేజ్రీవాల్ తన పద్ధతి మార్చుకోవటం లేదు. తాజాగా తొమ్మిదిరోజులపాటు కేజ్రీవాల్ ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ నివాసభవనంలో ధర్నాలో కూర్చున్నాడు. అక్కడే పడుకుని అక్కడే స్నానం చేసి లెఫ్టినెంట్ గవర్నర్‌ని లొంగదీసుకోవాలనుకున్నాడు.

కానితద్వారా ఆయన అంతకాలం ఢిల్లీ పాలనను గాలికి వదిలేశాడన్న విషయం మరచిపోయాడు. ఇకనైనా నాటకీయతను పక్కనపెట్టి ప్రజారంజకంగా పరిపాలన అందించాలని ఆశిస్తున్నారు.

తన చేతిలోవున్న అధికారాలు సక్రమంగావినియోగించుకొని ప్రజలకు మేలుచేయక, లేని హక్కులను సాకుగా చూపి పోరాటం చెయ్యటం ద్వారా వచ్చే ఎన్నికల్లో గెలవగలనని కేజ్రీవాల్ అనుకుంటున్నాడు. కాని అది అనుకున్నంత ఈజీ కాదు. ◆

4 సందేహ పాలన

పాలించేవాడికి తనమీద తనకు ఆత్మవిశ్వాసం ఉండాలి. అధికార యంత్రాంగం మీద పట్టు వుండాలి. సొంత మెజారిటీ కలిగినప్పుడే అవి సాధ్యం. అధికారపీఠంకోసం మరెవరిమీదో ఆధారపడుతున్నప్పుడు, తన పెత్తనం బలహీనంగానే ఉంటుంది. ఆ విషయం ఎంత వద్దనుకున్నా బయటపడుతుంది. అదే కర్ణాటక ముఖ్యమంత్రి కుమారస్వామి పరిస్థితి.

2019 ఎన్నికల వరకు నన్నెవరూ ముట్టుకోలేరు. ఆ తర్వాత ఏమవుతుందో తెలియదు అనే మాట కుమారస్వామి నోటి వెంటే కాదు, ఆయన అన్న మంత్రి రేవణ్ణ, తండ్రి దేవెగౌడ నోటివెంట కూడా వరసగా అవే మాటలు వస్తున్నాయి.

2019 ఎన్నికల సమయానికి తమ సంకీర్ణాన్ని ఒక మోడల్‌గా చూపించాలనుకునే కాంగ్రెస్ పార్టీ యత్నానికి జె.డి.(ఎస్) మొదటినుండే గండికొట్టే మాటలు మాట్లాడుతోంది.

ఎందుకు ఇలా మాట్లాడుతున్నారో అర్థంకాకపోయినా, సంకీర్ణం విషయంలో జనతాదళ్ (ఎస్) సంతోషంగా లేదన్నది మాత్రం స్పష్టం. ప్రతిదానికి కాంగ్రెస్ వారికి అణిగిమణిగివుండాల్సిన పరిస్థితిని కుమారస్వామి ఆస్వాదించలేకపోతున్నాడు. ◆

5 సభా సంతుష్టీకరణ

రాజ్యసభ ఉపాధ్యక్షుడు పి.జె.కురియన్ పదవీకాలం జూలై మొదటివారంలో ముగుస్తుంది. కొత్తవారిని ఎన్నుకోవాలి. ఈ ఎన్నికలో తమ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నది ప్రతిపక్షాల ఆలోచన. అందుకు తగిన సంఖ్యాబలం లేదు. కాంగ్రెస్‌కి ఆ పదవి ఇవ్వటం ఇష్టంలేదు.

కాబట్టి ఫెడరల్ ఫ్రంట్‌లో చేరని బిజెపి పార్టీకి ఈ గాలం విసిరి తద్వారా ఒడిషా ప్రాంతీయపార్టీని ఆకట్టుకోవాలన్నది ఆలోచన. ఈలోగా మోడీ మీద ధ్వజం ఎత్తుతున్న శివసేనను ప్రసన్నం చేసుకునేందుకు ఆ పార్టీకి రాజ్యసభ ఉపాధ్యక్ష పదవిని తాయిలంగా విసురుతున్నది బిజెపి.

ఎవరి గాలానికి ఎవరు పడతారో తెలియదు. కాని రాజ్యసభ ఉపాధ్యక్ష పదవిద్వారా కొందరిని సంతుష్టీకరణ చేసి వశపరచుకునే యత్నం మాత్రం ఢిల్లీలో జోరుగా సాగుతోంది.



చూపంతా ముందుకే

గ్లామర్‌పాళ్ళు ఎక్కువా? ప్రతిభ అపారమా? అని ప్రశ్నించుకుంటే రకుల్‌ప్రీత్‌సింగ్‌గురించి గబుక్కున అవును, కాదు అని క్లుప్తంగా సమాధానం చెప్పడం కష్టం. అందాన్ని ప్రతిభతో రంగరించి తెర నిండా ఆవిష్కరిస్తూ ప్రేక్షకుల మదిని దోచేసిన బ్యూటిఫుల్ హీరోయిన్.

ఢిల్లీ పిల్ల రకుల్ గురించి చెప్పాలంటే చాలా వుంది.అటు హిందీలో ఇటు దక్షిణ భారతంలో తన కంటూ తక్కువ కాలంలోనే సుస్థిర స్థానం ఏర్పరచు కోగలిగింది. నాలుగేళ్ళనాడు 'యారియాన్'తో హిందీ పరిశ్రమలోకి ప్రవేశించింది. ఈ సినిమాకు ముందే తన అందాల రుచిని ఆస్వాదింపజేసింది.

2009లో 'గిల్లి' అనే కన్నడ సినిమాలో నటించింది. 2011లో అనేక ఫెమినా మిస్ ఇండియా సబ్‌టైటిల్స్ పొందింది. 'మిస్ ఫ్రెష్ ఫేస్', 'మిస్ టాలెంటెడ్', 'మిస్ బ్యూటిఫుల్ స్మైల్', 'మిస్ బ్యూటిఫుల్ ఐస్'- ఇవన్నీ ఆమె దక్కించుకున్న అందాల బిరుదులే.

▶▶ గాడ్‌ఫాదర్ లేకుండానే

'యారియాన్' తర్వాత రకుల్ ప్రీత్ సింగ్ దక్షిణాదికి తరలివచ్చింది. ఈ నాలుగేళ్ళ వ్యవధిలో పదిహేనుకుపైగా సినిమాల్లో నటించింది. "పరిశ్రమలో గాడ్‌ఫాదర్ లేకుండా నేను ఇదంతా సాధించడంపట్ల గర్వంగా ఫీలవుతాను. దక్షిణాదికి వెళ్ళాలన్న ఆలోచన కావాలని కోరుకున్నది కాదు.

2013లో నేను 'యారియాన్' షూటింగ్ పూర్తి చేశాను. 2014లో విడుదల అయింది. ఆ ఏడాది గ్యాప్‌లో తెలుగులో నేను రెండు సినిమాలు చేశాను- 'కెరటం', 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్'. రెండో సినిమా సూపర్ హిట్. ఫలితంగా ఎక్కువ తెలుగు సినిమాలు చెయ్యగల అవకాశం దక్కింది" అని తనదైన మార్కు నవ్వుల నడుమ చెప్పింది.

▶▶ బిగ్ లీగ్

తర్వాత రకుల్ 2014-17 నడుమ 'కరెంటుతీగ', 'లౌక్యం', 'కిక్ 2','బ్రూస్‌లీ', 'నాన్నకు ప్రేమతో', 'సరైనోడు', 'ధృవ' వంటి హిట్స్‌తో బిగ్ లీగ్‌లోకి ప్రవేశించింది."నా స్థానంతో నేను సంతోషంగా ఉన్నాను. ఓ పరిశ్రమలో స్ట్రగుల్‌కావడంకంటే మరో పరిశ్రమలో స్టార్ కావడం ఉత్తమం అనుకున్నాను. తారల నట జీవితం పరిమితం అన్న వాస్తవాన్ని అంగీకరించాలి. కెమెరా ముందుండడాన్ని నేను ఇష్టపడతాను.



వీలయినంతగా నేను చెయ్యగలిగినంత పని నాకు కావాలి. భాష సరిహద్దులు నాకు లేవు" అని నిజాయితీగా చెప్పింది రకుల్ ప్రీత్‌సింగ్.

▶▶ చేయాల్సివుందేమో!

ఈమధ్యనే రకుల్ మరో హిందీ సినిమా చేసింది. మనోజ్ బాజ్‌పాయి, సిద్ధార్థ మల్హోత్రాలతో, నీరజ్ పాండే 'అయ్యారే' సినిమాలో నటించింది.

సినిమా అంచనాలమేరకు విజయాన్ని అయితే సాధించలేదు. నీరజ్‌తో పనిచేయడంపట్ల ఆనందాన్ని వ్యక్తం చేసింది. "బహుశా మేం ఇద్దరం కలిసి పని చేయాల్సివుందేమో. 'ఎ వెడ్నెస్‌డే' తర్వాత నీరజ్‌మరో చిత్రానికి ప్లాన్‌చేసి, నన్ను ఆడిషన్ చేశారు.

ఎందుకో కాని తను స్పెషల్ 26కు వెళ్ళిపోయారు. నేను ఆడిషన్ చేసిన సినిమా వర్కవుట్ కాలేదు" అంటూ గుర్తుచేసుకున్నది. "సిద్ధార్థ్‌తో పని బావుంది. మేం ఇద్దరం ఢిల్లీ వాసులమని, డిఫెన్స్ కాలనీలోనే ఇద్దరంవున్నామని సినిమా సెట్స్‌లో కాని తెలియలేదు" అంది. 'ఎమ్‌ఎస్-ధోని : ది అన్‌టోల్డ్ స్టోరీ' సినిమాకు సంతకాలు చేసింది. కాని, తర్వాత ఆ పాత్ర చెయ్య లేదు. "స్క్రిప్టు రీడింగ్స్ అయ్యాయి. ఫిట్టింగ్స్ పూర్తయ్యాయి. అయితే వారికి సుశాంత్‌సింగ్ రాజ్‌పుట్ హెయిర్ లెంగ్త్ పెరగాల్సిన అవసరమయింది.

దాంతో షెడ్యూల్‌ను ఇరవై రోజులు ముందుకు జరపాల్సివచ్చింది. ఆ సమయానికి నేను ఇతర తెలుగుసినిమాలకు సంతకాలుచేసి వున్నాను. కాబట్టి సినిమాను వదులు కోక తప్పలేదు"

రకుల్‌లో ఆధ్యాత్మిక భావనలు ఎక్కువ. "కొన్నేళ్ళ క్రితం నేను ఓషో పుస్తకాలు చదవడం ఆరంభించాను. జగ్గీవాసుదేవ్ అనుచరురాల్ని. నాకు వెనుతిరిగి చూసే అలవాటు లేదు. ముందువైపునకు చూడడమే తెలుసు. నాది పూర్తిగా పాజిటివ్ అవుట్‌లుక్. నేను ప్రొటెక్టెడ్ ఆర్మీ వాతావరణంలో పెరిగాను.

ఇరవై ఏళ్ళ వయస్సులో ఇంటినుంచి బయటకు వచ్చాను. హైదరాబాద్‌లో ఒంటరిగా వున్నాను.

ఆ వయస్సులో ప్రపంచాన్ని ఎలా డీల్ చేయాలో తెలియదు. కాని, ఓషో పుస్తకాలు చదవడంవల్ల బలం దక్కింది. నాపట్ల నమ్మకాన్ని పెంచుకోవడం ఆరంభించాను.అనుకూలవైఖరి ఏర్పడింది" అంటూ వివరించింది రకుల్ ప్రీత్‌సింగ్.

▶▶ వ్యాపారవేత్త

రకుల్‌ప్రీత్‌లో మంచి వ్యాపారవేత్తకూడా వుంది. హైదరాబాద్‌లో మూడు జిమ్‌లు నిర్వహిస్తున్నది. తెలంగాణా ప్రభుత్వ 'బేటీ బచావో', 'బేటిపఢో' ఉద్యమానికి- బ్రాండ్ అంబాసిడర్.

సామాజిక దృక్పథం ఎక్కువ. తన అవయవాలు దానం చేసింది. అత్యాచార బాధితులకోసం, నిధుల సేకరణకోసం ఈవెంట్స్ నిర్వహిస్తున్నది. ప్రతి పుట్టిన రోజునాడు మురికివాడలు సందర్శించి, పిల్లలతో కొంత సమయాన్ని గడుపుతుంటుంది.

▶▶ సింగిల్

ఈ అందాల తార ఇంకా సింగిల్. "నా ఫ్రెండ్స్ నాకోసం సంబంధాలు చూస్తున్నారు" అని నవ్వేసింది. రకుల్ ఎత్తు ఐదూ తొమ్మిది. కాబట్టి, తనకు నచ్చే మగవాడు ఆరడుగుల ఎత్తు ఉండాలంటున్నది.

తెలివైనవాడూ అయివుండాలి. ఈ ఏడాది పర్‌ఫెక్ట్ మ్యాచ్ కావాలనుకుంటున్నానంటూ ముక్తాయింపు పలికింది.

అయినపూరి సుజాత



Courtesy : VANITHA

కన్నతల్లీ... నీకోసం

పిల్లల పెంపకంలో తండ్రులదీ సమానబాధ్యత అన్న కాలంలో ఉన్నాం. బిడ్డ పుట్టిన తొలి రోజు నుంచే అతను పాపాయి పనుల్ని అమ్మతో సమంగా చేయడం కనపడే తరం ఇది.

డయపర్లు మార్చడం, స్నానం చేయించడం, ఏడిస్తే బుజ్జగించడం, నిద్రపుచ్చడంవంటి పనుల్లో నాన్నా భాగస్వామి అవుతున్నాడు.

బుల్లి పాపాయితో వీలయినంతగా ఎక్కువ సేపు సమయం గడుపుతూ, ఆమె అవసరాలు తీర్చే నాన్న, ఎదిగేకొద్దీ ఆమెను మానసికంగానూ దృఢంగానూ తీర్చిదిద్దుతున్నాడు.

చిన్నతనంలో చేసే పనులు, పిల్లలు టీనేజీకి వచ్చేసరికి మారిపోతాయి. ఈ వయసు కూతురికి కీలకమైన దశ. శరీరంలో జరిగే హార్మోనల్ మార్పులు ఆమెను అతలాకుతలం చేస్తుంటాయి.

చిరాకుపరాకులు, మూడ్స్ మారిపోవడం వంటి అనేకానేక మానసిక స్థితిగతులు వారిని, ఇంట్లోని వారినీ కూడా ఇబ్బందిపెడుతుంటాయి. ఈ దశలో ఆమెను సక్రమ మార్గంలో పెట్టగల నేర్పు, ఓర్పు, తండ్రికి కావాలి. ఇక్కడ ఆప్యాయతదే పెద్దపీట.

> తండ్రి చెవులకు ఇంపైన సంగీతం కూతురు నవ్వులు.

అవసరాన్నిబట్టి వారిని బుజ్జగించాలి, కోపగించుకోవాలి, కావాలంటే సారి చెప్పాలి. తనలోని తీరుకు అనుగుణంగా నాన్న చూపే హుందాతనం, ఆదరణ ఆ పిల్లకు అండవుతాయి.

కఠినంగా, చిరాకుగా అనిపించిన అనేక విషయాలు నాన్న లాలనలో కరిగిపోతాయి. అతను ఇచ్చే సపోర్ట్ నుంచి చాలా విషయాలు తెలుసుకోగలుగుతుంది.

అందుకే ఎదిగే పిల్లలకు అమ్మ అవసరం ఎంత ఉంటుందో, నాన్న సమక్షమూ అంతే కావాలి. చిన్నారి ఎదుగుదలలో, ఆమె జీవితంలో సాధించే పరిణతిలో నాన్న జోక్యం కీలక అదరువు అవుతుంది.

బంగారు పునాదులు

మాటలతో, చేతలతో చెప్పే ధైర్యం, కూతురులోని సున్నితత్వ ధోరణిని అర్థంచేసుకునే తీరు, ఆమె ఆలోచనలపట్ల అవగాహన, తనసందేహాల నివృత్తి, ఆమెలోని ఆసక్తులు, హాబీలకు విలువ ఇవ్వడంవంటివన్నీ కూతురి వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన సోపానాలు. ఇవన్నీ వినడానికి, చెప్పడానికి సులువుగానే వుంటాయి. కాని ఆచరణలో అతికష్టమైనవి.

కూతురి జీవితంలో జోక్యంలో ఎక్కువ తక్కువలూ కూడా తండ్రిని ఇరకాటంలో పడేస్తుంటాయి. తన రక్తం పంచుకుపుట్టిన కూతురి జీవితంలో నాన్న పాత్ర ఎంత...? అంటే సమాధానం చెప్పడం కష్టమవుతుంది. అది అంతులేని పాత్ర. వీళ్ళ ఇద్దరి బాంధవ్యం అసాధారణమైనది.

చిన్నతనంనుంచి కూడా నాన్నతో చక్కని బాంధవ్యాన్ని కలిగివున్న అమ్మాయిలు అదృష్టవంతులు అనడంలో ఎటువంటి సందేహమూ లేదు. పిల్లలకు చిన్నతనంలో కుటుంబంతో గడిపే ప్రత్యేక సందర్భాలు, కుటుంబ పార్టీలు జ్ఞాపకాల నిధులు.

బాల్యంలోని ప్రతిరోజూ ఎదురైన ఆహ్లాదపూరితమైన అంశాలు, పార్కుల్లో షికార్లు, పడుకునే వేళ కమ్మని కథలు వారికి ఎంత ఎదిగినా అనుక్షణం గుర్తుకువచ్చే మధురానుభూతులు.

ఇవన్నీ చిన్న చిన్న విషయాలు కావచ్చును. కాని బాల్యంలో నాన్నతో వున్న బాంధవ్యం, వాటి



కలిసికట్టుగా....

వాకింగ్, బైకింగ్, డ్రైవింగ్, స్విమ్మింగ్ వంటి ఆరోగ్యపూరిత కార్యక్రమాలు కలిసి సాగిస్తుంటే ఇద్దరికీ కూడా అవి మధురస్మృతులుగా మిగులుతాయి. కూతురికి వ్యాయామాల ప్రాముఖ్యాన్ని చెప్పకనే చెప్పినవారవుతారు.

ఫిట్‌గా వుండడంవల్ల తన చక్కని బాడీ ఇమేజ్‌ను నిర్వహించుకోవడం సాధ్యపడుతుంది. టీనేజర్‌గా ఎదిగాక ఇది నిజంగా ఆమెకో ఆస్తి, అదనపు మంచి గుణం, లక్షణం అవుతుంది.

స్పష్టత : అచంచలమైన ప్రేమను పంచాలి, గారం చేయాలి. స్వేచ్ఛ ఇవ్వాలి. అలా అని పనులన్నింటికీ తనపైనే ఆధారపడనీయకూడదు. తనకు తాను చేసుకోగల పనుల్ని ఆమెనే నిర్వహించుకోనివ్వాలి. చేసే గారాబం వాళ్ళకో అలుసుకాకూడదు.

ఏమడిగినా ఇస్తారు, చేస్తారన్న ధీమా వారిలో తలెత్తకూడదు.

తనకు కూతురు ఎంత ప్రత్యేకమో, ఆమె అంటే తనకు ఎంత ప్రేమో చెప్పవచ్చు. తన చేతలతో స్పష్టం చేయవచ్చు. కాని, అదే సమయంలో సరయిన స్థాయిలలో క్రమశిక్షణ పాటించి తీరాలని, ఖచ్చితమయిన హద్దులు అవసరమని సాధ్యమైనంతవరకు స్పష్టంచేయాలి.

ఎంత చనువు ఇస్తారో అవసరమయినప్పుడు అంత గంభీరత కూడా చూపాల్సిందే. అప్పుడే వారికి బరువు, బాధ్యతలు అర్థమవుతాయి.

అమ్మను సరిగ్గా చూసుకోకపోతే కూతురికి పొరపాటు సంజ్ఞలు అందుతాయి. ప్రతికూల సందేశాలు అంది, పురుషుల ధోరణిపట్ల అకారణ కోపం, అసంతృప్తి ఏర్పడతాయి. ◆

తాలూకు తీపి గుర్తులు అమ్మాయి భవితకు బంగారు పునాదులవంటివి. తను పెరిగాక, యుక్తవయస్సు వచ్చాక ఇతర మగవారితో ఎలా ప్రవర్తిస్తుందన్న విషయానికి బాల్యంలోనే పునాదులువేస్తాడు నాన్న.

ఇన్ని స్మృతులు పోగుచేసుకోవడంలో నాన్నే సూత్రధారి. నాన్నలోని సుగుణాలు ఆ పిల్లకు కనపడకపోతే మగవారిని నమ్మే విషయంలో సాధారణంగా సమస్యలు తలెత్తుతాయి.

అందుకే తల్లిదండ్రులు అందరూ కూడా కుమార్తె జీవితంలో నాన్న పాత్ర ప్రాధాన్యాన్ని అర్థంచేసుకోవాలి. ప్రశంసించాలి. అతని సమక్షం రాబోయే అనేక దశాబ్దాల కాలానికి అమ్మాయికి ఊతం అవుతుంది.

తండ్రినుంచి మరింత మద్దతు, సాన్నిహిత్యంగల అమ్మాయిలలో ఒత్తిడి అంతగా వుండదు అని, మిగతావారితో పోల్చితే అత్యంత అనుకూలమైన దృక్పథం కలిగివుంటారని పరిశోధనలు పేర్కొంటున్నాయి. కూతురితో దృఢమయిన బాంధవ్యం కలిగి వుండాలంటే ఏం చేయాలి? ఆమె జీవితంలో నాన్న పాత్ర ఎలా ఉంటుంది?


Courtesy : PARENTING

సమానత్వం : మంచి నాన్న, మహిళలగురించి చౌకబారు జోకులెయ్యడు. అగౌరవంగా మాట్లాడడు. అలా చేయడంవలన తన చిన్నారి ప్రభావితం అవుతుందని, తన వ్యక్తిగత ఇమేజ్ దెబ్బతింటుందని అతనికి తెలుసు. మహిళలు మగవారితో సమానమన్న ధోరణి అతనిలో కొట్టొచ్చినట్లు కనపడ్తుంది.

లక్ష్యాల సాధన : తన కలల దిశగా పయనించేందుకు కూతుర్ని కావాల్సినంత ప్రోత్సహిస్తాడు. ఆమె తప్పకుండా విజయం సాధించగలదన్న విశ్వాసంతో ఆమెకు ఎనలేని ఉత్సాహాన్నిస్తాడు.

అమ్మాయిలు సహజంగా, సాధారణంగా గైడెన్స్ కోసం, సపోర్ట్‌కోసం తల్లిదండ్రులు ఇద్దరిపైనా ఆధారపడుతుంటారు. కాబట్టి తండ్రి తన శక్తి వంచన లేకుండా, వీలయినంత పరిధిలో కూతురి లక్ష్యాన్ని అందుకోవడంకోసం స్ఫూర్తిగా నిలుస్తాడు. అలాగు అవసరమయిన సాయం చేస్తాడు.

గౌరవమర్యాదలు : తన కూతుర్ని, ఆమె తల్లిని చూసే విధానం, ఇచ్చే మర్యాదలద్వారా తమ జీవితంలో మగవారినుంచి మహిళలు మంచి ఆదరణాభిమానాలను అందుకోవాలన్న స్పష్టమైన సందేశం ఇస్తాడు. దీనివల్ల బాల్యంలోనే ఆత్మాభిమానాన్ని కాపాడుకోగల గుణం కుమార్తెకు అలవడుతుంది.

ఆమెకోసం సమయం : చాలా ఇళ్ళల్లో పిల్లల వ్యవహారాలన్నీ అమ్మే చూసుకుంటుంది. ఉద్యోగ, వృత్తుల్లో బిజీగా వుండడంతో తగినంత సమయాన్ని కూతురితో గడపలేకపోతుంటాడు. కాని, అవసరం అయితే తాను కూతురి పక్కనే వుండగలనన్న నమ్మకాన్ని ఆమెకు కలిగించాలి.


కూతురి స్కూల్‌లో ఉండే ప్రత్యేక కార్యక్రమాలకు వెళ్ళడం, ఆమెతో కబుర్లు చెప్పడం, అమ్మాయి జీవితంలోని ముఖ్యమైన సందర్భాలన్నింటి బాధ్యతను భుజాన వేసుకోవడం అవసరం. ఇవన్నీ కూడా కూతురిలో ఆత్మస్థయిర్యాన్ని నింపుతాయి.

అంటే వ్యక్తిగతంగా దృఢంగా తయారవడంలో నాన్న పాత్ర ఎనలేనిదన్న మాట స్పష్టం.

"నాకు టైమ్ లేదు... అంతా వాళ్ళమ్మే చూసుకుంటుంది"లాంటి మాటలకు దూరంగా వుండాలి.

మంచి నాన్నకు మించిన పెన్నిధి ఆడపిల్లకు జీవితంలో మరొకటి ఎంతగా వుండదో, అటువంటి నాన్న దక్కని లోటూ..., చేదూ కూడా అదే ఆడపిల్లకు అనేక దశలలో చీకటి అవుతుంటుంది. అందుకే నాన్న ప్రేమ దక్కిన కూతురు, అతనితో చక్కని బాంధవ్యాన్ని పెనవేసుకుపోయిన అమ్మాయి నిజంగా చాలా అదృష్టవంతురాలే!

కె.లావణ్య



సామ్రాట్ సముద్రగుప్త

సీరియల్

సి. శివరామమూర్తి

కశ్యపుడు "ఆ రోజున మార్గ మధ్యలో ఆ పాడుపడ్డ ఆలయంలో" కాపాలికుడు

"అవును కశ్యపా! ఒక మార్గం ఆ శిథిలాలయాన్ని కూడా చేరుతుంది"

"అయితే లావినియా కూడా..." చంద్రగుప్తుడి మాటల్ని పూరించాడు. "లావినియాను అదృశ్యం చేస్తానని కశ్యపుడికి చెప్పాను... నిజానికి లావినియా ఆ రాజప్రాసాదం క్రింద ఉన్న మాళిగలో సురక్షితంగా ఉన్నది"

"పాపం సౌగంధిని" చంద్రగుప్తుడు.



"చింతవలదు చంద్రగుప్తా..! సౌగంధిని విషాదాంతం కూడా ఆ జగన్మాత సంకల్పమే. అయినా సౌగంధిని హృదయం విషతుల్యం. ఆమె ఏనాటికయినా ఏదో ఒక రూపంలో ముప్పు తేగలదు" అన్నాడు.

"ఇంకా సమాధానం దొరకవల్సిన రెండు విషయాలు వున్నవి కాపాలికా!" కాపాలికుడు ప్రశ్నార్థకంగా చూశాడు. "లావినియాను రాజప్రాసాదంలోని యువరాజు సముద్రగుప్తుల సన్నిధికి చేర్చిన వ్యక్తి ఎవరు?"

"... ... ..."

"అలాగే సముద్రుడి నుండి దొంగిలింపబడిన అతడి భవిష్యత్ వాణి తాళపత్రాలు ఏమయ్యాయి...? ఎక్కడకు చేరాయి"

కాపాలికుడిలో మౌనం.

"మొదటి ప్రశ్నకు సమాధానాన్ని లావినియాను అడగండి. రెండవ ప్రశ్నకు సమాధానం నాకు తెలుసు" చంద్రగుప్తుడి కళ్ళు కుతూహలంతో మెరిశాయి!

"ఏమైనాయ్ ఆ తాళపత్రాలు...? ఆ తాళపత్రాల్ని నువ్వు చూశావా.కాపాలికా! అందులో ఏమని రాసివుంది"

కాపాలికుడు "చంద్రగుప్తా...! ఆ జ్ఞానమే కనుక నాకు వుండి వుంటే ఈ తల్లి గుప్పెటమీద ఎందుకు ఆధారపడతాను. నిజంగా ఆ తాళపత్రాలలో నిక్షిప్తమయిన సముద్రుడి భవిష్యత్తు తెలిసివుంటే నాలో ఇంత ఆరాటం ఎందుకని ఉండివుంటుంది? నేను ఆ తల్లి చేతిలో కేవలం కీలుబొమ్మనుమాత్రమే!"

"మరైతే ఆ తాళపత్రాలు ఏవీ!" కశ్యపుడి ప్రశ్న.

"సమయం వచ్చినపుడు తెలుస్తుంది. ఆ సమయమెంతో దూరం లేదు. అతి చేరువలో ఉంది కశ్యపా!" అన్నాడు కాపాలికుడు.ఆ ఇద్దరూ కూడా మౌనంగా ఉండిపోయారు.... నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ చంద్రగుప్తుడు అన్నాడు- "ఇంతకీ సముద్రగుప్తుడు ఎలా ఉన్నాడు?"

కాపాలికుడు కళ్ళు మూసుకున్నాడు. అతడి పెదవులు అప్రయత్నంగా ఉచ్చరించాయ్!

"భళారే భళా!"


ఇంద్రప్రస్థ నగరశివార్లలో రెండు సైన్యాలు ఒకదానికొకటి అభిముఖంగా కేంద్రీకరించబడ్డాయ్...!

సమరాన్ని ఆరంభిస్తూ ఒక్కసారిగా సమరశంఖారావాలు మ్రోగాయ్!

సముద్రుడు రథారూఢుడై ఉన్నాడు. అతనికి దూరంగా నాగాధీశుడి సైన్యం ఒక సముద్రంలా ఉంది.

సముద్రుడికా క్షణంవరకూ ఏం చేయాలో అర్థంకావటంలేదు.

అయితే సముద్రుడికి కాపలాగా



24

జరిగిన కథ

జరిగిన సంఘటనను సేనానాయకులద్వారా తెల్సుకున్న చంద్రగుప్తుడు స్థిమితపడతాడు, తన కుమారుడి విజయం తథ్యమని. సముద్రగుప్తుడివద్దకు చేరుతుంది ఆ పరశువు.

నాగాయకుడు, సముద్రగుప్తుడిని తక్కువ అంచనా వేస్తాడు. తనది అని ఇంతకాలం భావిస్తున్న హేమమాలకు ఆమె తండ్రి కిదారుడు స్వయంవరం ప్రకటించేసరికి మండిపడతాడు కచుడు. అంతఃపురంలో లావినియా అదృశ్యమైపోతుంది. ఆ నేరం తన మీద పడేసరికి సౌగంధిని విషం తీసుకుని ఆత్మహత్య చేసుకుంటుంది. కాపాలికుడి ఆజ్ఞమేర కళ్ళు మూసుకున్న చంద్రగుప్తునికి భైరవ దర్శనం జరుగుతుంది.

'ఆకలి ఆకలి' అంటూ పెడబొబ్బలు పెడుతున్న భైరవుడితో వెళ్ళి సముద్రగుప్తుడిని ఆవహించమని చెబుతాడు కాపాలికుడు.

సముద్రగుప్తుడి సంతతి అంతా కాళీభక్తులేనని,అతని కొడుకు విక్రమార్కుడు కూడా దైవాంశసంభూతుడని చెబుతాడు కాపాలికుడు. రాజప్రాసాదాలలో తనకి తెలియని వేలాది నేలమాళిగలు వున్నాయని తెలిసి ఆశ్చర్యపోతాడు చంద్రగుప్తుడు. ఇక చదవండి.

అతడికి నలువైపులా వర్తులాకారంలో మహారథుల్లాంటి సేనానాయకులు చేరి వున్నారు. వారిలో కశ్యపుడు నియమించిన విశ్వాసపాత్రులు, కచుడు నియమించిన రాజద్రోహులు సమ్మిళితమై ఉన్నారు. కశ్యపుడు రహస్యంగా నియమించిన రాజభక్త సేనానాయకులకు, సముద్రుడ్ని వెన్నుపోటు పొడిచేందుకు కచుడితో నియమించబడ్డ రాజద్రోహుల జాబితా తెలుసు.

సముద్రుడ్ని వెన్నుపోటు పొడవాలని ప్రయత్నం ముందుగానే ఆ సైనికులను తిరిగి వెన్నుపోటు పొడవాలని కశ్యపుడి ఆజ్ఞ. తనచుట్టూ ఉన్న విషవలయం, ఆ విషవలయం చుట్టూ తనను కనురెప్పలా కాపలా కాస్తున్న ఆ రక్షకుల గురించి సముద్రుడికా క్షణంలో.తెలియదు.

సముద్రుడి సైనం ఒక పసివాడు యుద్ధానికి వెడుతున్నట్టుగా ఉన్నది. సమరశంఖారావాలు పూర్తికాగానే, ముందుగా నాగాయకుడి సేనలు ప్రచండవేగంతో చొచ్చుకురావటం మొదలుపెట్టాయ్!

ఇక్కడ సముద్రుడిలో అలజడి.

తండ్రి నిజమైన స్నేహితుడు, నమ్మకమైన ఆత్మీయుడు, ఆపదలో కూతురిని ఆదుకునేవాడు తండ్రి మాత్రమే.

ఎందుకనో సముద్రుడి సైన్యంలో కలవరం ప్రారంభమైంది.

'ఇంకా ముందుకు అడుగువేయకుండా తటపటాయించే తమ నాయకుడు సముద్రుడు గురించి సేనానాయకులకు అర్థం అవుతోంది. వారికేం చేయాలో పాలుపోవటంలేదు. ఇపుడు సముద్రుడికి పరిస్థితి అర్థమైంది.

నిమ్మకు నీరెత్తిన తన నాయకత్వానికి సైనికులలో కలవరం. ఎదురుగుండా సైన్యప్రవాహం ఒక ఉప్పెనలాగా విరుచుకుపడబోతోంది.

సముద్రుడు ఒక్క లిప్తకాలం కళ్ళు మూసుకున్నాడు. అతడి మనోనేత్రం ముందు లావినియా సాక్షాత్కరించింది. ఎందుకనో ఆమె విరగబడి అపహాస్యం చేస్తున్నట్టుగా అతడిలో అనుభూతి.

ఒక్కసారిగా సముద్రుడిలో రగులుకొంది అగ్ని... అడ్డు వచ్చినవారిని నిర్దాక్షిణ్యంగా దహించివేసే ఒక క్షాత్రాగ్ని చూస్తుండగానే బడబాగ్నిలా అతన్ని ఆవహించింది.

"పరాజయాన్ని స్వీకరించి, పలాయనం చేసి ఒక స్త్రీముందు నిర్వీర్యుడుగా నిలబడటం కంటే ఈ యుద్ధంలో వీరమరణం పొందటం ఎంత తీయనిది?"

అతడిలో భయాలు, అన్ని సంకోచాలూ ఆవిరైపోయాయ్.

భయాన్ని జయించిన సముద్రుడు అన్నిటికంటేముందుగా తనపైనతాను విజయాన్ని సాధించాడు. ఉన్నట్టుండి సముద్రుడు శివమెత్తిపోయాడు.

వటువు ఇంతై, అంతై ఆకాశానికి ఎదిగినట్టుగా, సముద్రుడు ఒక్కసారిగా గొడ్డలిని భయంకరంగా తిప్పుతూ శత్రుసైన్యాన్ని ఢీకొన్నాడు!

సైనికుల్లో జయజయధ్వానాలు. ఇనుమడించిన ఉత్సాహం. ఉత్తరక్షణమే సముద్రుడి సైన్యాలు మరోప్రవాహంగా శత్రుసైన్యాన్ని ఢీకొన్నాయ్!

ఇంతలో దక్షిణదిక్కు నుండి ఒక భయంకర ఆకారం భూమి దద్దరిల్లేటట్టుగా చేతిలో ఒక గొడ్డలిని ధరించి తనవైపే వస్తోంది. సముద్రుడు ఒక్కసారి నలువైపులా చూశాడు. అందరూ శౌర్యాగ్నిలో స్నానాలు చేస్తూ భయంకర యుద్ధం చేస్తున్నారు.

అపుడుగానీ సముద్రుడికి తోచలేదు, 'ఈ భయంకర ఆకారం తన ఒక్కడికే దర్శనమిస్తున్నాడని' ఈసారి భైరవుడు భూమిదద్దరిల్లిపోయేటట్టుగా పెద్దగా అరుచుకుంటూ ఆకాశమంత శరీరంతో వచ్చి సముద్రుడి ముందు నిలబడ్డాడు.

అప్పటికే అగ్నిస్నానం చేస్తున్న సముద్రుడు. అప్పటికే నాగాయకుడు తన సైన్యాన్ని ఊచకోతను ప్రారంభిస్తున్నాడు. ఉగ్రభైరవుడు మహావేగంతో వచ్చి సముద్రుడ్ని ఆవహించాడు.

సముద్రుడిలో ప్రచండ శక్తి తోడయింది. తన గండ్రగొడ్డలిని సహస్రాధికశక్తితో గాలిలో గిరిగిరమని త్రిప్పుతూ నాగాయకుడి సైన్యంపై విరుచుకుపడ్డాడు.

ఆ దృశ్యానికి అంతటి ఘోరవిపత్కర సమయంలో కూడా ఇరుపక్షాల సైనికులు అవాక్కయిపోయారు.

చూస్తుండగా సముద్రుడి గొడ్డలి అప్పటికే పదిమంది శత్రుశరీరాలను ఖండఖండాలుగా నేలకు రాల్చింది. ఒక్కసారిగా సముద్రుడి సైన్యంలో పెల్లుబికిన ఉత్సాహం!

చూస్తుండగా ఆ ఉత్సాహం పరవళ్ళు తొక్కే పెనుతుపానులా విరుచుకుపడింది. సముద్రుడు తన గొడ్డలిని తిప్పే తీరులో లాఘవం కన్నా రాక్షసం ఉన్నది. ఒక ఉన్మాదిలా, ఒక



పిశాచం ఆవహించినవాడిలా చూపరులకు భయం గొల్పుతున్నాడు.

కశ్యపుడు నియమించిన రాజభక్తులైన ఆ సేనానాయకులకు, సముద్రుడి ఆవేశంచూసి అంతకుముందుకొన్నాళ్ళ క్రితం వృద్ధుడు పులిని ఎదుర్కొన్నవైనం గుర్తుకొచ్చింది. వారి కనులెదుట భవిష్యత్తు ఏమిటో మెరిసింది.

అది తిరుగులేని సముద్రగుప్తుడి విజయం! ఈ నాగాయకుడే కాదు, ముల్లోకాలలో ఎవరూ కూడా సముద్రుడ్ని జయించలేరని వారికి విశ్వాసం ఆవరించుకుంది.

సముద్రుడ్ని వెన్నుపోటు పొడిచేందుకు నియమించబడిన రాజద్రోహ సేనానాయకులు జరుగుతున్నదేమిటో జీర్ణించుకోలేక ఆ యుద్ధభూమిలో మ్రాన్పడిపోయి నిల్చున్నారు.



పదేళ్ళ కల

పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఈ పదేళ్ళుగా కలలు కన్న పోలీసుపాత్ర శ్రద్ధాదాస్‌కు ఎట్టకేలకు వరించింది. 'కోటిగొబ్బ 3'లో శ్రద్ధాదాస్ ఇంటర్‌పోల్ ఆఫీసర్ పాత్ర చేస్తున్నది.

"నా డ్రీమ్ రోల్ చేస్తున్నాను.పోలీస్ పాత్ర, అందునా సుదీప్ సార్ హీరోగా నటిస్తున్న సినిమాకు అవకాశం రావడం ఆనందంగా ఉంది" అని చెప్పింది. 'కోటి గొబ్బ' ఫస్ట్ పార్ట్‌లో విష్ణువర్ధన్ హీరో కాగా 'కోటిగొబ్బ 2'లో కూడా సుదీప్ హీరోగా చేశారు.

ఇక ఆలస్యం చేయకుండా కశ్యపుడు నియోగించిన రాజభక్త సేనానాయకులు ఒక్కసారిగా ఆ రాజద్రోహుల్ని వెనుకనుంచి హతమార్చారు. ముందుగా అంతర్గత శత్రువుల మరణంతో సగం విజయం సాధించబడింది. మరోవైపు సముద్రుడి వేగానికి పాటలీపుత్రసైన్యంధాటికి శత్రువులు క్రమంగా వెనుకంజ వేయటం మొదలుపెట్టారు.

మరో ఘడియలో పాటలీపుత్ర సైన్యందే పూర్తి పైచేయి అయింది. శత్రుసైన్యం క్రమంగా కాళ్ళకు బుద్ధి చెప్పటం మొదలుపెట్టారు.

నాగాయకుడు తను చూస్తున్నది



కలో, నిజమో తెలియని అయోమయ అవస్థకు చేరుకున్నాడు.

చూస్తుండగా నాగాయకుడిని పాటలీపుత్ర సైన్యం చుట్టుముట్టింది. వారిని పక్కకు నెట్టుకుంటూ సముద్రుడు తన పరశువుతో నాగాయకుడివైపు దూకాడు.

నాగాయకుడికి సముద్రగుప్తుడి భయంకర ఉగ్ర ఆవేశానికి, వెన్నులో చలి పుట్టింది. వెంటనే ఆయుధాల్ని పారవేసి రథంమీదనుంచి దిగి సముద్రుడి పాదాలమీద పడ్డాడు.

యుద్ధం పరిసమాప్తి అయింది.

నాగాయకుడు సజీవంగా బందీ కావించబడ్డాడు. ఒక్కసారిగా పాటలీపుత్ర సైనికులలో ఆకాశాన్నంటుతూ జయ జయ ధ్వానాలు. "యువరాజు సముద్రగుప్తుడికి జై!"

"సముద్రగుప్త యువరాజుకు జై!"

ఈ విజయోత్సాహంకంటే పాటలీపుత్ర సైనికులలో విస్మయం. సముద్రుడి వీరావేశం ఎవరకూ అంతుపట్టని ప్రశ్నగా మిగిలిపోయింది.

'ఎలా సంభవం!'

'ఇదెలా సంభవం!'

"సముద్రగుప్తుడిలో ఇంతటి వీరావేశం ఎక్కడనుంచి వచ్చింది.

ఎలా జరిగింది... కానీ జరిగింది... చివరకు విజయం వరించింది"

అక్కడ ఉన్నవారందరకూ నమ్మశక్యం కావటంలేదు. అయినా నమ్మక తప్పదు. సముద్రగుప్తుడు సమస్త

తండ్రి ఓ నేస్తం...తండ్రి దారిచూపే దేవుడు...మన్నించి గుండెలో దాచుకునే కాపాలాదారుడు. అందుకే కూతురికి సర్వస్వం తండ్రి.

సైన్యానికీ ఇపుడు ప్రత్యక్ష ఆరాధ్య దైవమయ్యాడు. 'ఇటువంటి నాయకుడొక్కడుంటే ఈ విశ్వంలో ఎవరు మనల్ని ఎదుర్కొనగలరు'

అందరిలో ఇనుమడించిన ఆత్మవిశ్వాసం. మిన్నునంటేటట్లుగా జయ జయ ధ్వానాలు చేస్తున్నారు సైనికులు. ఆ రోజంతా విందులు వినోదాలతో గడిచిపోయింది.

నాగాయకుడ్ని రథం వెనుక కట్టివేసి ఆ మర్నాడు పాటలీపుత్రానికి తిరుగు ప్రయాణం కట్టాడు సముద్రుడు.

ఆరోజు మధ్యాహ్నానికిపాటలీపుత్రం నుంచి సముద్రుడికి కపోతాల ద్వారా చేరిన వర్తమానం. సారాంశం, కచుడు రక్తబాహుడితో కలిసి కిదారుడిపై దండయాత్రకు వెళ్ళాడుట.

సముద్రగుప్తుడు పళ్ళు పటపటమని నూరాడు. "గజదొంగ రక్తబాహుడితో నా కచుడు చేతులు కలిపేది. ఎంతటి నీచం!"

అంతేకాదు రక్తబాహుడు గురువైన జటాధారిని హింసించిన వైనంకూడా గుర్తుకొచ్చింది. అప్పటికప్పుడు సముద్రుడు సైన్యానికి ఉత్తర్వులు జారీ చేశాడు. వెంటనే వెళ్ళి గాంధారదేశాన్ని ముట్టడించమని.

అక్కడ సముద్రుడిని ప్రశ్నించే సాహసం ఎవ్వరికీ లేకపోయింది. వెంటనే సమస్త సైన్యం గాంధారదేశంవైపు ప్రయాణం చేయటము మొదలుపెట్టింది. సముద్రగుప్తుడి జైత్రయాత్ర మొదలయింది.

గాంధార దేశానికి చేరువయ్యే దారిలో ఉన్న చిన్న సామ్రాజ్యాల మొదలు పెద్ద సామ్రాజ్యాల్ని ఎదుర్కొన్నాడు. తన సేనావాహినికి ముందు తాను ఒక కాలసర్పం పడగలా నిలచి శత్రువుల్ని కాటు వేసి అంతమొందించాడు. సముద్రగుప్తుడిని ఎదురించి నిలచే సాహసం ఎవరికీ లేకపోయింది. అతడి జైత్రయాత్రలు కథలు కథలుగా ప్రచారం కావించబడ్డాయ్!

ఆ తర్వాత ఎవరో



కొద్దిమందితప్ప సముద్రుడు తమ రాజ్యాన్ని ముట్టడిస్తున్నాడని వార్త రాగానే సంధిచేసుకునేవాళ్ళుకొందరూ, పాదాక్రాంతులైనవారు కొందరూ.

తమ కుమార్తెలను సముద్రుడికి కానుకగా పంపినవారుకొందరు.

సముద్రుడు కన్యలను సగౌరవంగా తిరిగి పంపించివేశాడు, తన వివాహం నిశ్చయమైందని. 'ఇంతటి సౌందర్యం... ఇంతటి వీరావతారం' అతడిని పొందగలిగే ఆ స్త్రీరత్నం గురించి ఊహాగానాలు. ఆ కన్యలందరికి మిగిలినవి వేడినిట్టూర్పులు మాత్రమే.

సముద్రుడు మరికొన్ని రోజుల తర్వాత గాంధారదేశాన్ని చేరుకున్నాడు. అయితే ఆసరికే జరగవలసిన ఘోరం జరిగిపోయింది. కచగుప్తుడు, రక్తబాహులు ఇరువురూ కలిసి కిదారుడిపై

ఆనందమానందమాయె!

'హౌస్‌ఫుల్ 4' సినిమాలో నటిస్తున్నందుకు కృతీకర్బందా ఆనందానికి అవధుల్లేకుండా వుంది. ఇప్పటికే అగ్రనటీనటులు వున్న 'హౌస్‌ఫుల్ 4' టీమ్‌లోకి కృతి చేరింది.

"బాలీవుడ్‌లో విజయవంతం అయిన కామెడీ ఫ్రాంచైజీస్‌లో 'హౌస్‌ఫుల్' ఒకటి. ఇందరు నటీనటులున్న సినిమాల్లో నేనిప్పటి దాకా నటించలేదు. ఇటువంటి భిన్నమైన కథ కూడా వినలేదు. అటువంటి ఈ సినిమాలో భాగం అయినందుకు చాలా చాలా సంతోషంగా ఉంది" అంటున్నదీ 'బోణీ'పిల్ల.





దండెత్తి కిదారుడ్ని చంపివేశారు.

అంతేకాదు, కిదారుడి కొడుకైన పసివాడ్ని కూడా పరలోకానికి పంపారు. హేమమాల స్వయంవరం ఆగిపోయింది. హేమమాల పారిపోయి సముద్రగుప్తుడిని శరణు కోరింది.

ముందు హేమమాల ఎవరో తెలియని సముద్రగుప్తుడు మాట ఇచ్చి ఆ తర్వాత జరిగినదంతా తెలుసుకొని విచిత్రమైన పరిస్థితిలో పడ్డాడు.

హేమమాలకు అభయమివ్వటం అంటే తన సోదరుడి కచగుప్తుడితో వైరానికి దిగటమే! అయితే సముద్రగుప్తుడు తన సోదరుడిగురించి అతిహేయమైన ఆ విషయాన్ని ఆలోచిస్తున్నాడు.

దారిదోపిడీలు చేసుకొని, అనేక మంది అమాయక ప్రజానీకాన్ని దారుణంగా హత్యలు చేసిన రక్తబాహుడితో అతను చేతులు కలపడమే.

కచుడికి వర్తమానం పంపాడు... వెంటనే రక్తబాహుడ్ని బంధించమని లేదా అతని కుత్తుకను కోసివేయమని! ఈ విషయం రక్తబాహుడికి తెలిసి ఈలోగా మహా దారుణానికి ఒడిగట్టాడు. అది కచుడిని చంపివేయటమే! గాఢనిద్రలో మునిగిన కచుడ్ని హత్య చేయించాడు రక్తబాహుడు.

రక్తబాహుడు అంతర్గతంగా గుప్తులంటే తీరని ద్వేషం ఉన్నవాడు. ఒక రాజకీయ పాచికగా మాత్రమే వాళ్ళను వాడుకోవాలని అతడి పన్నాగం.

ఇపుడు ఈ సోదరులు ఏకమయి తనమీదకు దండెత్తితే, తను తన సైన్యం ఛిన్నాభిన్నమవుతుంది.అయినా ఈ రోజున కచుడ్ని చంపేందుకు చక్కని అవకాశం వచ్చింది.

రేపు సముద్రగుప్తుడిని అదును చూసుకొని అంతమొందిస్తాడు. సోదరుడ్ని చంపిన వైనానికి సముద్రగుప్తుడు నిర్ఘాంతపోయాడు... ప్రజాద్రోహి పరమ కిరాతకుడు, బందిపోటు అయిన రక్తబాహుడితో చేతులు కలిపినందుకు ఆ పరమేశ్వరుడు కచుడికి ఇచ్చిన శిక్ష. సముద్రగుప్తుడు తెగిపోయిన తుపాను కెరటంలా పారిపోతున్న రక్తబాహుడి పైన విరుచుకుపడ్డాడు.

వెన్నంటి వెన్నంటి రక్తబాహుడిని సైన్యాన్ని చుట్టుముట్టాడు.

ఆ సైన్యంలోనివారందరూ దారిదోపిడీల దొంగలే. సముద్రగుప్తుడు ఆ రక్తబాహుడి అశేష సైన్యాన్ని ఊచకోత కోయించాడు... పాటలీపుత్ర సైనికులు మూడు రోజులుగా రక్తబాహుడి సమస్త సైన్యాన్ని ఒక్కడిని మిగల్చకుండా రక్తబాహుడి కళ్ళ ఎదుట వారిని తూట్లుతూట్లుగా పొడిచి దారుణ మారణ హోమం చేశారు.

ఆ పైశాచిక దారుణ మారణహోమానికి చూస్తున్న కళ్ళకు, విన్న వాళ్ళకు గుండె ఆగిపోయినట్టయింది.

రక్తబాహుడ్ని తీసుకువెళ్ళి అడవిలో చెట్టుకు కట్టివేసి చీమలకు ఆహారంగా వేసి, అతడు మరణించేంతవరకు కాపలా కాసి అతని మరణవార్త వర్తమానాన్ని తీసుకురమ్మనమని సైనికులకు ఆజ్ఞ ఇచ్చాడు సముద్రుడు.

రెండురోజులు నరకయాతననుభవించి చివరకు రక్తబాహుడు మరణించాడు. వార్త విన్న సముద్రుడిలో ఒక సాంత్వన. సోదర హంతకుడ్ని మట్టుపెట్టటమే కాకుండా తన గురువయిన జటాధారికి గురుదక్షిణ పూర్తిచేశాడు. జటాధారిని ఒకప్పుడు ఈ రక్తబాహుడే మర్రిచెట్టుకు కట్టివేసి చీమలకు ఆహారంగా వేయబోయాడు.

రక్తబాహుడిలాంటి నరహంతకుడి మరణంతో ధర్మోద్ధరణ మొదలైంది. సేనానాయకులు కచుడి మరణం తరువాత సముద్రగుప్తుడిని ఇప్పుడు సంబోధిస్తున్న తీరు "సముద్ర గుప్త పరాక్రమాంక"

హేమమాల వచ్చి సముద్రగుప్తుడికి తన మనసులో మాటను బయటపెట్టింది. 'సముద్రగుప్తుడ్ని ప్రేమిస్తున్నానని, తనను పాణిగ్రహణం చేయమని' హేమమాల కూడా మరో అద్భుత, అద్వితీయ సుందరే.

అంతేకాదు, హేమమాలతోపాటు సువిశాలమయిన కుషాన్‌ల రాజ్యం కూడా సంక్రమిస్తుంది. సముద్రగుప్తుడు సమాధానమిచ్చాడు.

ఇవ్వవలసిన తీరులో అతడు సమాధానమిచ్చినా ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఒక్క సముద్రుడ్నే కాదు... అందరి హృదయాలను కలచివేసిన సంఘటన జరిగింది.

హేమమాల ఆత్మహత్య చేసుకోలేదుకాని, హేమమాల సముద్రుడేకనక తనను వివాహం చేసుకొనకపోతేసన్యాస దీక్షను స్వీకరిస్తానని చెప్పింది.

సముద్రుడు "హేమమాలా! నీకు ఈనాడు జీవితంలో ఎంతో దుఃఖం సంప్రాప్తించింది. నీ తండ్రిని, సోదరుడిని పోగొట్టుకొని ఒంటరిదానివయ్యావ్! దీనికి కారణం నా సోదరుడే.

ఆ పాపానికి ప్రక్షాళనగా నీకు నేను స్వయంవరం ఏర్పాటుచేస్తాను. ఆ స్వయంవరంలో నువ్వు వరించేరాజును నా సోదరతుల్యుడిగా గౌరవించి నా జీవితాంతమూ నిన్ను, నీ రాజ్యాన్ని కనురెప్పలా కాపాడుతాను.

మనమందరమూ కలసి ధర్మోద్ధరణకై కంకణం కట్టుకుందాం"

హేమమాల తిరస్కరించింది.

"నాకు ఈ క్షణంలో నా వారందర్నీ పోగొట్టుకున్న దుఃఖం ఒకవైపు. మరోవైపు నీకు అర్ధాంగిని కాలేకపోయాను అని మరో దుఃఖం సామ్రాట్! పట్టమహిషి కావాలని నాకీనాడు ఆశలేదు. కేవలం మీ పాణిగ్రహణం చేసే అదృష్టాన్నైనా కల్గించండి"

సముద్రుడు "లావినియాకు మాట ఇచ్చాను. ఆమెనుతప్ప అన్యకాంత గురించి ఆలోచించలేను హేమమాలా" దృఢంగా అన్నాడు.

హేమమాలలో లావినియా అదృష్టానికి ఒక లిప్తకాలం ఈర్ష్య జనించింది. తర్వాత సముద్రుడితో "అయితే మీ నిశ్చయానికి తిరుగులేదా సముద్రా!" అన్నది హేమమాల.

ఇంకా ఉంది



సినిమా నిర్మిస్తుందా...?

ప్రేమల్లో పడుతూ, లేస్తూ కెరీర్‌ను మాత్రం జోరుగా ముందుకు తీసుకువెళుతున్న నయనతార ఇప్పుడు సినీ నిర్మాణ బాధ్యతలు భుజాన వేసుకోబోతున్నదట.

పైగా, ఇది అచ్చంగా తన ప్రియుడు విఘ్నేష్ శివకోసమే నంటూ కోలీవుడ్ కోడైకూస్తున్నది. సూర్య హీరోగా నటించిన సినిమాకు విఘ్నేష్ దర్శకత్వం వహించాడు. ఆపైన ఖాళీగానే వున్నాడు. అతనికి పని కల్పించడంకోసం నయన సినిమా తీయబోతున్నదన్నది టాక్. సినిమాలో అధర్వ హీరో.

నయనే హీరోయినా? కాదా? అన్నది ఇంకా వార్తల్లో విన పడడంలేదు. ఎంత ఘాటు ప్రేమయోకదా!

ప్రతీ వారం శ్రీ బాపు బొమ్మ



కదిలే బొమ్మల కబుర్లు

Review

పంబలకిడిజంబ

మంచి సినిమాను కానీ, మంచి టైటిల్‌ను కానీ మళ్ళీ మరోసారి వాడేయాలని చూస్తే, అంతా ఓకే అయితే సరే, లేదూ అంటే ఇలాగే తల్లకిందులు అవుతుంది.

గోదావరి నీళ్ళు తాగి నరనరానా వెటకారం నింపేసుకున్న దర్శకుడు ఇవివి సత్యనారాయణ. అలాంటి దర్శకుడు అప్పట్లో అందించిన సినిమా 'జంబలకిడిపంబ'.

ఆడాళ్ళు మగాళ్ళుగా, మగాళ్ళు ఆడాళ్ళుగా మారిపోతే వీరి సమస్యలు వారికి, వారి సమస్యలు వీరికి తెలిసివస్తే అన్న కాన్సెప్ట్‌తో తయారైన సినిమా అది.

అప్పట్లో సూపర్‌హిట్. ఇప్పటికీ ఆ సినిమాలోని కామెడీ సీన్లు జనాల కళ్ళ ముందుకు వస్తూనే వుంటాయి.

అలాంటి టైటిల్‌ను, అలాంటి కాన్సెప్ట్‌నే పట్టుకుని, మళ్ళీ మరోమాంచి ఫన్ సినిమా అందించాలన్న ప్రయత్నమే ఈ వారం విడుదలైన, ఈ కొత్త 'జంబలకిడిపంబ'. అయితే అండర్ కరెంట్‌గా ఓ చిన్న మెసేజ్ కూడా ఇవ్వాలని ప్రయత్నించారు.



ఈ తరంలో అత్యంత సులువుగా మారిపోయిన విడాకులు అనే విషయం లోతుపాతులను కాస్త వినోదాత్మకంగా చర్చించే ప్రయత్నంచేశారు.

అయితే 'చెంపదెబ్బకొడితే ఏడుపు రావడం సులభం. కానీ చక్కిలిగింతలు పెట్టేసినంతమాత్రాన మొహాన నవ్వు పుట్టేయదు'.

అందుకే నవ్వు పుట్టించడం అంత సులువు కాదు. అందుకే 'జంబలకిడిపంబ' కాస్తా 'పంబలకిడిజంబ' అయిపోయింది.

ఇంతకీ ఈ కొత్త 'జంబలకిడిపంబ' కథేంటంటే... వరుణ్ (శ్రీనివాసరెడ్డి), పల్లవి (సిద్ధి) భార్యాభర్తలు. వరుణ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, పల్లవి ఫ్యాషన్ డిజైనర్. ఇద్దరి నడుమ మనస్పర్ధలు. దాంతో విడాకులు తీసుకోవాలని అనుకోవడం చకచకా జరిగిపోతాయి.

లాయర్ (పోసాని)ని సంప్రదిస్తారు.

కానీ అనుకోకుండా కథ వేరేమలుపు తిరుగుతుంది. సినిమా మొత్తం ఫిక్షన్‌గా మారిపోతుంది. మళ్ళీ దంపతులు ఒకటయ్యే పరిస్థితి వస్తుంది. కానీ వరుణ్ పల్లవిగా, పల్లవి వరుణ్‌గా మారిపోతారు. ఎలా మారతారు అంటే అదంతా ఓ ఫిక్షన్ పాయింట్ చుట్టూ తిరుగుతుంది. ఇలా మారిన తరువాత ఏమైంది అన్నది మిగిలిన సినిమా.

కామెడీ సినిమాకు అయినా, మరే జోనర్ సినిమాకు అయినా సమస్య కాన్సెప్ట్‌తో ఎక్కువగా వుండదు. కాన్సెప్ట్‌ను సినిమాగా మార్చడం దగ్గరే వస్తుంది. అనుకున్న కాన్సెప్ట్ మేరకు సినిమా ఎత్తుగడ, బిగింపు,



మెంటర్, టీచర్

హైదరాబాద్‌లోనే పుట్టినా ఉత్తరభారతంలో పెరిగిన అదితీరావ్‌హైదరికి తాను హైదరాబాదీనేనని చెప్పుకోవడం ఇష్టం. ఇంట్లోవాళ్ళు తెలుగు నేర్చుకోవాల్సిందిగా చెప్పినా వినని అదితీరావ్ హైదరి 'సమ్మోహనం' సినిమా కోసం నేర్చుకున్నది.

"సెట్‌లో ఎలా వుండాలి, ఎలా ఉంటాను వంటి అనేక విషయాల్లో 'సమ్మోహనం' సినిమా సందర్భంగా చాలా అప్రమత్తంగా వున్నాను.

దక్షిణాదిలో మణిరత్నంగారితో పని చేయాలన్న నా కల తీరింది. ఆయనతో కలిసి ఇంకో సినిమా చేస్తున్నా. ఆయన నాకు మెంటర్, టీచర్. ప్రతిభను వెలికితీయడంలో ఆయనకు మించినవారుండరేమో" అంటూ ప్రశంసల వర్షం కురిపించింది. ◆

డబ్బుకోసం తప్పలేదు

చిత్ర పరిశ్రమ వెలుపలినుంచి కొత్తగా వచ్చేవారు మొదట్లో ఎంతో కొంత ఆటుపోట్లు ఎదుర్కొని తీరక తప్పదు. రాధికా ఆప్టే ఈ విషయాన్ని ఫ్రాంక్‌గా చెప్పింది. మొదట్లో కేవలం డబ్బుకోసం తాను అనేక చిత్రాలు చేశానని ఒప్పుకున్నది.

"నా కెరీర్ ఆరంభంలో అస్సలు వద్దనుకునే సినిమాలు చేశాను. మనుగడకోసం డబ్బు కావాలి కాబట్టి ఈ సినిమాలు చేశాను. ఇప్పుడు నాకు కొంత బెటర్ ఛాయిస్‌లున్నాయి. అయినా కొన్ని తప్పని విషయాలుంటున్నాయి. రాత్రికి రాత్రి పరిస్థితుల్ని మార్చలేం కదా" అంటున్నది రాధికా ఆప్టే. ◆

ముగింపు ప్లాన్ చేసుకోవడం కొంతవరకు ఓకె. కానీ ఈ మధ్యలోనే వుంటుంది సమస్య అంతా.

సన్నివేశాలతో ఫిల్ చేసుకుంటూ రావాలి. అవి సరిగ్గా లేకపోయినా, పండకపోయినా, అల్లిక సరిగ్గా లేకపోయినా బండి గాడి తప్పేస్తుంది. 'జంబలకిడి పంబ' సమస్యకూడా అదే.

ఆడ మగగా మారడం, వీళ్ళ సమస్యలు వాళ్ళకు, వాళ్ళ సమస్యలు వీళ్ళకు అర్థంకావడంతో భార్యా భర్తలు రాజీపడడం అన్నది కాన్సెప్ట్.

ఇది కొత్తదేమీకాదు. పూర్వంనుంచీ, ఇంట్లో వుండిచేస్తే తెలుస్తుంది అని భార్యలు అనడం, బయటకు వెళ్ళి పనులుచేస్తే తెలుస్తుంది అని భర్తలు అనడం తెలిసిందే. దాన్నుంచి పుట్టినదే.

ఇదే కాన్సెప్ట్‌ను గతంలో బాపు 'మిస్టర్ పెళ్ళాం' సినిమాగా ట్రయ్ చేశారు. ఇప్పుడు దీనికి చిన్న సమస్యలకే విడాకులు అనే విషయంపై దృష్టిపెట్టడానికి వాడే ప్రయత్నం చేశారు.

నిజానికి 'జంబలకిడిపంబ'లో ఓ మాంచి కామెడీ సినిమా తీయడానికి సరిపడా కాన్సెప్ట్ వుంది.



ఎందుకంటే అమ్మాయి అబ్బాయిగా, అబ్బాయి అమ్మాయిగా మారడంలోనేవుంది అసలు సిసలు ఫన్. దానికితోడు ఆత్మలు వంటి వ్యవహారం జోడించడంఅన్నదికూడా ఒకటి.

పైగా ఎప్పుడైతే ఫిక్షన్, ఫ్యాంటసీ దారిపట్టారో,కావాల్సినంత ఫన్ పండించుకోవచ్చు. లాజిక్ కూడా అడిగేవాడు వుండడు.

అయితే సమస్య ఏమిటంటే, కాన్సెప్ట్‌ను బాగానే తయారుచేసుకోగలిగినవారు, దాన్ని తెరమీదకు అనువదించేందుకు వీలైన సన్నివేశాలు కానీ, సంభాషణలు కానీ కూడగట్టుకోలేకపోయారు.

పైగా సినిమా నిండా మాంచి కామెడీ టైమింగ్ వున్న శ్రీనివాసరెడ్డి, వెన్నెల కిషోర్, పోసాని కృష్ణ మురళి, తనికెళ్ళ భరణి వంటి నటులు వున్నా కూడా ప్రయోజనం లేకపోయింది.

రచయిత, దర్శకుడు ఇచ్చిన స్క్రిప్ట్‌ను ఏదో విధంగా చేశాం అనిపించేశారు వారంతా. సినిమా తొలిసగం పెద్దగా సందడి లేకుండానే గడచిపోతుంది. ఎందుకంటే సినిమాలో కీలకమైనది వారు వీరుగా మారడం. అప్పుడు పుట్టే హాస్యం. అందువల్ల తొలి సగంలో పెద్దగా ఫన్ సందడి కనిపించదు.

అసలు వ్యవహారం అంతా వున్నది, కింది టికెట్ జనాలకునచ్చేది అంతా ద్వితీయార్థంలోనే ప్లాన్ చేసుకున్నారు. ప్రథమార్థం సోసోగా వున్నా, ద్వితీయార్థంలో కాస్త హడావుడి వుంటుందేమో అనుకుంటే, అక్కడా సినిమా చతికిలపడిపోయింది.

దాదాపు చాలాసన్నివేశాలు అన్‌బేరబుల్‌అన్నట్లు వున్నాయి. డ్రామా, బలవంతపు హాస్యం సినిమా అడుగు అడుగునా తొంగిచూశాయి.


దీనికి తోడు సినిమాకు అందిన సాంకేతిక సహకారం కూడా నాసిరకంగానే వుంది.

దాంతో టోటల్‌గా ఓ డిఫాల్ట్ ప్రాడక్ట్‌లా 'జంబలకిడిపంబ' తయారైంది.

ప్లస్‌పాయింట్స్...
టైటిల్
కొన్ని కామెడీ సీన్లు

మైనస్‌పాయింట్స్...
సరైన స్క్రిప్ట్ రాసుకోలేకపోవడం
బలవంతపు కామెడీ

పంచ్‌లైన్
సీన్ రివర్సయింది ◆





అలా అనుకోలేను

'స్టార్' అన్న పదం తెచ్చే బరువును తాను మోయలేనంటున్నది 'మహానటి' కీర్తిసురేష్. తాను స్టార్ నాయిక అన్న ముద్రవేయించుకోవడానికి ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సివుందంటున్నది.

"స్టార్ అన్నమాట వినడానికి బావుండవచ్చు. కాని, దాంతోపాటు బరువు బాధ్యతలు మోయాల్సి వుంటుంది. అంత ఒత్తిడిని నేను మోయలేను. నటిగా రాణించాలి. ప్రేక్షకులు నాకంటూ ఓ స్థానాన్ని ఇవ్వాలి. అందుకోసం నేను కష్టపడతాను.

ఆ కష్టం విజయాలను మోసుకువస్తుంది.అప్పుడు పేరూ వస్తుంది. అంతేకాని, ఒకటీ, రెండు విజయాలతో స్టార్ నాయికను అయిపోయాననని అనుకోలేను" అంటూ నిజాయితీగా చెప్పింది. ◆



దేనికీ తీసిపోలా

బాలీవుడ్‌లో పాగావేసి ఇన్నేళ్ళయినా కత్రినాకైఫ్ సడలని పొంకాలతో, మెరుపుతీగ మాదిరి మైమరపిస్తున్నది. యాక్షన్ హీరోయిన్‌గా కెరీర్ మరింత అందలంఎక్కించు కోగలిగింది. కత్రినా ఏ సినిమాలోవున్నా సక్సెస్ అన్న ముద్రను చెరగనీయడంలేదు.

'ధూమ్ 3'లో కళ్ళు చెదిరే సర్కస్ ఫీట్లు చేసింది. 'టైగర్ జిందా హై'లో పాకిస్తానీ ఇంటలిజెన్స్‌అధికారిణిగా ఫైట్లతో మతిపోగొట్టేసింది. స్వాగ్‌సే స్వాగత్ పాటలో అయితే ఈమె అందం, స్టెప్పులు చూసినవారు మైమరిచిపోయారు. మరి ఇన్ని ప్లస్‌లను పక్కన వుంచుకున్నప్పుడు ఆమె పారితోషికమూ అదేస్థాయిలో వుండాలి కదా! ఒక్కోచిత్రానికి అక్షరాలా పన్నెండుకోట్ల రూపాయలట! ◆





కళ్ళలో కనపడే ప్రేమ

'భరత్ అనే నేను' సినిమాతో పాపులర్ అయిన కైరా అద్వానీ ప్రేమగురించి పుట్టెడు కబుర్లు చెప్పింది. "ప్రేమ అనేది ఆస్తులు, అంతస్తులు, పదవుల్ని చూసి పుట్టదు. మనల్ని నిజంగా ప్రేమించేవారి కళ్ళలో బహుశా అది స్పష్టంగా కనపడుతుంది.

ఐనా నేను లవ్ ప్రపోజల్స్‌ను సినిమాల్లో చెప్పించుకోవడం, చూడడంవరకే పరిమితం. నిజజీవితంలో ఎవరూ ప్రపోజ్‌చెయ్యలేదు కాబట్టి ఆ ఫీలింగ్స్ ఎలా వుంటాయో నాకు తెలియదు" అని చెప్పింది. ◆



ఎలా ఆడుతున్నాయి?

- గతవారం విడుదలైన 'నా నువ్వే' హీరో కళ్యాణ్ రామ్ కెరీర్‌లోనే పరమడిజాస్టర్‌గా మిగిలింది.
- 'సమ్మోహనం' మౌత్ టాక్ బాగానే వుంది కానీ, కలెక్షన్లు ఆ రేంజ్‌లోలేవు. ఫస్ట్ వీక్ అంతా కలిపి నాలుగుకోట్ల వరకు షేర్‌వచ్చిందని అంచనా.
- ఈ వారం విడుదలైన 'జంబలకిడిపంబ' సినిమా కూడా బాక్సాఫీస్ దగ్గర మార్కులు సంపాదించుకోలేకపోయింది. ◆

అమ్మో! భయం

ఎత్తునుంచి కిందకు చూడాలంటే తమన్నాకు చాలా భయం అట. ఎత్తయిన ప్రదేశాలు ఎక్కాలన్నా, అక్కడినుంచి కిందకు చూడాలన్నా 'అమ్మో' అంటుంది. "కొన్నిసార్లు తప్పదు కదా. అప్పుడు మనస్సునిండా భయం నింపుకుని ఏదో ఒక రకంగా సన్నివేశాన్ని పూర్తిచేసేస్తుంటా.

కాని, నిజజీవితంలో మాత్రం అటువంటి సాహసాలు అస్సలు చేయను. అనేకసార్లు ఈ భయాన్ని దూరం చేసుకోవడానికి ప్రయత్నించాను కాని, నా వల్ల కావడంలేదు" అంటున్నదీ మిల్కీ బ్యూటీ ఉరఫ్ 'దటీజ్ మహాలక్ష్మి'.



ఫీల్డ్ మార్షల్ మానెక్ షా

(1914-2008)

భారతదేశపు సైనికదళాలలో అత్యుత్తమ సైనికాధికారిగా గుర్తింపు పొందినవాడు శామ్ హార్ముస్ జీ ఫ్రామ్‌జీ జెమ్‌షెడ్జీ మానెక్ షా. భారతదేశపు తొలి ఫీల్డ్ మార్షల్. సైనికదళాలలో 40 సంవత్సరాలపాటు పనిచేసినవాడు. భారతదేశం తరపున ఐదు యుద్ధాలలో పాల్గొన్నవాడు.

1971 యుద్ధంలో భారత్‌కి విజయం సాధించి పెట్టటమే కాదు, పాకిస్తాన్‌ని విడదీసి బంగ్లాదేశ్ అనే ఒక కొత్త దేశాన్ని సృష్టించటంలో కీలకపాత్ర పోషించినవాడు మానెక్ షా. సైనికదళాలలో శామ్ బహదూర్‌గా పిలుచుకునేవారు ఆయన్ని.

గూర్ఖా రెజిమెంట్‌లో పనిచేయటంతో ఆయనను 'బహదూర్' అని పిలవటం మొదలుపెట్టారు. గూర్ఖా రెజిమెంట్ అన్నా, గూర్ఖాలు అన్నా ఆయనకు ఎనలేని అభిమానం. ఈ లోకంలో ఎవరైనా చావంటే భయం లేదు అన్నారంటే వారు అబద్ధమైనా ఆడుతూ వుండాలి లేదా వారు గూర్ఖాలై వుండాలి అనేవాడు మానెక్ షా. సైనికులుగా పనిచేసేవారిపట్ల మానెక్ షా ప్రవర్తించే తీరు, వారి అవసరాలను తీర్చేందుకు చేసే యత్నం చూసిన సైనిక బృందాలు ఆయనకోసం ప్రాణం ఇవ్వటానికైనా సిద్ధంగా వుండేవి.

పార్సీ కుటుంబంలో, అమృత్‌సర్‌లో పుట్టిన మానెక్ షా సైనికదళాలలో పనిచేయాలనే కోరికను ఇంటిలో ప్రోత్సాహం లభించలేదు. ఇంగ్లండ్ వెళ్ళి చదువుకునేందుకు తండ్రి ఒప్పుకోలేదు.

కాని మానెక్ షా ఎన్.డి.ఎ. పరీక్ష రాసి 1932లో సైనికాధికారిగా శిక్షణకు ఎంపికయ్యాడు. అధికారిగా రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్నాడు.

ఆ యుద్ధంలో తగిలిన బుల్లెట్ గాయాలకు మానెక్ షా బతకడని అనుకున్నారు బ్రిటీష్‌వారు.

మానెక్ షాలోని స్వతంత్ర భావాలు బ్రిటీష్ అధికారులకు గిట్టేది కాదు. కాబట్టి ఆ యువ అధికారి మరణించినా పరవాలేదన్నంత నిర్లక్ష్యంగా వున్నారు నాడు. కాని మానెక్ షా బతకటమే కాదు భారత సైనిక చరిత్రలో కొత్త అధ్యాయాలు రచించిన హీరో అయ్యాడు. దేశ విభజనకు ముందు మానెక్ షా సైనిక సేవలు వాయువ్య సరిహద్దు ప్రాంతంలో అందించాడు. అందుకే దేశ విభజన తరువాత ఆయనపట్ల ప్రభుత్వానికి కొంచెం అనుమానం వుండేది. అందుకే 1947 కాశ్మీర్ యుద్ధములో, 1948లో నిజాం సంస్థానంమీద పోలీసు చర్యలో మానెక్ షాని దూరంగా వుంచారు.



రాజకీయనేతలమీద ఆయనకు సదభిప్రాయం వుండేదికాదు. ఆయన భారత ప్రభుత్వాన్ని కూలదోసి సైనిక నియంత అవుతాడన్న అనుమానం ఇందిరాగాంధీకి వుండేది.

ఒక దశలో రాజకీయనేతలమీద ఆయన చేసిన వ్యాఖ్యలకు మానెక్ షామీద దేశద్రోహం నేరం మోపి విచారణ జరిపించారు. ఆయన్ని శిక్షించి,

చివరి రోజుల్లో...

ఎవరికి వారుగా వున్న సైనిక, వాయు, నౌకాదళాలను ఏకంచేసి ఏక లక్ష్యంతో 1971లో జరిగిన యుద్ధాన్ని నడిపించి విజేత అయ్యాడు మానెక్ షా. అందుకే ఆయనకు ఫీల్డ్ మార్షల్ గౌరవం దక్కింది. పద్మవిభూషణ్ బిరుదుతో సత్కరించారు.

సైనిక దళాలనుండి బైటకు పంపుతారనుకున్నారు నాడు. 1969వ సంవత్సరంలో సైనిక దళాల ప్రధాన అధికారిగా బాధ్యతలు చేపట్టాడు మానెక్‌షా.

సైనికదళాలలో రిజర్వేషన్‌ల అమలు ఆలోచన ఇందిరాగాంధీ చేసినప్పుడు 'సైనికదళాలకు కుల పీడ అంటించకండి' అని ఆమె నిర్ణయంవల్ల దేశానికి జరిగే నష్టం వివరించి దేశభక్తి తప్పించి మరొకటి ఏదీ సైనికదళాలకు కొలబద్ద కాకూడదని ప్రకటించిన వీరుడు మానెక్ షా.

ఎవరికివారుగా వున్న సైనిక, వాయు, నౌకా దళాలను ఏకం చేసి ఏక లక్ష్యంతో 1971లో జరిగిన యుద్ధాన్ని నడిపించి విజేత అయ్యాడు మానెక్ షా. అందుకే ఆయనకు ఫీల్డ్ మార్షల్ గౌరవం దక్కింది. పద్మవిభూషణ్ బిరుదుతో సత్కరించారు.

1973లో సైనికదళంనుండి రిటైర్ అయిన మానెక్ షా తమిళనాడులోని వెల్లింగ్‌టన్ కంటోన్మెంట్‌కి సమీపంలోని కూనూర్‌లో స్థిరపడ్డాడు.

ఆయన ఇద్దరు కూతుళ్ళు అప్పటికే వేరువేరు ప్రదేశాలలో తమ కుటుంబాలతో వున్నారు. భార్య సిలూ, మానెక్ షా మాత్రమే కూనూర్‌లో వుండేవారు. నాటినుండి 2008లో మరణించేవరకు మానెక్ షా సైనికదళాలతో సంబంధాలు కలిగేవున్నాడు.

నాయకత్వ లక్షణాల అంశంమీద, యుద్ధతంత్రం మీద సైనిక అధికారుల శిక్షణా తరగతుల్లో ప్రసంగాలు చేసేవాడు. కడవరకు యూనిఫామ్‌లోనే కనిపించేవాడు. క్రమశిక్షణకు మారుపేరు మానెక్ షా.

ఫీల్డ్ మార్షల్ అయినా, ప్రభుత్వం నుండి పలు సౌకర్యాలు అందుబాటులో వున్నప్పటికీ అధికారిక కార్యక్రమాలకు యూనిఫామ్ ధరించినప్పుడుమాత్రమే ప్రభుత్వ, సైనిక వాహనాలు వాడేవారు.

మిగిలిన సమయంలో భార్య డ్రైవ్ చేస్తుంటే సొంత మారుతి 800 కారులో మార్కెట్‌కి వెళ్ళేవాడు. సైనికదళాలలో సీనియర్ అధికారులకు మాత్రమే ఆయన సాహసాల గురించి తెలుసు.

భార్య మరణంతో మానెక్ షా ఒంటరయ్యాడు. 2001లో ఆమె మరణించింది. అప్పటినుండి మరో ఏడేళ్ళపాటు మానెక్ షా జీవించినా ఆయనలో ఏదో లోపం వుందనిపించేది. గతంలో వున్న హుషారు తగ్గింది. వయసు ప్రభావం, ఒంటరితనం ఇబ్బంది రెండూ ఆయన అనుభవించక తప్పలేదు.

ఒక్కసారి చికిత్సకోసం ఢిల్లీలోని మిలిటరీ ఆసుపత్రికి వెళ్ళినా ఆయన తన జీవితం కూనూర్‌తోనే ముడిపడిందని వెనక్కి వచ్చాడు. తొంభై ఏళ్ళు దాటినా ఆరోగ్యంగా వున్నాడు. న్యుమోనియా వచ్చిందని మిలిటరీ ఆసుపత్రిలో చేరిస్తే "నాకేం లేదు... నేను బాగానే వున్నాను" అంటూనే కన్నుమూశాడు.

దురదృష్టం ఏమిటంటే ఆయన అంత్యక్రియలకు నాటి సైనికదళాల ప్రధానాధికారులుగాని, ప్రధాని, రాష్ట్రపతి, రక్షణమంత్రిగాని ఒక్కరంటే ఒక్కరు రాలేదు. జూనియర్ రక్షణమంత్రి మాత్రం వచ్చాడు. ఒక వీరాధివీరుడికి తగిన వీడ్కోలు ఇదేనా అని మిగిలిన దేశాలు ముక్కున వేలేసుకున్నాయి.

ఈ శీర్షిక మీదే

ఉత్తమ ప్రశ్నకు ₹ 500 ప్రతి ప్రశ్నకు ₹ 300 బహుమతి



ఉత్తమ ప్రశ్న-సమాధానం

➤ పి.వి.రమణకుమార్, చిలకలూరిపేట

'పెద్ద'నామం పెట్టా రాయాల్సింది?

'చిరు'నామ.

➤ యు.చిట్టిబాబు, న్యూపాల్వంచ

ఆడాళ్ళ - కాలింగ్ బెల్స్?

చేతి గాజులు, కాలి మువ్వలు.

➤ ఎల్.లక్ష్మీనాయుడు, సింహాచలం

అలుపెరుగనిది?

అల.

➤ వై.ముత్యాలరావు, రాయకుదురు

కోళ్ళ ఫారాన్ని తలపించేది?

అపార్ట్‌మెంట్ జీవితం.

➤ పి.యోబు, ముదునూరు

పిసనారి సంగీత కళాకారుడు?

'కాదు' అని చెప్పడానికి 'సారీ' గమ పద నిస అని, 'ఔను' అని చెప్పడానికి 'సరే' గమ పద నిస అనేవాడు.

➤ ఎ.అశోక్‌కుమార్, హైదరాబాద్

'బైపాస్' సర్జరీ అని దానికి ఎందుకు ఆ పేరు?

సక్సెస్ అయితే 'పాస్' లేకపోతే 'బై బై' కాబట్టి.

➤ సన్నీకలగ, హైదరాబాద్

'పతివ్రత' కామెంట్ ప్లీజ్?


'పతి'ని 'వ్రతా'లతో హింసించేది.

➤ బి.సూర్యనారాయణ, విశాఖపట్నం

చనిపోయినవారు బతికివచ్చే రోజు?

'ఎలక్షన్' రోజు.

ఈ కార్టూన్ మీదే



➤ ఎమ్.కృష్ణ, కాకినాడ

ప్రమాదంలో ప్రమోదం?

సుఖప్రసవం.

➤ పి.వి.రమణకుమార్ చిలకలూరిపేట

మూఢనమ్మకం అంటే?

అద్దంలో మనల్ని మనం చూసుకుని మురిసిపోవటం.

➤ ఎ.అశోక్‌కుమార్, హైదరాబాద్

మందెవరికి చేదు?

అది తాగనివారికి.

➤ కె.గిరిజాకుమార్, రాజమహేంద్రవరం

పెదాలు కోరుకునేది?

ముద్దు-ముచ్చట.

➤ పి.యోబు, ముదునూరు

వ'కీ'లు?

ప్రజల 'కీ'లు ఎరిగినవాడు.

B హ్యాపీ

"గడియారంలో పెద్ద ముల్లు 12 మీద, చిన్న ముల్లు మూడుమీద ఉంటే ఆ రెండు ముళ్ళమధ్య ఏర్పడే కోణం ఎంతరా?" అడిగాడు టీచర్.

"తెలియదండీ... మా ఇంట్లోవి అన్నీ డిజిటల్ గడియారాలే... అసలు ముళ్ళే ఉండవు" చెప్పాడు చింటూ.

"నమస్కారం మాస్టారు. నేను మీ ఓల్డు స్టూడెంట్ కుమారస్వామిని"

"కుమారస్వామివా, ఎప్పుడూ వెనక బెంచీలో కూర్చుని, ప్రతి క్లాసు కూడా రెండు మూడేళ్ళు చదివి ముక్కి ముక్కి పాసయ్యావు ఆ కుమారస్వామివేనా"

"అవును సార్, అతగాడినే..."

"ఇప్పుడేం చేస్తున్నావురా, చవటా"

"ఇప్పుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిని సార్..." అన్నాడు.

"అమ్మా స్కూల్‌లో ఫ్యాన్సీ డ్రెస్ పోటీ ఉంది. మన ఇష్టం వచ్చిన వేషం సెలక్ట్‌చేసుకోవచ్చు. కాని డ్రెస్‌మాత్రం మనడబ్బుల తోనే కొనుక్కోవాలట..." అంటూ చెప్పాడు స్కూల్ నుండి వచ్చిన త్రివిక్రమ్.

"ఏమండీ... విన్నారుగా... వీడితో ఏ వేషం వేయిద్దాం" అనడిగింది.

"యోగి వేమన వెయ్యమను... ఖర్చు తక్కువ" చెప్పాడు బడ్జెట్ పద్మనాభం తండ్రి.

"పెళ్ళిచూపులలో అమ్మాయిని చూసి ఎలా ఉందని అడిగితే-

వాడు చూడండి... డాక్టర్ బుద్ధి పోనిచ్చుకోకుండా "ఏ సంగతీ 24 గంటలు గడిస్తేకాని చెప్పలేనంటున్నాడు" అని కోప్పడింది తల్లి.

"మరంతే కదే... ఏదైనా ఆ మాత్రం సమయం తీసుకోకుండా ఎలా చెపుతాము" అన్నాడు పెద్ద డాక్టర్ అయిన తండ్రి. ఆ డాక్టర్ల గోలకు తలపట్టుకుంది తల్లి.

"నేను తాగివున్నానా... ఎవడ్రా చెప్పింది... నేను నిన్న బస్సులో వస్తూ ఒక పెద్దావిడ కనిపిస్తే సీటు కూడా ఇచ్చాను" అన్నాడు వెంకట్రావ్.

"అది నిజమేనండి, అందుకే నువ్వు తాగివున్నావనేది" అన్నాడు ఫ్రెండ్.

అదేమిట్రా అంటే- "అవును నిన్న సాయంత్రం బస్సు మొత్తంమీద ఉన్నది నువ్వు, కండక్టర్, నేను ఆ పెద్దావిడ మాత్రమే మరి.

కూతురుకు తండ్రి ఒక రోల్‌మోడల్. తండ్రికి కూతురు ఒక యువరాణి.